RENUKA
Book Binding Works
S R T 22, Jawaharnagar
Opp Citizen Press
R T C. Cross Roads,
Hyderabad - 20 (A P)
Ph 7600697

P - 0000374

ol. IV

ook. 1

5th March, 1984
Monday
15 Phalgun, 1905 S.E.

THE ANDHRA PRADESH
Legislative Assembly Debates

OFFICIAL REPORT

CONTENTS

	Pages
Point of Information :	 1
re : Boycott of Press.	
Oral Answers To Questions.	 3
Short Notice Questions And Answers.	 28
Written Answers To Questions.	 31
Announcements :	
re : Arrests of Sri A. Narendra, M.L.A., and Sri C. Janga Reddy, M.L.A.	 49
re : Fixation of Time for the Receipt of Amendments to the Bills.	 49
Matters Under Rule 329 :	
re : Murder of Sri Gopal Reddy and Sri Ramachandra Rao By Radicals at Jagtial, Karimnagar District.	 50
re : Boat Accident at Devulavada Village, Adilabad District.	... 64
re : Arrest of Sri A. Narendra and Other Workers Belonging To B.J.P., Kisan Sangh during 'Rasta Roko' Agitation.	 68

[Continued on 3rd Cover]

Printed at : Haranath Printing Works, for N.P.A. - Nellore.

THE

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY

PRINCIPAL OFFICERS

Speaker :	....	Sri T. Satyanarayana.
Deputy Speaker :	....	Sri A. Bheem Reddy.
Panel of Chairmen :	...	1. Sri D. Narayana Swamy
		2. Sri E. Vasudeva Rao.
		3. Sri M.M.J. Thomas Chowdary.
		4. Kumari K. Prasuna.
		5. Sri Mandali Venkata Krishna Rao.
		6. Sri P. Ramachandra Reddy.
Secretary :	....	Sri E. Sadasiva Reddy.
Deputy Secretaries :	....	Sri M. Viswanadham.
		Sri C. Venkatesan.
Assistant Secretaries :	....	1. Sri N. Pattabhi Rama Rao.
		2. Sri P. Satyanarayana Sastry.
		3. Sri P. V. K. L. N. V. Raghava Sarma.
		4. Sri K.V.N. Appa Rao.
		5. Sri V.V. Subrahmanyam.
		6. Sri V.V. Bhaskara Rao.
Chief Reporter :	...	Smt. M.V.S. Jayalakshmi.

CONTENTS — (Continued)

Pages

7. Calling Attention Matters :

re : Harassment and Killing of a Harijan Youth By High Caste Land Lords in Thujalpur, Donakonda Taluk, Nizamabad District. 71

re : Disappearance of a Student from Hostel of St. Johns Upper Primary School, Mamillagudem, Khammam District. ... 77

8. Statutory Resolution :

re : Disapproval of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983. ... 83

9. Government Bill :

The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Second Amendment Bill, 1983 (passed). 83

10. Statutory Resolution :

re : Disapproval of the Andhra Pradesh Districts (Formation) Amendment Ordinance, 1984. 115

11. Government Bill :

The Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984. 115

12. Message From The Council. 120

13. Government Bill :

The Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 (Passed) 172

THE
ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY DEBATES
OFFICIAL REPORT

Fifteenth Day of the Fourth Session of the
Andhra Pradesh Legislative Assembly.

ANDHRA PRADESH LEGISLATIVE ASSEMBLY
Monday the 5th March, 1984
The House met at Half-past Eight of the Clock
(MR. SPEAKER IN THE CHAIR)

POINT OF INFORMATION
Re : Boycott of Press

(శ్రీ ఎన్. రామిరెడ్డి (నక్రికల్) :— ఈనాడు ప్రెస్ వారు యెవరూ లేకుండా యీ సమావేశాన్ని నడుపుదం సాధ్యమా? వారి పైన జరిగిన దాడులకు పశ్చాత్తాపం కేటగారికల్‌గా యే విధమైన స్టేట్‌మెంటు చేయలేదు. అసలు వారిని కొట్టిన వారి పేరు చెబితే శిక్షిస్తామంటే ఆ పేర్లు మాకు యెట్లా చెబుతాయి? ఆ సందర్భంలో ఉన్న పోలీసు ఆఫీసరును ఆ పేరు అడగడం యెట్లా సాధ్యం అవుతుంది? అందువల్ల యిది సాధ్యం కాదు. ప్రెస్ వారి జోలికి పోవద్దు అని పశ్చాత్తాపం ఆచేశించేవరకు యీ నాడు కాసనసభను బాయికాట్ చేస్తామంటున్నారు. కనుక ముఖ్యమంత్రిగారు ప్రెస్ వారి పైన యెటువంటి దౌర్జన్యాలు జరగకుండా చూస్తామని హామీ యిస్తేనే ప్రెస్ వారు హౌసులోనికి రాగలుగుతారు. కనుక ముఖ్యమంత్రిగారు ఆ హామీని యివ్వాలని కోరుచున్నాను.

(శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి (పిల్లుట్ల) — ఇటీవలే మా మిత్రులు చెప్పారు. ముఖ్యమంత్రిగారు కాసన సుందరిలో మిత్రులూ అటువంటి స్పెసిఫిక్ యిన్సిడెంటు మీ దృష్టికి వస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని మామూలుగా చెప్పినారు. *కాబట్టి మామూలుగా హామీ యిచ్చినందువల్ల సంతృప్తి కలుగలేదు. కనుక ప్రెస్ వారు నిరసన చూపులో యీనాడు దిన పత్రికను బహిష్కరిస్తున్నారు. ఇది మంచిది కాదు. ముఖ్యమంత్రి గారికి చెప్పేదేమిటంటే యీ ప్రెస్ రిపోర్టర్ల మీటింగులో చెందిన ప్రత్యేకమైన ఆదేశాలు ప్రభుత్వం నుంచి పోలీసు వారికి పంపించి హామీ యివ్వవలసిన అవసరం ఉంది, అట్లా హామీ యిస్తే వారు

*An asterisk before the name indicates Confirmation by the Member.

యిప్పుడే ఆ బహిష్కరణను మాని సభలో జరిగే కార్యక్రమాలు రిపోర్టు చేసే అవకాశం ఉంది. కనుక ముఖ్యమంత్రిగారు ఆ విధంగా చేయాలని కోరుతున్నాను.

శ్రీ వి. కె. నరసింహారెడ్డి (గద్వాల్) — పత్రికల వారు లేకుండా మనము సమావేశాలు జరుపడం అంటే ఉప్పు, కారం లేకుండా భోజనం చేసినట్లు అవుతుంది.

(ఇంటరప్షన్)

చప్పిడి భోజనం ఆరోగ్యానికి మంచిదని అంటే యిది ప్రజాస్వామ్యానికి మంచిది కాదు. ఇంతమందిమి మిత్రులు, యీనాడు పత్రికల వారు యీ సభలో ప్రశ్నోత్తరాల సమయాన్ని పూర్తిగా బహిష్కరిస్తున్నారని చెప్పినారు. కనుక యీ క్షణము లోపలనే వారినందరినీ పిలిచి మూడ్నాలుగు రోజుల లోగా వారికేదైనా అస్యూరెన్స్ యిస్తూ ఒక స్టేట్‌మెంట్ చేస్తే వారు యిప్పుడే సభకు హాజరు కావడానికి అవకాశం ఉంది. మన కార్యక్రమం సక్రమంగా జరుగడానికి అవకాశం ఉంటుంది.

శ్రీ ఎన్. టి. రామారావు (ముఖ్యమంత్రి) :— పత్రికల యొక్క గౌరవాన్ని యే మాత్రం కించపరచడం ప్రభుత్వ ఉద్దేశ్యం కాదు. మొన్న కూడా చెప్పినాను. ఈ నాడు ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలబడే వారు పత్రికల వారు అని, ఆ విషయంలో వారిని గౌరవించడంలో కాని, వారికి న్యాయం చేకూర్చడంలో కాని యే మాత్రం సంకోచించడం జరుగదని ఎన్నని చేస్తూ, సవినయంగా హామీ యిస్తున్నాను. ఏదైనా ఒక దురదృష్టకరమైన సంఘటన జరిగినట్లయితే దాని విషయంలో వెంటనే పరిశీలించి న్యాయం చేకూరుస్తామని హామీ యిస్తున్నాను. ఏదైనా నిర్దుష్టంగా ఫలానా విధంగా జరిగిందని చెప్పగల్గాలి. లేకపోతే మొన్న ఒకసారి ఒక బస్‌స్టాండ్ దగ్గర ఒకరు కొట్టినారని దాని విషయం పోలీసు వారికి చెయ్యజేసినామని అన్నారు. ఏమైనా నరే నేరస్థుని బయటపెట్టడం, తగు విధంగా శిక్షించడం ప్రభుత్వ ధ్యేయం. శాంతి భద్రతల పరిరక్షణ కల్పించడమే ప్రభుత్వ ధర్మం. ముఖ్యంగా పత్రికల వారికి మన సమాజములో ప్రత్యేకమైన గౌరవ స్థానం ఉంది. కాబట్టి వారి గౌరవానికి సముచిత రీతిలో తగిన విధంగా పరిరక్షణ కల్పిస్తామని మరొకసారి సవినయంగా తెలియజేస్తూ ప్రభుత్వం యే మాత్రం సంకోచించకుండా వారికి రక్షణ కల్పించడం జరుగుతుందని మరొకసారి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— తిరిగి ముఖ్యమంత్రిగారు హామీ యిచ్చినారు. ఏదైనా స్పెసిఫిక్‌గా యిన్సిడెంట్స్ మా దృష్టికి వస్తే చర్య తీసుకుంటామని చెప్పినారు. అది అటు ఉంచి ప్రత్యేకించి ఆ పత్రికల వారి విషయంలో ముఖ్యమంత్రి ప్రభుత్వం తరపున డి. జి. పి. ద్వారా ఒక ఆదేశం పంపబడుతుందని హామీ యివ్వడం చాలా అవసరం.

శ్రీ ఎన్. టి. రామారావు :— అది నేను తప్పకుండా యిస్తాను. ఏదైనా సరే పోలీసు డిపార్టుమెంటు ద్వారా వారికి అవమానం జరగకూడదు. అందుకు తగిన కట్టుదిట్టాలు చేస్తానని హామీ యిస్తున్నాను.

ORAL ANSWERS TO QUESTIONS

SUPPLY OF ARRACK, TODDY AND LIQUORS IN POLYTHENE BAGS

131 .

*1619 Q.—Sri Y. S. Rajasekhara Reddy (Pulivendla) :— Will the Minister for Excise be pleased to state :

(a) Whether there is any proposal to supply arrack, toddy and liquors in Polythene bags for hygieneic reasons : and

(b) Whether the Government are aware of the fact that such supplies are in existence in Delhi ?

ఆబ్కారీ శాఖ మంత్రి
(శ్రీ టి. జీవన్‌రెడ్డి)

(ఎ) కల్లు, పుద్యంలకు ఆట్టి అవకాశం లేదు. ఆబ్కారీ శాఖ కమీషనరు నుంది ముందుగా అనుమతి తీసుకొని పోలిథిన్ సంచులలో సారాయిని సరఫరా చేసే స్వేచ్ఛ కాంట్రాక్టర్లకు వుంది.

(బి) ఢిల్లీ కేంద్ర పాలిత ప్రాంతంలో సారాయి, కల్లు మద్యంలను పోలిథిన్ సంచులలో సరఫరా చేసేందుకు ఎట్టి ఏర్పాటు లేదని ప్రభుత్వానికి తెలియపచ్చింది.

శ్రీ కె. నాగార్జునరెడ్డి (కంభం) :— మంత్రిగారు సమాధానం యిస్తూ కల్లుకు మాత్రం అవకాశం లేదని, సారాకు మాత్రం అవకాశం ఉందని, అది కంట్రాక్టర్లు ముందు పర్మిషన్ తీసుకుంటే అవకాశం ఉందని చెప్పినారు. కాని ప్రజా సంక్షేమం దృష్టిలో పెట్టుకొని యిలిసిట్ డిస్టిలేషన్ అయ్యే లిక్కర్ కాకుండా ప్రభుత్వమే పోలిథిన్ సంచులలో సరఫరా చేసే అవకాశం ఉందని మన దృష్టికి వస్తున్నది. ఇదివరకు గౌరవనీయులైన మహేంద్రనాథ్‌గారు కూడా క్లోరైడ్, నైట్రేడ్ కలిపిన సారాయిని కాంట్రాక్టర్లు ప్రజలకు యిస్తున్నారని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకొని మంత్రి గారు ప్రజా సంక్షేమం దృష్ట్యా పోలిథిన్ సంచులలో ప్రభుత్వమే సరఫరా చేసే అవకాశాన్ని పరిశీలిస్తారా?

(శ్రీ టి. జీవన్‌రెడ్డి :—) కల్లు గీసిన తర్వాత ఆ ఎల్లు చెంటనే అమ్మివలసిన అవసరం ఉంటుంది. దురి గీరా కార్మికులందరూ దానిని పోలిథిన్ సంచులలో చొప్పించి అమ్మడం సాధ్యం కాదు. సారా విషయానికి వస్తే ప్రస్తుతం ఉన్నటువంటి సారా చేలం పాట ద్వారా యెవరు ఎక్కువగా పాడితే ఆ కంట్రాక్టరు ఆ సారా దీసు కోవడం జరుగుతుంది. ఆ సారా దీసుకున్న తర్వాత ఆ కంట్రాక్టరుని ప్రభుత్వం నుంచి రావలసిన కోటా చెల్ల మొత్తములో రీటర్న్ ద్వారా దీసుకున్న తర్వాత స్మాల్ స్కేల్‌గా చిన్న షాప్సు సరఫరా చేసే అవకాశం ఉంది. కాబట్టి ఆ దుష్ట్రి కంట్రాక్టరు పైన ఉంటుంది. ఆ కంట్రాక్టరు చొరవ తీసుకొని చేసుకోవలసి ఉంటుంది. కాని ప్రస్తుతానికి ప్రభుత్వ దృష్టిలో అటువంటి ఆలోచన లేదు.

(శ్రీ ఎన్. రామవరెడ్డి :—) మంత్రిగారు యిది కంట్రాక్టర్లు యొక్క స్వేచ్ఛ మీద ఆధారపడి ఉంటుందని చెప్పినారు. అది కంట్రాక్టర్ల యొక్క యిష్టాయిష్టాల మీద వదలకుండా ప్రభుత్వం దానిని కొంతయినా నియంత్రించవలసిన అవసరం ఉంది. ఈ కల్లు గ్రామాలలో పేపర్స్ గీసి పెట్టి క్రిందనే జనంకు అమ్మడం జరుగుతుంది. కనుక జనమే అది ఎడల్ట్రేషన్ జరగకుండా చూసుకోవాలి. పెద్ద పెద్ద పట్టణాలలో అయితే అది దూరం నుంచి వస్తుంది కనుక కల్తీ జరగడానికి అవకాశం ఉంది. అందు వల్ల పట్టణాలలో ఉండేటటువంటి కల్లు దీనిలోపాటు సారాను సీలు చేసి సరఫరా చేస్తున్నారు. ఆ సీలు సీలుగానే ఉంటుంది. అది యింటికి పోయేటప్పటికి మారిపోవడానికి అవకాశం ఉంటుంది కనుక ఈ ఎడల్ట్రేషన్ జరగకుండా దేనైనా స్టాండర్డ్ సెట్ చేస్తారా?

(శ్రీ టి. జీవన్‌రెడ్డి :—) కల్తీ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాము.

(శ్రీ ఎన్. వెంకటరత్నం (గుంటూరు-2) :—) ప్రజలు వాడే ఇన్‌స్టంట్ ఆన్ని ఫుడ్ స్టఫ్ క్రిందకు వస్తాయి. పాలిథిన్ బ్యాగ్స్ చేయాలంటే ముందుగా స్టాండర్డైజ్ చేయాలి. సారాయికి గాని, కల్లుకు గాని స్టాండర్డైజ్ చేశారా? చేస్తే, దానిలో ఏదయినా కల్తీ జరిగితే, ఫుడ్ అడల్ట్రేషను యాక్ట్ క్రిందకు రావాలి. ఈ కల్లు, సారాయి ప్రభుత్వ దుకాణాలలో అమ్ముతున్నారు. ఐ. ఎస్. ఐ. ప్రకారం స్టాండర్డు ఫిక్స్ చేశారా? చేయకపోతే ఆ పిదంగా చేయాలని సెంట్రల్ గవర్నమెంట్‌కు రెకమెండ్ చేశారా?

(శ్రీ టి. జీవన్‌రెడ్డి :—) అరాక్‌కు రప్పకుండా స్టాండర్డైజ్ చేయడం జరిగింది. అయితే ఆ స్టాండర్డ్సును చూడవలసిన అవసరము, బాధ్యత కాంట్రాక్టర్ల మీద వుంటుంది. కల్లులో మోతాదు ఆది చెట్టును బట్టి వుంటుంది. అందులో స్టాండర్డు ఫిక్స్ చేయలేము. అరాక్‌లో స్టాండర్డైజ్ చేయడం జరిగింది. 80 యు. ఎస్. పి. 60 యు. ఎస్. పి. అని స్టాండర్డైజ్ వుంది. దానిని చూడడానికి ప్రత్యేక దుకాణాలు తీసుకోవడం జరుగుచున్నది.

శ్రీ ఎన్. వెంకటరత్నము :— స్టాండర్డయిజ్ చేస్తే, ఫుడ్ ఎడల్ట్రేషను యాక్ట్ క్రిందకు వస్తుంది. ఆ స్టాండర్డు తగ్గితే అది ఫుడ్ ఎడల్ట్రేషను యాక్ట్ క్రింద పనిషబుల్ అవుతుంది. ఆ విధంగా ఫుడ్ ఎడల్ట్రేషను యాక్ట్ క్రిందకు వచ్చిందా? వస్తే ఎటుపంటి షెడ్యూల్ క్రిందకు వచ్చింది?

మిష్టర్ స్పీకర్ :— అరాక్ ఎడల్ట్రేషను యాక్ట్ క్రిందకు వచ్చిందాయని అడుగుతున్నారు.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— రూవెన్ స్టాండర్డు మెయిన్‌టెయిన్ చేయకుండా వుంటే even under Excise Act, it is an offence. As it is under Excise Act, if the standards are not maintained, it is an offence.

ఫుడ్ ఎడల్ట్రేషను యాక్ట్ క్రింద వాళ్ళు కూడా పరిశీలన చేయవలసి వుంటుంది.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— మంత్రిగారు చాలా సాంకేతికంగా సమాధానము చెబుతున్నారు. కల్లు విషయంలో కల్తీ సాధ్యము కాదనే విషయంలో నేను కూడా మంత్రిగారితో ఏకీభవిస్తున్నాను. కాని అరాక్ ఎండ్ లిక్కర్ విషయంలో కాంట్రాక్టర్లే కల్తీ చేస్తున్నారు. తాలూకా లెవల్‌లో పెద్ద పెద్ద కంట్రాక్టర్లను పెట్టుకొన్నారు. డిప్యూటీ కమీషనర్ వరకు వాళ్ళ కంట్రోలులోనే వుంటారు. ఇలాంటి స్థితి వున్న పుడు, ప్యూర్ ఫారంలో లిక్కర్ సప్లయి అయ్యే సమస్య ఉత్పన్నము కాదు. ఇంత రేటు పెరిగిన దృష్ట్యా, కల్తీ లిక్కరే సప్లయి అవుతున్నది. దీన్ని తొలగించాలంటే వాళ్ళు ఏమంటున్నారంటే బల్క్‌గా లీటర్స్ తీసుకొనే వారి విషయంలో మేము ఎట్లా సప్లయి చేయాలి అని అంటున్నారు. పాలిథిను బ్యాగ్స్‌లో మిల్క్‌ను ఎలా సప్లయి చేస్తున్నారో లిక్కరు కూడా అదే విధంగా పాలిథిను బ్యాగ్స్‌లో సప్లయి చేసే అవకాశాలున్నాయి. అవి ఢిల్లీలో వున్నా లేకున్నా, మంత్రిగారు దానిని గురించి ఆలోచించండి.

శ్రీ టి. జీవన్‌రెడ్డి :— డెయిరీ లాక్స్ ఆఫ్ లీటర్స్ అమ్మే సమస్య వుంది. మెయిన్ డిపో ఒకచోట వుంటే వందల మైళ్ళు దూరంలో వున్న పల్లెటూర్లకు తీసుకొని పోవలసిన అవసరముంది. ప్రత్యక్షంగా అది సాధ్యం కాదని చెప్పడం జరిగింది. ఒకవేళ అవకాశముంటే తప్పకుండా ఎగ్జామిన్ చేయిస్తాను.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— పాలిథిను బ్యాగ్స్‌లో లిక్కరు సప్లయి అవుతున్నది. నా దగ్గర ఒక లిక్కర్ శాంపిల్ పాలిథిను బ్యాగ్ వుంది. స్పీకర్ గారికి పంపిస్తున్నాను, చూడండి. పాలిథిను బ్యాగ్‌ను స్పీకర్ గారికి పంపగా, స్పీకర్‌గారు మంత్రి గారికి పంపారు.

AMOUNT SPENT ON ADVERTISEMENTS IN PAPERS

132

*3495-Q.— Sri M. Venkaiah Naidu (Udayagiri) - Will the Minister for Information be pleased to state :

(a) The amount proposed to be spent by the State Government during the current year towards advertisements in Papers : and

(b) Whether any restrictions are imposed to give all advertisements of the various corporations and government institution through the Information Department only?

సమాచార శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. వెంకటరామయ్యోగయ్య)

(ఎ) ప్రకటన చార్జీలు క్రింద 1983-84 బడ్జెట్‌లో రూ. 85.00 లక్షల మొత్తము కేటాయించబడియుంది.

(బి) ఆవునండీ.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి (మలక్‌పేట) :— కార్పొరేషనుకు సంబంధించిన ప్రకటనలు గాని, ప్రచురణకి సంబంధించిన ప్రకటనలు గాని, సమాచార శాఖ ద్వారా యివ్వాలని అంటున్నారు. కొంచెమో ఇండివిడ్యువల్‌గా ఇస్తున్నారు. అసుకూలమైన పార్టీలయితే ఎట్లా అయినా ఇస్తున్నది. ఎదురుగా లేని పార్టీలయితే వాళ్ళను ఇక్కడ నుండి అక్కడికి, అక్కడి నుండి ఇక్కడకు రెండేసిసార్లు ఫైలులో త్రిప్పడం జరుగుతున్నది. కాబట్టి దీనిని స్ట్రాంగ్‌థెన్ చేయండి, లేదా ఏ కార్పొరేషను ఆ కార్పొరేషను వారు ఇండివిడ్యువల్‌గా యిచ్చే ఏర్పాటు చేస్తే, ఈ సమస్య రిత్వన్నము కాదు. ఆ రకంగా చేస్తారా?

శ్రీ సి. హెచ్. వెంకటరామయ్యోగయ్య :— జి. ఓ. ఎం. ఎస్. నెం. 672 తేది 10-8-1979లో కార్పొరేషన్స్, పబ్లిక్ సెక్టార్ అండర్‌టేకింగ్స్, ప్రభుత్వము యొక్క రంగానికి, ఇతరిగేషను ఎంస్ గవర్నమెంట్ డిపార్ట్‌మెంట్సు వీటి కాలాటు అడ్వర్ టైజ్‌మెంట్సు అన్నీ సమాచార శాఖ ద్వారా చూటుఓడ్ కావాలని ఆర్డరున్నాయి. ఇందుమించు పబ్లిక్ అండర్‌టేకింగ్స్ అన్నీ సమాచారశాఖ ద్వారా ఇస్తూ వేస్తున్నారు. వారు చెప్పినట్లుగా ఒకటో, రెండో - ఆర్. టి. సి. ఒకటి, మరొకటి స్పెషల్‌గా ఇస్తున్నట్లుగా ప్రస్తావన వచ్చింది. అట్లా ఎందుకు ఇస్తున్నారో పరిశీలన చేస్తాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇప్పుడు సమాచార శాఖ నుండి అన్ని అడ్వర్‌టైజ్‌మెంట్సు ఇస్తే, ప్రతి కార్పొరేషను దగ్గరకు గాని, లేదా ఎలెక్ట్రిసిటీ బోర్డుకు సంబంధించింది అయితే అక్కడకు గాని, ఆర్. టి. సి. కి సంబంధించింది అయితే ఆర్. టి. సి. దగ్గరకు గాని, వెళ్ళవలసిన అవసరము పుంటున్నది. మొత్తము

సిస్టాన్ని అంతా మార్చి దేనికి సంబంధించిన అడ్వర్టైజ్‌మెంటు అయినా ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు డైరెక్టుగా తీసుకొనే అవకాశము ఏర్పాటు చేస్తారా?

(శ్రీ సి. హెచ్. వెంకటరామయ్యగారు :— కార్పొరేషన్లు అయితే ఎపుడెపుడు ఏది అడ్వర్టయిజ్‌మెంట్ చేయవలసిన నెసెసిటీ వుందో డిసైడ్ చేయవలసింది వారే. వారు డిసైడ్ చేసుకొని, ఫలాని అడ్వర్టయిజ్‌మెంట్ ఫలానా పేపరుకు యివ్వాలని ఇన్ఫర్మేషను డిపార్టుమెంటుకు తెలియజేస్తూ వుంటారు. వాళ్ళు ఇవ్వమన్న పేపర్లకే కాకుండా, ఇంకా ఏమయినా అవసరమనుకుంటే, ఇన్ఫర్మేషను డిపార్టుమెంటు అడ్వర్టయిజ్‌మెంట్సు ఇస్తూ వుంటుంది. కాబట్టి వారి దగ్గరకు, ఇతరుల దగ్గరకు తిరిగే క్వశ్చన్ రాదు.

(శ్రీ బి. సమ్మయ్య (పరకాల) :— అడ్వర్టయిజ్‌మెంట్సు కేవలము పెద్ద పత్రికలకు మాత్రమే యివ్వడం జరుగుచున్నది. దానివల్ల, లార్జెస్టు సర్కులేషనులేని చిన్న పేపర్లు, కేవలం ప్రభుత్వ అడ్వర్టయిజ్‌మెంట్ల మీద ఆధారపడి ముందుకు సాగేవి కొన్ని వున్నాయి. అటువంటి వాటిని ప్రభుత్వము ఓవరులుక్ చేస్తున్నది. అటువంటి పత్రికలకు కూడా అడ్వర్టయిజ్‌మెంట్సు యివ్వడానికి ప్రభుత్వము ముందుకు వస్తుందా?

(శ్రీ సి. హెచ్. వెంకటరామయ్యగారు :— సాధారణంగా కార్పొరేషన్సు గాని, ఇతర ఇన్‌స్టిట్యూషన్సు గాని, ఎక్కువ సర్కులేషను వున్న వాటికే అడ్వర్టయిజ్‌మెంట్సు యివ్వాలని కోరుతూ వుంటాయి. చిన్న పేపర్ల వారిని కూడా పోషించాలనేది ప్రభుత్వము పాలసీ కాబట్టి, వాళ్ళు పెద్ద పెద్ద పత్రికలకు యివ్వాలని చెప్పినా కూడా కొన్ని కొన్ని సందర్భాలలో చిన్న పేపర్లకు కూడా యివ్వడం జరుగుచున్నది. బొత్తిగా యివ్వడం లేదని అనేది సరియైనది కాదు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— పత్రికలకు ప్రకటనలు యిచ్చేదానికి ఏదయినా స్పష్టమైన విధానము ప్రభుత్వానికి వుందా? లేకపోతే వారు చెప్పినట్లుగా యిష్టము వచ్చిన పత్రికలకు, కార్పొరేషన్లు గాని, ప్రభుత్వ సంస్థలు గాని, ఇవ్వవచ్చునా? వివిధ భాషా పత్రికలున్నాయి కాబట్టి, ఒక రేషియో గాని, ఏదయినా ప్రొపోజరు గాని, ఎవాల్వ్ చేశారా? ఇదిపరకు రాష్ట్రస్థాయిలో ప్రభుత్వ ప్రకటనలు అసలు కొన్ని పత్రికలకు ఇచ్చేవారే కాదు. అదే విధానాన్ని మీరు కొనసాగిస్తున్నారా? వార పత్రికలు, దిన పత్రికలు, మాస పత్రికలు వున్నాయి. వీనికి ఏ విధమైన మోతాదులో అడ్వర్టయిజ్‌మెంట్సు యివ్వాలనే విషయం ప్రభుత్వము పరిశీలన చేసిందా? చేయకపోతే ఆ విషయం పరిశీలన చేసి, ఇతరులకు కూడా న్యాయం జరిగేటట్లు ఎవరి పట్ల పక్షపాతం చూపకుండా ప్రభుత్వము నిర్ణయం తీసుకొంటుందా?

(శ్రీ సి. హెచ్. వెంకట్రామయ్యగారు :— సర్కులేషన్‌ను బట్టి పేపర్సుకు అడ్వర్టయిజ్‌మెంట్సు యివ్వడం జరుగుతోంది. దీనిలో యించుమించు యీ ప్రభుత్వం

వచ్చిన తరువాత యెవరికో ఒకరికి యిప్పటికిపోవడం అనేది కాకుండా అన్ని పార్టీలకు అడ్వర్టయిజ్‌మెంట్లు యిస్తున్నాము. దీనిలో చిన్న చిన్న పొట్లాలు ఆపసుపు లేక పోయినా చిన్న పార్సిలను కొంత ఎంకరేజ్ చేయాలనే ఉద్దేశ్యంలో వాటి సర్యక్ష్య లేషను రద్దుచేయగా ఉంటే పాత ప్రభుత్వం వాటికి ఆక్ట్రాయ్ కొన్ని అడ్వర్టైజ్‌మెంట్లు యిస్తూవచ్చింది. ఇది పద్ధతి ప్రకారంగానే జరుగుతూందని చెబుతున్నాను.

LEASING OUT SITE BELONGING TO SRI VADREVU CHOULTRY, RAJAHMUNDRY TO PRIVATE FIRMS

133—

*2587-(H)-Q.-Sarvasri S. Jaipal Reddy, M. Omkar(Narsampet).-Will the Chief Minister be pleased to state :

(a) Whether it is a fact that a valuable site of 300 sq yards on the main road, Rajahmundry bearing door No. 9-20-36 belonging to Sri Vadrevu Choultry, has been leased out to M/s Durga Venkataramana Rao and Bommana Raj Kumar through private negotiations :

(b) Whether it is also a fact that construction has been allowed to commence and continue on the site, inspite of repeated orders of Endowment Commissioner to stop the construction : and

(c) If so, the action taken to have the order of Endowment Commissioner implemented?

ముఖ్యమంత్రిగారి తరపున సాంఘిక సంక్షేమ శాఖ మంత్రిణి (శ్రీమతి కె. ప్రభావతి దేవి) :—

(ఎ) లేదండీ.

(బి) అవునండీ. ఆ నగరం అనువంశిక ధర్మకర్త్రి ఆ స్థలంలో సర్వశ్రీ దుర్గా వెంకటరమణారావు; బొమ్మన రాజకుమారు అనే వ్యక్తులు దుకాణాల భవన సముదాయం నిర్మించేందుకు అనధికారంగా అనుమతించారు.

(సి) ఆ స్థలాన్ని దీర్ఘకాలిక ప్రాతిపదిక మీద బహిరంగ వేలంతో కౌలుకు ఇవ్వవలసినదిగా దేవాదాయ శాఖ కమీషనరు 4-3-83 తేదిన అనువంశిక ధర్మకర్త్రకు ఆదేశాలు ఇచ్చారు. ఆ ఉత్తరువుల మీద కౌలుదార్లు అయిన సర్వశ్రీ దుర్గా వెంకట రమణారావు, బొమ్మన రాజకుమారు హైకోర్టుల నెం. 7515/83 రిట్ దరఖాస్తు దాఖలు చేశారు. కమీషనరు జారీ చేసిన ఆదేశాలను అమలు జరపరుండా హైకోర్టు 8-8-1983 తేదిన స్టే మంజూరు చేసింది. ఆ రిట్ దరఖాస్తును హైకోర్టు అంతిమంగా 8-12-1988

లేదిన అనుమతించడం కూడా జరిగింది. అయితే శాఖ వారు హైకోర్టు తీర్పు మీద రిట్ అప్పీలు దాఖలు చేశారు. అది పెండింగులో ఉంది.

(పై సమాధానం ముఖ్యమంత్రిగారి ఆమోదం పొందింది)

యు. ఓ. నోటు నెం. 2049/దేవాదాయ-V-1-/83, తేది : 2-3-84.

SRI S Jaipal Reddy: It is a very valuable piece of land.

ఇది యార్డు రూ. 3,000, రూ. 4,000 చొప్పున ఉండేటటువంటి ప్రదేశం. ఆనాడు దీనిని వేలం వేస్తే రూ. 10 లక్షలు విలువ కలిగిన భూమి. ఈ భూమిని హెరిటిటరీ ట్రస్టీ వారు, వీరందరూ కుమ్మక్కు అయి లీజు పేరిట 99 సంవత్సరములకు లీజు యిచ్చిడం జరిగింది. ఎండోమెంటు కమీషనరు అది ఆపివేస్తూ ఆర్డర్సు వేసినారు. కానీ ఆ ఆర్డరు వేయకుండా హెరిడిటరీ ట్రస్టీ మరియు ఆ తీసుకున్న లెస్సీస్ కుమ్మక్కు అయి హైకోర్టు నుంచి స్టే ఆర్డరు తెచ్చినాడు. వాళ్ళు కోర్టుకు వెళ్ళక ముందు పోలీసు వారికి ప్రవాసినప్పటికీ కూడా పోలీసు వారు చర్య తీసుకొనని మాట నిజమా? ఈనాడు ఎంక్వయిరీ జరుగుతున్న మాట నిజమేనా? రూ. 10 లక్షలు విలువ కలిగిన ఆస్థి యీ విధంగా ఎండోమెంటు నుంచి పోయిన దానికి యెవరు బాధ్యులు? దీనికి తీసుకున్న చర్య యేమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి — అది బహిరంగంగా వేలం వేయాలని ఎండోమెంటు కమీషనరుగారు చెప్పినా కూడా ఆ ధర్మకర్త. యెవరయితే పెండరు ఉన్నారో వారికో మిమ్మక్కు అయి ఆ నిర్మాణానికి అనుమతులు యిచ్చిడం జరిగింది. ఆ నిర్మాణం 1983 జూన్‌లోనే ప్రారంభించినారు. ఆ విధంగా నిర్మాణం ప్రారంభించిన దానిని ఆపి వేయాలని 10-8-1983న దివ్యూటీ కమీషనరు, కాకినాడకు ఉత్తర్వులు జారీ చేసినారు. ఆ ఎర్వాత పీవీఆర్ అనే లయన కోర్టులో 11-8-1983న రిట్ ఫేయడం వల్ల హైకోర్టు స్టే యిచ్చిడం జరిగింది. వారు ఇచ్చిన తర్వాత యెవరయితే పెండరు ఉన్నారో వారు కోర్టును పోయినప్పుడు హైకోర్టు వారు ఉత్తర్వులు ఇవ్వడం వల్ల ఎండోమెంటు కమీషనరు మరల ఆ ఉత్తర్వును కేన్సిల్ చేయడం జరిగింది. 11-8-1983 నుండి 2-9-1983 వరకు ఆ నిర్మాణం ఆగింది తర్వాత పూర్తి చేసుకున్నారు.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి — మంత్రిగారు చాలా ఉదారంగా హెరిడిటరీ ట్రస్టీ, లెస్సీ యిద్దరు కుమ్మక్కు అయినారని ఒప్పుకున్నారు రెండవది ఎండోమెంట్సు కమీషనరు ఆర్డరును అబ్జర్వు చేయలేదని అన్నారు చాలా సంతోషం, మన గవర్నమెంటులో రెవిచిమెంట్ కేసు ఓడిపోవడానికి కారణాలు యేమిటి? అప్పుడు మన

ఎవ్వకేట్స్ యెపరు? అది నిర్మాణం జరిగిన ప్రతి కాదా ఆ ఒరిజినల్ రిట్ యిస్తారా అయితే దానిని దిస్పోజల్ చేసే అధికారం ఎవరు ఉంటుంది.

ఆ నాడు పోలీసు వారు సహకరించని మీద నిజమేనా? ఆట్లా సహకరించిన యెడల వారి పైన తీసుకున్న చర్య యేమిటి?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అధ్యక్ష, పోలీసు వారు సహకరించినారా లేదా? అన్నది కాదు. ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ప్రకారం చేయవలసిన వాస్తవాన్ని వారు నిర్వహించిన మాట వాస్తవం. అందువని ధర్మకర్తను సస్పెండు చేయడం జరిగింది.

శ్రీ వి. కె. సుబ్బసింహారెడ్డి :— ఇప్పుడు మిలిటరీ వారికి సొంత న్యాయ వ్యవస్థ పేగ్రౌండ్ ఉంది కాబట్టి మాస్టరాన్ని న్యాయ స్థానంలో జవాబు చెప్పినారు. చాల సంతోషం. కాని నిస్సహాయ పరిస్థితిలో పున్న ప్రజాధ్వాన్ని చూస్తూ ఉంటే మాకు బాధగా ఉంది. మేము యింత ప్రజాస్వామ్యంలో ఉన్నా, మేము కూడా ప్రజాస్వామ్యంలో భాగమే కదా. మా ప్రభుత్వం యీ విధంగా నిస్సహాయ స్థితిలో నడిపోయినందుకు బాధతో యీ ప్రశ్న వేయవలసి వస్తోంది. ఎంతోమంది ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు వచ్చినారు. ఆ ఆర్డరును పోలీసు వారు ఎవరూ లెక్కచేయలేదు. ప్రభుత్వం ప్రతిపాదించే ట్రస్టీ బోర్డు ప్రభుత్వ ఆర్డరును ఎవరూ చేయలేదు. ఇప్పటికి ఎంత సమయం చేసినా మింగుతున్నారు. యిప్పుడు సస్పెండు చేశారు? ఆర్డినెన్సు ద్వారా ఆదుకొని వున్న ఈ వ్యవస్థ హోదాన్ని కూలగొట్టి సక్రమంగా ఒక్కసారి ధర్మకర్తను రాజీనామా చేసి చర్య తీసుకుంటారు?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— గతుప్పుడు ఒక ధర్మకర్తను సస్పెండు చేయడం జరిగినట్లుగా మీకు తెలుసు. వాని రిట్లో ఉండవలసిన పిల్ల వారికి అనుకూలంగా స్టేటు ఉన్నది పిల్ల యీ విధంగా కొనసాగుతూ ఉంది. అయితే ధర్మకర్తను సస్పెండు చేయడం జరిగింది. వారు ఇటీల 4-10-1983న స్టే ఆర్డరు తెచ్చుకున్నారు. యిది కూడా పెండింగులో ఉంది.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్టణం) :— రాష్ట్రపతి యిప్పుడు అయ్యి నారు? చెప్పాలి. అది కాకుండా యీ ఎండోమెంటును సంబంధించిన ఎస్టేటు ప్రభుత్వ పరంగా ఆదేశాలు తీసుకోకుండా ఆ ధర్మకర్త యీ విధంగా దుర్వినియోగం అయి వారికి లీజుకు యిచ్చే అధికారం ఉందా? లేనప్పుడు దాని మీద వారికి కోర్టు స్టే యిచ్చి అది పెండింగులో ఉంది. దానిని యిప్పుడు తీసుకోవడానికి ప్రభుత్వం యే చర్యలు తీసుకుంటున్నది చెప్పాలి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— ఆ విధంగా చేయకూడదు. గవర్నమెంటు పర్మిషను తీసుకొని చేయాలి. ఆ విధంగా చేయకుండా ఆయనే కెండర్సును కాల్‌ఫర్ చేసి కుమ్మక్కు అయి చేసిన మాట వాస్తవమే. అయితే కోర్టుకు వెళ్ళిన తర్వాత హైకోర్టులోనే స్టే యిచ్చారు. యే కారణాల వల్ల స్టే యిచ్చినారనేది వారికి తెలుస్తుంది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అసలు మున్సిపాలిటీ పర్మిషను యెట్లా యిచ్చింది? ఆ ధర్మకర్తను నస్పెండు చేయగానే వారు వెళ్ళి స్టే తెచ్చుకున్నారు. కనుక మున్సిపాలిటీ యెట్లా పర్మిషను యిచ్చిందనేది చెప్పండి.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— అసలు మున్సిపాలిటీ పర్మిషను యెట్లా యిచ్చిందన్నది మున్సిపల్ మినిష్టరుగారు చెప్పాలి.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి:— అది మంత్రిగారు అడగవలసిన అవసరం లేదా? ప్రభుత్వం, మున్సిపాలిటీ ఒకటి కాదా? మున్సిపల్ మినిష్టరు గారికి వీరు వ్రాసి తెలుసు కోవాలి కదా?

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— మున్సిపాలిటీ వారు యే విధంగా పర్మిషను యిచ్చారనేది నేను సమాచారం తెప్పించి సభ ముందు పెడతాను.

గౌరవ సభ్యులు :— దీనిని పోస్టుపోన్ చేయాలి.

Mr. Speaker :- No question of postponement.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి .— 1983 అక్టోబరు మాసాంతానికి హెరిడిటరీ ట్రస్టీని నస్పెండు చేసినామని చెప్పారు. అంతే మేము ప్రశ్న వేసిన తర్వాత వారిని నస్పెండు చేయడం జరిగింది. అంతకు ముందు యెందుకు చర్య తీసుకోలేదు? కారణాలు యేమిటి?

Mr. Speaker :- Better late than never.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— నో. డెప్యూటీ కమీషనరు కూడా దానిలో కుమ్మక్కు అయివున్నారు.

శ్రీమతి కె. ప్రతిభా భారతి :— వారిని నస్పెండు చేసింది 8-9-1983న, అయితే ఈ వర్కు ఆగాలని కమిషనరుగారు 10-8-1983న ఆదేశాలు జారీ చేసిన తర్వాత 11-8-1983న దేవీలాల్‌గారు రిట్ చేయడం చేత హైకోర్టు స్టే యివ్వడం వల్ల 11-8-1983 నుండి 2-9-1983 వరకు వర్కు ఆగిపోయింది. తర్వాత 2-9-1983న హైకోర్టు వారు ఆ స్టేను వెకేట్ చేయడం వల్ల యీ విధంగా అన్యాయానికి పాల్పడినారు కనుక 8-9-1983న ఆ ధర్మకర్తను నస్పెండు చేయడం జరిగింది.

Mr. Speaker :- Next question is postponed.

(Question No. 134 was postponed.)

Establishment of Rural Banks in all Districts.

135—

*3954-Q.- Sri Vasantha Nageswararao (Nandigama) :- Will the Chief Minister be pleased to state :

(a) The districts in which Rural Banks have been established :

(b) Whether there is any proposal with the State Government to establish rural banks in all the districts :

(c) If so, when rural banks will be opened in the dry taluks of Krishna district : and

(d) If not, the reasons therefor?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :.—

(ఎ) శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం, గుంటూరు, ప్రకాశం, మహబూబ్‌నగర్, గిద్దలూరు, నెల్లూరు, చిత్తూరు, కడప, అనంతపురం, ఏలూరు, విజయవాడ, కృష్ణా, పశ్చిమగోదావరి జిల్లాలలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేయడం జరిగింది.

(బి) మిగతా అరు గ్రామీణ జిల్లాలలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకులను ఏర్పాటు చేసే ప్రతిపాదనను కేంద్ర ప్రభుత్వం పరిశీలనకు పంపడం జరిగింది.

(సి) కృష్ణా జిల్లాలో ప్రాంతీయ గ్రామీణ బ్యాంకు ఏర్పాటుకు సంబంధించిన ప్రతిపాదనలు ఇంకా ఆంధ్ర ప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంకు, భారత ప్రభుత్వం వారి పరిశీలనలో ఉన్నాయి.

(డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ వసంత నాగేశ్వరరావు :... విశాఖపట్టణం ప్రాంతంలో శ్రీ విశాఖ గ్రామీణ బ్యాంకు, గుంటూరులో చైతన్య గ్రామీణ బ్యాంకు, నెల్లూరు జిల్లాలో పినాకినీ గ్రామీణ బ్యాంకు యీ విధంగా కొన్ని ప్రాంతాలలో యీ గ్రామీణ బ్యాంకులు ఓపెన్ చేయబడుతున్నాయని చెప్పారు. కాని కృష్ణా జిల్లాలో మాత్రం మెట్ట ప్రాంతాలు కంచికచర్ల,

నందిగామ, తిరువూరు, మైలవరం, నూజివీడు, విస్సన్నపేట మొదలయినవి వెనుక బడిన ప్రాంతాలుగా ఉన్నాయి. అటువంటప్పుడు కృష్ణా జిల్లా మెట్ట తాలూకాల అభివృద్ధి కొరకయినా కనీసం యీ గ్రామీణ బ్యాంకు పెట్టడానికి ప్రతిపాదనగాని, ఆలోచన గాని లేదని మంత్రిగారు అంటున్నారు. ఈ గ్రామీణ బ్యాంకులు ఏర్పాటు చేయడానికి ఏమయినా సర్వే చేయడంగాని, గ్రౌండ్సుగాని ఏమయినా ఉన్నాయా? ఏ గ్రౌండ్సు మీద వీటిని ఏర్పాటు చేస్తున్నారు. ఆ గ్రౌండ్సుకు కృష్ణా జిల్లాలోని మెట్ట ప్రాంతాలు సూట్ కాలేదా? లేకపోతే రాష్ట్రంలో యిపుడు యీ ప్రాంతాలను లాలగించాలనే పరిస్థితులు ఏమయినా ఉన్నాయా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి — కృష్ణా జిల్లాలో కూడా గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయాలని నేషనల్ అగ్రికల్చరల్ అండ్ రూరల్ డెవలప్‌మెంటు బ్యాంకు వారికి గత మే నెలలో ప్రతిపాదన పోయింది. దాని కొరకు ముఖ్యమంత్రి గారు 20-5-83న ఒక లెటరు వ్రాశారు. పైనాన్సు మినిష్టరుగారు కూడా 24-5-83న కూడా లెటరు వ్రాశారు. ఈ నబార్డ్ చైర్‌పర్సన్ హైదరాబాదుకు ఫిబ్రవరి 25, 26 తేదీలలో వచ్చినపుడు ముఖ్యమంత్రిగారు ఆ చైర్‌పర్సన్‌తో డిస్కస్ చేశారు. మరి 8-3-1984 తేదీన యీ నబార్డ్ స్టీరింగు కమిటీ మీటింగులో యీ బ్యాంకులు పెట్టే ప్రతిపాదన వచ్చి అందులో యీ కృష్ణా జిల్లా గ్రామీణ బ్యాంకు విషయం కూడా రావచ్చని అనుకుంటున్నాను. ఎక్కడయితే కో-ఆపరేటివ్ స్ట్రక్చర్ ఎక్కువగా ఉందో అక్కడ ఆ స్ట్రక్చర్‌ను వీకెన్ చేయకూడదనే అభిప్రాయం వారికి ఉన్నట్లు కనిపిస్తున్నది.

కృష్ణా జిల్లాలో కొన్ని బ్యాక్‌వర్డ్ ఏరియాస్‌తోనూ, ఖమ్మం జిల్లాలోని కొన్ని బ్యాక్‌వర్డ్ ఏరియాలను కలుపుకుంటూ ఒక గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేయవలసినదిగా యీ ప్రభుత్వం సూచనప్రాయంగా చెప్పడం జరిగింది. అందువల్ల కృష్ణా జిల్లాలో గ్రామీణ బ్యాంకు పెట్టడం విషయంలో శ్రద్ధ తీసుకోవడం, ముఖ్యమంత్రి గారు, పైనాన్సు మినిష్టరు గారు దాని కొరకు లెటర్సు వ్రాయడం కూడా జరిగింది. ఏ పరిస్థితులలో కూడా బ్యాంకు ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం వెనుకంజ వేయకుండా దానిని సాధించడానికి ప్రయత్నం జరుగుతుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు — ఇపుడు గ్రామీణ బ్యాంకులు పెట్టని చోట కో-ఆపరేటివ్ స్ట్రక్చర్ బాగుందని మంత్రి గారు అంటున్నారు. ఈ గ్రామీణ బ్యాంకులు పెట్టని ఏరియాలలో యీ కో-ఆపరేటివ్ స్ట్రక్చర్ బాగుందని, బ్యాంకులు పెట్టిన ఏరియాలలో కో-ఆపరేటివ్ స్ట్రక్చర్ బాగాలేదని అర్థం చేసుకోవాలా? తరువాత ఈ గ్రామీణ బ్యాంకులలో నాన్-అఫీషియల్స్‌ను కూడా చైర్‌మెన్‌గా వేయాలని నేషనల్ అగ్రికల్చరల్ మరియు రూరల్ డెవలప్‌మెంటు బ్యాంకు వారికి ఏమైనా యీ ప్రభుత్వం సూచన చేసినదా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నాన్‌షెడ్యూల్డ్ బ్యాంకులో హైకోర్టు రూపొందించే విషయం ఇప్పుడు ఏమీ రాలేదు.

శ్రీ జి. బుచ్చయ్యచౌదరి (రాజమండ్రి) :— మా గోదావరి జిల్లాలో గ్రామీణ బ్యాంకు పెట్టే విషయంలో అక్కడి ప్రజలు అందోళన చేస్తున్నారు. ఆ బ్యాంకు తూర్పు గోదావరి జిల్లాలో పెడుతారా? బ్యాంకు ఎప్పుడు ప్రారంభిస్తారో ఎప్పుడైనా పంపించారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— తూర్పు గోదావరి జిల్లాలో గ్రామీణ బ్యాంకు పెట్టవలసింది. 28-6-1983 నాడు రాష్ట్ర ప్రభుత్వం నోటిఫై చేసినట్లే అగ్రిగ్ బ్యాంక్ హెడ్ ఆఫీసు మొదలు బ్యాంకు వారికి పంపించింది. ఆ ప్రతిపాదన వారి పరిశీలనలో ఉంది.

శ్రీ కె. ఎళాపెరిటరావు (పుదుచ్చేరి) :— గ్రామీణ బ్యాంకులలో నాన్-షెడ్యూల్డ్ బ్యాంకును ఇంతవరకు ముందు హైకోర్టుగా చేసేవారు. ఇప్పుడు చేయకపోవడానికి కారణం గవర్నమెంటు ఆఫ్ ఇండియా నుంచి ఏమైనా ఇన్‌స్ట్రక్షన్స్ వచ్చాయా? లేకపోతే అందుకు వారిదాకా యేమైనా సంప్రదింపులు చేశారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— నాన్-షెడ్యూల్డ్ బ్యాంకును హైకోర్టుగా చేసే విషయం గురించి నాదగ్గర ఇన్‌స్ట్రక్షన్స్ ఏమీ లేవు.

శ్రీమతి గ్రంధి మాధవి (విశాఖపట్టణం-I) :— ఈ గ్రామీణ బ్యాంకు హెడ్ ఆఫీసు శ్రీకాకుళంలో పెట్టి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు ఒక రీజియనుగా పెట్టారు. వాస్తవంగా అయితే శ్రీకాకుళం జిల్లాను యీ విజయనగరం, విశాఖపట్టణం జిల్లాలు చాలా దూరంగా ఉన్నాయి. హెడ్ ఆఫీసును సెంటరుగా ఉండే విజయనగరం జిల్లాలో గానీ, విశాఖపట్టణం జిల్లాలో గాని ఎర్పాటు చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇప్పటికి రాష్ట్రంలో 12 గ్రామీణ బ్యాంకులు పెట్టారు. అవి 16 జిల్లాలకు విస్తరించబడి ఉన్నాయి. శ్రీకాకుళం జిల్లాలో హెడ్ ఆఫీసు ఉన్నా ఆ గ్రామీణ బ్యాంకు బ్రాంచి ఆఫీసులు మూడు జిల్లాలలో ఉంటాయి. కాబట్టి హెడ్ ఆఫీసుతో ఎక్కువ పని ఉండదు. హెడ్ ఆఫీసు ఎక్కడ ఉన్నా ఒక్కటే.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— ప్రకాశం జిల్లా చాలా వెనుకబడి ఉంది. ప్రకాశం జిల్లాలోని పొదిలి, కనిగిరి, దర్శి, కందుకూరు బ్యాకువర్డు ఏరియాలని మంత్రి గారికి కూడా తెలుసు. మా ప్రాంతం కొంత రాయలసీమ గ్రామీణ ఏరియాలో చేరింది. కాబట్టి రాయలసీమ గ్రామీణ బ్యాంకు వారు కాని, ఎవరూ మొట్ట ప్రాంతాల

విషయంలో శ్రద్ధ తీసుకోవడం లేదు. కాబట్టి ప్రకాశం జిల్లాలో గ్రామీణ బ్యాంకు ఏర్పాటు చేస్తారా?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— కడపలో ఉన్న రాయలసీమ గ్రామీణ బ్యాంకులో ప్రకాశం జిల్లాలోని మార్కాపూర్, గిద్దలూరు, పెదగొంది పాలెం తాలూకాలు చాలా ఉన్నాయి. మిగిలిన జిల్లాలకు గ్రామీణ బ్యాంకులు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపుతూ ప్రకాశం జిల్లాలో కూడా పెట్టాలని 9-8-1983 తేదిన ప్రపోజలు పంపింది.

శ్రీ బి. సమ్మయ్య :— గ్రామీణ బ్యాంకులు ఒక్కొక్క జిల్లాలో ఒకో పేరున ఉన్నాయి. వరంగల్ జిల్లాలో కాకతీయ గ్రామీణ బ్యాంకు ఉంది. అయితే యింకా ఏ ఏ జిల్లాలలో యీ గ్రామీణ బ్యాంకులు ఎన్ని పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపాదనలు పంపించింది. ఎన్ని గ్రామీణ బ్యాంకులు పెట్టడానికి సెంట్రల్ గవర్నమెంటు నుంచి పర్మిషన్ వచ్చింది? రాబోయే సంవత్సరం 1984-85 లో ఎన్ని బ్యాంకులు పెట్టాలని ప్రభుత్వం ప్రపోజల్సు పంపుతున్నారు?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ఇప్పటికే రాష్ట్రంలో 12 గ్రామీణ బ్యాంకులు పెట్టడం జరిగింది. 16 జిల్లాలలో కాక ప్రకాశం జిల్లాలో 3 తాలూకాలు అందులో కవరు అయినాయి. ఇంకా హైదరాబాదు అర్బన్ డిస్ట్రిక్టు తప్ప, మిగిలిన 22 జిల్లాలలో పూర్తిగా విస్తరించే విధంగా 16 జిల్లాలలో పెట్టినవి కాక, యింకా 6 జిల్లాలలో రంగారెడ్డి జిల్లా, నిజామాబాదు, ప్రకాశం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాలలో యీ గ్రామీణ బ్యాంకులు పెట్టాలని చెప్పడం జరిగింది. ఇవి వస్తే పూర్తిగా రాష్ట్రం కవరు అవుతుంది. అర్బన్ డిస్ట్రిక్టు హైదరాబాదుకు మాత్రం యీ బ్యాంకు ఉండదు.

శ్రీ నిశ్శంకరరావు వెంకటరత్నం :— ఈ గ్రామీణ బ్యాంకులు శాంక్షను చేసి నడపడంలో రిక్రూట్‌మెంటు విషయంలో, స్టాఫ్ శాలరీస్ విషయంలో కమీషనరు ఎవార్డును పాటించడం లేదు. ఈ బ్యాంకు ఎవార్డుకు భిన్నంగా కన్సాలిడేటెడ్ శాలరీలు గ్రామీణ బ్యాంకు స్టాఫ్‌కు యిస్తున్నారు. ఆ విషయం ప్రభుత్వ దృష్టికి వచ్చిందా? దాని మీద యీ ప్రభుత్వం ఏమి చర్యలు తీసుకుంటుంది?

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి :— గౌరవ సభ్యులు ఏమైనా యీ గ్రామీణ బ్యాంకు విషయంలో సూచనలు చేయదలచుకుంటే వారు రిజెన్‌గా రిప్రజెంటేషను యిస్తే దాని మీద నేషనల్ అగ్రికల్చరల్ మరియు రూరలు డెవలప్‌మెంటు వారికి ఆ సూచనలు పంపుతాము. ఇప్పటి వరకూ గౌరవ సభ్యులు చెప్పిన స్టాఫ్ జీతాల విషయం మా దృష్టికి రాలేదు.

శ్రీ నిళ్ళంవరరావు వెంకటరత్నం :— ఈ హౌసులో చెప్పిన విషయాలు మంత్రిగారు కాగ్నిజెన్సుగా తీసుకొని యాక్షను తీసుకోవాలి గాని నిజానికి ఏమీ రిప్రజెంటేషన్సు యివ్వనవసరం లేదు. ఈ గ్రామీణ బ్యాంకుల రిప్రజెంటేటివు లంటు విషయంలో మిగతా బ్యాంకులలో ఏ విధంగా చేస్తున్నారో ఆ విధంగా చేసి, కాంటీను చేంజి చారిత్ సమానంగా యివ్వవలెనని కేంద్ర ప్రభుత్వం వారికి ఈ ప్రభుత్వం ప్రాయవలసి ఉంటుంది.

శ్రీ సల్లాపరెడ్డి శ్రీనివాసులరెడ్డి :— అధ్యక్షా, ఈ ఆర్. ఆర్. బి. అనేది లోకల్ బ్యాంకు అనుకుంటున్నది. ఇవి నేషనలైజ్ బ్యాంకులలో సమానం కాదు. అయినా కూడా గౌరవ సభ్యుల సూచనలను దృష్టిలో పెట్టుకుంటాను.

Irregularities Committed by APSEB Employees of Bhongir Sub-station, Nalgonda District.

136—

*3216-Sarvasri M. Ramakrishna Rao (Khairatabad), M.Omkar, M. Yerraiah Reddy (Bhadrachalam), Smt. M. Swarajyam (Tugathurthy) :- Will the Minister for Finance & Power be pleased to state :

(a) Whether it is a fact that a Committee was appointed to enquire the irregularities committed by the APSEB employees of Bhongir sub-station, Nalgonda District in April, 1983 :

(b) Whether a copy of the report of the enquiry will be placed on the Table of the House : and

(c) The action taken by the Government on the guilty ?

ఆర్థిక శాఖ మంత్రి : శ్రీ ఎన్. భాస్కరరావు:—

(ఎ) కాదండీ.

(బి), (సి) ఈ ప్రశ్నలు లేవు.

శ్రీ ఎన్. రామపరెడ్డి :— అధ్యక్షా, కమిటీ కాదని మంత్రిగారు చెక్నికల్‌గా జవాబు చెప్పారు. అసలు విచారణ జరిగిందా? ఎవరైనా సస్పెండు చేయబడినారా? విజిలెన్సు సెల్ విచారణ జరిపిందా? ఎవరి పైన చర్య తీసుకున్నాడు? రిజల్టు ఏమిటి?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, 1983-84లో 43 కంప్లయింట్సు వచ్చాయి. అంతకుముందు 7 వచ్చాయి. వీటిని అన్నిటినీ ఎంక్వయిరీ చేశారు. ఎలిగేషన్ ఇన్ రెస్పెక్ట్ ఆఫ్ 18 కేసెస్ హోల్డ్ ప్రూవ్డ్ ప్రైమాఫేసీ. కనుక వారి

మీద డిస్మిస్డ్ నరీ ఆర్డర్సు లాంజ్ చేయడం జరిగింది. 23 కేసులు మాత్రం ప్రూవ్ కాలేదు. నల్గొండ ప్రాంతంలో ఆ విధంగా జరిగింది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— విపరీతమైన లంచగొండి విధానం ఉంది. దానిని అరికట్టడానికి ప్రత్యేకంగా విజిలెన్సు సెల్‌ను పంపితే, టెక్నికల్‌గా ఎవిడెన్సు దొరకదానికి ఆధారాలున్నాయి. ఎస్టిమేట్సు, వారికి ఇచ్చిన పనులు రెండూ పరిశీలిస్తే, చాలా విషయాలు బయటపడతాయి. శాంక్షను లేకుండా, ఏ విధమైన ఎస్టిమేట్సు లేకుండా వందలాది కేసులు డీలరికే ఇచ్చారు. మీటర్లలో సహా రిపీజు చేశారు. వీటన్నిటినీ పరిశీలించి సరైన చర్య తీసుకోవడదానికి, ఈ అవినీతిని అరికట్టడానికి, ఈ జిల్లాకు ప్రత్యేకించి ఏవియినా విజి విభాగాన్ని కొంత కాలం కేటాయిస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్షా, ఇందుకుగాను డెప్యూటీ ఇన్స్‌పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీసును అధికారిగా పెట్టి, స్టాఫ్‌ను ఇచ్చి కంట్రోలు చేయించడానికి ప్రయత్నాలు చేస్తున్నాము. రాఘవరెడ్డిగారు నక్రికల్‌లో లైనుమెన్, అసిస్టెంటు వైర్‌మాన్ చేస్తున్న దురాగతాలు బైట పెట్టారు. పత్రికా రూపంగా కూడా వచ్చింది. వెంటనే ఎంక్వయిరీ చేస్తే వాస్తవమేనని తెలిసింది. వెంటనే వారిద్దరిని సస్పెండ్ చేయడం జరిగింది. డిపార్టుమెంటు ఎలెర్టుగానే ఉంది. ఎటువంటి జూప్యం జరిగినా ఊరుకొనేది లేదని ఆదేశాలు ఇచ్చాము.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, డబ్బు తీసుకుంటున్నారు. అంతేకాక రూల్స్‌ని మినహాయించినట్లుగా కూడా బైటికి వచ్చింది. సస్పెండు చేసిన వారిని ఆరు నెలల పీరియడ్ తర్వాత తిరిగి ఉద్యోగంలోకి తీసుకుంటారు. ఆ రకంగా జరగరాదని కోరుచున్నాను.

శ్రీ ఎన్. భాస్కరావు :— అధ్యక్షా, సస్పెన్షను పీరియడు తర్వాత రీఇన్‌స్టేట్ చేయాలని రూల్సులో లేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారే ఆ సమాధానం చెప్పారు.

శ్రీ ఎన్. భాస్కరరావు :— ఆ రకంగా ఏమీ లేదు. ఆరు నెలలు అయిపోతే తిరిగి సస్పెన్షను పీరియడును పెంచుకోవచ్చును. ఈ ఆఫీసరు ప్రొసీజరు ప్రకారంగానే చేశారు. ఏమైనా బొరబాటుంటే తప్పకుండా డిస్మిస్ చేస్తాము. ఎవరినీ క్షమించేది లేదు.

శ్రీమతి మల్లు స్వరాజ్యం :— అధ్యక్షా, ఈ రకంగా ఒక ప్రాంతంలోనే కాదు. మా తుంగతుర్తిలో కూడా పరిస్థితి ఇదే రకంగా ఉంది. వ్రాత పూర్వకముగా ముఖ్యమంత్రి గారికి మెమొరాండం ఇచ్చాము. ఆర్థిక మంత్రిగారు తమ దృష్టిని అటు కూడా మరలిస్తారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— అధ్యక్ష, ఒక ఆర్డర్ ఇచ్చాము. అంతా అయిపోయింది అనుకోవడానికి వీలులేదు. ఎట్టిపరిస్థితుల్లోనూ ఎలక్షన్స్ జరిగి తీరుతాయి. ఒక్క నెల రోజులు టైము ఇవ్వమనండి, వారి వ్యవహారం చూస్తానని మేము చెప్పడం జరిగింది.

Nomination of Peoples Representatives in the APSEB

137 -

*3675-Q.- Sri NissankaraRao Venkataratnam :- Will the Minister for Finance and Power be pleased to state :

(a) What is the composition of Board of APSEB :

(b) Whether it is a fact that there is a statutory prohibition to nominate people's representatives on the Board : and

(c) The steps taken by the State Government with the Central Government to change the nature of composition so as to include the people's representatives ?

శ్రీ ఎన్. భాస్కరరావు :—

(ఎ) ఆంధ్రప్రదేశ్ విద్యుచ్ఛక్తి మండలిని 1948 విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టం 5వ భాగంలోని నిబంధనల ప్రకారం ఏర్పాటు చేయడం జరిగింది.

(బి) అవునండీ. పార్లమెంటు సభ్యులను, శాసన సభ, శాసన పరిషత్తు సభ్యులను లేదా ఏదేని స్థానిక సంస్థ సభ్యులను విద్యుచ్ఛక్తి మండలిలో సభ్యులుగా నియమించడాన్ని 1948, విద్యుచ్ఛక్తి (సరఫరా) చట్టంలోని 5, 6 వ భాగం నిషేధిస్తున్నది.

(సి) ఈ ప్రభుత్వం ఇప్పటి వరకు నిర్దిష్టమైన చర్య ఏదీ ప్రారంభించ లేదు.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— అధ్యక్ష, మొదటి ప్రశ్న బంపోజిషను ఏమిటని? దానిని గురించి చెప్పలేదు. బంపోజిషను ఏమిటి? సభ్యులెవరు? స్పెసిఫిక్‌గా ప్రొహిబిట్ చేశారు. ప్రజా ప్రతినిధులను కలుపుకుని ప్రజల దగ్గరుగా ఉండాలనే నియమం ఇందులో ప్రొహిబిట్ చేశారు. దీనికి సంబంధించిన హౌదెవ్వరినీ ఎలక్టెడ్ రిప్రజెంటేటివ్స్‌ను చేర్చుకోడానికి వీలు లేదు. చర్య తీసుకోలేదని అన్నారు. కనీసం ఇప్పుడైనా తీసుకుంటారా? ప్రభుత్వానికి కొన్ని కొన్ని మంచి పనులు ఆలస్యంగా తెలుస్తాయి. ఈ విషయం ప్రభుత్వ దృష్టికి ఎందుకు రాలేదు. ఇది మనం చేసేది కాదు. కానీ మన రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి వ్రాయాలి. ఎలెక్టెడ్ రిప్రజెంటేటివ్స్ క్రింద బాగా పని చేసే పాపులేటీ ఉందని తెలిపే చర్యలు ఇప్పుడైనా తీసుకుంటారా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— సెక్షను 5 ప్రకారం బోర్డు నియామకం జరుగు రుంది.

Section 5 (2) says 'Board shall consist of not less than 3 and not more than 7 will be appointed by State Government. Section 5 (4) (a) says 'one shall be a person who has experience and has shown capacity in commercial matters and administration (b) one shall be electrical engineer with wide experience (c) one shall be a person who has experience of accounting and financial matters in all public utility undertakings.' These are all technical members. So far as the prohibition is concerned, a person shall be disqualified from being appointed or being a Member of the Board if he is an M P. OR ANY State Legislature or any local authority. Clearly it prohibits the appointment of a legislative member. The question that is raised by a Member whether the State Government has written to the Central Government for relaxation of this condition. No other State had taken so far. I will take necessary steps to that extent.

శ్రీ ఎన్. వెంకటరత్నం :— , అధ్యక్షా, ఈ మధ్య కొన్ని ఘంటన్ను చూస్తు న్నాము. కార్పొరేషన్లలో అనేకమైన విషయాలు జరుగుతున్నాయి. దీనికి గవర్న మెంటు కంట్రోలు లేకుండా పోతోంది. ప్రతి విషయం నిర్లక్ష్యమైపోతోంది. కార్పొ రేషను గురించి ప్రశ్న వేస్తే జవాబు చెప్పవలసింది గవర్నమెంటు. కానీ గవర్న మెంటుపు బోర్డు మీద కంట్రోలు లేదు. ప్రభుత్వం సరైన సమాచారం ఇచ్చే స్థితిలో లేదు. కనుక గవర్నమెంటుని రిప్రజెంటు చేసే ఎలెక్టెడ్ పీపుల్ ఉంటే, గవర్న మెంటుపు, బోర్డుపు సత్సంబంధాలు కంట్రోలు ఉంటుంది. దానికి దీని ద్వారానే పాజి బిలిటి ఉంటుంది. కనుక వెంటనే నిర్ణయం తీసుకోవలసిన అవసరం ఉంది. మంత్రి గారు లక్టిప్‌గా కన్సిడర్ చేసి, కేంద్ర ప్రభుత్వానికి తెలపాలి.

Sri N. Bhaskara Rao :- I will take necessary steps immediately, otherwise the Board has it own independence. It has nothing to do with the Government under the Act.

శ్రీ పి. చంద్రశేఖర్ (పహాబూద్‌నగర్) :— అధ్యక్షా, మంత్రిగారు జవాబు చెబుతూ, ఆక్టు ప్రకారం నాట్ లెస్ దాన్ 3, నాట్ మోర్ దాన్ 7 అనీ, ముగ్గురు టెక్నికల్ ఆఫీసర్స్ అని అన్నారు. మిగతా నాలుగు ఉంటాయి కదా? వాటికి ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ. లు లేదా ఇతర ప్రజా ప్రతినిధులు వంటి వారిని వేసు కుంటే దాగుంటుంది.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఎం. పి. లు, ఎం. ఎల్. ఏ. లు అంటే వోడిపోయిన వారిని కూడా వేయగలరా?

శ్రీ ఎన్. భాస్కరరావు :— వస్తున్నాయి. ఈ మధ్య ప్రభుత్వం ఇది సెంట్రల్ గవర్నమెంటుకు సంబంధించినది. దీనిని పార్లమెంట్ ఆమోదించిన ప్రభుత్వమూ ఇంతవరకు ఆదుకోలేదు. సమస్య ఉత్పన్నమయినప్పుడు ప్రభుత్వం కన్సల్టేటివ్ కమిటీ అని ఉంటుంది. దానికి రోజూ సమస్య ఉన్నప్పుడు ఈ సమస్యకు పరిష్కారం చూపుతాను. ఆ రెండు పబ్లిసిటీలో ప్రజా ప్రతినిధులను తీసుకోవాలని ప్రతిపాదిస్తున్నాను. 1982లో ఇది నియోజకవర్గమైనది. రెండు సంవత్సరాలు దాటినా సమస్య ఉంటుంది. ఇంతా అది పూర్తి కాలేదు. ఈ సమస్యల గురించి నేను మీకు సమస్యలేమీ లేవని చెప్పినప్పుడు ఎలాచెప్పాలి? ఆర్డినెన్సు ఎలా వస్తుంది.

శ్రీ కె. పి. రెడ్డయ్య (హిందూపూర్) :— అధ్యక్షా, ఈ ప్రాంతం ఏ బోర్డును ఏమిగురు మొంబర్సుగా కన్సిడర్ చేయమనని ఎమ్మెల్యేలు ఎంతగానో చెప్పారు. ఇంతకు పూర్వం సుంగిడి గవర్నమెంటు నుంచి, మగ్గురు పర్సన్ నుంచి, లేదా ముగ్గురు మొంబర్సు గవర్నమెంటు నుంచి, నలుగురు మొంబర్సు పర్సన్ నుంచి మొంబర్సుగా ఫుంచే వారు. మొయినుగా ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు, ఆగ్రికల్చర్ డిపార్టుమెంటు, వైనాన్సు డిపార్టుమెంటు సెక్రటరీనని చేసే సంప్రదాయం ఉండేది. అది ఇప్పుడు లేదు చేశారు. మొత్తం ఎలుగుంటలో మనుషుని, ఎవడి నుగ ఎలుగు చేసు పని, ఆ ఎలుగు చేసే దానికి ఏ గవర్నమెంటును ఫుటుంనా సమస్యలాయిం ఉందా? కన్సిడర్ చేసి ఒక లెటర్ రెండోసారి ఆగ్రికల్చర్ గానీ, ఇండస్ట్రీస్ డిపార్టుమెంటు గానీ, వైనాన్సు డిపార్టుమెంటు గానీ ఎవరిని ఎవరు చేయాలనేది ఉందా? ఇదివరకు విశ్వనాథరెడ్డిగారు మొంబరుగా ఉండే వారు. అనేక దారి ఉంటున్నారు. ఇప్పుడు అది చేయడానికి వీలు లేకపోలేదు. ఇదివరకు కూడా చేశారు. ఏమి .....

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఐ యామ్ సారీ, ఎటీక్ కన్సల్టేటివ్ కమిటీ.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— లేదండీ, బోర్డులోనే. పోసి ఏమిటినా కానీ, బోర్డు కన్సిడర్ చేసి మంచి పద్ధతిలో, మంచి అవుట్‌లుక్ తీసుకువచ్చే పద్ధతిని చేయవలసినదిగా వారిని కోరుతున్నాను.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— గౌరవ సభ్యులు చెప్పింది ఒకటి వాస్తవం. ఏదుగురిని చేసే బదులు, ముగ్గురు కార్యవర్గములను ప్రతిపక్షం నుంచి, దానికి గుంటూరు నుంచి నియమించిన శాఖాధికారులను పంపిస్తే బాగుంటుంది. మంచి సలహా. ఇటీజ్ హైడ్రెమ్ ఫర్ రీ-వ్యాంపింగ్. బోర్డు రీ-వ్యాంప్ చేయాలనే ఉద్దేశ్యంలో ఉన్నాము. ముఖ్య మంత్రిగారు, నేను డిస్కస్ చేయడం జరిగింది. ఎందుకంటే గవర్నమెంటుకు ఉన్న ఎక్విప్‌మెంటును ఏ విధంగా లేదని చెపుతున్నారు. వాస్తవానికి కొన్ని చోట్ల ఎక్కువగా ఉంది. నేను ఇంద్రసేనారెడ్డిగారి ప్రాంతానికి వెళ్ళితే, హై వోల్టేజీ వల్ల కరెంటు కాలిపోతోందని, బల్బులు పోతున్నాయని తెలిపింది. వీటన్నిటికీ కూడా కన్సల్టేటివ్ కమిటీ వేస్తే మంచిదనే ఉద్దేశ్యంతో, రీ-వ్యాంప్ చేయాలనే ఉద్దేశ్యంతో ఉన్నాము.

Sri A. Madan Mohan (Siddipet) :- It is not correct for the Minister to say that the Government does not have any powers. It is central Act. If he carefully goes turough the Act it will be known. This is a major policy matter where the Government can intervene.

Sri N. Bhaskara Rao : I never said the Government has no power. It is a Central Act under which the Board was constituted. As such certain specifications were mentioned. The member asked whether there is a possibility of appointing non-official members also. It is only in that connection I am answering.

శ్రీ కె. వెంకటేశ్వరరావు (కొల్లాపూర్) :— అధ్యక్షా, ఇది కంకరెన్సులో ఉన్న సబ్జెక్టు. ఇది సెంట్రలు యాక్టు ననుసరించి కాన్స్టిట్యూట్ చేసిన మాట వాస్తవం. అందుకని సెన్ససరీ ఎమెండుమెంటు ఒక పర్టిక్యులర్ ప్రొవిజను గురించి మనం ప్రపోజ్ చేసినప్పుడు మన రెజిస్లేచర్, ఒక యాక్టు సపరేటుగా చేసుకుని, గవర్నమెంటు ఆఫ్ ఇండియా కంకరెన్సు కోసం ఎందుకు పంపించకూడదు? అలాంటి బిల్లు ఎందుకు ప్రపోజ్ చేయరు? ఎలెక్టెడ్ పబ్లిక్ రిప్రజెంటేటివ్ లేకుండా, బోర్డు ఫంక్షను చేసే విషయం చాలా హాస్యాస్పదంగా ఉంది? వెంటనే లా డిపార్టుమెంటుకు .....

Sri N. Bhaskara Rao :- I have already mentioned. I am taking necessary steps to that extent.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— అధ్యక్షా, కన్సల్టేటివ్ కమిటీ అని అన్నారు. వారు అసెంబ్లీ మెంబర్సు కన్సల్టేటివ్ కమిటీనా? లేక ఎలక్ట్రిసిటీ బోర్డు ఇండిపెండెంటుగా ఉన్నటువంటి కన్సల్టేటివ్ కమిటీనా? లేక మీరు ఈ సబ్జెక్టు లెవెల్లో ఉండే కన్సల్టేటివ్ కమిటీనా? దేనిని గురించి ప్రస్తావించారు.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— ఇది కన్సల్టేటివ్ కమిటీ అధ్యక్షా, స్టేట్యూటరీ కన్సల్టేటివ్ కమిటి. ఇది రెండు సంవత్సరాల క్రితం అపాయింట్ చేశారు. దీని టర్మ్ ఇంకా ఉంది. అందువల్ల దానిలో ఇంటర్‌ఫీర్ అవలేకపోయాను. జయపాల్ రెడ్డి గారు అడిగినది, ఇంకొక కన్సల్టేటివ్ కమిటీ వేశాము. అదే ఈ ప్రభుత్వం వచ్చాక ఎక్కడికక్కడ సబ్-స్టేషన్సు ఉండే చోట స్థానిక ఎం. ఎల్. ఏ. ను చైర్మనుగా పెట్టి వారినే ప్రయారిటీ ఎక్కడ ఇవ్వాలో ఆలోచించి నిర్ణయం చేయమని చెప్పాము. అవి చాలా బాగా నడుస్తున్నాయని మెంబర్సు చెప్పారు. రైతులకు కూడా ఉపయోగంగా ఉందని చెప్పడం జరిగింది. వారు మెన్షను చేసినది స్టేట్ కాన్స్టిట్యూటరీ కమిటీ, అని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— స్టేట్యూటరీ బుక్ ప్రకారం ఈ కమిటీ ఎన్ని సంవత్సరములకు ఒకసారి కాన్స్టిట్యూట్ చేస్తారు? రెండు, లేక మూడు, లేక 5 సంవ

తప్పదులా? అదే విధంగా కార్పొరేషన్ చేసేటప్పుడు మార్కెట్ కమిటీని దిస్సాల్వ్ చేసినట్లయితే ఆ నిధులు ఎక్కడ ఉన్నాయో తెలుసుకోవడానికి, దీనిలో ఏమైనా నిషేధం ఉందా?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు -- ఇన్ని సందేహాలు అని ఊహించలేదు.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి --- నేను ఇంకొకటి కూడా అడిగాను. దానికి సమాధానం రాలేదు.

మిస్టర్ స్పీకర్ -- నో సెకండ్ క్లాస్.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి --- ఇపుడు మంత్రి వర్గ సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేయకూడదు? దానితోపాటు చాలా సమస్యలు పరిష్కారం అవుతాయి. దానిలో చూస్తే లేవా? కేంద్ర ప్రభుత్వ చట్టం ఎమర్జెన్సీ యాక్ట్ ఉపయోగించడం లేదు అంటున్నారు కదా. మరి మంత్రి వర్గ సబ్ కమిటీని ఏర్పాటు చేసినట్లయితే ఈ సమస్య పరిష్కారం అవుతుంది. దానిని ఎప్పుడు ఏర్పాటు చేస్తారు?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు --- ఇప్పుడు స్టేట్యూటరీ కమిటీ ఉంది. దాని టర్మ్ ఇంకా కొద్ది కాలమే ఉంది. వానిని మళ్ళీ రీ కమిటీడరు చేసి వెంటనే చేయడం, స్టాట్యూటరీ కమిటీ కాదుండా ఇన్ఫార్మల్‌గా ఒక కమిటీ ఏర్పాటు చేసుకోవచ్చు. ఈ విషయాలన్నీ కూడా చర్చించడానికి, బోర్డుకు నిర్దేశించిన ఆఫీసర్సు, నేను ఒక తారీఖున మీటింగు పెట్టాలనుకున్నాము. డేట్ నిర్ణయం ఇంకా కాలేదు.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :--- నేను అడిగిన దానికి దీనికి సంబంధం లేదండీ. మంత్రి వర్గ కమిటీ ఏర్పాటు చేయవలసిన అవసరం ఉంది. ఈ కరెంటు మంత్రిగారు ప్రత్యేకించి, ఈ కమిటీ ఏర్పాటు చేస్తారా? లేదా? మంత్రి వర్గ కమిటీ అంటే స్టేట్యూటరీ కమిటీ అంటారేమిటి?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :--- అలాంటిది ఏమీ లేదు. తమరు చెప్పిన సూచన దృష్టిలో పెట్టుకుంటాను.

మిస్టర్ స్పీకర్ :--- అలాంటిదేమీ లేదు అంటున్నారు మంత్రిగారు. నక్సలైట్ అడిగింది ర్యాటిఫైడ్ కమిటీ గురించి.

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :--- అదేనండీ ఇన్ఫార్మల్ కమిటీ. ఇది అదేనండీ గత 20 సంవత్సరాలుగా.....

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :--- ఏడాది అయినా ఇంకవరకు ఏర్పాటు

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— సెక్షను 5 క్రింద బోర్డు కాన్స్టిట్యూట్ చేయడం ఒకటి, కాన్స్టిట్యూటరీ కన్సల్టేటివ్ కమిటీ టర్మ్ రెండు సంవత్సరాలు. అది 1982లో వేశారు. కనుక అదే కంటిన్యూ అవుతోంది. ఇప్పుడు మంత్రి వర కమిటీ గానీ, ఇన్ఫార్మల్ కమిటీ గానీ, ఏదీ అనేది ఆలోచన చేయడానికి 9వ తారీఖున మీటింగు పెట్టుకుంటున్నాము. అప్పుడు వారిని కూడా పిలిపిస్తాను, అని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ డి. కె. నరసింహారెడ్డి — మంత్రిగారు కన్సల్టేటివ్ కమిటీస్, బోర్డు కాన్స్టిట్యూషను గురించి చెప్పారు. సంతోషం. కానీ ఒక జవాబు చెబుతూ ఈ సబ్ స్టేషన్సు చాలా బాగా పనిచేస్తున్నాయి అని చెప్పారు. ఆ ఇన్ఫర్మేషను మంత్రిగారికి ఎవరిచ్చారో నాకు తెలియదు కానీ, ఈ సబ్‌స్టేషన్సు ఫంక్షను కావడం లేదు, ఒకటి. రెండవది, అసలు సబ్‌స్టేషన్సు కమిటీలో ఉండే వాళ్ళ అధికారాలు ఏమిటి? వాళ్ళు చేస్తున్న పని ఏమిటి? యాక్చ్యువల్‌గా ఎమ్. టి. ఫార్మాలిటీతో తప్ప దాని వల్ల ప్రజలకు ఏమాత్రం లాభం లేదు. ఈ సబ్‌స్టేషన్సు కమిటీలో ఉండే వారికి ఏ అధికారాలు సంక్రమింప చేస్తున్నారు?

శ్రీ నాదెండ్ల భాస్కరరావు :— అధ్యక్ష, ఈ ఎలెక్ట్రిసిటీ సబ్‌స్టేషన్సు కమిటీస్ చాలా బాగా పనిచేస్తున్నాయి. వెళ్ళిన చోట్లలో కూడా చెప్పారు. మన శాసన సభ్యులే చెప్పారు. వాళ్ళే ప్రిపైడ్ చేస్తున్నారు ఈ మీటింగులు. వారికి కొన్ని గైడ్ లైన్సు ఇచ్చాము. ఫలానా ప్రాంతానికి కరెంటు కావాలని నిర్ణయిస్తే వారే ప్రిపైడ్ చేస్తారు. మిగిలిన అధికారులు కన్వీన్ చేస్తారు. బోర్డు మీటింగు జరుగుతోంది. కనుక పూర్తి గైడ్ లైన్సు ఇవ్వడం జరిగింది. వారి ప్రాంతంలో లోపం వుంటే నా దృష్టికి వస్తే నేను తప్పకుండా అకౌండు అవుతానని చెప్పి గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

Cement Lining For Irrigation Canals Under Major And Medium Irrigation Projects

138—

*2366-Q.- Sri G Muddu Krishnama Naidu (Putturu) :- Will the Minister for Works be pleased to state :

(a) Whether it is a fact that cement lining will be done to the irrigation canals under Major and Medium Irrigation Projects with the assistance of World Bank :

(b) If so, when this programme has been started, the amount of expenditure incurred so far :

(c) How many K. Ms. of cement lining has been completed :

(d) If so, the length of the canals, for which cement lining is yet to be done : and

(e) When this work will be completed ?

నిర్మాణాల శాఖ మంత్రి (శ్రీ వల్లభనేని శ్రీనివాసులు) -

(ఎ) ప్రపంచ బ్యాంకు సహాయంతో మొత్తం పదహారు మీడియం ప్రాజెక్టుల పని సంబంధించి నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాలువను, నాగార్జునసాగర్ కుడి కాలువలు, మంగోలు గ్రామం దగ్గర, పుల్లూరుపాడు గ్రామం దగ్గర వరుసగా, తోక గుంట, కాలువలను మొదళ్లలో గల రెండు ప్రధాన వీటిలను సిమెంటు లైనింగు చేసే పనిని చేపట్టడం జరిగింది. గ్రామస్థులు, మిగతా పదహారు మీడియం ప్రాజెక్టుల క్రింది ఏ కాలువలోను సిమెంటు లైనింగు చేసే పని చేపట్టలేదు.

(బి) నాగార్జునసాగరు ప్రాజెక్టులో 1980 81లో పనులు ప్రారంభమైనాయి. 1984 జనవరి చివరి వరకు అయిన మొత్తం ఖర్చు రూ. 2262.01 లక్షలు.

(సి) నాగార్జునసాగరు ఎడమ కాలువలో 8.70 కి. మీ. నుండి 58.50 కి. మీ. వరకు లైనింగు పని పూర్తి అయింది. అయితే 38.40 కి. మీ. నుండి 38.70 కి. మీ. వరకు, 58.50 కి. మీ నుండి 115.000 కి. మీ. వరకు లైనింగు పని ఇంకా పూర్తి కాలేదు. నాగార్జునసాగరు కుడి కాలువ ప్రధాన వీటిలో మొత్తం 22.815 కి. మీ. పని పూర్తి అయింది.

(డి) నాగార్జునసాగరు ఎడమ కాలువలో 38.40 కి.మీ. నుండి 38.70 కి.మీ. వరకు, 58.50 కి. మీ. నుండి 115.00 కి. మీ. వరకు సిమెంటు లైనింగు చేయాల్సి ఉంది. కుడి కాలువలో మిగిలిన 1.082 కి. మీ. లైనింగు పని చేయాల్సి ఉంది.

(ఇ) మిగిలిన లైనింగు పని 1984 జూలై నాటికి పూర్తి చేయాలని నిర్ణయించడమయింది.

9 30 a. m.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు :— ఇప్పుడు మీడియం ఇరిగేషను ప్రాజెక్టులు వేటికి లైనింగు చేయలేదన్నారు. కొన్ని ప్రాజెక్టులకు చేస్తున్నారు. చిత్తూరు జిల్లాలో ఆర్మూర్ ప్రాజెక్టుకు కొంత జరిగింది. అదే విధంగా ఈ పైర్లు వరకే లైనింగు చేసి బాటం మాత్రం లైనింగు చేయకుండా వదలిపేస్తున్నారు. కొన్నిటికి చేసినట్టే బిల్లులు తీసుకుని డబ్బులు కాజేసినారు. ఇవి ఏమైనా ప్రభుత్వం దృష్టికి వచ్చాయా? ఏమి చర్యలు తీసుకుంటున్నారు?

శ్రీ నల్లపురెడ్డి శ్రీనివాసులురెడ్డి :— ప్రపంచ బ్యాంకు ఎయిడ్‌తో మీడియం ఇరిగేషను ప్రాజెక్టుకు లైనింగు చేయడం లేదు. ఏదో ఆరోపణ విషయం చెప్పారు. స్పెసిఫిక్‌గా ఇస్తే ఎంక్వయిరీ చేస్తాము.

Construction Of Bridge On River Rolugedda Between Chuchikonda And Ganaparthi, Vizag Dist.

139

*2609-(z)Q.- Smt. G. Madhavi :- Will the Minister for Panchayati Raj be pleased to state :

(a) Whether there is any proposal with the Government for the construction of a bridge on the river Rolugedda between the two villages of Chuchikonda and Ganaparthi of Kasimkota Samithi, Anakapalli Taluq, Visakha District :

(b) Whether it is a fact that foundation stone was laid for he second time for this bridge, in 1958 :

(c) If so, when it will be constructed : and

(d) If not, the reasons therefor ?

పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ కె. రామచంద్రరావు) :— (ఎ) అవునండీ.

బి) దీనికి సంబంధించిన సమాచారం ఏదీ లభ్యంగాలేదు.

సి) 1983 సెప్టెంబరులో ఈ పనిని మంజూరు చేయడమైంది. శాఖీయ లాంఛనాలు పూర్తి అయిన తరువాత, ఈ పని కాలంలో దీనిని ప్రారంభించడం జరుగుతుంది.

డి) ఈ ప్రశ్నకు తావు లేదు.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— మాకు యీ తుపాకులకు లైసెన్సు వారి దయాదాక్షిణ్యం మీద అడగడం లేదు. మేము చచ్చిపోయినా మీరు సంతాపం తెలియ జేయడం లేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎస్. సిద్ధారెడ్డి (మధిర) :— అధ్యక్షా, అక్కడ ప్రాణ ప్రమాదం ఉన్న వారికి లైసెన్సు యిస్తారా? లేదా అని ముఖ్యమంత్రి గారిని అడిగితే కూర్చుమంటా రేమిటి? ముఖ్యమంత్రిగారు యీ విషయం చెప్పలేరా? ఆ విధంగా అడిగే హక్కు యీ సభ్యులకు లేదా? ఇంత వ్యవహారం యేమిటి? మా అందరికీ లైసెన్సు యిప్పిస్తారా? మీరు అనే మాట మా అందరికీ లైసెన్సు యిమ్మంటే అర్థం యేమిటి? మీ గౌరవాన్ని మీరు కాపాడుకుంటున్నారా? మా గౌరవం దక్కిస్తున్నారా? ఈ వ్యవహారం యెక్కడికి పోతోందని ఆడుగుతున్నాను.

re : Murder of Sri Gopal Reddy and Sri Ramachandra Rao by Radicals at Jagityal, Karimnagar district on 19-2-84.

మిష్టరు స్పీకరు :— వారికి లైసెన్సు యిస్తున్నారా? చెప్పండి?

శ్రీ ఎన్. టి. రామారావు :— ఆయుధాలు కనుక యిస్తే యే విధమైన దుర దృష్టకరమైన పరిణామాలు సంభవిస్తాయని ఆలోచించవలసిన ఆవసరం ప్రభుత్వానికి ఉందని తమ ద్వారా మనవి చేస్తూ యీ విషయాన్ని ఆలోచిస్తానని తెలియజేస్తున్నాను.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :— సిద్ధారెడ్డిగారు చెప్పారు. ఇపుడు అందరం బాధితులుగానే వున్నాము, ఈ విషయంలో. వీరి యొక్క హత్యా రాజకీయాలే రాష్ట్రం లోనే ఒక బెల్టు ఆర్గనైజేషన్‌గా పెట్టుకొన్నారు. కరీంనగరు, ఆదిలాబాదు, వరంగల్, ఖమ్మం జిల్లాలలో ఒకరి తరువాత ఒకరు రెండు సంవత్సరాలు లేదా 1 1/2 సంవత్సరము నుండి ముమ్మరంగా రక్తపాతం జరుగుచున్నది. హత్యా రాజకీయాలలో హాయిగా చంకలు ఎగురవేసుకొని పోతున్నారు. డిస్టర్బ్‌డు ఏరియాలలో ఆత్మ రక్షణ కోసము పెపన్సు లిబరలైజ్ చేసి యివ్వడంలో ఆభ్యంతరముండవలసిన అవసరము లేదు. కాని రణరంగంగా మార్చి, ఆయుధాల విషయంలో సంఘర్షణకు తావు యివ్వ కూడదనే సి. ఎం. గారి విషయంతో నేను ఏకీభవిస్తున్నాను. ఎక్కడయితే లైఫ్‌కు డేంజరు వుందో దానికి సంబంధించిన సభ్యులు రిలివెంట్ ప్రశ్న వేశారు. దానికి పరిశీలన చేద్దామనో, ఏదో ఒక పద్ధతిలో దానికి ఆన్సరు చేయవచ్చు కదా. నేను విన్నంత వరకు ఈ డిబేట్‌లో, కొంత మంది అఫిషియల్స్, మంత్రిగారి దగ్గరి బంధువు ఇన్వాల్వు అయ్యారని చెబుతున్నారు. ఇది బహిర్గతం కాకుండా, మీరు ఎన్నిసార్లు ఆన్సరు చేసినా, ఇక్కడ ఉపశమనం జరగడం లేదు. కొంచెము దాన్ని విడమర్చి చెబితే సరిపోయేది. నిన్నగాక మొన్న మా ప్రెసిడెంటు ఒకరు వచ్చిపోయారు. ఆంతకు ముందు కూడా పెద్ద గందరగోళం జరుగుచున్నది. అది అంతా కూడా రక్త పాతంగా వుంది. హత్యా రాజకీయం వైపు వెళ్ళిపోయింది. లా అండ్ ఆర్డరు సిట్యు యేషను ఎవరి చేతుల్లో వుంది? పార్లెల్ గవర్నమెంట్ తెలుగుదేశం చేతుల్లో వుందా? లేక ఎక్స్‌ట్రీమిస్ట్స్ చేతుల్లో వుందా? అనే విషయమంతా ఇక్కడ మనకు వచ్చినపుడు తమరు కొంచెము మాకు న్యాయం కలిగించాలి. అక్కడ ప్రాణాలు పోతున్నాయి. నాయుడుగారు చెప్పారు. చేయి పోతుందంటే చేయి పోతుంది, తల పోతుందంటే తల పోతున్నది. ఎక్స్‌ట్రీమిస్ట్‌లను పూర్తిగా కర్బ్ చేయాలనే దానిలో బ్లాంక్ చెక్ మీకు ఇస్తున్నామనే ధోరణితో.... రాజకీయాలు ఎట్లా వున్నా ఆ రాజకీయాలు విర్వీర్యం అయిపోతున్నాయి. వాళ్ళ రాజకీయాలను విస్తృతంగా తీసుకొని పోవడానికి. ఆర్గనైజేషను ముందుకు తీసుకొని పోవడానికి ఎవరూ ఏమీ ఆటంకాలు కలిగించడం లేదు.

కాని హత్యా రాజకీయాలు చేసి, ప్రజలను భయకంపితులను చేసి, ఎక్కడికక్కడ మారణహోమం చేసే దృక్పథం గల పార్టీని ప్రభుత్వము అరికట్టి శాంతి భద్రతలను కాపాడాలని కోరుతున్నాను. మాకు కావలసిన న్యాయం ఏమంటే ఇక్కడ ఒక పాయింట్ వుంది. ఆయన భావమరిదిదే ఇదివరకు రికార్డు అయివుంది. వేగ్‌గా చెప్పడం కాదు. స్పష్టంగా చెప్పాము. దానికి ఆన్సరు వస్తే గందరగోళం వుండేది కాదు. మీరు మా మీద కాగితాలు విసర వద్దు. పడేయ వద్దు. మీరు చివరి దశలో ఆట్లా వుంటే మాకు న్యాయం జరగదు. లా అండ్ ఆర్డరును కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— అధ్యక్షా, మిత్రులు ఇంద్రసేనారెడ్డిగారు సందర్భ ఉచితమైన ఒక ప్రశ్న వేశారు. చనిపోయిన వారికి లైసెన్సులు అడిగినప్పటికీ వాళ్ళకు యివ్వక పోయినందువల్ల వారు చనిపోయారని. ఇకముందు హత్యలు జరుగ కుండా వుండాలంటే ఒక వర్గం ఎవరికైతే ప్రమాదం వుందో, ఎవరికయితే లైసెన్సు అదుగుతున్నారో వారికి యిచ్చేందుకు మీ విధానం ఏమిటి? దాని విషయంలో ముఖ్య మంత్రిగారు తరువాత సమాధానం చెప్పినా, సంతృప్తికరంగా చెప్పలేదు. అది అలా వుంచండి. స్పీకరుగారు మిమ్ములను మేము అనదలచుకోలేదు. కాని మీరు అంత కోపానికి వచ్చి, "సభ్యులు అడిగిన వారందరికి లైసెన్సులు ఇవ్వండి" అని అనడం మంచిగా లేదు. సభ్యులందరూ లైసెన్సులు అడిగినట్లుగా మీరు కోపాన ఆన్నప్పటికీ మీరు కూడా మానవ మాతృలే కోపం రావడం ఆయితే మీరు అన్ని మాటను మీరే ఉపసంహరించుకుంటే బాగా ఉంటుంది. లేకపోతే ఈ సభకు గాని, సభ్యులకు గాని, మంచిగా వుండదు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి గారిని ఒకటి అడుగుతున్నాను. ఎవరికైతే ప్రాణానికి డేంజరు వుందో, లైసెన్సు కావాలని అడుగుతున్నారో, వారికి తప్పకుండా యివ్వాలి. ఈ ప్రభుత్వములో ఎవరయితే లైసెన్సు లేకుండానే వుండా లని అనుకుంటారో వాళ్ళకు ఎలాగూ ఇబ్బంది లేదు. Because, it will not be easily mis-used. కాబట్టి లైసెన్సు విషయంలో వారి విధానాన్ని పడలించుకోవలె నని మీద్వారా సి.ఎం.గారిని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇందులో 3-4 పాయింట్సు మీ ద్వారా తెలియజేస్తు న్నాను. కొన్ని విషయాలలో స్పష్టంగా ఆరోపణ చేసినపుడు వెల రోజులలోనో, 15 రోజులలోనో ఆరోపణలను విచారించి సభకు జవాబు చెబుతామని నిర్దిష్టంగా ఆన్సరు ఇచితే పెద్ద యిబ్బంది వుండేది కాదు. నక్సలైట్ల తీవ్రత ఎంత ఉధృతంగా వుందంటే,

నిన్న నేను నా నియోజక వర్గానికి వెళ్ళి వచ్చాను. మా కార్యకర్తలకు 8 మందికి లెటర్సు వ్రాసి వారం రోజులలో చంపుతామని అన్నారు. అదిలాబాదు, కరీంనగరు జిల్లాల నుండి నాలుగు దళాలు వచ్చి నా నియోజక వర్గంలో తిరుగుతున్నారు. నన్ను చంపాలని గత 3 రోజుల నుండి వాళ్ళు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. నా దగ్గర గన్‌మెన్ వున్నాడనుకోండి. నా దగ్గర కూడా ఆయుధం వుంది. అయినా, ఏదో విధంగా హైదరాబాదులోనో, వరంగల్లులోనో చంపాలని పోస్టర్సు కూడా వేశారు. ఇదివరకు మా వాళ్ళకు గన్‌మెన్ యిచ్చారు. కాని ఇపుడు ఉపసంహరించుకొన్నారు. నేను మొన్న సి.ఎం. గారికి డి. ఓ. లెటరు కూడా యిచ్చాను. పరిస్థితులు చాలా తీవ్రతరంగా వున్నాయి, వెంటనే చర్యలు తీసుకొనండని అన్నాను. ఇంద్రసేనారెడ్డి గారు అడిగింది కూడా మేము జనరల్‌గా అడిగే దానిలో అది ఒక భాగము. ప్రజలు ఆత్మరక్షణ చేసుకోడానికి వారికి లైసెన్సు యివ్వండి. అన్యధా రాజకీయ వ్యతిరేక శక్తులు మరొక రకమైన నేరారోపణకు వుంటే అది వేరు సంగతి. ఈ సందర్భములో జయపాల్ రెడ్డిగారు చెప్పిన దానిలో ఒక పాయింటు విషయంలో నేను ఏకీభవిస్తున్నాను. మీరు సభా హక్కులను కాపాడే వారు, మా బాధలను రక్షించే వారు. మీరు తొందర పడి అన్న తరువాత, మేము కూడా మిమ్ములను ఉపసంహరించుకోండి సర్ అని అనే పరిస్థితికి వచ్చే వరకు వుంటే బాగుండదు. దయచేసి మీరంతట మీరే హుందా తనంగా.... భవిష్యత్తులో ఈ రకంగా వుండకూడదు. ఏదో కోపాన తాపాన అయి పోయింది.

మిస్టరు స్పీకరు :— ఏమన్నానండి. వారు ఆడిగారు, ఇమ్మని అన్నాను. మీరు అడుగుతున్నారు. ఎవరు అడిగితే వారికి ఇమ్మని అన్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— ఇన్సల్టుగా వుంది. మీ యెడ సగౌరవంతో నేను ఏమంటున్నానంటే.... విసుగ్గా ఇచ్చేసేయండి లేదా ఒకటి అని....అట్లా వుండకూడదు కదా?

(ఇంటరప్షన్స్)

Mr. Speaker :— I am going to withdraw it.

Sri. M. Omkar :— It is alright, Sir.

శ్రీ ఎన్. టి. రామారావు :— ఈ విషయాన్ని ఒకసారి ఇదివరకే గౌరవ సభ్యులకు తెలియజేశాను. ఆయుధాలు యిచ్చే విషయంలో ప్రభుత్వము ఆలోచిస్తున్నది. ఎవరికయినా సరే మంచి నడవడి, మంచి ప్రవర్తన వుండి, ఆవేశములేని వ్యక్తులకు, విద్యాధికులకు రక్షణ కోసము ఈ హైదరాబాదు శివార్లలో జరుగుచున్న ఆకృత్యాలు

నివారించడానికి ఇస్తామని ఆనాడే అన్నాను. ఈనాడు ఆలోచించి తగిన వ్యక్తులకు తప్పకుండా యివ్వడానికి ప్రభుత్వము వెనుకాడదని వారికి మరొకసారి మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఇందాక చెప్పాను ఎవరికి ఆయుధాలు యివ్వాలో పరిశీలించి ప్రభుత్వము ఇస్తుందని తమరి ద్వారా చెప్పి వున్నాను. దానికి భిన్నంగా ప్రభుత్వము నడవదని తెలియజేస్తున్నాను. పైగా ఈ విషయంలో ప్రత్యేకంగా డైరెక్టర్ ఆఫ్ ఇంటలిజెన్సును నియమించడం జరిగిందని మనవి చేస్తున్నాను. ఇపుడు వచ్చిన ఆరోపణలన్నీ డిపార్టుమెంటు దగ్గర వున్నాయి. ప్రతి విషయాన్ని తీసుకొని దీనిలో ఏ విధమైన సత్యం వుందో బయటపెట్టి, నిందితులను శిక్షించడానికి ఏ మాత్రం ప్రభుత్వము వెనకాడడం జరుగదని తెలియజేస్తున్నాను.

10-30 a.m. (శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తమరు హుందాగానే మమ్మల్ని మందలించారు. దయచేసి అధ్యక్షుల వారు ఒకటి గుర్తుంచుకోవాలి. స్పీకరు గారితో పోట్లాడాలని మాకు లేదు. ఈ సభ యొక్క హక్కులను కాపాడాలనే ఉద్దేశ్యంతో మేము ఏదయినా చెబుతాము.

మిస్టరు స్పీకరు :— నాకు కూడా సభ్యులతో పోట్లాడాలని ఉండదు.

re : Boat accident at Devulavada village, Adilabad district.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— తమరు అన్నదానికి బాధపడను. కానీ తమరు ఎన్న ప్రకారం యీ విషయం మీద తీవ్రత తగ్గిస్తుందనే భయంతో మేము ప్రొటెస్టు చేశాము. ఇపుడు విషయం ఏమిటంటే యీ హౌస్‌లో జరిగినది రికార్డు అయిన తరువాత ఆ విషయం ప్రజల దగ్గరకు కూడా వెడుతుంది. ఆ జనం విషయాన్ని గమనించి జడ్జి చేస్తారు. ఇపుడు యీ బోట్ యాక్సిడెంటు గురించి వివరాలు ముఖ్యమంత్రిగారు చెబుతారు. ఎనభదురు డైరెక్ట్ దగ్గర పడవ ప్రమాదం జరిగినపుడు కెపాసిటీని మించకుండా పడవ మీద జనం ఎక్కకుండా చర్యలు తీసుకుంటామని స్పష్టమయిన హామీ ప్రభుత్వం యిచ్చి వుంది. ఇపుడు జరిగిన పడవ ప్రమాదంలో 40 కెపాసిటీ పడవకు ఉంటే 60, 70 మంది ఎక్కడం వల్ల యీ పడవ మునిగిపోవడం జరిగింది. ఇపుడు 4 గురు మందులో చనిపోయారని చెబుతున్నా యింకా 10 మంది దాకా చనిపోయి వుంటారని అనుమానం కలుగుతోంది. ఆనాడే ప్రభుత్వం ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చి వుంటే, కెపాసిటీ మించకుండా అధికారులు చేసి వుంటే, యీ ప్రమాదము జరిగివుండేది కాదు. ఈ ప్రమాదము జరిగిన తరువాత జిల్లా స్థాయిలో అధికారులు ఎన్ని గంటలకు ప్రమాద స్థలానికి వెళ్ళారు? మునిగిపోయిన వారిని బయటకు తీయడానికి, శవాలను బయటకు తీయడానికి అధికారులు అవలంభించిన పద్ధతి ఏమిటి? ఆ వివరాలు అన్నీ ముఖ్యమంత్రిగారు చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— నాకు తెలిసినంత వరకూ యీ పడవ ప్రమాదంలో షుమారు 18 మంది యిప్పటికి మరణించారని తెలుస్తున్నది. ఆ వివరాలు ఆన్నీ ప్రభుత్వం యిపుడు చెప్పవలసి వుంటుంది. ఇపుడు పడవలో ఎక్కువ మందిని ఎందుకు ఎక్కించారు అనేది యిక్కడ ఇంపార్టెంటు కాదు. వెహికిల్స్ లేనపుడు ఎట్లాగు జనం ఒన్సులలో అయితే ఎక్కువగానే ఎక్కుతారు. కాని యిక్కడ నీటి మీద ప్రయాణం కాబట్టి ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. బల్లకట్టు, పడవలు ఎక్కువ చేసి, ప్రయాణ సౌకర్యాలు పెంచాలి. ఇపుడు చనిపోయిన వారికి కూడా ఎక్స్‌గ్రేషియా ఎక్కువ చేయాలి. ఇందులో నష్టపడిన వారికి తగు సహాయం చేయవలసిన అవసరం ఉంది.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి (కర్నూలు) :— ఈ పడవ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. గత అసెంబ్లీలో ముఖ్యమంత్రిగారు యిటువంటి ప్రమాదాలు జరుగకుండా చూస్తామన్నారు. రాబోయే కాలంలో అయినా పడవలో ఎంతమంది కూర్చోగలుగుతారో అంత మందినే ఎక్కించేటట్లు స్పష్టంగా ఇన్‌స్ట్రక్షన్స్ యిస్తే తప్ప యిటువంటి ప్రమాదాలను ఆరికట్టలేము. ఇపుడు చనిపోయిన కుటుంబాల వారికి ఎక్స్ గ్రేషియా ఎక్కువ చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— ఈ పడవ ప్రమాదాలు తరచుగా జరుగుతున్నాయి. ఇదే కాకుండా ఇంతకు ముందు కూడా యీ సభలో ముఖ్యమంత్రిగారి దృష్టికి యిటువంటి ప్రమాదం జరిగిన విషయం తీసుకువచ్చినపుడు యికముందు ఆటువంటి ప్రమాదాలు జరుగకుండా చూస్తామని హామీ యిచ్చారు. శివరాత్రి నాడు పర్వదినం కాబట్టి భక్తులు దేవాలయాలకు ఉత్సవాలకు పోతారు. అది అందరికీ తెలుసు. దానికొరకు సక్రమమైన బందోబస్తు చేసి, పడవలలో సంఖ్య మించకుండా కూర్చునేటట్లు పోలీసు డిపార్టుమెంటు ద్వారా గానీ, యిరిగేషను డిపార్టుమెంటు ద్వారా గానీ చేయించి వుంటే యిటువంటి దురదృష్టకరమైన పరిస్థితి వచ్చి వుండేది కాదు. ఇక ముందు అయినా ముఖ్యమంత్రిగారు యీ పడవ ప్రమాదాలు జరగకుండా చర్య తీసుకుంటారా? ఈ ప్రమాదం జరగడానికి కారణం ప్రభుత్వములో జరిగిన లోపము వల్లే. కనుక ఇక వేరే చెప్పేది లేదు కనుక ప్రభుత్వమే దీనికి బాధ్యత తీసుకోవాలి. ఇందులో మరణించిన వారి కుటుంబ సభ్యులకు జనరస్‌గా సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. సంజీవరావు (చిన్నూరు) :— ఈ పడవ ప్రమాదము నా నియోజక వర్గమునకు సంబంధించిన ప్రాంతంలో జరిగింది. 29-2-1984 తేదీ శివరాత్రి సందర్భంగా అక్కడ వున్న చూర గ్రామాలలో వున్న ప్రజలు మంతెన తాలూకాలో ఉన్న

కాళేశ్వరం గుడికి దర్శనానికి ప్రతీ శివరాత్రి నాడు వెడతారు. అయితే 29 వ తేదీన మధ్యాహ్నం 1 1/2 గంటలకు దాదాపు 60 మంది అక్కడ వున్న ఒక పడవలో ఎక్కి పోతూవుండగా యీ సంఘటన జరిగింది. అయితే యిందులో ఒక విషయం గుర్తు ంచుకోవాలి. అంతకు ముందు రోజు 28వ తేదీన అసలు పడవ నడవడానికి కూడా నీరు లేకుండా వున్నపుడు చురి 29 వ తేదీన ఆ నదిలో నీరు ఎక్కడ నుంచి వచ్చింది. దానికి కారణం యేమంటే శ్రీరామసాగర్ నీరు ఇంటిమేషను లేకుండా వదిలేరు. ఆ పడవలో వున్న వారు 60 మంది అయినా, 70 మంది అయినా పడవ ఎక్కి నడిపిన ఒరువాత నీరు వచ్చింది కాబట్టి యీ ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో మునిగిపోయిన వారు 20 మంది ఒడ్డుకు చేరారు. మిగతా 40 మందిలో 4 శవాలు దొరకవలసి వుండగా 3 శవాలు దొరికాయి. యింకా ఒక శవం దొరకాలి. ఇక్కడ చనిపోయిన వారికి ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కోరుతున్నాను. ఒరువాత యీ శ్రీరామసాగర్ నుంచి వాటరు వదలిన ఇంజనీరుపై ఇంటిమేషను ముందుగా లేకుండా వదలినందుకు చర్య తీసుకోవాలి. ప్రతీ సంవ ్సరం కాళేశ్వరం జాతర జరుగుతుంచని అందరికీ తెలుసు. కాళేశ్వరం పోవాలని అనుకుంటే శనేశ్వరం ఎదు రయింది యీ యాత్రికులకని మనవి చేస్తూ చనిపోయిన వారి కుటుంబాలకు సహాయం చేయాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, జరిగిన యీ పడవ ప్రమాదం మీద నా దగ్గర రిపోర్టు వున్నా గౌరవ సభ్యులు వివరాలు చెప్పిన తరువాత ఆ రిపోర్టు చదివి యీసభ కాలాన్ని వృధా చేయదలచుకోలేదు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారు నలు గురు అని తేలింది. ఆ నలుగురులో ముగ్గురు మన రాష్ట్రానికి సంబంధించిన వారు కాదు. ఇంకా ఒక ఆడబిడ్డ శవం వెలికి తీయాలి. ఆమె మందమర్రి వాస్తవ్యులు అయిన రెడ్డిగారి భార్య శ్రీమతి తారాబాయి. ఆ శవం వెలికి తీయాలి. ఇపుడు మనము చూస్తూనే వున్నాము రోడ్లు మీద బస్సులలో ప్రయాణం చేస్తున్నపుడు ఒక్కొక్క బస్సులో 40 మంది కంటే ఎక్కువ ప్రయాణం చేస్తూ ఒకరి మీద ఒకరు పడుతూ ప్రయాణం చేస్తున్నపుడు నాకు గుండె దడగా వుంటుంది. ఎవరు క్రింద పడతారో, ఎవరు చచ్చిపోతారో అనే భయపడతాను. కొంతమంది బస్సు కదులుతూ వున్నపుడు కూడా బస్సు ఎక్కుతారు. ఏదయినా యిటువంటి ప్రమాదాలు జరగకుండా క్రమశిక్షణతో సరైన విధానాలు అవలంభించి పని చేస్తే నేగాని యిటువంటి ప్రమాదాలు తగ్గవు. అక్కడ జరుగుతున్న శివరాత్రి సందర్భంగా జరుగుతున్న దానికి ఎవరు పడితే వారు ముందు వెళ్ళాలనే భావంతో ఎక్కడం జరిగింది. అక్కడ వుండే బల్ల కట్టు సరంగు చెప్పినా వినకుండా తొందరగా వ్యవహరించడం వల్ల ఇటువంటి ఘోర మయిన ప్రమాదాలు సంభవించాయి. ఏమయినా యిటువంటివి జరగకుండా చూడాల్సిన

బాధ్యత వుంది. ఇటువంటి సంఘటనలు పండుగలు, ఉత్సవాల సందర్భంలోనే జరుగుతున్నాయి. మామూలు దినాలలో జరగడం లేదు. కనుక యిటువంటి సమయాలలో ఎక్కువ సౌకర్యాలు కల్పిస్తే, ప్రమాదాలు తగ్గుతాయనేది నా భావన. తగిన కట్టుదిట్టాలు తీసుకోవడానికిగాను ఆదేశించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను. చనిపోయిన వారి ఆర్థిక స్థితిగతులను చూసుకుని తగిన సహాయం చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. చనిపోయిన కుటుంబాలకు నా విచారాన్ని వ్యక్తం చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ఇదే మొదటి సంఘటన అయితే పునరావృతం కాకుండా చూస్తామంటే అర్థం వుంది. గతంలో కూడా యిలాగే బల్ల కట్ట మీద ఎక్కువ మంది ఎక్కడం వల్ల ప్రమాదం సంభవించిన విషయం సభ దృష్టికి తీసుకురాగా భవిష్యత్తులో అటువంటివి జరగకుండా, ఎక్కడెక్కడ కీ పాయింట్సు వుంటాయో, వాటి దగ్గర ప్రభుత్వ పరంగా తగు ఏర్పాటు చేస్తామని స్పష్టంగా హామీ యిచ్చారు. తరువాత రెండోసారి భీమవరం వద్ద మరొక ప్రమాదం జరిగింది. అప్పుడు వరదల కారణమని భావించాము. కానీ యిప్పుడు మాత్రం శివరాత్రి ఉత్సవం జరుగుతుంది జిల్లా అధికారులకు తెలుసు. అసెంబ్లీలో హామీ యిచ్చినప్పుడు, జిల్లాలకు కమ్యూనికేట్ చేయాలి. ఆ రకంగా చేశారా? లేదా? కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉందా, లేదా అని నేను ప్రశ్నిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు బస్సులలో ప్రయాణించే వారి గురించి ఆవేదన వెలిబుచ్చారు. ప్రయాణికులకేమైనా ప్రమాదం వాటిల్లితే దాని బాధ్యత డ్రయివరుదో, కండక్టరుదో కాదు. ప్రభుత్వం బస్సుల సంఖ్యను పెంచాలి. యిటువంటి సంఘటనలలో అధికారులకే బాధ్యత వుంటుంది. యిప్పటి ప్రమాదంలో నలుగురు చనిపోయారని ముఖ్యమంత్రి గారు అన్నారు. మిగిలిన వారు అంతా క్షేమంగానే వున్నారా? ఆ విషయంలో వర్తమానం వచ్చిందా? శ్రీరామసాగరు నుండి నీరు వదిలేటప్పుడు ముందు చెప్పాలికదా?

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, మెజిస్టీరియల్ ఎంక్వయిరీ చేయించడం జరుగుతుంది. శ్రీరామసాగరు నీరు వదిలేటప్పుడు చెప్పకుండా, ఏ రకమైన హెచ్చరిక లేకుండా నీరు వదలారా? అందువల్లనే జరిగిందా అనే విషయాన్ని కూడా పరిశీలిస్తారు. అదే రకంగా పండుగ రోజులలో ఎక్కువ సంఖ్యలో బోట్సు ఉంచడమూ, లేదా ఎక్కువ మంది జనం ఎక్కకుండా చూడడానికి కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయడానికి గాను అధికారపూర్వకంగా ఆదేశాలు యివ్వడం జరుగుతుందని మనవి చేస్తున్నాము.

శ్రీ ఎస్. సంజీవరావు :— అధ్యక్షా, చనిపోయిన వారు హార్వాడీలు అని ఎక్స్‌గ్రేషియా యివ్వరా?

Matters Under Rule 329 :
re : Arrest of Sri A. Narendra, and other workers belonging to B.J.P., Kisan Sangh during 'Rasta Roko' agitation.

శ్రీ ఎన్. టి. రామారావు :— ముగ్గురు ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారు కనుక వారి స్థితిగతులు, అవసరాలు తెలుసుకుని తగిన సహాయం చేయడం జరుగుతుం దని మనవి చేస్తున్నాను.

re : Arrest of Sri A. Narendra, and other workers belonging to B.J.P., Kisan Sangh during 'Rasta Roko' agitation.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, వ్యవసాయదారులకు యిబ్బందిని కలి గిస్తూ కొన్ని జిల్లాల్లో తక్కువ ఓల్టేజి విద్యుచ్ఛక్తిని సరఫరా చేస్తున్నందుకు నిరసనగా 2-3-1984వ తేదీన తెలంగాణాలోని కొన్ని ప్రాంతాలలో రాస్తారోకో కార్యక్రమాన్ని బి.జె.పి. నిర్వహించింది.

హైదరాబాదు, బొంబాయి జాతీయ రహదారిపై కూకట్‌పల్లి బస్సు స్టేజి వద్ద 2-3-1984 వ తేదీన ఉదయం 7 గం. నుండి 8 గం. వరకు శాసన సభ్యులు శ్రీ ఎ. నరేంద్ర మూరు మరో 50 మంది బి. జె. పి. కార్యకర్తలతో వాహనాల రాకపోక లను నిలిపివేశారు. వారిని వారించడానికి ఎంతో ప్రయత్నించినప్పటికీ వారు దానికి అంగీకరించక వాహనాలను నిలిపివేస్తూనే వున్నారు. శాసన సభ్యులు నరేంద్ర మరో 24 మంది కార్యకర్తలను ఉదయం 8 గం. 15 నిముషాల సమయంలో క్రిమినలు ప్రొసీజరు కోడ్‌లోని 151 సెక్షను క్రింద అధీనంలోకి తీసుకుని కూకట్‌పల్లి పోలీసు స్టేషనులో 32/84 నెంబరు నేరంగా రిజిష్టరు చేసి వారిని రామచంద్రాపురం పోలీసు స్టేషనుకు తరలించారు. నగర బి.జె.పి. యూనిట్ ఉపాధ్యక్షుడు శ్రీ ఎం. సత్యనారా యణ మరో 48 మంది వ్యక్తులను జట్టుగా కూడగట్టుకుని హైదరాబాదు-బొంబాయి జాతీయ రహదారిపై కూకట్‌పల్లి హౌసింగ్ కాలనీ సమీపాన వాహనాల రాకపోకలను నిలిపి వేశారు. ఈ 48 మంది వ్యక్తులను కూడా క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 151 సెక్షను క్రింద అధీనంలోకి తీసుకుని కూకట్‌పల్లి పోలీసు స్టేషనులో 33/84 నెంబరు నేరంగా రిజిష్టరు చేసి వారిని కూడా రామచంద్రాపురం పోలీసు స్టేషనుకు తరలించారు. అక్కడ మధ్యాహ్నం 12 గంటల సమయంలో శాసన సభ్యులు శ్రీ ఎ. నరేంద్రతో సహా అరెస్టు చేసిన వ్యక్తులందరిని వదలి వేయడం జరిగింది. హయత్‌నగరు వద్ద జాతీయ రహదారిపై బి.జె పి. తాలూకా ప్రెసిడెంటు శ్రీ కె. బాల్‌రెడ్డి ఆధ్వర్యంలో పది మంది బి.జెపి.. కార్యకర్తలు వాహనాల రాకపోకలను నిలిపి వేసి రెండు ఆర్. టి. సి. బస్సుల టైర్లలో గాలి తీసేశారు. పోలీసులను చూడగానే వారు పరిగెత్తి పోయారు. రాష్ట్ర కార్య వర్గ సభ్యుడు శ్రీ జి. రామిరెడ్డి ఆధ్వర్యంలో 19 మంది బి.జె.పి. కార్య కర్తలు శివరాంపల్లి కంటైనర్ క్రాస్ రోడ్సు వద్ద వాహనాల రాకపోకలు నిలిపివేశారు. వీరిని కూడా క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 151వ సెక్షను క్రింద అరెస్టు చేసి ఆ తరువాత వారిని వదిలేయడం జరిగింది.

re : Arrest of Sri A. Narendra, and other workers belonging to B.J.P., Kisan Sangh during 'Rasta Roko' agitation.

శాసన సభ్యులు శ్రీ సి. జంగారెడ్డి నాయకత్వంలో 29 మంది బి. జె. పి. కార్యకర్తలు, ఆరుగురు మహిళా కార్యకర్తలు, వరంగల్ రైల్వే స్టేషను వద్ద కోణార్క్-ఎక్స్‌ప్రెస్ రైలును 10 నిముషాల పాటు నిలిపివేశారు. ఇదే రైలును పర్కాల వద్ద 26 మంది బి.జె.పి. కార్యకర్తలు కొద్ది నిముషాలు మరల నిలిపివేశారు. శాసన సభ్యునితో సహా వారందరినీ అరెస్టు చేసి తరువాత విడుదల చేయడం జరిగింది. మెదక్ జిల్లా సిద్ధిపేట వద్ద 45 మంది బి.జె.పి. కార్యకర్తలు 25 ఆర్. టి. సి. బస్సుల టైర్లలో గాలి తీసివేశారు. క్రిమినల్ ప్రొసీజరు కోడ్‌లోని 151 సెక్షను ప్రకారం వీరిని అరెస్టు చేసి విడుదల చేయడం జరిగింది.

నిజామాబాదు జిల్లా ప్రెసిడెంటు శ్రీ భూపతిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీ బండారు దత్తాత్రేయల నాయకత్వంలో సుమారు 300 మంది బి.జె.పి. కార్యకర్తలు 2-3-84న ఉదయం సుమారు 9 గంటల సమయంలో జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలకు తీవ్రమైన అంతరాయాన్ని కలిగిస్తూ ఆర్మూరు తాలూకా పర్కిట్ గ్రామం వద్ద రాస్తారోకో కార్యక్రమాన్ని నిర్వహించారు.

అంతేకాక యిదే విధమైన ఆందోళనను జడ్చర్ల వద్ద మరో 16 మంది బి.జె.పి, కార్యకర్తలు మహబూబునగరు వద్ద 62 మంది, నారాయణపేట వద్ద 25 మంది. వెబ్బేరు వద్ద 14 మంది, షాద్‌నగరు వద్ద 56 మంది, దేవరకొండ వద్ద 16 మంది, నల్గొండ వద్ద 10 మంది, నిజామాబాదు వద్ద 25 మంది, కరీంనగరు జిల్లాలోని రామగుండం వద్ద 20 మంది నిర్వహించారు. దేవరకొండ వద్ద 7 ఆర్.టి. సి. బస్సుల టైర్లలో గాలి తీసేశారు. నారాయణపేట వద్ద మినహా మిగతా అన్ని ప్రదేశాలలోనూ కార్యకర్తలందరినీ క్రిమినలు ప్రొసీజరు కోడ్‌లోని 151 సెక్షను క్రింద పోలీసులు అరెస్టు చేసి అటు తరువాత వారందరినీ విడుదల చేశారు.

ప్రజలకు ఎంతో యిబ్బందిని కలిగిస్తూ, వాహనాలను నడుపనీయకుండా శాంతి భద్రతలకు భంగం కలిగించే కార్యక్రమాలలో బి. జె. పి. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నందున క్రిమినలు ప్రొసీజరు కోడ్‌లోని 151 సెక్షను ప్రకారం వారిని అధీనంలోకి తీసుకొనవలసి వచ్చింది. అయితే, మామూలు పరిస్థితి ఏర్పడిన వెంటనే ఆదే రోజున వారందరినీ విడుదల చేయడం జరిగింది.

శ్రీ బి. నమ్మయ్య :— అధ్యక్షా, పర్కాలలో రైలు మార్గమే లేకపోతే రైలు ఎట్లా వచ్చింది?

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— రైలు మార్గమే లేకుండా రైలు ఎట్లా వెడుతుంది? పరకాయ ప్రవేశం చేస్తే తప్ప ఇది సాధ్యం కాదు. సర్ ఇప్పుడు వరంగల్లు

దగ్గర ఆ ప్రాంతంలో జరిగింది. వారిని ఎందుకు అరెస్టు చేశారనేది పాయింటు కాదు కిషన్‌రావుగారు చెప్పినట్లు వారి అలవాటు ప్రకారంగా వాళ్ళ పార్టీ చేసుకునే పబ్లిసిటీ కోసం కాదు. ప్రభుత్వం దృష్టికి వచ్చిన ఈ సీరియస్‌నెస్‌ను ప్రభుత్వం అర్థం చేసుకుని ఎలక్ట్రిసిటీ బోర్డుకు తగిన ఆదేశాలు యిచ్చి ఈ లో వోల్టేజీ ప్రాబ్లెమ్ అరికట్టడం కోసం ఇంతకు ముందు దీని వల్ల ఎవరి మోటార్లయితే కాలిపోయాయో ఆ మోటార్లకు నష్టపరిహారం చెల్లించే విషయం పరిశీలిస్తామని మంత్రిగారు సభలో హామీ యిచ్చారు. రు. 500 నుంచి రు. 1000 ల దాకా తిరిగి ఖర్చు అవుతుంది. ఇది రైతుల పొరపాటు కాదు. ఫ్లక్చ్యుయేషను వచ్చినందువల్ల, ఈ లో వోల్టేజీ వలన మోటార్లు కాలిపోయాయి కనుక, వాటిని రీప్లేస్ చేయడానికి అయ్యే ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం భర్తీ చేయవలసిన అవసరం వున్నది. ఈ విషయం ఆర్థిక మంత్రిగారి దృష్టికి తెచ్చినపుడు వారు సభలో హామీ ఇచ్చారు.ఆ లెక్కలవీ ఎగ్జామినుచేసి ఎంత ఖర్చు అవుతుందో తరువాత చెపుతామని అన్నారు. ముఖ్యమంత్రి గారికి మీ ద్వారా విజ్ఞప్తి చేసేదేమంటే ఫర్ నో ఫాల్ట్ ఆఫ్ ఫార్మర్స్, మోటార్స్ వర్ బరన్డ్. రైతులను ఆదుకోవలసిన అవసరం వున్నది. ఈ కష్టాలను వారి దృష్టికి తీసుకురావడానికి మాత్రమే ప్రధానంగా ఈ జిల్లాలో ఈ ఆందోళన కార్యక్రమం జరిగింది. వారు ఈ విధంగా మోటారు కాలిపోయిన దానికి, వాటిని రీప్లేస్ కోసం కాంపెన్సేషను యిచ్చే దాని కోసం ప్రభుత్వం స్పష్టమైన హామీ యివ్వలేదు.

శ్రీ ఎన్. టి. రామారావు :— పరకాల స్టేషను కాదు. వరంగల్లులోనే రెండవ సారి ఆపారని మనవి చేస్తున్నాను. తరువాత ఎలక్ట్రిసిటీకి సంబంధించినంత వరకు ప్రజలందరిలో చాలా ఆందోళన వున్నది ప్రభుత్వం కూడా ఎన్నోసారులు బాధను వ్యక్తం చేసింది. డిస్ట్రిబూషనులో తప్పులు వుండబట్టే ఈ విధంగా జరుగుతున్నది. నిర్దుష్టంగా చెబుతున్నా కూడా ఈ అవకతవకలు తీరడం లేదు ప్రజలకు అనే బాధను ప్రభుత్వ పరంగా వ్యక్తపరచడం జరిగింది. నాయకులు ఈ విధంగా ఈ కార్యక్రమాన్ని తీసుకోవడం చాలా బాధగా వుంది. ప్రభుత్వం గుర్తించినపుడు ఈ విషయంలో శ్రద్ధ చూపనపుడు మాత్రమే ఆందోళన చేయాలి. ప్రభుత్వ పరంగా ఈ విషయాన్ని చూస్తున్నాము. రైతులకు సంబంధించినంత వరకూ ఈ ఇక్కట్లు గుర్తించాము. ఎన్నోచోట్ల నుంచి ఈ విషయమై ప్రభుత్వ దృష్టికి వచ్చిన సంగతి, వారి సమస్యలు తెలిసినవే. ఈనాడు దీనిని రెక్టిఫై చేసే విధానం పరిశీలిస్తాము. పూర్తిగా ఇకముందు ఇటువంటి దురదృష్టకరమైన ఈ లో వోల్టేజీ రైతుకు యిబ్బంది కలగజేయకుండా దాని విషయంలో చర్యలు తీసుకుంటామని చెబుతున్నాను. ప్రజా సంక్షేమాన్ని కోరిన మన సోదరులు ఈ విధమైన కార్యక్రమాన్ని తీసుకోవడం పట్ల

కేవలం నా బాధను వ్యక్తపరుస్తున్నాను. తెలుసు కాబట్టి మనము అందరమూ కూడా ఆ బాధను తొలగించడానికి కార్యక్రమాలను తీసుకోవాలి గదా, ప్రజా సౌకర్యాలకు యిబ్బంది కలిగించడం మంచిది కాదేమోనని నా భావన. ప్రభుత్వానికి తెలియదని అన్నా, ఈ సమస్యను బుకాయించడం చేసినా, ఇలాంటి ఆంక్షోభన కార్యక్రమం చేయాలి, ప్రభుత్వానికి తెలుసు. తప్పకుండా దాని విషయంలో సవరించడానికి వీలవుతుంది. ఆ విధంగా సవరించడానికి తగినంత కృషి చేయడానికి ప్రభుత్వం సిద్ధంగా వుంది. ఆ స్థితిగతులను పరిశీలించి మరొకసారి ఈ విషయాలు తెలియజేస్తాను. విద్యుచ్ఛక్తి మంత్రిగారి దృష్టికి కూడా ఈ విషయాలు తీసుకురావడం జరిగిందని గౌరవ సభ్యులు చెప్పారు. వారిని కూడా పరిశీలించనివ్వండి. ఈ విషయమై ఏ రకమయిన చర్యలు తీసుకుంటున్నారో తెలియజేయనివ్వండి.

Mr. Speaker :— Now, let us take Calling Attention notice postponed from 27-2-1984.

Calling Attention Matters.

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq., Nizamabad Dist.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, పుల్లి లక్ష్మయ్య నిజామాబాదు జిల్లా, దోనుకొండ తాలూకా, తుజాల్‌పూరు గ్రామానికి చెందిన హరిజనుడు. అతని వయసు 20 సంవత్సరాలు. ఆరని తండ్రి స్వర్గీయ నరసయ్య.

24-1-1984 తేదీ అర్ధరాత్రి ఘంటారు 2-00 గం. సమయంలో శ్రీ నక్కా గుట్టయ్య ఇంటి ముందు సదరు లక్ష్మయ్యను కానాటి బాలమల్లు, దోనకంటి మల్లయ్య, మెట్టు నారాయణ, దోనకంటి యెల్లయ్య అనే నలుగురు నిందితులు కొడుతున్నారు. ఆ గ్రామానికి చెందిన నక్కా గుట్టయ్య యింట్లో ఆ హరిజన బాలుడు దొంగతనం చేశాడని అందుచేత అతన్ని కొడుతున్నామని చెప్పారు.

ఆ హరిజన బాలుడు దొంగతనం చేస్తూ వుండగా పట్టుకొన్నట్లు ఆరోపించారు. లక్ష్మయ్యను కొట్టవద్దని నక్కా గుట్టయ్య సలహా యిచ్చిన మీదట నిందితులు అతడ్ని గ్రామ చావడి వద్దకు తీసుకొని వెళ్ళారు. అక్కడ ఈ నలుగురు నిందితులకు మరో 15 మంది తోడయ్యారు. వీరందరూ కలిసి లక్ష్మయ్యను గ్రామ చావడి కెదురుగావున్న వేప చెట్టుకు కట్టివేసి అతడ్ని నిర్దాక్షిణ్యంగా కొట్టారు. వేకువ జామున ఘంటారు 5-00గం. సమయంలో వారు కిరోసిన్ తెప్పించి దానిని లక్ష్మయ్య మీద పోసి నిప్పు అంటించారు. తత్ఫలితంగా లక్ష్మయ్య అక్కడే నేల మీద కుప్ప కూలిపోయాడు.

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq , Nizamabad Dist.

గ్రామ నౌకర్లు వాకలి వాలనరసయ్య, చేప్యాల ఎల్లయ్య బీబీపేట పోలీసు అవుట్ పోస్టుకు వెళ్ళి ఆ అవుట్ పోస్టుకు ఇన్‌చార్జిగా వున్న 512 నెంబరు పోలీసు కానిస్టేబులుకు ఈ సంఘటనను గురించి తెలియజేశారు. 512, 979 నెంబరు పోలీసు కానిస్టేబుళ్ళు నేర స్థలానికి వచ్చి లక్ష్మయ్యను గ్రామ చావడికోనికి తరలించగా అతను అక్కడ ఉదయం సుమారు 7.00 గం. సమయంలో చనిపోయాడు. అందుమీదట 512 నెంబరు పోలీసు కానిస్టేబులు దోనకొండ పోలీసు స్టేషనుకు వెళ్ళి ఈ విషయాన్ని పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరుకు తెలిపాడు. పోలీసు సబ్-ఇన్‌స్పెక్టరు ఐ. పి. సి. 302 సెక్షను క్రింద 15/84 నెంబరు నేరంగా ఒక కేసును రిజిష్టరు చేసుకున్న మీదట దర్యాప్తు నిమిత్తం వెంటనే నేర స్థలానికి వెళ్ళాడు. సంబంధిత సర్కిలు ఇన్‌స్పెక్టరు పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు కూడా నేర స్థలానికి చేరుకుని దర్యాప్తును పర్యవేక్షించారు. మృత దేహానికి సంబంధించిన శవపంచాయతీని సర్కిలు ఇన్‌స్పెక్టరు నిర్వహించారు. శవ పరీక్ష జరిపిన వైద్యాధికారి కారిన గాయాల ఫలితంగా ఏర్పడిన షాక్ వల్ల లక్ష్మయ్య మృతి చెందినట్లు అభిప్రాయపడ్డారు. గ్రామంలోని తగాదాల వల్ల విందితులయిన వ్యక్తులకు మృతుని మీద కక్ష వున్నట్లు విచారణల్లో తేలింది. సాక్ష్యాధారాలను బట్టి 19 మంది నిందితులను గుర్తించగా అందులో 18 మందిని అరెస్టు చేయడం జరిగింది. ఆ తరువాత వారిని జిల్లా సెషన్సు జడ్జి బెయిలు మీద విడుదల చేశారు. నిందితులకు మంజూరయిన బెయిలును రద్దు చరచవలసినదిగా కోరుతూ హైకోర్టుకు అప్పీలు చేయడం జరుగుతున్నది. పరారీలో వున్న నిందితుడు కోమటి బాలరాజయ్యను అరెస్టు చేసేందుకై ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.

ముఖ్యమంత్రిగారు 6-2-84 తేదీన తుజాల్‌పూర్ గ్రామాన్ని సందర్శించి మృతుని తల్లి శ్రీమతి పుల్లి రాజవ్వకు రూ. 10,000/- ల ఎక్స్‌గ్రేషియా చెల్లింపును ప్రకటించారు. ఆ మొత్తాన్ని 7-2-84 తేదీన ఆమెకు చెల్లించడం జరిగింది.

ఇప్పుడు ఈ కేసును సి.బి.సి.ఐ.డి. వారు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ బి. నర్సయ్య :— అధ్యక్షా, ఇప్పుడు ముఖ్యమంత్రిగారు ఆ గ్రామాన్ని సందర్శించి, అక్కడి ఒక హరిజన యువకుడు చనిపోయిన దానికి సానుభూతి చూపించడం చాలా సంతోషం. కానీ ముఖ్యమంత్రిగారి ప్రకటన ప్రకారంగా అక్కడ జరిగినటువంటి వాస్తవాలు వేరుగానూ, ఆఫిషియల్‌గా వారికి ఇచ్చిన రిపోర్టు వేరుగానూ వున్నది. దానిలో యీ యువకుని పైన కావాలని దొంగతనము నేరము మోపి అతనిని తీసుకువచ్చి ఒక చెట్టుకు కట్టివేసి కిరోసిను పోసి కాల్చి చంపడం జరిగింది. కానీ అసలు ఆ వాడలోపల యీ హరిజనుడు కొంచెం తెల్లబట్టలు వేసుకుని నాగరికత కలి

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq., Nizamabad Dist.

గిన మనిషి. అక్కడ వున్న అగ్రకులస్థుల భూమికి, ఇతని భూమికి తగాదా ఏర్పడడం వల్ల ఆ తగాదా రగులుతూ వుంది. ఈ పుల్లి లక్ష్మయ్య చనిపోవడానికి 3 రోజుల ముందు చంద్రయ్యగౌడ్ అతనిని చంపుతానని బెదిరించాడు. ఈ విషయం పోలీసులకు రిపోర్టు యిచ్చాడు. కానీ అతనికి ప్రొటెక్షన్‌గా రక్షణ కల్పించలేదు. 24 వ తేదీన రాత్రి 2 గంటలకు పొలం దగ్గరకు పోయి నీళ్ళు పెట్టి వస్తుంటే దారి కాచి దాదాపు 30 మంది తీసుకుపోయి గ్రామ చావడి దగ్గర చెట్టుకు కట్టి కిరసనాయిలు పోసి కాల్చి చంపడం జరిగింది. అతను దొంగ కాదు, హరిజనుడు. హైదరాబాదు నుంచి హరిజన కులాలకు సంబంధించిన సంక్షేమ సంఘానికి చెందిన ప్రతినిధులు కూడా అక్కడకు పోవడం జరిగింది. ఇది కావాలని అగ్రవర్ణాల వాళ్ళు ఒక హరిజనుని మీద చేసిన అత్యాచారం. హింసాత్మకంగా చేసిన క్రియ ఇది. మరి హరిజనులకు రక్షణ లేదనేది దీని ద్వారా తెలుస్తున్నది. ఒక మనిషి చనిపోవడం, ముఖ్యంగా కాల్చి చంపడం అనేది కిరాతక, అమానుష చర్య. నిర్దాక్షిణ్యంగా చెట్టుకి కట్టి కాల్చి చంపడం అనేది దారుణమైన చర్య. మాకు తెలిసి జగన్నాధరాజు అనే అతనిని కూడా అరెస్టు చేయడం జరిగింది. కానీ మిగతా నిందితులను అరెస్టులో ఉంచారు. అతనిని మాత్రం దర్జాగా ఆయన ఇంటికి పోయి భోజనం చేసుకురావడానికి పర్మిషను ఇవ్వడం జరిగింది. మరి ముఖ్య మంత్రిగారి సమాచారం ప్రకారం 18 మందిని అరెస్టు చేశామని, ఇంకొక కోమటి బాలరాజయ్య అరెస్టు అవలేదని చెప్పారు. కానీ ఈ కేసు బనాయించిన విషయంలో అసలు వాళ్ళను తప్పించి ఏదో కొంత మందిని కేసులో కల్పించి పెట్టినట్లు నేను భావిస్తున్నాను.

ఈనాడు హరిజనులపై జరిగే అత్యాచారాలపైన కానీ, హరిజనులకు రక్షణ 11-00 a.m
కల్పిస్తామనే వాగ్దానం ప్రకారంగా గాని ఈనాడు నిజంగా దానిపైన చర్య తీసుకోవడానికి, ప్రభుత్వం కావాలనుకుంటే ఒక హైకోర్టు జడ్జిచేత విచారణ జరిపిస్తే తప్పకుండా దీనిలో నిజానిజాలు తెలిసే అవకాశం వుంటుంది. కేవలం పోలీసులు యిచ్చే రిపోర్టు పైన ప్రభుత్వం ఆధారపడి వుంటుంది. ఈనాడు హరిజనులలో నిరాశ, నిస్పృహ చాలా వున్నది. ఈనాడు ఆ గ్రామంలో వున్న హరిజనులు ఘోరంగా బాధపడుతున్నారు. న్యాయ విచారణ జరిపించి సరైన రక్షణ కల్పించడానికి చర్య తీసుకోవాలని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, ఇంత దారుణమయిన సంఘటనలు వరుసగా జరుగుతున్నాయి. గత సంవత్సరమే హైదరాబాదు సిటీలో బలరామ్ అనే హరిజన యువకుడు ఒక అడ్వకేటు యింటిలో హత్య చేయబడ్డాడు. దానిలో హరిజనులకు ఒక

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq., Nizamabad Dist.

సంతృప్తికరమయిన పరిష్కారం ప్రభుత్వం చూపలేక పోయింది. ఈ సంఘటన చూడడానికి విడిదిగా, ఒంటరిదే కావచ్చు. మొత్తం రాష్ట్రాన్ని, హరిజన క్యాస్టును బాగా కదిలించ చేసిన దారుణ సంఘటన ఇది. లా అండ్ ఆర్డర్ సమస్యగానో లేక పోతే మరొక రకంగా చూడడానికి వీలులేదు. సివిల్ ప్రొటెక్షన్ రైట్స్ అనేవి మనకు వున్నవి. అయినప్పటికి కూడా అమలులోకి ఎక్కడా రావడం లేదు. గ్రామ సీమలలో హరిజనులు, గిరిజనులు, ఇతర బలహీన వర్గాల మీద నిరంతరం దాడులు జరుగుతున్నాయి. వీటికి కారణం ధనిక వర్గాల వారు దీనికి క్యాస్టు ఫీలింగ్స్, ఇతర ఫీలింగ్స్ ఇవి అని పిలువబడుతున్నవి. ఏది అయినా ఈ పరిస్థితి కొనసాగడానికి వీలులేదు. ఇది ఒక్క లక్ష్మయ్య సమస్యే కాదు. ఈ సమస్య మొత్తం హరిజన, గిరిజన, ఇతర దళిత వర్గాలకు సంబంధించిన సమస్యగా తీసుకుని పరిష్కరించాలి. ఆ యూనియన్ నాయకుడు, హరిజన సంక్షేమ శాఖకు సంబంధించిన వారు వెళ్ళి, కమీషనర్ గారితో మాట్లాడి వచ్చి నాతో వివరాలు చెప్పారు. వారు వెలిబుచ్చిన అభిప్రాయం, స్థానిక పోలీసులు, ఈ నేరస్థులకు పుద్దతుగా వున్నారని, వారికి న్యాయం జరుగదు. ఇందులో అనేక రకాలయిన కుంభకోణాలు వున్నాయి. ఈ సందర్భంలో ముఖ్యమంత్రి కాస్తా చొరవ తీసుకుని చూడమని చెప్పారు. ముఖ్యమంత్రిగారు అక్కడికి వెళ్ళి చూసి రావడంలో చాలా మంచి పని చేశారు. కాంగ్రెస్ వారి హయాంలో ఇలాంటి సంఘటనలు చాలా జరిగాయి. ఉదాహరణకు కంచికచర్ల సంఘటనలో వారు చూసిన పాపాన పోలేదు.... కావీ ఏది అయినా దానిని చూసి సంతృప్తి పడడం పొరపాటు. ఈనాడు సాంఘిక, ఆర్థిక పరిస్థితులలో, సమాజంలో ఈ బడుగు వర్గాలలో పెరుగుతున్న అసంతృప్తికి ఇలాంటి సంఘటనలు, ఏ ఒక్కటి తోడుఅయినా ఎప్పుడు అగ్నిపర్వతం కాలి బ్రద్దలు అవుతుందో తెలియని సున్నితమైన పరిస్థితి మన రాష్ట్రంలో వుంది కాబట్టి తీవ్రమైన చర్య తీసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ డి. మునుస్వామి (కోదుమూరు) :— అధ్యక్ష, ముఖ్యమంత్రిగారి స్టేట్ మెంట్ విన్న తరువాత ఏమి సంతృప్తికరంగా లేదు. ప్రత్యేకంగా హరిజనులపై మోస్ట్ అన్ సివిలైజ్డ్ యాక్షన్ జరుగుతున్నదని, కాంగ్రెస్ వారి హయాంలో కూడా ఇట్లా జరిగాయని మిత్రులు ఓంకార్ గారు చెప్పారు. బహుశ వారికి జ్ఞాపకం వుండక పోవచ్చు. కంచికచర్లలో ఈ సంఘటన జరిగినప్పుడు, పార్లమెంటులో వచ్చిన సంఘటనలు జ్ఞాపకం వుందో, లేదో చెప్పలేదు. వీరు కాంగ్రెస్ పార్టీ గురించి చెప్పారు. తరువాత ముఖ్యమంత్రిగారు కేవలం 10 వేల రూపాయలు ఎక్స్‌గ్రేషియా నొమ్ము యిచ్చామని సంతృప్తిపడితే మంచిది కాదు. ఇటువంటి సంఘటనలు జరుగకుండా చూడడానికి ఏమి చర్యలు తీసుకుంటారు? ఇది ముఖ్యం. ఇంతవరకు కూడా ప్రిసి

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq., Nizamabad Dist.

డెంట్సు వున్నాయి. దొంగతనం చేసినారని, పాత కక్షలు వున్నాయని చెబుతున్నారు. పాత కక్షలు వున్నా, దొంగతనం చేసినా కాని చట్టం లేదా? చట్ట ప్రకారంగా చర్య తీసుకోవచ్చు గదా! 20 సంవత్సరాల హరిజన యువకుణ్ణి చెట్టుకు కట్టి వేసి, కిరసనాయిలు మంట బెట్టడం అనేది ఏమి నాగరికత? ముఖ్యమంత్రిగారు ఆ స్థలానికి వెళ్ళినపుడు 11సంవత్సరాల మంజుల అనే హరిజన బాలిక ఎవిడెన్సు ఇచ్చిందని విన్నాము. ఓంకార్‌గారు చెబుతున్నారు. పోలీసుల కుమ్మక్కు వుందనే విషయం కూడా అక్కడ ఆ పరిస్థితులలో వచ్చింది. కాబట్టి కేవలం ఏదో సి.బి.సి.ఐ.డి.కి యిచ్చినాను, వాళ్ళు ఎంక్వయిరీ చేస్తున్నారు అంటే. వారి చేతులలో పడితే నిజమయిన సత్యము బయటికి రాదు. మీరు పదిరికుప్పం విషయంలో ఇదే చేశారు. సి.బి.సి.ఐ.డి.కి యిచ్చారు. ఇండ్లు కాలిపోయి, మనుషులు కాలిపోయారు. అంతా నాశనం అయిపోయింది. మరి ఈ రోజు వరకు ఆ సంఘటనలపై ఏమీ జరుగలేదు. ఇప్పుడు ఓంకార్‌గారు చెప్పినట్లు అడ్వకేటు ఇంటిలో వుండే బలరామ్ అనే యువకున్ని కాల్చి చంపారు. ఆ రోజు ఇదే ప్రశ్న వేస్తే సబ్జుడీస్ అన్నారు. ఈ రోజు వరకు సబ్జుడీస్ ఏమయినా వున్నదా, లేదా? తెలుగుదేశం ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి విపరీతంగా ఈ అత్యాచారాలు జరుగుతున్నాయి. మొన్ననే కాస్ట్ గోదావరిలో కూడా ఇటువంటి అత్యాచారాలు జరిగాయి. కాబట్టి నేను ముఖ్యమంత్రి గారిని ప్రత్యేకంగా కోరడం ఏమంటే, ఏదో జరిగింది, జరిగిన దానికి సంతాపం వెలిబుచ్చాను, డబ్బు యిచ్చాను, ఆంటే చాలదు. ఇటువంటి విషయాలు ఉత్తరోత్రా జరగకుండా ఏమి చర్యలు తీసుకుంటారు?

శ్రీ ఎమ్. జె థామస్‌చౌదరి (డిచ్చిపల్లి) :— అధ్యక్షా, తుజాల్‌పూర్ గ్రామములో, నిజంగా మా జిల్లాలో ఈ విధంగా జరగడం, వెంటనే ముఖ్యమంత్రిగారు పోవడం, పోలీసు పెరిఫికేషను చేయడం, నేరస్థులను అరెస్టు చేయడం వలన, నిజంగా పోలీసు శాఖను ప్రశంసించవలసిందే. అంతేగాకుండా ముఖ్యమంత్రిగారు త్వరగా అక్కడకు పోయి, చర్య తీసుకుని నిజానిజాలు తెలుసుకుని, పర్సనల్‌గా ఎంక్వయిరీ చేసి, ఎక్స్‌గ్రేషియా ప్రకటించడం చాలా ప్రశంసించవలసిందే. కాంగ్రెస్ హయాంలో హరిజనుల మీద హత్యాచారాలు జరిగాయి. ఒకసారి వెనుకకు తిరిగి చూసుకుంటే అర్థం అవుతుంది. ఏదో ఒక యిన్సిడెంటు జరిగిందని, తెలుగుదేశం పార్టీ హయాంలో హరిజనుల మీద దౌర్జన్యం జరుగుతున్నదనే దానితో నేను ఏకీభవించడం లేదు. కనుక నేను ముఖ్యంగా చెప్పేది, మన పోలీసు శాఖకు వున్న పవర్స్ ఏమిటంటే, ఇన్వెస్టిగేషను చేసి ఎవిడెన్సు తీసుకుపోయి, కోర్టు ముందు పెట్టడమే వుంటుంది. తరువాత ఈ ఎవిడెన్సు చెప్పేటప్పుడు గ్రామస్థులు రాజీపడో, కాళ్ళు, వీళ్ళు కుమ్మక్కు అయ్యో, వాళ్ళతో రాజీపడో ఏదో విధంగా కేసును శిక్ష పడకుండా చేసుకునే విధంగా ప్రవర్తి

re : Harassment and killing of a Harijan youth by high caste landlords in Thujalpur, Donakonda Tq., Nizamabad Dist.

స్తారు. కనుక ఎవిడెన్సు డ్రాప్ కాకుండా కోర్టులో కూడా, సాక్ష్యాలను, వాటిని గట్టిగా సమర్థవంతంగా నిర్వహించేటట్లు ముఖ్యమంత్రిగారు హామీ యిస్తారా?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, ఇది ఒక ప్రత్యేకమైన తరహాలో, పబ్లిక్ మీద నట్ట నడి గ్రామంలో పట్టపగలు చెట్టుకు కట్టి వేసి తగులబెట్టి చంపిన సంఘటన. కనుక, ఇది ఏదో మామూలుగా తీసివేయకుండా లా అండ్ ఆర్డర్ సిట్యుయేషన్‌ను పూర్తిగా వారి స్వాధీనంలోకి తీసుకుని, సాధారణమైన పద్ధతులలో విచారించి, ఆలోచించవలసియున్నది. ఈ సంఘటనలు ముందు ఆపాలంటే దీని యొక్క విచారణా క్రమం స్పెషల్ పద్ధతులలో చేసి, వాళ్ళను కఠినం నాసా క్రింద బుక్కు చేసి అయినా కొంతకాలం పెట్టాలి. పలుకుబడి, డబ్బు వున్న వాళ్ళు శిక్ష పడకుండా తప్పించుకునే అవకాశం వున్నది. ప్రభుత్వం ఆ అధికారం చేసిన వాళ్ళను ప్రభావింప చేయకుండా ఖచ్చితంగా నాసా క్రింద అరెస్టు చేసి, శిక్షించవలసిన అవసరం వున్నదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— గౌరవనీయులైన సభ్యుల అభిప్రాయాలతో నేను ఏకీభవిస్తున్నాను. ఏది ఏమయినప్పటికి ఎప్పుడో గత యుగాలలో యిటువంటి దారుణాలు జరిగినవని విన్నప్పుడు మనకు ఎంతో బాధ కలిగించేది. రాళ్ళతో కొట్టి చంపారో, లేకపోతే కాల్చి చంపారో అని తెలుసుకున్నప్పుడు, ఈ నాటికి కూడా ఇటువంటి దురదృష్టకరమైన సంఘటనలు మన రాష్ట్రంలో జరుగుతున్నందుకు నేను ఎంతో బాధను వ్యక్తం చేస్తున్నాను. ఇవి నాగరికత సమాజంలో జరుగవలసినవి కాదు. ఏదయినా దొంగతనం చేస్తే దానికి తగిన మార్గాలు వున్నాయి. పోలీసు వారికి అప్పజెప్పవచ్చు. వారిని విచారించమనవచ్చు. కేవలం చట్టాలను మన చేతులలోకి తీసుకుని, సాటి ఒక హరిజన బాలకుణ్ణి హింస పెట్టడమో, కాల్చడమో అనేది చట్టంగా దౌర్జన్యకరమైన విధానమని గౌరవ సభ్యులకు తమ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ విషయంలో 10 మంది సాక్షులు చెప్పిన విషయాలను రికార్డు చేయడం జరిగింది. ఇందులో గౌరవనీయులైన సభ్యులు చెప్పిన, ఆ అమ్మాయి యిచ్చిన వివరాలను సేకరించడం జరిగింది.

నేను అక్కడకు వెళ్ళినపుడు ఏమి జరిగిందీ ఆ అమ్మాయి చెప్పిన విషయం కూడ రికార్డు చేయడం జరిగింది. ఇప్పుడు ఏదో యాంటీకరప్షన్ వారికి దీనిని దర్యాప్తు చేయవలసినదిగా మామూలుగా రిఫర్ చేయడం జరిగింది కాని బడుగు వర్గాలకు గాని, హరిజనులకు గాని సముచితమైన న్యాయం జరుగుతుందని దృఢవిశ్వాసం కలిగించడం ప్రభుత్వ బాధ్యతగా నేను భావిస్తూ ఈనాడు దీనిని జుడీషియల్ ఎంక్వయిరీ జరిపిస్తానని

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇంకొక కేసు విషయం చెప్పారు. బలరామ్ అనే అతను ఏదో క్షయ వ్యాధితో బాధపడుతున్నట్లు మెడికల్ రిపోర్టు. దీనిని నమ్మకుండా మరొకసారి మెడికల్ రిపోర్టుకి పంపిస్తే క్షయ వ్యాధివల్ల కాదు కేవలం దెబ్బలు కొట్టుట వల్ల మరణించారని మెడికల్ రిపోర్టు వచ్చింది. కాబట్టి ఈ కేసు దర్యాప్తును న్యాయ విచారణకు పంపడం జరుగుతుంది ఏ విషయాన్ని ప్రభుత్వ పరముగా ఉంచే ఖించడం జరగదు అని ప్రకటిస్తూ హరిజన బాలుడిని కొల్చి చంపారన్న విషయాన్ని న్యాయ విచారణ జర్పిస్తానని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను.

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్ష, ఖమ్మం జిల్లా, మామిళ్ళగూడెంలోని పెయింట్ జాన్స్ అప్పరు ప్రయిమరీ స్కూల్లో మహమ్మద్ అహమద్ షరీఫ్ అనే అబ్బాయిని 2-9-1982 తేదీన 3వ తరగతిలో బోర్డరు - విద్యార్థిగా చేర్చుకొన్నారు. అదే స్కూల్లో ఆ అబ్బాయి 4వ తరగతి చదువుతూ వుండగా 1983 ఆగస్టు నెలలో ఆ అబ్బాయి తండ్రి అయిన శ్రీ మహమద్ జహంగీర్ షరీఫ్ ప్రిన్సిపాలును కలుసుకొని, తాను గల్ఫ్ దేశాలకు వెళుతున్నాననీ, తన అబ్బాయిని జాగ్రత్తగా చూసుకోవలసిందని ప్రిన్సిపాలును కోరాడు. విద్యార్థి అహమద్ షరీఫ్ 25-10-83 తేదీ లగాయతు ఆ స్కూలు నుండి పరారు అయినట్లు తెలిసింది. ప్రిన్సిపాలు ఆ అబ్బాయిని ఒక హోటల్లో కనుగొని 7-1-84న తిరిగి హాస్టలుకు తీసుకొచ్చాడు. ఆ అబ్బాయి 10-1-84 తేదీ వరకు హాస్టల్లో వున్నాడు. ఆ తేదీ నుండి మళ్ళీ పరారు అయ్యాడు.

స్కూలు అధికార్లు అందజేసిన సమాచారాన్ని బట్టి ఆ అబ్బాయి హాస్టలుకు చెందిన వస్తువులను, ఇతర బోర్డర్ల వస్తువులను దొంగిలించే వాడనీ అలా దొంగిలించిన వస్తువులను అమ్మగా వచ్చిన డబ్బును ఖర్చుపెడుతూ వుండే వాడనీ తెలుస్తున్నది. స్కూలు, హాస్టలు అధికారులు పదేపదే మందలించినప్పటికీ ఆ అబ్బాయి ఆ చెడు అలవాటును వదులుకోలేదని ఆ అధికారులు చెప్పారు.

బోర్డరుగా ఆ అబ్బాయిని చేర్చుకొన్న తరువాత తమ అనుమతి లేనిదే ఆ అబ్బాయి హాస్టలు ఆవరణ వదలి వెళ్ళకుండా చూసే బాధ్యత, ఆ అబ్బాయి కనపడకుండా పోయిన వెంటనే అతన్ని కనుగొనడానికి అన్ని విధాలా ప్రయత్నించవలసిన బాధ్యత ఆ స్కూలు/హాస్టలు అధికారుల మీద వున్నది. ఆ అబ్బాయి కనిపించకుండా పోయినట్లు తెలిసిన తరువాత చాలా రోజుల వరకు స్కూలు/హాస్టలు అధికార్లు ఆ విష

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

యాన్ని గురించి అబ్బాయి తలిదండ్రులకు/సంరక్షకులకు తెలియజేయడానికి గాని, పోలీసు వారికి ఫిర్యాదు చేయడానికి గాని ఎట్టి చర్య తీసుకున్నట్లు లేదు. ఆ అబ్బాయి తండ్రి విదేశాలకు వెళ్ళాడని, ఆయన అడ్రసు తమకు తెలియదని స్కూలు అధికారులు చెపుతున్నారు. అయినప్పటికీ, ఆ అబ్బాయి తండ్రి ఇచ్చిన హైదరాబాదు అడ్రసుకు తెలిపి వాకబు చేయడానికి కూడా స్కూలు అధికారులు శ్రద్ధ తీసుకోలేదని స్పష్టమవు తున్నది. స్కూలు హాస్టలు అధికారుల వల్ల జరిగిన లోటుపాట్లకు సంబంధించి, అలాంటి తీవ్రమయిన విషయంలో వారు చూపిన ఉపేక్షను గురించి విచారణల ద్వారా తెలుకోవలసి వుంది.

కనిపించకుండా పోయిన ఆ అబ్బాయి ఆచూకీ తెలుసుకోవడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఇప్పుడు చెప్పిన సమాచారం ప్రకారం చూస్తే విద్యార్థి శివ తరగతిలో వున్నాడు. విద్యార్థి దొంగతనం చేసి బయటకు అమ్ముకొనడానికి వెళ్ళారని సమాచారం చెప్పారు. మొదట స్కూలు నుంచి తప్పిపోయినపుడు ఇలా పిల్లవాడు తప్పిపోయాడని పోలీసు స్టేషనులో కంప్లెయింటు యివ్వలేదు. రెండవ సారి పోయినపుడు యివ్వలేదు. విద్యార్థుల తలిదండ్రులు లేనట్లయితే ఎవరిని కాంటాక్టు చేయాలనేది పిల్లలు స్కూలులో చేరినపుడు వివరాలు వ్రాసుకొంటారు. ఆ పిల్లవాని తలిదండ్రులు విదేశాలకు వెళ్ళారు కాబట్టి అడ్రసు తెలియలేదని చెప్పినపుడు మనము ఎట్లా నమ్ముతాము? ఎవరికి చెప్పలేదు. పోలీసు స్టేషనులో కంప్లెయింట్ యివ్వలేదు. తలిదండ్రులు వెళ్ళి అడిగితే మీ పిల్లవాడు ఎక్కడికో పోతే మమ్ములను ఏమి చేయమంటారు అని బాధ్యతారహితముగా మాట్లాడారు. ఖచ్చితముగా సమాధానం చెప్పవలసిన బాధ్యత వారిపైన వుంది. వారిపైన ఎంక్వయిరీ చేయాలని పంపామంటున్నారు. విచారణ చేయడం ఏమిటి? ఖచ్చితముగా కన్పిస్తున్నది. రూల్సు ప్రకారం పిల్లలను స్కూలు ప్రెమిసెస్ నుంచి బయటకు పోనివ్వకూడదు. ఈ పిల్లవాడు ఇలా పోయాడనే వార్త పత్రికలలో రాగానే మిగతా హాస్టల్స్‌లో వున్న పిల్లల తలిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. మిగతా ఇన్‌స్టిట్యూషన్సు విషయంలో ఏ విధమయిన చర్యలు తీసుకొంటున్నారో చెప్పాలని కోరుతున్నాను.

శ్రీమతి జి. మాధవి :— విద్యా సంస్థలలో విద్యార్థులను జాగ్రత్తగా చూసి శిక్షణ యివ్వవలసి వుండగా బాధ్యతారహితముగా హాస్టలు వార్డెను, స్కూలు ప్రిన్సిపాలు ప్రవర్తించడం చాల దురదృష్టకరం. ప్రతి నెల ఆ పిల్లవాని తలిదండ్రులు రు. 200లు పంపిస్తున్నారని చెప్పారు. ఈ పిల్లవాడు నిద్రలో పళ్ళు కొరికే అలవాటు వుంటే ఈ పిల్లవాడిని షాక్ ట్రీట్‌మెంట్‌కు పంపిస్తే ఆ పిల్లవాడు మూర్ఛపోయాడు అనేది

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

తెలియజేయ లేదు. ఆడిగిన వారికి ఏ సమాచారం యివ్వకపోవడం చాల ఆందోళన కలిగించే ఓషయం. వారిపైన సరియైన చర్య తీసుకోవాలి. ఆ పిల్లవాడిని వెతికించే బాధ్యత వారిపైన వుంది. న్యాయ విచారణ ఆయ్యే లోపల బాధ్యతారహితముగా ప్రవర్తించిన వారివి సస్పెందు చేయాలని మనవి చేస్తున్నాను.

[illegible]

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— అధ్యక్ష, ముఖ్యమంత్రిగారు తాము చదివిన స్టేట్‌మెంట్‌లో యీ సంఘటన జరిగిన అనంతరం ప్రిన్సిపాలుగాని లేకపోతే హాస్టలుకు సంబంధించిన ఆధికారులు గాని ఆ పిల్లవాడి తల్లిదండ్రులకు గాని యితర అధికారులకు గాని తెలుపలేదని చెప్పారు. ఇంకొక విషయం. తలిదండ్రులు స్వయంగా వెళ్ళి యీ విషయం హాస్టల్లో తెలుసుకున్న తరువాత ప్రిన్సిపాలు గారిని ప్రశ్నిస్తే ఆయన ఇచ్చిన సమాధానం విడ్డూరంగా వుంది. మేము దేవుళ్ళమా మా వద్ద ఏమైనా మంత్రదండం వుందా, మీ యిష్టం వచ్చిన చోట పోయి చెప్పుకోండి అని చెప్పడం జరిగింది. ఇది పైవేటు యిన్‌స్టిట్యూషను, దానికి రెప్యుటేషను వుండబట్టి బహుశ తలిదండ్రులు తమ పిల్లవాడిని ఒక సంవత్సరం క్రితం నెలకు రెండు వందల రూపాయలు ఖర్చు చేసి 12 సంవత్సరాల పిల్లవాడు అయినప్పటికీ అక్కడ వారికి అప్పగించడం జరిగింది. రెండవ సంవత్సరం ఆ పిల్లవాడు సక్రమంగా ప్రవర్తించడం లేదు, దొంగతనానికి అలవాటు పడిపోయాడు అని యిప్పుడు సాకులు చెప్పడం ఏమాత్రం సహేతుకంగా కన్పించడం లేదు. రెండవది, తలిదండ్రుల దృష్టికి వచ్చిన తర్వాత యీ విషయం ఎన్నోసార్లు అధికారుల దృష్టికి వ్రాత పూర్వకంగా తీసుకువెళ్ళారు. ముఖ్యమంత్రి

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

గారిని కలిసే ప్రయత్నం చేశారా, లేదా అనేది వేరే సంగతి. కాని అధికారుల దృష్టికి తెచ్చారు. అధికారులు తీసుకున్న చర్య యేమిటి? ఈ ప్రిసిపాలును యింటరాగేట్ చేయడానికి ప్రయత్నం చేశారా? వార్డెను వల్ల ఏమైనా తప్పిదం జరిగిందా? అనే విషయాలు తెలుసుకోడానికి ప్రయత్నం చేశారా? వారు చదివిన స్టేట్‌మెంట్‌లో ఆ వివరాలు బయటకు రాలేదు. దయచేసి చెప్పాలని కోరుతున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అధ్యక్ష, ముఖ్యమంత్రిగారి సమాధానం విన్న పిదప్పట ఒక అనుమానం వస్తున్నది. దొంగతనానికి అలవాటు పడింది ఈ పిల్లవాడా లేక యీ స్కూలు నడిసేవారా? ఎందుకంటే రెండు నెలలు పిల్లవాడు లేక పోతే వాడి జీతం దొంగతనంగా తీసుకుని కనీసం తలిదండ్రులకు చెప్పకుండా పోలీసులకు రిపోర్టు చేయకుండా వున్నారు గాబట్టి మొదట దొంగతనం చేసింది వీరు. వారిని తక్షణమే అరెస్టు చేయవలసిన అవసరం వుంది. అరెస్టు చేసి చార్జిషీటు చేయవలసిన అవసరముంది. పిల్లవాడు దొంగతనానికి అలవాటుపడితే ముందు తలిదండ్రులకు తెలుపాలి, మీ అబ్బాయికి బ్యాడ్ కేరక్టరు వుంది, మా హాస్టల్లో వుంచము, వార్నింగు యిస్తున్నామని. రెండవసారి కూడ తెలిపినప్పుడు ఒకవేళ తలిదండ్రులు ఒప్పుకోక పోతే మనిషిని యిచ్చి పిల్లవాడిని తలిదండ్రుల వద్దకు పంపించాలి. మామూలుగా ఏ స్కూలు అయినా చేయవలసిన పని, ముందు తలిదండ్రులకు తెలిపి, వార్నింగు ఇచ్చి, వారు వచ్చి తీసుకువెళ్ళకపోతే ఒక ఎస్కార్టును యిచ్చి యింటి వద్ద వదిలిపెట్టుమని చెబుతారు ఈ విషయములో ఆ రెండు పనులు జరుగలేదు, స్కూలు మేనేజ్‌మెంట్ తరపున. అబ్బాయి ఫోటో చూస్తే, కుర్రాడు చాలా ముచ్చటగా వున్నాడు, ఈ బిడ్డ తప్పిపోయిన తరువాత ఆంధ్రభూమిలో అబ్బాయి ఫోటో వచ్చింది, పత్రికల్లో వార్త వచ్చింది,అప్పుడు ప్రభుత్వం రంగములోకి దిగింది. ప్రభుత్వానికి తెలియదు అనవచ్చు, మేనేజ్‌మెంట్ బాధ్యతను ప్రత్యేకంగా విచారించవలసిన అవసరం లేదా? ముఖ్యమంత్రిగారి రిపోర్టు ప్రకారం, మేనేజ్‌మెంట్ They have failed in their duty in informing the parents, in reporting to the police and taking action in time. అందువల్ల మేనేజ్‌మెంట్ మీద వెంటనే యాక్షను తీసుకోవలసిన అవసరం ఎంతైనా వుంది. వారు ఆ డబ్బులు తీసుకోవడం ద్వారా దొంగతనం చేసినట్లు తేలిపోయింది. పిల్లవాడి వయస్సు చిన్నది, ప్రభుత్వం తరపున సి.బి.సి.ఐ.డి కి కేసు రెఫర్ చేసి యీ పిల్లవాడిని ట్రేస్ చేయడమతో పాటు స్కూలు మేనేజ్‌మెంట్ మీద వెంటనే చర్య తీసుకోవలసిన అవసరం వుంది. డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ మండి ఆన్ని స్కూల్సుకు బోర్డింగ్ హోమ్సుకు యిన్‌స్ట్రక్షన్స్ పంపించాలి. ఇలాంటి పరిస్థితి వచ్చినపుడు తలిదండ్రులకు, పోలీసులకు రిపోర్టు పంపించాలని చెప్పకపోతే ఇది పునరావృతం అయ్యే ప్రమాదం వుంది.

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

مشری سلطان صلاح الدین اویسی - جناب اسپیکر صاحب - اس کیس میں گورنمنٹ کو چاہئے کہ فوری دلچسپی لیں - اگر والدین اپنے بچوں کو اسکول بورڈنگ میں شریک کرواتے ہیں تو یہ اس اسکول کے منتظمین کی ذمہ داری ہوتی ہے کہ ان بچوں کی دیکھ بھال کریں - یہ بڑی افسوس کی بات ہے کہ بچہ وہاں سے چلے گیا - بچہ کے ماں باپ میں پاس آئے تھے ان لوگوں کی حالت مرنے جیسی ہوگئی ہے - اس معاملہ میں گورنمنٹ کو چاہئے فوری اٹھانا چاہئے - جو اسکول کا مینجمنٹ ہے وہ اپنے اسکول کا ایڈمنسٹریشن ہر قرار نہیں رکھ سکتے ہیں تو اس اسکول کا رجسٹریشن ختم کردیں - حیدرآباد کے اندر ایسے کئی واقعات ہوئے ہیں - اس معاملہ میں پولیس فیل ہوچکی ہے - اور خود آپ دیکھتے ہیں حیدرآباد میں ایک نظام کا قیملی کا لڑکا محبوب علی پاشاہ کا بچہ ہے اسکا اغوا کرلیا گیا - آج تک پتہ نہیں چل سکا کہ وہ بچہ زندہ ہے یا مرگیا - پولیس کے ایڈمنسٹریشن کا یہ حال ہوتا جارہا ہے - اس طریقہ سے وہ بھی ایک اسکول کا طالب العلم ہے آخر وہ بچہ زندہ ہے یا مرگیا - آج تک اس بچہ کے تعلق سے کچھ معلوم نہیں ہوسکا - آپ اس تعلق سے فوری کوئی اقدام کریں

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :— అధ్యక్షా, పిల్లవాడి తలిదండ్రులు నా వద్దకు వచ్చారు. అది ఖమ్మంలో నేను నడిపిస్తున్నటువంటి ప్రాంతములో వున్న అప్పర్ ప్రయిమరీ స్కూలు. పిల్లవాడిని అక్కడ హాస్టలులో చేర్పించమని సలహా యిచ్చిన వారు హైదరాబాదులో వారి యింటి ప్రక్కన వున్న ఒక క్రిష్టియన్ లేడీ అని చెప్పారు. మీకు ఎవరు సలహా ఇచ్చారు? ఎక్కడి ఖమ్మం, ఎక్కడి హైదరాబాదు అని నేను అడిగినప్పుడు చెప్పారు ఒక ముస్లిం కుర్రాడు ఖమ్మం హాస్టలులో వుండడం అంటే విచారకరము. ఇందులో ఏదో పెద్ద కాన్స్పిరెసీ వుంది. ఖమ్మంకు హైదరాబాదు నుండి ముస్లిం కుర్రాడు వచ్చి హాస్టలులో వుండడానికి కారణం ఏమిటీ, అతను ఎట్లా వుంటాడు, ఎందుకు యిక్కడ వేశారు, మీకు ఎవరైనా బంధువులున్నారా అంటే లేరు అన్నారు, మీకు ఎవరు సలహా యిచ్చారంటే, మా యింటి ప్రక్కన వున్న క్రిష్టియన్ లేడీ సలహా యిచ్చారని చెప్పారు. ఆ సలహా ప్రకారం నేను ఖమ్మంలో వేసి గల్ఫ్ కంట్రీస్‌కు వెళ్ళాను, పిల్లవాడి అచూకీ లేదు, అక్కడ ఆమె కూడా లేదు అని పిల్లవాడి తండ్రి చెప్పాడు. అందుకని యిందులో ఏదో కుట్ర వుంది, ఆ లేడీ ఎవరు? క్రీస్టాన్‌తో పిల్లవాడిని గల్లంతు చేయడానికి ఏమైనా ప్రయత్నం జరిగిందా అనే అనుమానం వచ్చింది నాయుడుగారు చెప్పినట్లు పిల్లవాడు అమాయకుడు. హైదరాబాదులో పుట్టి పెరిగిన వాడు, ఖమ్మం వాతావరణంలో వుండడం కష్టం, ఎందుకంటే అక్కడ వుండే ముస్లిములకు ఉర్దూ రాదు. అందుకని ఎవరు సలహా యిచ్చారు,

re : Dis-appearance of a student from Hostel of St. John's Upper Primary School, Mamillagudem, Khammam District.

ఎందుకు సలహా యిచ్చారు, ఆమె యిప్పుడు లేకుండా పోవడానికి కారణాలు ఏమిటీ? అనే విషయాలు ఆచూకీ తీస్తే పిల్లవాడి ఆచూకీ తెలుస్తుంది. ఏదో పైపై పూతలతో గాకుండా సలహా యిచ్చిన ఆమె జాడ తీయాలి, ఆ తరువాత పిల్లవాడి జాడ దొరుకు తుందని నా అభిప్రాయము. ఆ జాన్ స్కూల్ నడిపే వారికి, యీ లేడీకి ఏదో ఒక రకమైనటువంటిది వున్నట్లు అభిప్రాయపడుతున్నాను. అది నివృత్తి చేయడానికి ప్రభుత్వం ప్రాంప్ట్‌గా వుండవలసిన అవసరం పుందని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షా, మేనేజ్‌మెంట్ భయానాలో పిల్లవాడు దొంగతనానికి ఆలవాటు పడినట్లు, అతనిని నవరించపోయినా నవరించబడలేదని మేనేజ్ మెంట్ స్టేట్‌మెంట్ ఇచ్చినట్లుగా ముఖ్యమంత్రిగారు చదివారు. 8 ఏండ్ల పిల్లవాడు, మూడవ తరగతి చదివే కుర్రాడు, అలవాటు పడిన దొంగ ఎలా అవుతాడు. ఆ పిల్ల వాడు అలవాటుపడిన దొంగ అని చెప్పిన వారే పిల్లవాడు మిస్ అయిన రెండు నెలలు కూడ డబ్బులు తీసుకున్నారు, ఇలాంటి పద్ధతిలో వారు తప్పులు చేస్తున్నారు. రిపోర్టు గాని, ఏదీ గాని యివ్వని పరిస్థితి కన్పిస్తున్నది. కాబట్టి మేనేజ్‌మెంట్ వారి స్టేట్ మెంట్ మీద ఆధారపడి పూరుకోవడానికి వీలులేదు. భిన్నమైనటువంటి పరిస్థితి వుంది. అందుకని లోతుగా వెళ్ళి పరిశీలించి కుర్రవాడు ఏమైనాడు, యీ మేనేజ్‌మెంట్ వ్యవ హారం ఏమిటీ అనేది పరిశీలించాలి. పిల్లవాడి గురించి రిపోర్టు చేయకుండా డబ్బులు తీసుకున్నారు. శిక్షార్హమైన చర్య తీసుకోవాలి, కుర్రవాడు తప్పిపోయినట్లు రిపోర్టు యివ్వకపోవడం మేనేజ్‌మెంట్ పొరపాటు, మేనేజ్‌మెంటే బాధ్యత వహించవలసి వస్తుంది. ముందు యిలాంటివి జరగకుండా ఎడ్యుకేషన్ డిపార్టుమెంట్ నుండి సర్క్యులర్ యిప్పించాలని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎన్. టి. రామారావు :— అధ్యక్షా, నేను చదివిన రిపోర్టులో గౌరవ సభ్యులు లేవదీసినఅవకతవకలు పూర్తిగా వున్నవి ఆ విద్యాసంస్థ విషయములో. ఏమీ అనుమానం లేదని మనవి చేస్తున్నాను. ఏదైనా రెండు విధాల దాని విచారణ జరుపాలి. రజాబ్ అలీ గారు చెప్పినట్లు ఆ లేడీ ఎవరో రికమండ్ చేయడం వల్ల యిక్కడి నుండి తీసుకువెళ్ళి ఖమ్మం విద్యా సంస్థలో చేర్పించడం జరిగింది. కాబట్టి ఆ విషయానికి సంబంధించిన లోతుపాతులు తీయడానికి సి.బి.సి.ఐ.డి. ఎంక్వయిరీ వేస్తాను. ఆ విద్యా సంస్థలో జరిగినటువంటి అక్రమాలను గాని యికముందు అటువంటి అక్రమాలు జరగ కుండా వుండేందుకు కమీషనర్ ఆఫ్ ఎడ్యుకేషన్ చేత ప్రత్యేకంగా విచారణ జరిపించి తగినటువంటి కట్టుదిట్టాలు చేస్తానని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

Mr. Speaker :— Now we shall take up for the consideration 11-30
of the Statutory Resolution and A. P. Educational Institutions Bill.

Statutory Resolution :

Dis-approval of the A. P. Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation fee) Fourth Amendment Ordinance, 1983, (A. P. Ordinance No. 22 of 1983) promulgated by the Governor on 20th September, 1983.

Government Bill :

The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission And Prohibition of Capitation Fee) Second Amendment Bill, 1983.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— అధ్యక్షా, ఈ బిల్లు పూర్వాపరాలు పరిశీలిస్తే కేపిటేషను ఫీజు రద్దు విషయములో యీ ప్రభుత్వమునకు చిత్తశుద్ధి, సంకల్పశుద్ధి లేదని స్పష్టంగా తెలుస్తున్నది. రాష్ట్రములో ఎన్నో ప్రయివేటు యింజనీరింగు కాలేజీలు వుండగా కేవలం ఈ సిద్ధార్థ మెడికల్ కాలేజీ పట్ల యిలాంటి ప్రత్యేకమైనటువంటి అభిమానాన్ని, పక్షపాతాన్ని ప్రభుత్వం ఎందుకు చూపిస్తున్నదో ఏ మాత్రం అర్థం కావడం లేదు. ఈ బిల్లు యింటకు ముందు కూడా రావడం జరిగింది. అప్పుడు ఈ విషయాలు వారి దృష్టికి తెచ్చాము. ఈ సిద్ధార్థ మెడికల్ కాలేజీ పేరట 8 కోట్లకు పైగా కేపిటేషను ఫీజు రూపములో వసూలు చేయడం జరిగింది. లెక్క-ల్లోకి వస్తే మూడు కోట్ల కంటే ఎక్కువ చూపించడం లేదు. ఆ మూడు కోట్లు కూడ ఖర్చు పెట్టినట్లుగా ఆ ఇన్‌స్టిట్యూషను నడిపించే వారు, తమ స్వంత జేబులో నుండి ఖర్చు పెట్టినట్లుగా లెక్కలు చూపిస్తున్నారు. నేను అడిగే మొదటి ప్రశ్న. మీరు నాన్-రెసిడెంటు ఇండియన్ స్టూడెంట్సుకు ప్రొవిజను కల్పించారు. కల్పించిన తరువాత, యీనాడు యిచ్చిన స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్సు అండ్ రీజన్స్‌లో చాలా మంది నాన్-రెసిడెంటు ఇండియన్స్ రావడానికి అవకాశం వుందని చెప్పారు. In the Statement of Objects and Reasons, it is stated that there is large scope for such students. మంత్రిగారు ఎంత మంది నాన్-రెసిడెంటు ఇండియన్ స్టూడెంట్సు యీ కాలేజీకి వచ్చారో చెప్పవలసిన అవసరం వుంది. మావద్ద వున్న సమాచారం ప్రకారము యీ కాలేజీలో ఏడుగురు విద్యార్థులు మాత్రం చేరారు. ఆలాంటి విషయాలను మరుగున పెట్టి యిలాంటి మిస్-లీడింగ్ ప్రొపగాండ ఆపెండ్లీలో ప్రభుత్వం ద్వారా జరుగుతున్నది. ఏడుగురు విద్యార్థుల కొరకు మొత్తం చట్టాన్ని ఆర్డినెన్సు రూపములో తీసుకురావలసిన అవసరం ఏమి వచ్చింది? పోయినసారి మంత్రిగారు

చెప్పారు, ఈ కాలేజీని ఛేకోవరు చేశామని. ఈ కాలేజీని ఛేకోవరు చేయాలంటే కాంపెన్సేషను యివ్వాలి గదా కాన్స్టిట్యూషను ప్రకారముగా, మరి మీరు యిస్తారా అని పత్రికా విలేకరులు ప్రశ్న వేసినపుడు, మంత్రిగారు చమత్కారంగా సమాధానం చెప్పారు. వారు అలాంటి క్లెయిం పెడితే వారి లెక్కలు అడుగుతామని. ఏమిటీ, ఈ కాలేజీ మేనేజ్‌మెంట్ వారిని లెక్కలు అడుగకుండా మంత్రిగారు, ముఖ్యమంత్రిగారు ఈ కాలేజీ వారితో ఏమైనా లోపాయికారి ట్రీట్ చేస్తున్నారా? లెక్కలు అడుగకుండా వుండే విధానం ఏమిటీ? మొత్తం ప్రయివేటు కాలేజీల విషయములో కలెక్టర్సు లెక్కలు యిచ్చారు, ఆ లెక్కల స్టేట్‌మెంట్స్‌ను యీ సభ ముందు పెట్టలేదు. ఈ కాలేజీ విషయములో కలెక్టరు ఒక ప్రిలిమినరీ స్టేట్‌మెంట్‌ను యిచ్చారు. ఆ స్టేట్‌మెంట్‌ను ఈ సభలో పెట్టవలసిన అవసరం వుంది. ఆఖరుకు ఒక అంశం గురించి చెప్పదలచుకున్నాను. ఈనాడు సిద్ధార్థ మెడికల్ కాలేజీ నడుస్తున్నది. But can there be a Medical College without a big Hospital? ఇవాళ హాస్పిటల్ వుందా? Are you allowing this College to run without the hospital? Is it not true that the students would suffer without proper training and experience? What are exactly the reasons that prompted this Government to run this Medical College with this fashion? Is there any Medical College like this? Is it not true that the Indian Medical Council has said that the conduct of courses in this College does not conform to the norms and standards prescribed by Indian Medical Education. How are you allowing this College to run? You are not only allowing this College to run but handing over back to private management. You are also allowing a provision for admission to non-resident Indian students through capitation fee when you know fully well that the scope is meagre. Still you are insisting on this atrotious management. నేను అడిగే ప్రశ్న ఏమంటే బయట నుండి కేపిటేషను ఫీజు రాకుండా ఈ కాలేజీ ఎలా నడుస్తున్నది? దానికి ఆనాడు ప్రభుత్వం ఇచ్చిన సమాధానం ఏమంటే, వారేదో ప్రయివేటుగా కొంత డబ్బు వసూలు చేసి ఆ ఉదార సంపన్నులు ఈ మేనేజ్‌మెంట్‌లో ఎవరయితే వున్నారో, వారు డబ్బు వసూలు చేసి ఈ కాలేజీని నడుపుతారట, ఎవరికి చెబుతారు యీ కాకమ్మ కథలు. కాక్ అండ్ బుల్ స్టోరీస్. While we are charging with full sence of responsibility that they have defulcated either by way of mis-appropriation or unauthorised spending to the tune of Rs. 3 crores. You are reposing faith in them. I do not understand why Mr. N. T. Rama Rao has this kind of special consideration for this Institution. We had an occasion to mention about this in the House that the credibility of this Institution has been fairly damaged and the Govt. should take action. నేను అడిగే

మరో ప్రశ్న. అదేమంటే, వారు వసూలు చేయనప్పుడు తుదకు మీరే రిలీఫ్ యిస్తున్నప్పుడు మీరు ఎందుకు టేకోవరు చేయరు? టేకోవరు చేయకపోవడానికి కారణాలు చెప్పాలి. The funds to be invested by the Government are huge. The financial implication of take over of this College would be tremendous. But is the Private Management raising the funds? No. It has been clearly pointed out by me and other Members that based on the experience, this would not be possible for the private management also. Above all, I mentioned earlier, that it is not possible at all physically for this Medical College to run on sound lines without a hospital. Therefore, the only rational solution is to take over this College. Let the students have standard and adequate medical education. Let us not have any perverse decisions. It is not too late to take an appropriate decision on this.

అధ్యక్ష, దీనిలో చేరిన వారు బ్లాక్ మనీ స్టూడెంట్సు. తీసుకున్నది బ్లాక్ మనీ, డైవర్టు చేసింది బ్లాక్ మనీ. ఖర్చు పెడుతున్నది బ్లాక్ మనీ. నడుపుతున్నది బ్లాక్ మనీ వాలాస్. ఇటువంటి పర్మిషన్ యిస్తున్నది బ్లాక్ మనీ వాలాస్ అని అనుమానం ఉంది. If the philosophy of black money is involved here, it is totally a perverse thinking and it is not too late to think afresh. It must be based on only educational and moral grounds.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ సంవత్సరం చరిత్రలో ఈ ప్రభుత్వానికి ఈ చట్టం ఒక తీరని మచ్చ. ప్రభుత్వం ఇది ఎందుకు చేస్తున్నదో అర్థం కాదు. మంత్రి గారికి అర్థం కాదు. మాకు కూడా అర్థం కాదు. ఎందుచేతనంటే కేబినెట్ కూర్చుని దీనిని టేకోవర్ అని నిర్ణయించింది. మరల కొన్ని రోజులు తర్వాత దీనిని తీసివేసి నాన్–రెసిడెంట్ ఇండియన్స్ అని డిసైడ్ చేసినారు. కొన్ని రోజులు తర్వాత మరల యిప్పుడు బయట నుంచి వచ్చే వారు తక్కువ మంది వున్నారు కాబట్టి లోకల్‌గా బాగా జీతం వున్న కేటగిరీ వారు ఎవరయితే వున్నారో వారికి మరల పర్మిషను ఓపెన్ చేస్తామంటున్నారు. కేపిటేషను రద్దు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినది. చాలా సంతోషం. మేము అప్రిషియేట్ చేసినాము. మీరు కేపిటేషను తీసివేయడం ఒక మంచి చర్య. ఇది అభినందించవలసిన చర్య. ఈనాడు కేపిటేషనును తీసివేయాలని ప్రధానమంత్రి చెబుతున్నప్పటికీ వారి మంత్రి వర్గంలో వున్నవారు, వారి పార్టీ వారు పర్మిషను యిస్తూనే వున్నారు. కాలేజీలు పెట్టిస్తూనే వున్నారు. మనము చూస్తూనే వున్నాము.

We have been observing what has been happening This College was started during the Congress regime. అనాడు కాంగ్రెసు కేపిటేషనుకు పర్మిషను యిచ్చింది. కేపిటేషను నేషనలైజ్ చేసి దానికి ఒక రేషన్ కూడా పెట్టింది, లట్లా చేయడంలో తప్పు యేమి? మనము యింకొకరి దగ్గరకు పోయి కష్టే దానికన్నా యిక్కడ వుంది కట్టుకోవచ్చును కదా? కాబట్టి యీనాడు కాంగ్రెసు కేపిటేషను పెట్టింది కాబట్టి కాంగ్రెసును విమర్శించి మేము కేపిటేషనును రద్దు చేస్తున్నాము, సరస్వతిని బజారులో అమ్ముకోకూడదని ఒక కళాశాలకు మాత్రమే కేపిటేషను పెట్టడం, ఆ తర్వాత విద్యార్థులకు కేపిటేషను పెట్టడం, ఆ తర్వాత బాగా డబ్బు వున్న విద్యార్థులకు ఎక్కువ ఫీజులు పెట్టడం, దీనికి బాధ పడవలసిన అవసరం ఎందుకు వచ్చింది? ఈ ఒక్క కళాశాలకు స్పెషల్ పర్మిషను ఎందుకు ఇస్తున్నారు? ఈ తెలివి తక్కువ పని చేసి ఆంధ్రదేశంలో మీరు తెలివి తక్కువ వారని అనిపించుకుంటున్నారు? దీని వెనుక స్వార్థపర రాజకీయ ప్రయోజనాలు వున్నాయని ఎందుకు అనిపించుకుంటున్నారు? మంత్రిగారు దీనికి సమాధానం వుంటే, సమాధానం తెలిస్తే చెప్పాలి. నేను యింతకు ముందు కూడా చెప్పినాను. అంటే సరస్వతిని అమ్ముకోడదని చెప్పిన ముఖ్యమంత్రిగారు విజయవాడలో మాత్రం సరస్వతిని లమ్ముకోవచ్చును. ఆంధ్ర ప్రదేశ్‌లో అమ్ముకోకూడదు?ఇండియాలో వున్న వారు కొనుక్కోకూడదు,అమెరికాలో వున్నటువంటి తెలుగువారు కొనుక్కోవచ్చునా? ఎందుకు ఈ తేడా అంటే ఆనాడు ఉన్న ప్రభుత్వం కూడా ఆ సమాధానం చెప్పలేదు. ఈనాడు కళాశాల టేకోవర్ చేయాలంటే ఫైనాన్షియల్ ఇంప్లికేషన్స్ వున్నాయంటున్నారు. నా అభిప్రాయం ప్రకారం అసలు కళాశాల స్వాధీనం చేసుకోవడానికి మేనేజ్‌మెంట్‌కు ఒక రూపాయి కూడా ఇవ్వవలసిన అవసరం లేదు. ఎందుచేతనంటే ఎవరూ కూడా స్వంత డబ్బులు పెట్టి కాలేజీ నడపరు. డబ్బు ప్రజల దగ్గర నుంచి ఎందుకు వసూలు చేసినారంటే కళాశాల నడుపుదామని. ప్రభుత్వమే ఆ పని చేసినపుడు, the original purpose for which it was established is not defeated. అంచువల్ల ప్రభుత్వం కళాశాలను తీసుకోవడంలో యిబ్బంది లేదు. అయితే కాలేజీ మెయిన్‌టైన్ చేయడానికి ఖర్చు అవుతుంది కదా, దాని విషయం ఏమిటని అంటే యింతకు ముందు జయపాల్‌రెడ్డిగారు ఒకసారి చెప్పినారు. ఆ డబ్బు మీరే వసూలు చేయండి, ఆ డబ్బును ప్రభుత్వమే ఖర్చు పెట్టుమనండి. కాని ప్రభుత్వమే అజమాయిషీ చేయాలని చెప్పినారు. కనుక ప్రభుత్వానికి వున్న యిబ్బంది ఏమిటో అర్థం కావడం లేదు. పొమ్మొ ఒకడిది సోకు ఒకడిది లాగా డబ్బు కట్టేది ఒకరు, పర్మిషను ఇచ్చేది యింకొకరు. పెత్తనం చేసేది మరొకరు. ఈ పరిస్థితి ఎందుకు? రేపు యింకొక ఆయన వచ్చి నేను కూడా ఇదే పరిస్థితి తెస్తాను, వేను నాన్-రెసిడెంట్స్‌కు యిస్తాను, మీరు అమెరికా వారికి యిస్తే, నేమ యింకొక

దేశస్థుడు వస్తే సీట్సు యిస్తాను అంటే పర్మిషన్సును మంత్రిగారు యేగ్రీమెంట్సు మీద కాదంటారు. సిద్ధార్థా కళాశాల వారికి యీనాడు యీ పర్మిషను యిచ్చినాము. ఇప్పుడు మంత్రిగారు 96 మందికి మెరిట్ మీద యిస్తున్నాను కదా అని చెబుతారు. మీ చట్ట ప్రకారం నెక్సు ఇయర్ ఒకవేళ నాన్-రెసిడెంట్స్ ఇండియన్స్ వచ్చి పూర్తిగా ఆప్లయి చేస్తే సీట్సు ఎక్కువ భాగం వాళ్ళకు వెడతాయి. మీరు వారికి కాదనడానికి అవకాశం లేదు. మీ చట్టం ఆ విధంగా వుంది. అంటే Capitation fee, in principle, you have accepted in Siddhartha College, for the non-resident Indians. మాకు ఎవరూ డబ్బు కట్టలేదు. కాబట్టి మిగిలిన సీట్సు మెరిట్ ప్రకారం, ఎస్.సి., బి.సి. రిజర్వేషను ప్రకారం యిస్తామని అంటున్నారు. ఇచ్చేది కూడా ఆటు ఎంటి పరిస్థితిలో వారికి రూ. 7,000 జీతం మిగిలిన వారికి మామూలు జీతం, యీ కాలేజీలో చేరేవారికి ఎక్కువ జీతం ఎందుకు? ఈ జీతంలో తారతమ్యం ఎందుకో నాకు ఆర్థం కావడం లేదు. రేపు ఇంజనీరింగు కాలేజీ నడిపే వారు ఆంధ్ర రాష్ట్రంలో యీ ప్రయివేటు కళాశాలలు, వృత్తి కళాశాలలు పెట్టి దీనిని ఒక పెద్ద వ్యాపారం చేసి కాని చాలామంది రాజకీయ నాయకులు వారి పేర, వీరి పేర్లతో కాలేజీ తీసుకొని వాటిని నడిపించుకుంటున్న విషయం మనం చూస్తూనే వున్నాము, గతములో కూడా జరిగింది. ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత దానిని హార్డు చేయడానికి వచ్చిన పని యేమిటి? నేను అడిగాను ఒకసారి. ఈ అసెంబ్లీలో, ఇంజనీరింగు, మెడికల్ కాలేజీల పేరుతో యిప్పటి వరకు మొత్తం వసూలు చేసిన అడ్మిషను ఫీజు యెంత? డొనేషను యెంత? బ్లాక్ యెంత? వైట్ యెంత? మొత్తం లెక్కలన్నీ అడిగితే విద్యార్థులు చెప్పడానికి సిద్ధంగా వున్నారు. మొత్తం లెక్కలు తీయండి. ఇప్పుడు కట్టిన బిల్డింగ్సుకు లెక్క చూడండి. మిగిలిన డబ్బు యేమి అయింది అని అడగడానికి ప్రభుత్వానికి అధికారం లేదా? ఈ ప్రభుత్వం ఆ పని యెందుకు చేయదు? ప్రభుత్వానికి చిత్తశుద్ధి వుంటే ఆ పని యెందుకు చేయదు? ప్రభుత్వానికి యెవరి గురించి భయం? ఈనాడు మీరు కాంగ్రెసును ఎక్యూజ్ చేయవచ్చును. ఇవన్నీ వారిచ్చిన కాలేజీలే కదా. మేము వచ్చిన తరువాత యివ్వలేదు కదా అని అనవచ్చును. కానీ that is not the solution.

You must see how the Colleges are functioning? Are they functioning satisfactorily? వారిచ్చిన కళాశాలలు సక్రమంగా జరుగుతున్నాయా? లేదా? అని చూడవలసిన బాధ్యత యీ ప్రభుత్వానికి వుంది. అవి సరిగా నడవకపోతే అది ప్రభుత్వం యొక్క ఘోర తప్పిదం, వైఫల్యం అవుతుంది. ఈనాడు అయినా ప్రభుత్వం మరల రాష్ట్రంలో వున్న వృత్తి కళాశాలలు యొక్క ఎక్కౌంట్సు అన్నీ

తనిఖీ చేయవలసిన అవసరం వుంది. ఒక క్వశ్చనీయర్ లాగా విద్యార్థులకు యిస్యూ చేసి, వారి కంటిన్యూటీ ఆఫ్ స్టడీస్ అస్యూర్ చేసి, వారి దగ్గర నుంచి ఫ్లేట్‌మెంట్ దాఖలు చేయించుకొని, మొత్తం వ్యవహారాన్ని బయటపెట్టవలసిన అవసరం యెంతో వుంది. మీకు కష్టం కలిగితే, నష్టం కలిగితే, మీకు ఒక కాలేజీ మీద కోపం వుంటే అప్పుడు మీరు అసెంబ్లీలో పెడుతున్నారు. మిగతా కాలేజీల గురించి పట్టించుకోరు. ఈ పరిస్థితి యెందుకు వస్తున్నదో తెలియడం లేదు. ఈనాడు రూ. 7,000 లు జీతం యీ కళాశాలలో చేరే విద్యార్థులకు పెట్టడం దీనికి మీరేమి సమాధానం చెబుతారు? మీరు అనవచ్చును. డబ్బు వుండేవారు కట్టుకుంటారు మీకెందుకు, అని నేను యిదే ప్రశ్న వేస్తున్నాను డబ్బు వుండేవారు కేపిటేషను కట్టుకుంటారు కానీ మామూలు వారు కట్టరు కదా? ఆ బాధ యెందుకు? కేపిటేషను రద్దు చేసినామన్నారు. అందువల్ల మీరు చెప్పే సిద్ధాంతానికి మీరు చేసే విధానంతో క్లాష్ అవుతున్నది. మీరు చేసే పనికి సంబంధం లేకుండా పోతోంది. నేను మొన్న కూడా చెప్పినాను. వైట్ ప్యాంట్, వైట్ షర్టు దుస్తులు వేసుకున్నప్పుడు అంతా తెల్లగా వుండి యెక్కడయినా సిరా మరక పడితే అందరి కళ్ళు దాని మీదనే పడతాయి. చక్కెర వైట్‌గా వుంటుంది. అట్లాగే మసి కూడా వైట్‌గా వుంటుంది. కాని అది బ్లాక్‌లో పోతోంది. అందువల్ల ఈనాడు ప్రభుత్వం చేసిన మంచి స్పిరిట్ అంతా, with one stroke, it will go. కనుక ప్రభుత్వం యిప్పటికయినా ఈ బిల్లును విత్‌డ్రా చేసుకోవలసిన అవసరం వుంది. ప్రభుత్వం దీనిని కూడా టేకోవరు చేయాలి. జయపాల్ రెడ్డిగారు యీ కాలేజీని టేకోవరు చేయమని చెప్పినారు.

I am not in agreement in this matter with my friend. ఈనాడు ఆంధ్ర రాష్ట్రంలో విజయవాడ ఒక ప్రధానమైన కేంద్రం....

Sri S. Jaipal Reddy :— I did not ask to wind up the College. I said if they cannot provide a Hospital, I said it is better to wind up the College. I also said otherwise, we will produce Doctors who will kill the patients.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈవాళ ప్రభుత్వము తప్పనిసరిగా, తన బాధ్యతగా, అక్కడ ఆసుపత్రిని పెట్టవలసిన అవసరము ఎంతయినా వుంది. అది ప్రభుత్వపు బాధ్యత. కాలేజీ యిచ్చేటప్పుడు వాళ్ళు బిల్డింగు ప్రొవైడ్ చేస్తామని అన్నారు, లాబొరేటరీ పెడతామని అన్నారు. ఆసుపత్రి ప్రొవైడ్ చేస్తామని అన్నారు. కాని కాలేజీ వాళ్ళు ప్రొవైడ్ చేస్తామని చెప్పలేదు. ప్రభుత్వము చేయవలసిన పని చేసిందా? ప్రభుత్వము పూర్తిగా తప్పునంతా అవతలి వాళ్ళ మీద వేయడం బాగులేదు.

ఆ ప్రభుత్వము గాని, ఈ ప్రభుత్వముగాని యిచ్చిన కమిట్‌మెంట్‌ని ఆనర్ చేయండి. ఆ ప్రాంత ప్రజలకు మెడికల్ కాలేజీ అవసరము. వచ్చిన అవకాశము పోగొట్టుకుంటే, ప్రజాభిప్రాయాన్ని వ్యతిరేకించినట్లవుతుంది. You are left with two things. (1) Take over the college run by your own management with regular rules and regulations that are applied and (2) even if the Government is not able to spend money, if you want to allow capitation, you must allow through Government and not by private management వున్న మేనేజ్‌మెంట్, మంత్రిగారు ఆనుకూలి కట్టిస్తే, కేపిటేషను లేకుండా మామూలు ఫీజుతో నడిపిస్తామంటే, మనము అభ్యంతరం పెట్టవలసిన అవసరం లేదు. కేవలము ఈ బిల్లును తీసుకొని ఎచ్చి, మంత్రి చేసిన పనిని మంత్రే చెడకొడుతున్నారు. ముఖ్య మంత్రిగారు జోక్యము చేసుకొని మరొకసారి ఆ.మపరిశీలన చేసుకొని, దీన్ని విత్‌డ్రా చేసుకోవలెనని కోరుతున్నాను.

Sri A. Madan Mohan :— Sir, This matter was brought before the House last time. All the Members sitting on the opposition benches have vehimently opposed the college being handed over to the private management. It was a fact that when we met in the B A.C. Mr. Jaipal Reddy has categorically inforced that the credibility of this Government would be at stake, specially after the pronouncement and announcement that all the private colleges are being taken over. It is not proper to leave this college in isolation and allow it to go into the hands of the private management. It is further clarified by me and we insisted upon this Government through the Chief Minister to take over this college and there by establish its credibility and fulfil its promises made before the polls to the public about education being put on sale. We thought wiser counsils will prevail upon this Government and they would be able to look to the rational of what is suggested to them. It is unfortunate that they have not taken lessons. We have persuaded this Government through the Chief Minister to take over this college. I cannot appreciate the logic behind this college being entrusted to the private management. I am not here to make allegations. Why this favourable attitude is shown by this Government to this professional college. There were certain institutions in the State like Kakatiya Medical College in Warangal. It was started with private management and ultimately it was taken over by the Government. How the previous Government had taken over it? The fact is that the previous Government had followed certain conditions. One of the conditions was that it shall review at the third year. The Government have satisfied, Will it take it over now. This is the third year or fourth

year where this Government could have certainly invoked that clause and taken it. Unfortunately the Government is not prepared to take. Regarding the question of non-residents, why a particular favourable attitude is shown to such of those students who stay not in our country but outside. I don't think there is any obligation on the part of the State or Central Governments to provide medical educational facilities or other facilities to such of those children who are not staying here, who have taken citizenship in other countries. I don't know whether they have a strong consideration to get tempted. Whether it is there or not it is for the Government to examine and probe into these things. I have got one information. The Minister for Health should be able to correct me. My information is, that the Indian Medical Council observed that this medical educational institution is sub-standard. What will happen to the students? They are neither here nor there. Last time they gave a memorandum to the Chief Minister. They gave copies to all of us. They insisted that this college should be taken over by the Government inorder to ensure proper standard.

About the specialists, professors and assistant professors there are certain standards, norms laid down by medical authorities. Unless those persons who are being taken on the staff fulfil those norms, it is not possible for them to really render medical education. Same is the case in respect of hospital facilities. It is not correct for Mr. Venkaiah Naidu to sat that in the agreement that was entered with the State Government, it has taken the responsibility of providing hospital facilities. The argument that was advanced before the then Government was that many students are leaving from Andhra Pradesh to other States and much of the money is being spent in Karnataka where these facilities are provided and as such they thought why not we encourage another institution thereby the money shall be spent here itself without any strain on the Government exchequer and another institution will flower. Personally speaking I never agreed to that argument. I don't like to go into it. Probably the Health Minister may know the circumstances under which it was given keeping the option open that it will regularise at the third year and if necessary it will take over. As far as the reservations are concerned, that is not in true with the policy of the Government. This is enforced in other Government institutions. When such is the situation, I am worried about the students and their future. Unless the Government really takes up this seriously and tries to improve the institution, otherwise things will not be

better. Perhaps, ultimately whoever may qualify as a doctor, their degrees may not be recognised by the Indian Medical Council. We are playing with the future of the students and the future of the staff who are already employed. It has already promised before the people that it will take all these private colleges. When you could adopt this procedure in regard other engineering colleges, what prevent this Government to take over this Medical College. Personally speaking I can understand the predicament and embarassment of the Health Minister. He is a part and parcel of the Government. So, it is a tight rope walking to him. I sympathise with him. I also had to pass through many such situations. What I am saying is, nothing prevents the Health Minister to advise the Chief Minister and his colleagues and impress upon them the need to take over this college by the Government. I think he can do it. I hope he will muster up his will, pool up his courage and carry on his conviction and try to impress upon his colleagues and the Chief Minister, otherwise people will have to suspect the bonafides of this Government. There is already an allegation against this Government that it is showing some special favouratism to this particular college, though there are various other factors that are relevant for showing favouritism. I would urge upon this Government to withdraw this Bill and ultimately announce that the Government is taking over this college.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ బిల్లు విత్‌డ్రా చేసుకోవాలని కోరుతున్నాను. ఎందుకంటే మిగతా వాటికి కేపిటేషను ఫీజు రద్దు చేస్తూ యీ ఒక్క మెడికల్ కాలేజీకి యీ కేపిటేషను ఫీజు పెట్టాలనుకుంటున్నారు. ఈ సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో డాక్టర్లు సరిపోయారు కాబట్టి అమెరికా వారికి, ఇంగ్లాండ్‌లో వున్నవారికి ఈ ప్రభుత్వం సహాయం చేయాలని చేస్తున్నాం? ఎందుకంటే నేను యిటీవల రష్యా పోయి చూస్తే 300 మందికి ఒక డాక్టరు వున్నారు. మనకు 30,000 మందికి ఒక డాక్టరు లేరు. సౌకర్యాలు అట్లాగ రష్యాలో వున్నాయి. ఈ రోజు గ్రామీణ జనాభా వైద్యానికి నోచుకోకుండా వున్నారు. ఇటువంటి పరిస్థితులు ఒక పైపు కల్పిస్తూ 350 హెల్త్ సెంటర్సులో, 250 సెంటర్సులో డాక్టర్సు లేరు. తరువాత యీ గవర్నమెంటుకు నాన్-రెసిడెంట్సుగా వున్న వారికి డాక్టరు సీటు యివ్వాలని ఎందుకు ఆలోచన వచ్చింది? అటువంటప్పుడు ప్రయివేటు కాలేజీలలో అన్నింటిలో యీ ఎక్జంప్షన్ యెందుకు ఇవ్వకూడదు? ఇపుడు విజయవాడ మెడికల్ కాలేజీకి ఏడుగురు నాన్-రెసిడెంట్సు వచ్చారు కనుక వీరికి యిస్తున్నామని అంటున్నారు. తరువాత యీ ప్రొవిజన్ ఎప్పటి వరకూ వుంచుతున్నారు? రేపు సంవత్సరం మూరేల నాన్-రెసిడెంట్సు అనిన్ని సీట్లకు 12

వస్తే వీరు ఎగిరిపోతారు. కాబట్టి యిటువంటి పద్ధతి అసలు అవసరం లేదు. తరువాత విజయవాడ మెడికల్ కాలేజీలో చదువుకునేందుకు కావలసిన సౌకర్యాలులేవని అందువల్ల అక్కడ విద్యార్థులు సబ్-స్టాండర్డ్సుగా వుంటున్నారని అంటున్నారు. విజయవాడలో సరైన వైద్యశాల లేదు. అటువంటప్పుడు విద్యార్థులు నేర్చుకునేది ఏమిటి? వారు వైద్యము చేసేది ఏమిటి? అంటే ఈ వైద్య విద్యలో మనలను మనమే మోసము చేసుకోకూడదు. ఇప్పుడు విజయవాడలోని యీ మెడికల్ కాలేజీని స్వాధీనము చేసుకొని సరైన వైద్యశాలను ఏర్పాటు చేసి, టీచింగ్ సక్రమంగా జరిపించి ఆంధ్రప్రదేశ్ ప్రజలకు యీ వైద్య విద్య ఉపయోగపడేలా యీ వైద్య కళాశాలను స్వాధీనం చేసుకోవాలని కోరుతున్నాను.

శ్రీ కె. వి. రెడ్డియ్య :— అధ్యక్షా, ఇక్కడ పెద్దలు యీ బిల్లు గురించి మంచి చెడ్డలు చెప్పారు. అందువల్ల ఆ వివరాలలోనికి నేను పోవడం లేదు. కాని నా బాధ ఏమిటంటే యీ ఆపోజిషన్‌లో కూర్చున్న వారికి యీ గవర్నమెంటు యొక్క రైట్ రియాక్షనరీ ట్రెండ్స్ అర్థం కావడం లేదు. వారు ఒక ప్రక్క ఛాలెంజ్ చేస్తున్నారు. They have exhibited their face. Still they say that they have not understood. The public should come to the rescue of these forces. ఒకసారి మా పార్టీకి సంబంధించిన ఒక పెద్ద ఆయన ఒక స్కీము తయారుచేసుకొని మహాత్మాగాంధి దగ్గరకు వెళ్ళి ఆ స్కీము బాగుందా లేదా అని అడిగారు. దానికి మహాత్మాగాంధిగారు చెప్పినది ఏమిటంటే సమాజంలో అట్టడుగున వున్న వ్యక్తిని తీసుకొని ఆ స్కీము అతనికి ఏ విధంగా, ఎంత కాలము వరకూ ఉపయోగపడుతుంది అనేది పరీక్షగా తీసుకోవాలని ఆ స్కీము మంచి చెడ్డలకు అంతకన్నా పరీక్ష ఏమీలేదని గాంధీగారు అన్నారు. ఏదైనా యీ ప్రభుత్వం వారి మేనిఫెస్టో ప్రకారం ప్రోగ్రెసివ్ మెజర్స్ తీసుకొవచ్చును. అందుకు వారికి మెజారిటీ వుంది. కాని యీ ప్రభుత్వం పెట్టే స్కీము సమాజంలోని అసమానతలను తొలగిస్తుందా లేదా అనేది చూడాలి. ఒక ప్రక్కన కొన్ని మెడికల్ ఇన్‌స్టిట్యూషన్స్‌ను ఒక రూపాయి కాంపెన్సేషన్ లేకుండా స్వాధీనం చేస్తామంటున్నారు. కాని యీ ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకోవడం లేదు. ఇందులో యీ ప్రభుత్వం దుర్బుద్ధి ఏమిటో అర్థం కావడం లేదు. యీ ప్రభుత్వం వాటిని స్వాధీనం చేసుకోవడానికి పవర్ వుంది. లేకపోతే వారికి గ్రాంట్ ఇన్ ఎయిడ్ ఎందుకు యిస్తున్నట్లు. అలా యివ్వడం పూలిష్ థింగ్ కాదా? ఏదైనా డెవలప్‌మెంట్ స్టేజిలో కొంత వరకూ కేపిటేషన్ ఫీజు డబ్బు వున్న వారి వద్ద నుంచి తీసుకోవచ్చును. కాని 50 శాతం మైనారిటీస్ రిజర్వేషన్స్ వున్నప్పుడు ఎస్.టి.లకు, ఎస్.సి.లకు, బి సి.లకు రిజర్వేషన్స్ లేదని చెప్పడం తప్పు కాదా? వారికి రిజర్వేషన్స్

యిచ్చే తాహతు యీ ప్రభుత్వానికి లేదా? అటువంటపుడు మాది పెట్టుబడిదారి వ్యవస్థ యీ సమాజాన్ని ఫ్యూడల్ వ్యవస్థగా మారుస్తున్నాము. రాజులు పరిపాలించే కాలాన్ని మరల తీసుకువస్తున్నాము అని యీ ప్రభుత్వం డిక్లేర్ చేస్తే బాగుంటుంది. ఇది మా కమ్యూనిస్టు సోదరులకు అర్థం కావడంలేదంటే నేను చాలా బాధపడుతున్నాను.

(శ్రీ ఎన్. రామిరెడ్డి :— కమ్యూనిస్టులకు సోషలిజమ్ గురించి రెడ్డెయ్యగారు పాఠం చెప్పనక్కరలేదు. రెడ్డెయ్యగారి సోషలిజమ్ కలగలపు సోషలిజంను పెంచేదని వారు అర్థం చేసుకుంటే మంచిది.

(శ్రీ కె. పి. రెడ్డెయ్య :— వారు ఆ సోషలిజమ్‌ను అవుట్ రైట్‌గా తీసుకువస్తారనేదే మా భయం. ఈ ప్రోగ్రెసివ్ మెజర్ అనేది ఏదైనా చేయండి. కాని ఆ ప్రోగ్రెసివ్ మెజర్ ద్వారా మైనారిటీ క్లాసు వారికి ఉపయోగం జరిగిందా లేదా అనేది చూడాలి. మా ఇందిరాగాంధి, మా నేత అయిన ఆవిడ యీ మైనారిటీ క్లాస్ వారికి ఉపయోగపడే స్కీమ్సునే అంచరి ముఖ్యమంత్రులు పంపినవి వాటికి క్లియరెన్స్ యిచ్చేవారు. మేము 30 పెర్సంటు రిజర్వేషన్స్‌ను 50 శాతం రిజర్వేషన్స్‌గా పెంచాము. ఇపుడు విజయవాడ కాలేజీలో ఆ విధంగా ఉందా? అట్టడుగున ఉన్నవారికి 50 శాతం రిజర్వేషన్స్ యివ్వాలనేది మా ప్రభుత్వ ధ్యేయంగా ఉంది.

(శ్రీ ఎం. ఓంకార్ :— మేము ఏదో చేసామని తెనాలి రామలింగడు కథలో లాగా రెడ్డెయ్యగారు చెబుతున్నారు.

(శ్రీ ఏ. మదన్‌మోహన్ :— రోజూ కాంగ్రెసు ఐ విషయంలో మాట్లాడినపుడు మేము ఏమీ అనలేదు. కాని యిపుడు కమ్యూనిస్టు పార్టీ విషయంలో ఒకమాట రెడ్డయ్యగారు మాట్లాడితే వారు ఉలిక్కిపడుతున్నారు. గుమ్మడికాయ దొంగ ఎవరూ అంటే కమ్యూనిస్టు సోదరులు భుజాలు ఎందుకు తడుముకుంటున్నారో నాకు అర్థం కావడంలేదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అమ్మగారి గత 35 సంవత్సరాల పరిపాలనలో టాటాకు రు. 30 కోట్ల ఆస్తినుంచి రు. 2500 కోట్ల ఆస్తిగా పెంచిన సోషలిజమ్ అంటే మేము ఒప్పుకోము. దానిని మేము వ్యతిరేకిస్తున్నాము.

(శ్రీ ఏ. మదన్‌మోహన్ :— సోషలిజం విషయం ప్రక్కకు పెడదాము. మిశ్రిత పత్రం అని ఫ్యూడల్ వ్యవస్థలో నిష్ణాతులైన కమ్యూనిస్టు సోదరులు కూడా అనడం వల్ల మాకు అనుమానం వస్తోంది. ప్రజలకు కూడా అనుమానం వస్తుంది.

(శ్రీ కె. పి. రెడ్డెయ్య :— మా కాంగ్రెసు ప్రభుత్వం తప్పులు చేయలేదని నేను అనడంలేదు. ఈ సవరణలపై లిస్ట్ ఆఫ్ కాండిడేట్స్, వారి పేర్లు, రీజియన్, కాస్ట్

మొదలైన విచరాలన్నీ దయచేసి మా ముందు పెట్టవలసినండి. బీదలను ఆదుకుంటాము అని కబుర్లు చెప్పే ఈప్రభుత్వం విషయం మేము బయటపెడతాము. ఆ లిస్టుపెట్టించండి.

శ్రీ జి. పుల్లేశ్ (లసీపాచాద్) :— అధ్యక్షా, ఇప్పుడు ప్రవేశపెట్టబడిన బిల్లు గురించి ప్రభుత్వం ఆలోచించవలసి ఉంటుంది. హడావుడిగా ప్రవేశపెట్టబడిన ఈ బిల్లు సరైనది కాదు. మెడికల్ కాలేజీలలో చదివే విద్యార్థులు అనేకమైన సమస్యల మీద ఒక వైపు ఆందోళన చేస్తున్నారు. ప్రభుత్వం అంతకు ముందే ఏవో ప్రకటనలు చేయడమైతే చేసింది కానీ ఆచరణలో మాత్రం విఫలమయింది. కనుక సిద్ధార్థ మెడికల్ కాలేజీని గవర్నమెంటే టేక్ ఓవర్‌చేసి, ప్రభుత్వపరంగా నడపడానికిగాను చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఇండియన్ మెడికల్ కౌన్సిల్‌వారు మెడికల్ విద్యార్థులకు సంబంధించిన దీనిని ఇంతవరకూ రికగ్నయిజ్ చేసి, రిజిష్టర్ చేయనట్లుగా ఆందోళన ఉంది. ఈ విషయంలో కూడా వత్తిడి తీసుకురావాలి. ఇది కాంగ్రెస్ పార్టీకో, తెలుగుదేశం పార్టీకో చెందిన సమస్య కాదు. మన రాష్ట్రంలో గల అనేక మంది విద్యార్థులకు చెందిన సమస్య. ఒక డాక్టర్ తయారుకావాలంటే అతనిమీద కనీసం 15లక్షల రూపాయలవరకూ ఖర్చు చేయవలసి ఉంటుంది కానీ డాక్టర్లకు మాత్రం సరిగ్గా ఉద్యోగాలు రావడం లేదు. ప్రభుత్వం యీ కాలేజీని టేక్ ఓవర్‌చేసి నిర్వహించాలని నేను కోరుతున్నాను.

శ్రీ బి. సమ్మయ్య :— అధ్యక్షా, యీనాడు ప్రవేశపెట్టిన బిల్లు తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రాకముందు చేసిన వాగ్దానాలకు విరుద్ధంగాఉంది. ముఖ్యమంత్రి గారు ఎన్నో మాటలు చెప్పారు. సరస్వతిని బజారులో అమ్మకోవడం ఏమిటని అన్న వారి మాటలను ప్రజలు నమ్మారు. తరువాత కాపిటేషన్ ఫీజును రద్దు చేస్తామన్నారు. కానీ సిద్ధార్థ మెడికల్ కాలేజీకి మాత్రం ప్రత్యేకంగా ఆర్డినెన్సును తెచ్చి, అక్కడ విదేశాలలో గల భారతీయులకు, అక్కడ ఉండే ఇతర విద్యార్థులకుగాను డొనేషన్స్ ద్వారా ప్రవేశాలకి అవకాశం కల్పించడమంటే సరస్వతిని అమ్ముకున్నట్లు కాదా? ఇది కేవలం ఆశ్రితపక్షపాత ధోరణికి నిదర్శనము. పేద విద్యార్థులకు సిద్ధార్థ మెడికల్ కాలేజీలో ప్రవేశించడానికి అవకాశమేలేదు. దీనికి రు. 20 లక్షల గ్రాంటు ఇచ్చారు. వేరే ఇన్‌స్టిట్యూషన్స్ కాపిటేషన్ ఫీజు రద్దుచేసి, మెయిన్‌టెయిన్ చేయలేకుండా ఉంటే వారికి మాత్రం గ్రాంటు ఇవ్వడంలేదు. సిద్ధార్థ మెడికల్ కాలేజీమీద ఉన్న దయ ఇతర సంస్థల మీద లేదు. ఇది కేవలం పక్షపాత దోరణితో జరుగుతున్నది. ప్రభుత్వం చేసిన ఏ ఆర్డినెన్సు కూడా ప్రజలకు ఉపయోగపడేదిగా లేదు. యీ ఆర్డినెన్సు కూడా ప్రజా సంక్షేమానికి విరుద్ధంగా ఉండి, కేవలం విదేశాలలో డబ్బు సంపాదించిన వారికి మాత్రమే అవకాశం కల్పించేదిగా ఉంది. ఇటువంటి ఆర్డినెన్సు విత్ డ్రా చేసుకోవాలి. కనీసం ఇక

ముందైనా ఇటువంటి ఆర్డినెన్సులు జారీ చేయరాదు. ప్రజా సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, నేను యీ బిల్లును సంపూర్ణంగా వ్యతిరేకిస్తూ, విత్‌డ్రా చేసుకోవలసిందిగా కోరుతున్నాను.

శ్రీ యం. కిషన్‌రావు (సికింద్రాబాదు) :— అధ్యక్షా, యీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లును నేను హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను. తెలుగుదేశం పార్టీ ఎన్నికల వాగ్దానం గురించి అందరకూ తెలిసినదే. కాపిటేషన్ ఫీజును రద్దు చేయాలని పరైన విద్యా విధానాన్ని ఏర్పాటు చేయాలని తెలుగుదేశ ప్రభుత్వం నిర్ణయించడం జరిగింది. ఈ విషయాన్ని కేంద్ర ప్రభుత్వం కూడా గుర్తించి, ప్రతి రాష్ట్రానికి ఇటువంటి సూచన ఇస్తే బాగుంటుందని నా భావన. ప్రక్క రాష్ట్రాలలో కాపిటేషన్ ఫీజు సౌకర్యం ఉంటే, మన రాష్ట్రం విద్యార్థులు ఇక్కడ ఉండే డబ్బును అక్కడ పెట్టి చదువుకునే పరిస్థితి ఉంటుంది. కనుక అన్ని రాష్ట్రాలలోనూ కాపిటేషన్ ఫీజును రద్దుచేస్తే, జెన్యూయిన్‌గా చదువుకునే వారికి అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు సమ్మయ్యగారు దీని విషయంలో వ్యతిరేకించారు. విదేశాలలో ఉండే వారికి మాత్రమే ఎక్కువగా అవకాశం కల్పించేదిగా ఉందంటూ వారు అభిప్రాయపడినారు. కానీ ప్రభుత్వానికి అటువంటి దురుద్దేశం మాత్రం లేదని మనవి చేస్తున్నాను. ఇతర దేశాలనుండి వచ్చిన వారికి కూడా కొంత అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో మాత్రమే యీ రకంగా చేయడం జరిగింది. డబ్బు ప్రధానం కాకూడదనే సదుద్దేశంతో మాత్రమే ఈ బిల్లును తీసుకురావడం జరిగింది. కనుక ఈ బిల్లును అందరూ సపర్థించాలని కోరుతున్నాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— కిషన్‌రావుగారు కాపిటేషన్ ఫీజ్ మంచిది కాదంటూనే సమర్థిస్తున్నారు.

శ్రీ ఎం. కిషన్‌రావు :— అధ్యక్షా, ప్రభుత్వ ఉద్దేశం ధనవంతులకు మాత్రమే అవకాశం కల్పించాలని కాదు. వారికి కూడా కొంత వరకూ అవకాశం ఇవ్వాలనే సదుద్దేశం మాత్రమే.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, పాయింట్ ఆఫ్ ఆర్డర్. విషయం ఉన్నది ఉన్నట్లుగా చెపితే బాగుంటుంది. Consequent on the enactment of the Andhra Pradesh Educational Institution (Regulation of Admission and Prohibition of Capitation Fee) Act, 1983, the Institution is prevented from collecting any donations or capitation fee etc., The Government are therefore, faced with the choice of either taking over of the college and running the medical college or allow the management to close down the college, in case they are not able to run the

Medical college. In view of huge expenditure that would involve in taking over the said college, the Government considered it not desirable to run the said institution themselves at this huge cost, unless the college is made a self-supporting one The Government feel that there is considerable demand for Medl. Education from non-resident Indian and foreign students by paying the cost of Education. The Government have therefore decided to amend the A. P. Educational Act..... పైగా దీనికి ఇచ్చిన కన్వెషను ఏమిటి? వారు ఎంట్రన్సు ఎగ్జామినేషనుకు కూర్చోవలసిన పనిలేదు. పాస్ కావలసిన పనిలేదు. అనుకున్న ప్రకారం రు. 4 లక్షల డాలర్లు ఇచ్చి చేరితే సరిపోతుంది అని దానిలో ఉన్నది. మరి దీనికి పూర్తిగా భిన్నంగా చెబుతున్నారు. మేము క్యాపిటేషను ఫీ రద్దు చేస్తున్నాము, అందరికీ చదువు లభ్యం కావాలనే ఉద్దేశంలో ఈ బిల్లు ఓసుకువచ్చాము అంటున్నారు. దానికీ దీనికీ పొంతనలేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఇప్పుడు ప్రవేశపెడుతున్న బిల్లులో, ఫారెన్ స్టూడెంట్సుకు ఈ ప్రొవిజన్ అనేటటువంటిది ఈ కాలేజీలకు సెల్ఫ్ ఫైనాన్స్ ఎక్స్ పెండిచరు విధాట్ ఎయిడ్ ప్రమ్ గవర్నమెంటు అనే ఉద్దేశంతో ఫారెన్ స్టూడెంట్సుకు ప్రవేశపెట్టడం జరిగింది. వీరికి ఫీజు రు. 10,000 డాలర్లు నిర్ణయించడం జరిగింది. మరి మిగతా విషయాలకు వస్తే జయపాల్ రెడ్డిగారు చెప్పడం రు. 6 కోట్లు కలెక్టు చేసారు ఇంతకు మునుపు అని. ఈ ఆరు కోట్ల రూపాయలు వాళ్ళు ఖర్చు పెట్టినట్లుగా లెక్కలు చూపెట్టడం జరిగింది. విజయవాడలోనున్న కమీషనరుద్వారా ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అయితే కలెక్షను అనేటటువంటి విషయంలో ఒక 5, 6 మంది కప్ప మిగతా స్టూడెంట్స్ స్టేటుమెంటు ఇవ్వడానికి ముందుకు రావడంలేదు. దానిని బట్టి రఫ్‌గా ఎస్టిమేషనుపెట్టి చూడడం, దానిప్రకారం రు. 3 కోట్లు రూపాయలు కలెక్టు చేసారని, రు. 3 కోట్లు తీసుకున్నా దానికి తగిన ఖర్చు చూపెట్టడం జరిగింది.

శ్రీ ఎస్. జైపాల్ రెడ్డి :— ఇప్పుడు ఆ కాలేజీ వాళ్ళ చేతుల్లోపెట్టి ఆ స్టూడెంట్సును లెక్కలు చెప్పమంటే ఎలా చెబుతారు? Even those 5 or 6 students should be considered very bold and they must be awarded some prize for the moral courage they have shown.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— 3 కోట్ల రూపాయలకు కూడా లెక్కలు చూపెట్టడం జరిగింది. అవన్నీ కూడా గవర్నమెంటు పరిశీలించి మిగతా డబ్బు కూడా వారికి చూపడం జరిగింది.

హాస్పిటల్ ఫెసిలిటీస్ : ఉద్దేశానికి వస్తే ఇంతకుమునుపు గవర్నమెంటులో ఫెసిలిటీస్ కొంతవరకూ కలిగిస్తామనే ఒప్పదం జరిగింది. తరువాత అగ్రిమెంటులో

ఒప్పుకోవడం జరిగింది. మెడికల్ ఫెసిలిటీస్ విషయంలో కొంతవరకు మేము సహాయ పడతామని చెప్పాము. ఈ సంవత్సరం కాలేజీ హాస్పిటల్సుకు....

శ్రీ ఎస్. జైపాల్‌రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డరు సర్. ఫార్మర్ హెల్త్ మినిస్టరు మదనమోహన్ గారేమో అలాంటి అగ్రిమెంటు ఉంది అన్నారు. మరి ప్రెజంటు మంత్రిగారు ఆ క్లాజుకు అగ్రిమెంటు లేదు అన్నారు. అంటే హాస్పిటలు ఫెసిలిటీసు గవర్నమెంటు సృష్టిస్తుంది అనే అస్యూరెన్సు, ఆ అగ్రిమెంటులో భాగంగా లేదని వారు చెప్పారు. మరి ఈ మంత్రిగారు అలాగే ఉంది అంటున్నారు. ఏది నిజం?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అటువంటిది లేదని చెప్పి మా అధికారులు చెబుతున్నారు. పాత గవర్నమెంటు మెడికల్ ఫెసిలిటీస్ ఇవ్వడంలేదని. ఇస్తాము అని చెప్పి, అయితే దానిని....

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—ఏమి చెప్పారండి. వారు చెప్పడం వేరే. సంబంధం లేదు. అధికారులు చెబుతారు అంటున్నారు. ఏమిటి ఇది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధికారులు చెప్పారని మంత్రిగారు అంటున్నారు. అంటే అధారిటేటివ్‌గా అనడంలేదా? మరి మంత్రిగారు ఏమంటున్నారు?

శ్రీ ఎన్. జయపాల్‌రెడ్డి:— అధికారులు ఏమంటున్నారో స్పష్టంగా చెప్పడంలేదు.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— గట్టిగానే చెబుతున్నాను. పాత గవర్నమెంటులో ఈ ఫెసిలిటీస్ కలుగజేస్తామనేది లేదని చెప్పి.

శ్రీ ఎస్. రాఘవరెడ్డి :— ఈ గవర్నమెంటు ఏమన్నా ఒప్పుకుందా? మంత్రిగారు యువకుడే అయినా దాటవేయడంలో సిద్ధహస్తుడు. ఆ పాయింటు దాటవేయడం కాదు. ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదు. మీ ప్రభుత్వం ఒప్పుకుందా? ఒప్పుకుంటే దానికి కారణాలు ఏమిటి? బ్యాక్ గ్రౌండు ఏమిటి?

మిస్టరు స్పీకరు :— వారిని చెప్పనివ్వకుండా మీరే అన్నీ చెబుతున్నారు?

శ్రీ ఎం. ఓంకార్ :—వారు చెప్పినదానికి సంబంధంలేదు. ఆరోజు పత్రికలలో అంతటా కూడా ఇవ్వబడిన అభిప్రాయం ఏమిటి అంటే 100 బెడ్స్‌కు హాస్పిటల్ అక్కడ నిర్మించబడబోతున్నదని. ఆ హాస్పిటల్‌ను ఇక్కడ మెడికల్ కాలేజీవాళ్ళు కొంత కంట్రిబ్యూట్‌చేసి నిర్మిస్తారు. గవర్నమెంటు కొంత చేస్తుంది. మొత్తం టీచింగ్ హాస్పిటల్‌గా ఉండబోతుంది. ఈ కాలేజీ పాంక్షనుచేసే ఫ్రీ కండిషన్ ఏమిటి అంటే టీచింగ్ హాస్పిటల్ దగ్గరగా ఉండాలని. అది అంతా విజ్యులైజ్‌చేసి ఎక్జాక్ట్ ప్రొవిజో దానికోసం పెట్టారు? లేదూ అంటే దాని అగ్రిమెంటులోని సారాంశం పత్రికలలో ప్రకటించబడింది, ఈ హౌసులో పెట్టబడింది. ఆ విషయాలకు బాధ్యత ఎవరిది?

శ్రీ ఎస్. రాపుమునిరెడ్డి :— కంప్లీట్‌గా చెప్పిన తరువాత వాళ్ళు డౌట్స్ అడిగితే చెబుతాను. నేను వెళతాను అక్కడికి. కాలేజీవాళ్ళకు హాస్పిటలు కడతాము అన్నారు. మెడికల్ ఫెసిలిటీస్ ఎంపరరీగా రైల్వే హాస్పిటల్, ఇ.ఎస్.ఐ. హాస్పిటల్‌లో పర్మిషన్ ఇచ్చి. మరి యీ గవర్నమెంటు హాస్పిటల్స్‌లో కూడా షేము కొంత బిల్డింగ్సు కడతాము, తరువాత మెయిన్ బిల్డింగ్సు, కాలేజీ ప్రక్కన 300 బెడ్స్ కడతాము. గవర్నమెంటు కూడా కొంత సహాయం చేస్తుంది. ఇప్పుడు కాపిటేషను ఫీజు లేదు కాబట్టి ఇప్పుడువచ్చే డబ్బులు ఎకౌంట్సు లన్నీ కూడా మెడికల్ ఎడ్యుకేషను ఫండురో ఉన్నటువంటిది తీసుకుని, మన గవర్నమెంటు నుంచి కూడా మెంబర్సు ఉంటారు నామినీసు. గవర్నమెంటువారి ద్వారానే పరస్యు చేయబోతుంది. లక్కువ కాకుండా దానికి సరిపోయే ఎమౌంట్సు ఇవ్వాలని వారు అడగడం జరిగింది. ఆ విధంగా ఉన్న హాస్పిటల్‌ను రు. 10 లక్షలు ఖర్చుపెట్టి కొంతవరకూ డెవలప్ చేయడం కూడా జరిగింది. ఇక ఎమ్. సి.ఏ పర్మిషన్‌కు వస్తే వాళ్ళు ఇంతవరకూ విజిట్ చేయలేదు. ఇప్పుడు విజిట్‌చేసి ఇప్పుడే ఇవ్వాలని చూస్తోంది. ఇంతకు మునుపు చేసినటువంటి కార్యక్రమాలను బట్టి చూస్తే యీ మెడికల్ కౌన్సిల్ దీనికి గుర్తింపు ఇస్తుందా లనే అభిప్రాయం గౌరవ సభ్యులు వెలిబుచ్చారు. అదిఏమీ కాదు. ఆ విషయానికి వస్తే కాకినాడ, వరంగల్లు, తిరుపతి కాలేజీలు కూడా మొదలుపెట్టిన 7, 8 సంవత్సరాల తరువాత గుర్తింపుకు రావడం జరిగింది. అంత లోపల మిగతా ఫెసిలిటీస్ కలుగజేస్తాము. ఇక వేరే హాస్పిటల్ కట్టాలనే ఉద్దేశం ప్రభుత్వానికి ఉన్నది. వారు కూడా దానికి సహాయపడతారు. అందుకుగానూ కొన్ని పనులు కాలేజీ బిల్డింగు కానివ్వండి, హాస్పిటల్‌కు కానివ్వండి జరుగుతున్నాయని మాకు వచ్చిన రిపోర్టు ద్వారా తెలుస్తున్నాయి. సీట్ల విషయంలో ఇన్ని మార్లమే ఎందుకు పెట్టారని చెప్పి వెంకయ్యనాయుడుగారు అడిగారు. స్పెషల్ ఫీజు ఉన్నటువంటిది. ఇంతకు మునుపు ఉన్న విధానంలో క్యాపిటేషను ఫీజు, డొనేషన్సు విధానాన్ని ఎస్.సి, ఎస్.టి.లకు తప్ప అనే ఉద్దేశం ఉన్నది. అయితే ఇప్పుడు ఫారెన్ స్టూడెంట్సు 10,000 డాలర్ల మిగతా పెద్ద స్టూడెంట్స్‌కు ఇవ్వడం జరిగింది. వారు రాకుంటే మళ్ళీ మన మెరిట్ లిస్టులోనుంచి పంపించడం జరిగింది. కాలేజీ సెల్ఫ్ సపోర్టు ఉండడం కోసం రు. 7,000 లు ఫీజు నిర్ణయించడం జరిగింది. దానిలో కూడా ఎస్.సి., ఎస్.టి.లు వారు దానికి రిజర్వు అయి ఉంది, ఫీజు ఎన్యూమరేషను రిజర్వు అయి ఉందిన వాళ్ళు డిపార్టుమెంటుకు సంబంధించి వస్తే వాటికి కూడా ఎక్జంప్టు చేయడం జరిగింది, యీ రు. 7,000 లకు. ఈ విధంగా మొన్న చెప్పడం జరిగింది. ఈ విధంగా కూడా ఇవ్వడం జరిగింది. కొందరు స్టూడెంట్సు కూడా చేరడం జరిగింది. రెడ్డయ్యగారు నేమ్స్, లిస్ట్ గురించి అడిగారు. నేమ్స్ లిస్ట్ బోర్డులో వేస్తారు. మెరిట్ లిస్ట్

ప్రకారం వేయడం జరిగింది. రీజనల్‌వైజుగా పెలెక్టు చేయడం జరిగింది. ఆ ఉద్దేశం గానే యీ కాలేజీకి యీ విధంగా పెల్ఫ్ సపోర్టింగు అయిన తరువాత గవర్నమెంటు ఏ విధంగా తీసుకోవాలనుకుంటే ఆ విధంగా తీసుకోవచ్చు. వారు కూడా ఎప్పుడైనా కావాలంటే అప్పుడు గవర్నమెంటుకు ఇచ్చేందుకు మేము కూడా సిద్ధంగానే ఉన్నామని చెప్పడం జరిగిందని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

12-30 p.m.

శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్ష, మొన్న నేను స్టాట్యుటరీ రెజల్యూషన్ మూవ్ చేస్తున్న సందర్భంలో ఒక బేసిక్ పాయింట్ రెయిజ్ చేసాను. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీ, ప్రైవేట్ మెడికల్ కాలేజీ, ఇతర ప్రైవేట్ ఇన్‌స్టిట్యూషన్స్ వీటన్నిటినీ ఒకే దృష్టితోనే చూస్తారా? లేక ఒక్క సిద్ధార్థ మెడికల్ కాలేజీని మాత్రం ప్రత్యేక దృష్టితోనే చూస్తారా? ఆ రోజు మేము ఏమి చెప్పామంటే, అయ్యా, ఒకవేళ వాళ్ళు కాపిటేషను ఫీజు లేకుండా మేము నడపమని ఏ మేనేజ్‌మెంట్ అయినా ఆశక్తత కనబరిస్తే దానిని ప్రభుత్వం టేక్‌ఓవర్ చేయగలిగే స్థితి వుంటే ఈ ఆర్డినెన్స్‌ను అమలు జరపండి. లేకపోతే మాత్రం అసలు జరపకండి. విద్యా, ఇన్స్టిట్యూషన్స్ రెండూ దెబ్బతింటాయి. అని చెప్పినా వారు పెడచెవిన పెట్టారు. తరువాత కొన్ని కాలేజీలను గ్రాంట్ యిన్ ఎయిడ్ క్రింద అడ్మిట్ చేసుకున్నారు. ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీవాళ్ళు ఏమి అన్నారంటే మేము మునుపు వున్నదానికన్నా ఎస్.సి., ఎస్.టి.లకు, బి.సి.లకు రిజర్వేషన్ కోటా పెంచుతాము. ప్రైగా ప్రభుత్వం ఇచ్చిన ఇతర కండిషన్స్ ఫుల్‌ఫిల్ చేస్తాము. సరైన పర్సంట్ ఆఫ్ కోటా మాత్రం మాకు వదిలిపెట్టండి. ఏదైనా మేము ఇతర ధనవంతుల దగ్గర డబ్బు తీసుకుని నడుపుతాము. ఇది కూడా ఒక 10 యేళ్ళపాటు మాత్రం వుంచండి. ఆ తరువాత రద్దు చేయండి. మొత్తం మొత్తంగా తీసుకోండని అన్నారు. అప్పుడు గవర్నమెంటు దానికి ఒప్పుకోలేదు. ఒప్పుకోకున్నా, అదేవిధంగా వున్నా మాకు అభ్యంతరం వుండేదికాదు. కాని ప్రత్యేకంగా సిద్ధార్థ మెడికల్ కాలేజీ వాళ్ళకోసం మాత్రమే నాన్-రెసిడెంట్ ఇండియన్స్, ఫారినర్స్ అని పేరుపెట్టి వాళ్ళకు యిచ్చారు. ఆ రోజున మా అనుమానాన్ని వ్యక్తం చేసాము. వాళ్ళు ఎట్లాగు అంత మంది రారు. ఈ పేరుతోటి దానికి కొద్ది అవకాశం యిచ్చి మిగిలిన సీట్లను భర్తీ చేసుకోడానికి మన దేశంలోని ధనవంతుల పిల్లలకు ఎంట్రెన్స్ పరీక్షలు లేకుండా, వాళ్ళు చదవకున్నా ఫరవాలేదు, డబ్బు తీసుకొని, అర్హత యిచ్చి వాళ్ళను చేర్చుకునే పద్ధతి పెట్టారు. ఇది చాలా అక్రమము. ఒకవైపున డిస్క్రిమినేషన్, రెండవవైపున ప్రభుత్వం కావాలని సిద్ధార్థ మెడికల్ కాలేజీకి ఒక ప్రత్యేకమైన అభిమానం చూపిస్తున్నారు. మూడవవైపున ఈ ఆక్ట్‌యొక్క ప్రధానమైన బేసిక్ పర్‌పస్‌నే డిఫీట్ చేసుకుంటున్నారు. నాలుగవవైపున

విద్యార్థులకు ప్రభుత్వం కల్పించిన యీ మహమ్మద్ బీన్ తుగ్లక్ పరిపాలన మూలంగా ఇన్‌టైమ్ అడ్మిషన్స్ లేకపోయినవి. అనేక కాలేజీల అభివృద్ధి ఆగిపోయింది. క్రొత్త స్టూడెంట్స్‌ను కొంత మందిని చేర్చుకోలేదు. నానా గందరగోళంలో పెద్ద సంక్షోభం వున్నది కాబట్టి ఇప్పటికైనా యీ సిద్ధార్థ మెడికల్ కాలేజీకి ప్రత్యేకమైన ప్రతిపత్తిని యివ్వడం మంచిది కాదు. దీనిని వుపసంహరించుకొని ప్రైవేట్ కాలేజీలన్నిటికి ఒకటే రూలు పెట్టండి? నాన్ రెసిడెంట్స్, ఫారిన్ స్టూడెంట్స్ అనే వాళ్ళకు యెన్ని సీట్స్ సిద్ధార్థ మెడికల్ కాలేజీకి యిచ్చారు? ఎంతమంది వచ్చి భర్తీ అయ్యారు? ఇంక ఎన్ని సీట్లు ఖాళీగా వున్నాయి? ఖాళీగావున్న సీట్లకు మరి భారతదేశంలోను, ఆంధ్రప్రదేశ్‌లోను ఎవరెవరిని ఏ ఏ షరతులమీద చేర్చుకోడానికి అనుమతి యిచ్చారు? డబ్బుతో సహా వివరాలు చెప్పాలి?

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— అధ్యక్షా, మీరు ఏమో స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్ చెప్పారు. నాన్ రెసిడెంట్స్, ఇండియన్ స్టూడెంట్స్‌కు వచ్చేటందుకు బోలెడంత అవకాశం వుందని చెప్పారు. నిరుడు ఆ మాట చెప్పారు. ఈ సంవత్సరం ఆ మాటే చెప్పారు. నిరుడు చెప్పారంటే యీ ప్రభుత్వానికి అనుభవంలేక, ఎంత స్కోప్ వుందో తెలియదు. కాబట్టి ప్రైవేట్ మేనేజిమెంటు చెప్పేదానికి లొంగి పోయారు అనుకున్నాము. కానీ యీ సంవత్సరం అనుభవంలో మనకు ఏమి తేలింది అంటే, అలాంటి స్కోప్‌కూడా లేదని. ఏడు, ఎనిమిది పుందికన్నా ఎక్కువ రాలేదు. అలా స్కోప్‌లేదని తేలిన తరువాత కూడా అదే స్టేట్‌మెంట్ ఆఫ్ అబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌లో దేరీజ్ లాట్ ఆఫ్ స్కోప్ అని అన్నారు. అది ఎలా సాధ్యం. మిగతా సీట్లను భర్తీ చేసేటప్పుడు సిక్స్ పాయింట్ ఫార్ములాను దృష్టిలో పెట్టుకోలేదు. ఐ.సి.లకు, ఎస్.సి.లకు 48 శాతం ప్రొవైడ్ చేయవలసిన అవసరం వుంది.

The moment you make one paisa available from the public exchequer, you attract the provisions under these Acts. అయితే చివరకు కమ్యూనల్ రూస్టర్స్‌తో సిక్స్ పాయింట్ ఫార్ములాను అమలుపరచారా?

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ఓంకార్‌గారు సిద్ధార్థకు ఏదో స్పెషల్‌గా ప్రొవిజను యిచ్చామన్నారు. ఇంజనీరింగు కాలేజీతో కంపేర్ చేస్తే మెడికల్ కాలేజీ ఎద్యుకేషన్ ఖర్చుతో కూడుకున్నటువంటి పని. ఇంజనీరింగు కాలేజీతో దీనిని సమానంగా చూసేటందుకు అవకాశం లేదు. ఆ విధంగా దీనిని సెల్ఫ్ సఫిషియంట్ తీసుకురావాలనే వుద్దేశ్యంతో ఈ ఫారిన్ స్టూడెంట్స్ అనే ప్రొవిజన్ పెట్టడం జరిగిందని మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :— ఇప్పుడు ఇంజనీరింగు ఎడ్యుకేషను, మెడికల్ ఎడ్యుకేషన్ ఒక్కటి కాదనే విషయం వేరు. కానీ దీనికి ఎక్కువ ప్రాముఖ్యత దానికి తక్కువ ప్రాముఖ్యత అనే సిద్ధాంతం ఎక్కడ వుంది? కోర్సు కోర్సే. దేని ఎక్స్ పెండిచరు దానిదే. కానీ ప్రిన్సిపుల్ వేరు. సెల్ఫ్ సఫిషియంట్‌గా, సెల్ఫ్ మెయిన్ టైన్‌బుల్‌గా వుండాలా, లేదా? డొనేషనుకు అవకాశం యివ్వాలనా లేక ప్రభుత్వం టేక్ ఓవర్ చేయడమా? ఆటువంటప్పుడు డిస్క్రిమినేషన్ ఎందుకు?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— టేక్ ఓవర్ అనే విషయం గురించి చెప్పడం జరిగింది. ఇది సెల్ఫ్ సఫిషియంట్ చేసేటందుకే ఈ విధంగా ప్రత్యేకించడం అయింది అని గౌరవ సభ్యులకు మనవి చేస్తున్నాను. ఇకపోతే ఈ రిజర్వేషన్సుకు ఎక్కువ సీట్లు కేటాయించడం జరిగింది.

(ఇంటరప్షన్స్)

70 సీట్లు కేటాయించడం జరిగింది. అయితే ఏడుగురు మాత్రమే వచ్చి జాయిన్ కావడం జరిగింది.

(శ్రీ ఎం. ఓంకార్ :— 70 సీట్లకు ఏడుగురు వచ్చారు. మిగతా 63 సీట్లు ఇక్కడి వారికి అమ్ముతున్నారు. ఇంతకన్నా పెద్ద కుట్ర ఏమిటి?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అమ్ముకునే వుద్దేశ్యం ఏమిలేదు. ఇది ప్రయివేటు కాలేజీ. దాని ప్రొవిజన్సు దానికి. ఆది సెల్ఫ్ సఫిషియంట్ కావాలంటే ఆలాంటి ఇంజనీరింగు కాలేజీల్లో కూడా సీట్లకు, ట్యూషన్ ఫీజ్ పెంచడం జరిగింది. దీనికి స్పెషల్ కేపిటేషన్ ఫీజు లేదు. మెడికల్ ఎడ్యుకేషన్ కాస్ట్‌లీ కాబట్టి ఖర్చు ఎక్కువ అవుతుంది. కాబట్టి దాని ఖర్చుతో పోల్చి చూస్తే దీని ఖర్చు ఎక్కువ కాబట్టి ఫీజును ఇంక్రీజ్ చేయడం తప్ప వేరే వుద్దేశ్యం లేదని మనవి చేస్తున్నాను. ఇంక రిజర్వేషన్స్‌ను పూర్తిగా ఫాలో అయినాము. ఇప్పటి వరకు 96 సీట్లు వాళ్ళకు పంపించడం జరిగింది. మెరిట్ లిస్టు నుంచి పేపర్లో పబ్లిష్ చేయడం జరిగింది. మరి కాలేజీల్లో మెరిట్ లిస్టు ప్రకారం బోర్డులో వేయడం జరిగింది.

(శ్రీ ఎం. ఓంకార్ :— మిగిలిన 63 సీట్లను ఏమి చేశారు?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— మిగిలిన 63 సీట్లు మెరిట్ లిస్టు నుంచి పంపించాము.

(శ్రీ ఎం. ఓంకార్ :— డొనేషన్ తీసుకుని పంపించారా?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— డొనేషన్ లేదు.

(శ్రీ ఎం. ఓంకార్ :— డొనేషన్‌లు లేకుండా 63 సీట్లను మామూలుగా ఓపెన్ కాంపిటీషన్‌లో మెరిట్ ప్రకారంగా యిచ్చారా?

(శ్రీ యస్. జయపాల్‌రెడ్డి :— పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. గత సంవత్సరం స్కోప్ వుంటుందని 70 సీట్లు కేటాయించారు. 70 మందికి 7 మంది మాత్రమే రెస్పాండ్ అయినట్లు తేలినది. తరువాత కూడ మనము అనుభవముతో తెలుసుకొన లేదు. లది భ్రమించే కారణం. స్టేట్‌మెంట్ ఆఫ్ ఆబ్జక్ట్స్ అండ్ రీజన్స్‌ని ఎట్లా డ్రాఫ్ట్ చేశారు? మిగతా 63 సీట్లు మెరిట్ ప్రకారం పంపామన్నారు. కాపిటేషను ఫీ ఛద్దుచేయకముందు నుంచి 20 శాతం ఎ.సి. వారికి యివ్వాలని చెప్పి 8 కాలేజీలు యివ్వడం జరిగింది. అయితే యిప్పుడు ప్రభుత్వం పబ్లిక్ ఎక్స్‌చెకర్ నుంచి ఇంజనీరింగ్, మెడికల్ కాలేజీస్‌కు కొంత డబ్బు రిలీజ్ చేస్తున్నారు. కాబట్టి రిజర్వేషను పెర్సంటేజి పెరుగుతుంది. 20 శాతం నుంచి 43 శాతానికి పెరుగుతుంది 63 మంది లిస్టులో 43 శాతం రేషియో అబ్జర్వ్ చేశారా?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— రిజర్వేషను పాటించుట జరిగింది. ఎ. సి. 25 శాతం, ఎస్.సి. 14 శాతం, ఎస్.టి. 4 శాతం పాటించడం జరిగింది. మిగతా కాలేజీ లలో ఏ విధంగా సెలక్షన్స్ చేస్తున్నామో అట్లాగే మిగతా సీట్లకు యిక్కడ కూడ సెలక్షన్ చేయడం జరిగింది.

(శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :—నా పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. When he moved the Bill last year, it was stated in the Statement of objects and reasons that there was lot of scope in regard to response from non-resident Indian students. Our experience in the last one year has been dismally poor.

మిష్టరు స్పీకరు :— అది పాయింట్ ఆఫ్ ఆర్డర్ ఎట్లా అవుతుంది?

Sri S. Jaipal Reddy :— Our experience has been the allotment of seats has not been revised and it has been kept in tact.

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— ముందు అప్లికేషన్స్ చాలా వచ్చాయి. లేట్ అయిన కారణముతో కొన్ని అప్లికేషన్స్‌ని విత్‌డ్రా చేసుకొని వచ్చే సంవత్సరం చేరుతామని అప్లికెంట్స్ అభిప్రాయాన్ని వెలిబుచ్చడం జరిగింది. కాబట్టి ఈ బిల్లును కన్సిడరేషనులోకి తీసుకొనవలసినదిగా మనవి చేస్తున్నాను.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఈ సంవత్సరం రారు, వచ్చే సంవత్సరం రారు. ఇది జరిగేది కాదు.

This college is meant for non-resident Indians on payment of cash. 63 మందికి సీట్లు ఎట్లా యిస్తారు? Where is the provision to admit students of Indian origin into this quota? Where is it stated in the Bill? Let the Minister show us the provision and enlighten. ఈ బిల్లులో ఎక్కడ వుంది? సిద్ధార్థ మెడికల్ కాలేజీలో నాన్-రెసిడెంట్ స్టూడెంట్సు నుంచి కాపిటేషను ఫీ పేమెంటును ఎలా చేస్తూ బిల్లులో పెడుతున్నాం. ఇక్కడున్న స్టూడెంట్సుని ఏ చట్టము ప్రకారం తీసుకొనే దానికి అధికారం వుంది? కేపిటేషను ఫీ ని రద్దు చేసిన చట్టంలో ప్రొవిజను పెట్టాము, దాని ప్రకారం అడ్మిషన్సు తీసుకొన వచ్చును అన్నారు. ఆ చట్టం వర్తిస్తే రు. 7000/- లు ఫీ వసూలు చేయవచ్చునని ఎక్కడ వుంది?

You are trying to defeat the very purpose of the Bill by just an order of the Government. How do both things go to-gether? Let the Minister explain.

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— దానిలోనే వుంది. 70 సీట్సు పోను మిగతా 40 సీట్సు ఇండియన్ స్టూడెంట్సుకే వస్తాయని వుంది. అప్లికేషన్సు పెట్టినా వారు రాక పోతే మిగతా స్టూడెంట్సుని మెరిట్ లిస్టు నుంచి తీసుకొంటామని రూల్సులో వుంది.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దానిని చదివి విన్పించండి.

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— రాలేదని తెలిసినప్పుడు రూలును రిలాక్సు చేయడం జరిగింది. అంతకు ముందు 40 మందికి ప్రొవిజను వుంటే రానపుడు మెరిట్ ప్రకారం తీసుకొనే ప్రొవిజను వుంది.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఇది మిగతా యింజనీరింగు కాలేజెస్‌తో You cannot bring this. This will become invalid to-morrow, I am telling you. You cannot have seperate provisions of the Act for which we are making special legislation. రు. 7000/- లు వసూలు చేయ డానికి అధికారం లేదు. చట్టములో లేని దానిని రూల్సు ద్వారా చేసుకోవడానికి లేదు. రూలు చట్టానికి కాంట్రడిక్టరీగా ఎలా వుంటుంది? చట్టములో వుంటే దాని ప్రకారం రూల్సు చేసుకొంటాం. లేకుంటే డిస్క్రిమినేషన్ అవుతుంది. ఆంధ్రప్రదేశ్‌లో మిగతా మెడికల్ కాలేజీలలో 2000, 1500 వసూలు చేస్తూ యిక్కడ 7000 ప్రత్యేకముగా వసూలు చేయడానికి ప్రొవిజను ఎక్కడ చూపించారు? ఆ సెక్షన్‌ని చూపిస్తే మాకు కూడ అర్థమవుతుంది.

(శ్రీ ఎం. ఓంకార్ :— సెక్షన్ 4B (2) అడిషనల్‌గా చేరుస్తున్నారు. "Not with-standing anything in this Act, it shall be lawfull for the

Government to admit students belonging to foreign countries and non-resident Indian students into a Medical College established for the purpose in accordance with such rules as may be prescribed on payment of such sum as may be notified by the Government this behalf. రూల్సు దేనికి చేస్తారు? ఎంత డబ్బు చెల్లించాలి. ఇతర అర్హతలు ఏమి వుండాలనేది చేస్తారు. This is a special provision in respect of non-resident Indian students and foreign students. ఫారిన్ స్టూడెంట్సుకి కేటాయించిన సీట్సు యింకొకరికి యివ్వడానికి స్టాట్యుటరీ ప్రొవిజను లేనపుడు రూల్సు ద్వారా చేస్తే కొత్త చిక్కులలో పడతారు. సెక్షన్ 2, 3లలో పచ్చిన డబ్బు ఎట్లా వినియోగించాలనేది వుంది. క్రింది సబ్-సెక్షన్‌లో కూడ లేదు. ఎక్స్‌ప్లనేషన్ ఏమైనా యిచ్చారా అంటే ఏమీ లేదు. నాన్-రెసిడెంటు స్టూడెంట్ అంటే ఏమిటనేది యిచ్చారు. ఈ సీట్స్ భర్తీ కాకపోతే ఏమి చేయాలనేదిలేదు. ఏ రకముగా మేము ఒప్పుకోవాలి?

Sri M. Kishen Rao :— Clause (2) of the A. P. Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Bill, 1983 seeks to insert clause 4-(A). Therefore, the other sections of the Act are applicable. The only thing is clause 4-A was inserted only to facilitate non-resident Indians. Whatever rules are applicable to the Act are equally applicable to this Bill also. Therefore, it is in order.

(శ్రీ ఎం. ఓంకార్ :— స్టాట్యుటరీ ప్రొవిజనులో వున్న దానికి ఓన్నముగా రూల్సు చేయడానికి వీలులేదనేది మామూలు విషయం. లా తెలియని వారికర్థమయ్యే విషయం. అంత వ్యాఖ్యానం యివ్వడం వారి విజ్ఞతకు మంచిది కాదు. ఉన్న విషయాన్ని వున్నట్లు ఒప్పుకొంటే బాగుంటుంది.

(శ్రీ ఎం. కిషన్‌రావు :— అది సరియైనదే అని మనవి చేస్తున్నాను. పాండిత్యం క్వశ్చన్ కాదు. లీగల్ వాలిడిటీ వుందని మనవి చేస్తున్నాను. 4/ఎ/ ఇన్‌సర్ట్ చేయడానికి సంబంధించినది. ఒరిజినల్ సెక్షన్ 4 ఏదైతే వుందో అది అప్లికబుల్ అవుతుంది. దానితోపాటు స్పెషల్ ప్రొవిజను 4/ఎ/ చేయడం జరిగింది. యాక్టులో వున్న 4/ఎ/ లీగల్‌గా కరెక్టు అని నా వాదన.

Sri A. Madan Mohan :— Sir, a very valid point has been raised by my hon. friend. I think, it does not satisfy the question raised by him. It might create a lacuna to-morrow in the implementation. It is not with a view to oppose the Bill, but I would

advise the Health Minister to get it re-examined and create a proviso to see that in case the seats are not filling by the non-residents the seats shall be thrown open to....

Mr. Speaker :— Where is the prohibition that they should not be admitted?

Sri M. Venkaiah Naidu :— Implied prohibition is there.

Sri A. Madan Mohan :— A provision is created facilitating the non-resident Indian students. If the seats are not filled up with the non-resident Indian students, let those seats be thrown open to local people. There is nothing wrong in creating such a provision.

Mr. Speaker :— They say that there is no need for such a provision.

Sri A. Madan Mohan :— If somebody go to Court of Law?

Mr. Speaker :— Then, they may consider the issue.

Sri A. Madan Mohan :— Then, it comes to collective wisdom. Unfortunately, we are not considering all the relevant issues.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— అవసరం లేదు, అవి అన్ని ఎగ్జామిన్ చేసిన తరువాతనే ఇక్కడికి తీసుకురావడం జరిగింది.

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— నాకు అర్థం కాలేదు. వారి శ్రేయోభిలాషిగా చెబుతున్నాను. వారి హయాములో వారు ఆరోగ్య శాఖ మంత్రిగా చెడ్డ పేరు రాకూడదనే సద్భావంతో చెప్పడం జరిగింది. దాని తరువాత కూడ వారు అంటే మాకు అభ్యంతరం లేదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— క్లాజు 4-ఎ, ఏమి చెబుతుంది, ఈ పర్సన్ కొరకు ప్రభుత్వం ప్రత్యేకంగా యీ మెడికల్ కాలేజీలను పెట్టవచ్చునని. సిద్ధార్థ మెడికల్ కాలేజీయే కాదు రేపు ప్రభుత్వం అనుకుంటే, లేకపోతే యింకొక ప్రభుత్వం వస్తే అక్కడక్కడ మరో నాలుగైదు కాలేజీలు నాన్-రెసిడెంటు ఇండియన్స్ కొరకు పెట్టవచ్చునని యీ యాక్టులోని ప్రొవిజను చెబుతున్నది. దానివల్ల గేట్స్ ఓపెన్ చేసి బ్యాక్ డోర్ మెథడ్స్‌వల్ల మిగతా వారు రావడానికి ప్రయత్నం జరుగుతుంది. express provision should be there.

When there is no response from non-resident Indians, what is the position.... అనేది క్లియరుగా లేకపోతే రేపు లీగల్ పాయింట్సు వచ్చే అవకాశం వుంది.

Let there be a clear and perfect Bill with all the required relevant clauses. చట్ట ప్రకారముగా పోతే చేయగలిగింది లేదంటే it is the head-ache of the Minister tomorrow.

(శ్రీ ఎ. మదన్‌మోహన్ :— మీరు ఎక్స్‌ప్రెస్ ప్రొవిజను పెట్టకండి, నార్మల్‌గా ప్రభుత్వానికి సేవింగు క్లాజు వుంటుంది, అది కూడ ఇక్కడ పెన్పించడం లేదు. రేపు మీరు యిరకాటంలో పడుతారు. నా సక్ససర్ పప్పులో కాలు వేయ కూడదని చెబుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :— అధ్యక్షా, పోయినసారి మదన్‌మోహన్‌గారు ఆరోగ్య శాఖ మంత్రిగా వున్నారు, బాగారెడ్డిగారు యిండస్ట్రీస్ మంత్రిగా వున్నారు. వారు అమెరికా వెళ్ళి వచ్చిన తరువాత ప్రభుత్వం ముందు ఒక ప్రపోజలు పెట్టారు. విదేశాల నుండి చాలా మంది యిక్కడికి వస్తామంటున్నారు, మనం ఒక ప్రయివేటు మెడికల్ కాలేజీ పెట్టి అటుపంటి వారికి అడ్మిషను ఇవ్వాలన్నారు. అప్పుడు మదన్‌మోహన్ గారు బాగా వ్యతిరేకించారు. కేబినెట్ వ్యతిరేకించింది అనాడు. అనాడు మాకున్న ఇన్ఫర్మేషన్ ప్రకారము నజ్జెక్టు టు కరక్షన్, ఇందిరాగాంధీగారు కూడ వీరిని బల పర్చారు. అప్పుడు అది అమలులోకి రాలేదు. అనాడు అమలులోకి వచ్చి వుంటే చాలా గగ్గోలు పుట్టేది. అలాంటప్పుడు కొత్త ప్రభుత్వం అనేక ఉత్తమ ఆశయాలు చెప్పి యీ క్లడ్ గేట్సు పదిలిపెట్టడం ఏమిటీ? ఇది మంచి పద్ధతి కాదు. ఈ పని చేయకండి. చేస్తే అన్ని కాలేజీలకు చేయండి, అన్ని కాలేజీలను ఒకే దృష్టితో చూడండి. మెడికల్, ఇంజనీరింగ్, ఆర్ట్స్ అండ్ కామర్స్ కాలేజీలను — అంతేగాని ఒక కాలేజీని ఒక విధంగా వుంచడానికి వీలు లేదు. దయచేసి యిప్పటికైనా దీనిని ఉపసంహరించుకోండి. ఉపసంహరించుకోకపోతే నా స్టాట్యూటరీ రెజుల్యూషన్ మీద డివిజన్‌కు ప్రెస్ చేస్తాను.

Mr. Speaker :— The question is :

"This house dis-approves the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983 (Andhra Pradesh Ordinance No. 22 of 1983) promulgated by the Governor on 20th September, 1983."

(Sri M. Omkar pressed for division)

The House divided thus :

Ayes : 18
Noes : 41
Neutrals : Nil

The Statutory Resolution was negatived.

The question is :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Second Amendment Bill, 1983 be taken into consideration.

(Pause)

The Motion was adopted and the Bill was taken into consideration.

Clause - 2

Sri N. Raghava Reddy : Sir, I beg to move :

"In sub-clause (2) of clause 2 for the words "such number of persons and in such manner as may be prescribed" substitute the following :—

"The Secretary, Medical and Health as its Chairman, Director of Medical and Health Services, Principal of the College, Collector of Krishna District, Mayor of the Vijayawada Corporation, a local legislator and a nominee of the Siddartha Educational Society. The funds will be operated in such manner as may be prescribed."

Mr. Speaker :— Amendment moved.

Whether the Minister is accepting the amendment?

Sri S. Rama Muni Reddy :— No Sir.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— అధ్యక్షె, ఆన్ని లెక్క-లు సరిగా వున్నవని మేనేజ్ మెంట్ సక్రమంగా నిర్వహిస్తున్నదని యిందాక మంత్రిగారు చెప్పారు గదా. సక్రమంగా నిర్వహించినటువంటి లెక్క-లను సరిగా చూడడానికి, వచ్చిన డబ్బును సరిగా చూడడానికి మేము పెట్టిన అమెండ్ మెంట్ ఏమంటే, మెడికల్ ఆండ్ హెల్త్ సెక్రటరీ ఆ కమిటీకి చైర్మన్‌గా వుండాలని. అలాగే డైరెక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్, కృష్ణా జిల్లా కలెక్టరు మెంబర్సుగా వుండాలని. దానితోపాటు ఆ కాలేజీ ప్రిన్సిపాల్, ఆ కాలేజీ మేనేజ్‌మెంట్‌కు చెందిన మరొకరు, దానితోపాటు విజయవాడలో వుండే లోకల్ ఎం.ఎల్.ఏ., మున్సిపల్ మేయరు, వీరందరు సభ్యులుగా వుంటే ఆ కమిటీ సరిగా చేయడానికి అవకాశం వుంటుంది. అందుకని ఈ కమిటీ యీ రూపములో వుండాలని అమెండ్‌మెంట్‌ను యిచ్చాము. దీనిని మంత్రిగారు అమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎం. ఓంకార్ :— స్టాట్యూటరీ రెజుల్యూషనును అంగీకరించ లేదు, కనీసం యీ అమెండ్‌మెంట్‌ను అయినా అంగీకరించాలి.

మిష్టరు స్పీకరు :— రామమునిరెడ్డిగారు, మీరు ఒప్పుకుంటున్నారా?

(శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— లేదు.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— దీనితో మంత్రిగారికి పున్న ఉద్దేశము, ఆ ప్రయివేటు మేనేజ్‌మెంట్‌కు ఏ విధంగా సహాయపడాలని ప్రభుత్వం భావిస్తుందో స్పష్టంగా తెయస్తున్నది. లెక్కలు విషయములో కూడ మీ డిపార్టుమెంటుకు ఏ విధమైనటువంటి గ్రిప్ లేకుండా వుండే పద్ధతిలో ఆ మేనేజ్‌మెంట్ ఓన యిష్టం వచ్చిన కమిటీని వేసుకునే స్థితికి మంత్రిగారు దిగజార్చారంటే అంతకంటే వేరే చెప్పనక్కరలేదు. ఇది అన్యాయం. ఇప్పటికైనా కనీసం లెక్కల విషయములోనైనా బిగ్గర పట్టుకునే విధంగా వుండేందుకు యీ కమిటీని అంగీకరించండి. మా వారిని పెట్టమని అడగడం లేదు. మెడికల్ అండ్ హెల్త్ సెక్రటరీని, డైరక్టరును, కలెక్టరును పెట్టకుండా వారి యాజమాయిషి లేకుండా చేస్తే పూరకనే వారికి యిస్తున్నామని చెప్పండి.

(శ్రీ ఎం. ఓంకార్ :— 4-ఎలో 2 దీనికి సంబంధించిన రిలవెంటు క్లాజు. దానిలో "(2) There shall be constituted a fund called "Medical Education Fund" into which shall be credited the sums received under sub-section (1). The said fund shall be operated by a Committee consisting of such number of persons and in such manner as may be prescribed." లన్నారు. "such number of persons and in such manner as may be prescribed." అనే దానిని యిది వరకు ప్రభుత్వాలు అన్నీ మిస్‌యూజ్ చేసినవి. ఈ ప్రభుత్వం మిస్‌యూజ్ చేస్తుంది. దాని క్రింద వారి యిష్టం వచ్చిన వారిని పెట్టుకోవచ్చు. అన్ని అధికారాలు కాలేజీ మేనేజ్‌మెంట్‌కే యిస్తే నామినల్‌గా తమ ఉద్యోగులను వుంచుకోవచ్చు. అందుకని ఆ డబ్బు భద్రత దృష్ట్యా స్పెసిఫిక్‌గా ఒక అమెండ్‌మెంట్‌ను రాఘవరెడ్డిగారు మిగతావారు పెట్టారు. అది చాలా సూటబులుగా వుంది. డబ్బు మిస్‌యూజ్ గాకుండా వుంటుంది. ఇవాళ మీరు మంత్రిగా వుండవచ్చు, రేపు పోవచ్చు, యివాళ ఈ ప్రభుత్వం వుండవచ్చు, రేపు యింకొకటి రావచ్చు. ఏదైనా శాశ్వతంగా, క్షేమదాయకమైన క్లాజును పెట్టడం మంచిది. దానిని మంత్రిగారు అంగీకరించాలని కోరుతున్నాను, ప్రిస్టేజీకి పోవద్దు.

(శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— మంత్రిగారు సమాధానం చెప్పే సందర్భంగా, మేము లెక్కలకు వెళ్ళినపుడు అయిదారుగురు మాత్రం యెక్కువగా యిచ్చినట్లు చెప్ప

డానికి ముందుకు వచ్చారు మిగతావారు రాలేదుఅన్నారు. ఆ ఆయిదారుగురు ఇచ్చిన లెక్కలను ఏమి చేశారు, ఆ వివరాలు చెప్పలేదు. రెండవది, లెక్కల గురించి తరువాత చెప్పడానికి విద్యార్థులు ముందుకు రారనే సూత్రాన్ని మంత్రిగారు ఒప్పుకున్నారు. అందుకని ఈలెక్కల విషయం చూడడానికి ఫలానా ఒక కమిటీ అనేది వుండాలి. ఈ యాజమాన్యానికి యీ ప్రభుత్వముపైన అసాధారణమైనటువంటి ప్రభావం వుందనే ఆరోపణను మేము చేస్తున్నాము, ఆ అనుమానం వుంది. ఆలాంటప్పుడు కమిటీ కొరకు యెందుకు ఒప్పుకోకూడదు?

శ్రీ ఎస్ రామమునిరెడ్డి :— మెడికల్ ఎడ్యుకేషన్ ఫండు కమిటీ అనేది కాన్స్టిట్యూట్ చేయడం జరిగింది. దానిలో మేనేజ్‌మెంటు నుండి ఒక రెప్రజంటేటివ్, డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, సూపరింటెండెంటు ఆఫ్ గవర్నమెంటు జనరల్ హాస్పిటల్, విజయవాడ, ప్రిన్సిపాల్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, వీరందరు కమిటీలో వుంటారు. వారు చెప్పినటువంటి కలక్టరు, వారందరు అనవసరమనే వుద్దేశం వుంది. ఎందుంటే డైరక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, ప్రిన్సిపాల్, సూపరింటెండెంటు వుంటారు, మేనేజ్‌మెంటువైపు నుండి ఒకరు మాత్రం వుంటారుఅని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— సిద్ధార్థ మెడికల్ కాలేజీనుండి యిద్దరు రిప్రజంటేటివ్స్. ప్రిన్సిపాల్ అనేవారు, he is appointed by the Management.

Therefore, he is of no use and he should not be also. పోతే డైరక్టరు, సూపరింటెండెంటు ఆఫ్ ది హాస్పిటలు, వాళ్ళ స్టేటస్ సరిపోదు యీ మేనేజ్‌మెంటును చెక్ చేయడానికి. ముఖ్యమంత్రిగారే సరిపోలేదు. కాబట్టి ఆలాంటి స్టేటస్‌గల మేనేజ్‌మెంటును కంట్రోలు చేయాలంటే— లెక్కల విషయములో— గవర్నమెంటు సెక్రటరీ వుండాలి. రెండవది, యీ కమిటీని రూల్సు రూపములో పెట్టారు. ఆట్లా పెట్టడం వల్ల యీ కమిటీ కూడా డైల్యూట్ అయ్యే అవకాశం వుంది; కాంక్రీమేణ్. అందుకని చట్టములోనే భాగంగా వుండాలి.

శ్రీ ఎస్. రామమునిరెడ్డి :— యాక్టులో వుంది. ప్రిన్సిపాల్, సిద్ధార్థ మెడికల్ కాలేజీ, కమిటీ మెంబరు కాదు. ఆయన కన్వీనర్ ఆఫ్ ది కమిటీ మాత్రమే. ముగ్గురు మాత్రం వుంటారు.

Principal of Siddartha Medical college is only the Convenor.

Sri M. Venkaiah Naidu :— How can there be a Convenor without being the Member of the Committee? మీటింగు పిలువాలంటే

సెక్రటరీగా యెవరైనా వుంటే అతను కన్వీనరుగా వుండి పిలుస్తాడు. కాని ఆయన మెంబరుకాదు. మీటింగు ఎలా పిలుస్తాడు? ఆయన మీటింగు పిలువకపోతే ఏమి చేస్తారు? Supposing he would not convene a meeting, then what will happen? There is the responsibility on the Committee and how can you say that the Convenor is not a Member of the Committee?

(శ్రీ యం. ఓంకార్ :—మెంబరు-కం-కన్వీనరు అంటారు. అట్లా పెట్టుకోవాలి. రెండవది, మెంబరు గాకుండా కన్వీనరుగా వుండడానికి వీలులేదు. అది తప్పు.

(శ్రీ యస్. రాఘవరెడ్డి :—యాజ్ మే బి ప్రిస్క్రయిబ్డ్ అని వున్నదాని క్రింద యీ చట్టం పాసు కాగానే విత్ డ్రా చేయవచ్చు. అందులని స్టాట్యూటరీ ప్రొవిజన్ చట్టములో వుంటే విత్ డ్రా చేయడానికి అవకాశం వుండదు. మంత్రిగారికి సదుద్దేశం వుంటే చట్టములోనే సెక్రటరీని పెట్టండి.

మిస్టరు స్పీకరు :— మంత్రిగారు, మీరు ఒప్పుకుంటున్నారా?

(శ్రీ యస్. రామమునిరెడ్డి :— ఒప్పుకోవడం లేదు.

(శ్రీ పి. మదన్‌మోహన్ :— జయపాల్‌రెడ్డిగారు చక్కని సలహా చెప్పారు. సూపరింటెండెంటు ఆఫ్ ది హాస్పిటలుగాని లేకపోతే ప్రిన్సిపాల్ ఎపాయింటెడ్ బై ది మేనేజ్‌మెంటు, వీరు సరిపోరు గాబట్టి సెక్రటరీ, ఫైనాన్స్ అండ్ సెక్రటరీ, హెల్త్ అండ్ మెడికల్ సర్వీసెస్, జాయింటు సెక్రటరీ, ఫైనాన్స్ అండ్ జాయింట్ సెక్రటరీ హెల్త్ అండ్ మెడికల్ సర్వీసెస్, వారిని పెడితే సరిపోతుంది. ఇది మంచి సలహా. ప్రభుత్వానికి మంచి ఉద్దేశం వుంటే, దానిని సక్రమంగా నడుపాలనుకుంటే యిది ఒప్పుకోవాలి. మినిష్టరుగారికి ఒక విషయం చెబుతున్నాను. సెక్రటరీగారు వ్రాసియిస్తే అదే చెప్పాలని యిక్కడ ఏమీలేదు. ఆన్ ది స్పాట్ నిర్ణయం తీసుకునే అర్హత, హక్కు-మంత్రికి వుంది. ఎన్నోసార్లు మా కాలములో I used to take decisions on the spot. So, let the Minister take an on the spot decision and create a healthy sign. Secretary or Jt. Secretary of Finance and Medical Services may be included as members of the Committee. Let the Minister accept to this suggestion.

(శ్రీ యస్. రామమునిరెడ్డి :— డైరెక్టరు ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషను, మిగతా షారు మెంబర్సుగా వున్నారు. అయినా కూడా గౌరవసభ్యులు చేసిన సూచనలు కూడ ఆలోచన చేస్తామని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(శ్రీ యన్. రాఘవరెడ్డి :— సమన్య ఆలోచించడం కాదు.

మిస్టరు స్పీకరు :— రూలు మేకింగ్ పవరులో వారు పెట్టుకుంటారు, అప్పుడు ఎవరినైనా పెట్టుకోవచ్చు.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— రూలు మేకింగ్ పవరులో అంటే కాదు. ఈ మేనేజ్‌మెంటు యెంత బలమైనదంటే, ప్రభుత్వం మొత్తం పాలసీ నుండి వారి ఒక్క-దానికొరకే డీవియేట్ చేయించగలిగినటువంటి స్థోమత కలిగినటువంటిది. అటువంటప్పుడు రూలు మేకింగ్‌లో ఏదో చేస్తాడనుకుంటే సరిపోదు. చట్టములో వుంటే బాగుంటుందని చెప్పాము. మంత్రిగారు ఆమోదిస్తారేమో ఆడగండి.

మిస్టరు స్పీకరు :— ఇప్పటికి 8 సార్లు ఆడిగాను.

శ్రీ యన్. రాఘవరెడ్డి :— ఈ కాలేజీని ఎకోవరు చేయమంటే సిద్ధం కాలేదు. రెండవది, నాన్-రెసిడెంట్సుకు యిస్తామంటున్నారు, మూడవది, సరైన కమిటీని పెట్టమంటే పెట్టడంలేదు. కనుక ప్రభుత్వం యొక్క- యీ విధానానికి విరసనగా మేము వాకౌటు చేస్తున్నాము.

(శ్రీ యన్. రాఘవరెడ్డి తమ పార్టీ సభ్యులతో వాకౌటు చేశారు)

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ప్రభుత్వం దీనిని పునరాలోచన చేస్తుందా లేదా అంటే మంత్రిగారి నుండి సమాధానం లేదు. ఈ విధంగా నాన్-రెసిడెంటు ఇండియన్స్‌కు అనడం తప్పు. దాని మేనేజ్‌మెంటును ప్రైవేటువారికి యివ్వడం తప్పు అంటే ప్రభుత్వం పాజిటివ్‌గా రెస్పాండ్ కాలేదు. అంటే వీరి వుద్దేశములో విద్యను విదేశాలలోవున్న ఆంధ్రులకు అమ్మడం కరెక్టు, విజయవాడ వరకు పరిమితంగా అమ్మవచ్చుననేది ప్రభుత్వ పాలసీ గాబట్టి, యిది ప్రభుత్వం ప్రకటించిన పాలసీలకు, వారి ఎన్నికల వాగ్దానాలకు, ముఖ్యమంత్రిగారు చేస్తున్న ప్రపంచాలకు ఏమాత్రం పొంతన లేదు. అందువల్ల ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలకు సీరుకొర్చే పనులు పొరపాటుగా యీ బిల్లువల్ల వస్తుంది గాబట్టి దీనిని మేము వ్యతిరేకిస్తూ, దీనికి విరసనగా సభ నుండి వాకౌట్ చేస్తున్నాము.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు తమ పార్టీ సభ్యులతో వాకౌటు చేశారు)

Sri S. Jaipal Reddy :— As a protest against the special favour and preferential treatment to this Management, I am staging a walk out. (Walked out)

Sri A. Madan Mohan :— Though we have referred to so many lacunas and lapses on the part of this Bill and the way how the

Government is treating this entire issue, we are not satisfied. This Government seems to be very adament/and they are acting without any reason and rational. As a protest my party is staging a walk out.

(The entire Congress-I Members walked out)

(శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ :— అధ్యక్ష, మొదటినుండి కూడ రాష్ట్ర ప్రభుత్వం కేపిటేషను ఫీజు రద్దు చేయడములో ఊగిసలాడుతున్నది. ఈ ఊగిసలాటలో పడిన ప్రభుత్వానికి యీ బిల్లు వుద్దేశమును కూడ మేము మొదటి నుండి చెబుతున్నాము, యిది ప్రవాసాంధ్రుల పేరుతో డబ్బు చేసుకోడానికి తోడ్పడుతుందని. దానిని సవరించుకోండి అని ఎంత చెప్పినా వినకుండా కోట్ల డాలర్సును సంపాదించుకోడానికి ప్రొవిజనును క్రియేట్ చేసుకున్నారు, ఈ విధానానికి వ్యతిరేకంగా మేము వాకౌటు చేస్తున్నాము.

(శ్రీ మహమ్మద్ రజాబ్ ఆలీ తమ పార్టీ సభ్యులతో వాకౌటు చేశారు)

(శ్రీ ఎం. ఓంకార్ ,—మేము చాలా స్పష్టంగా చెప్పాము, ఈ బిల్లును పూర్తిగా సిద్ధార్థ మెడికల్ కాలేజీకి వుద్దేశపూర్వకంగా పక్షపాత బుద్ధితో సహాయం చేయడానికి తీసుకొని వచ్చారు. అన్ని సూత్రాలను గాలికి వదిలారు. రెండవది, ఒక కొత్త చెడు సాంప్రదాయాన్ని సృష్టిస్తున్నారు. నాన్ రెసిడెంటు యిండియన్ స్టూడెంట్సుకు, పారినర్స్‌కు యిలాంటి కాలేజీని పెట్టడానికి సంకల్పించారు. విద్యను బహిరంగంగా వేలం వేస్తున్నారు. కనీసం ఇప్పటికైనా ఎంతో తీవ్రత వున్నప్పటికీ యీ అమెండుమెంటును ఆమోదిస్తే వచ్చిన డబ్బు అయినా దుర్వినియోగం కాకుండా వుంటుందంటే దానికి కూడ మీకున్న మెజారిటితో త్రోసివేస్తున్నారు, మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ వైపు నుండి నేను వాకౌట్ చేస్తున్నాను.

(శ్రీ యం. ఓంకార్ సభనుండి వాకౌటు చేశారు)

Mr. Speaker :— The question is :

"In Sub-clause (2) of clause 2 for the words "such number of persons and in such manner as may be prescribed" substitute the following.

"the Secretary, Medical and Health as its Chairman, Director of Medical and Health Services, Principal of the college, Collector of Krishna District, Mayor of the Vijayawada Corporation, a local Legislator and a nominee of the Siddartha Educational Society. The funds will be operated in such manner as may be prescribed."

(Pause)

The amendment was negatived.

Mr. Speaker :— The question is :

"That Clause 2 do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clause 2 was added to the Bill.

Clause 3

Sri S. Ramamuni Reddy :— Sir, I beg to move :

"For clause 3, substitute the following clause, namely :

3. The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983, is hereby repealed."

Mr. Speaker :— Amendment moved.

The question is :

"For clause 3, substitute the following clause, namely :

3. The Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee) Fourth Amendment Ordinance, 1983, is hereby repealed."

(Pause)

The amendmeut was adopted.

Mr. Speaker :— The question is :

"That Clause 3 as amended do stand part of the Bill."

The motion was adopted and the Clause 3 as amended was added to the Bill.

Clause 1

Mr. Speaker :— In Clause 1 there is an official amendment.

Sri S. Ramamuni Reddy :— Sir, I beg to move :

In Sub-clause (1) of clause 1 for "Second Amendment Act, 1983" substitute "Amendment Act, 1984."

Mr. Speaker :— Amendment moved.

The question is :

In Sub-clause (1) of clause 1 for "Second Amendment Act, 1983" substitute "Amendment Act, 1984".

(Pause)

The Amendment was carried.

The question is :

Clause 1 as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Clause 1 as amended was added to the Bill.

ENACTING FORMULA

Mr. Speaker :— There is one official amendment to the Enacting Formula.

Sri S. Ramamuni Reddy :— Sir, I beg to move :

In the Enacting Formula for "thirty fourth year" substitute "thirty fifth year".

Mr. Speaker :— Amendment moved.

The question is :

In the Enacting Formula for "thirty fourth year" substitute "thirty fifth year".

(Pause)

The amendment was carried.

The question is :

Enacting Formula as amended do stand part of the Bill.

(Pause)

The motion was adopted and the Enacting Formula as amended was added to the Bill.

LONG TITLE

Mr. Speaker :— There are no amendments to Long Title.

The question is :

Long Title do stand part of the Bill.

(Pause)

The motion was adopted and Long Title was added to the Bill.

Sri S. Ramamuni Reddy :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fees) Second Amendment Bill, 1983" be passed.

Mr. Speaker :— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fees) Second Amendment Bill, 1983" be passed.

(Pause)

The Motion was adopted and the Bill was passed.

STATUTORY RESOLUTION :

re : Dis-approval of the Andhra Pradesh Districts (Formation) Amendment Ordinance, 1984.

Sri. M. Omkar :— I beg to move :

"This House dis-approves the Andhra Pradesh Districts (Formation) Amendment Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No. 2 of 1984) Promulgated by the Governor on 11th January, 1984."

Mr. Speaker :— Resolution moved.

GOVERNMENT BILL :

The Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984.

Sri P. Mahendranath :— Sir, I beg to move :

That the Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 be taken into consideration.

Mr. Speaker :— Motion moved.

Sri M. Omkar :— The statement explains the circumstances which necessitated for the promulgation of the Andhra Pradesh Districts (Formation) Amendment Ordinance, 1984. దీనిలో మాకు చెప్పిందేమిటంటే అడ్మినిస్ట్రేషన్‌ను ప్రజలకు అందుబాటులో తీసుకురావడం కోసమే యీ ఆర్డినెన్స్‌ను తీసుకువచ్చినామని అన్నారు. స్టేట్ మెంట్ ఆఫ్ రీజన్స్ అండ్ అబ్జక్ట్సులో ప్రజలకు యీ పరిపాలనను అందుబాటులోకి తీసుకొనిరావడానికి డీసెంట్రలైజేషన్ ఆఫ్ అడ్మినిస్ట్రేషన్ సూత్ర ప్రాయంగా అందులో భాగంగా యీ చర్యలు చేపడతామని చెప్పినారు. ఇక్కడ ముఖ్యమంత్రిగారికి ప్రజలమీద మీరు యింత హఠాత్తుగా ఆర్డినెన్స్‌ను యెందుకు తీసుకురావలసి వచ్చింది? ఇదే బిల్లు రూపంలో యిప్పుడు వెడితే కాదనేవారు యెవరు వుండేవారు? ఆర్డినెన్స్ ద్వారా తీసుకువచ్చి మీరు సాధించింది యేమిటి? ఈ ఆర్డినెన్స్ ద్వారా జిల్లాలన్నీ వున్నట్టుండి ఆడ్మినిస్ట్రేషన్ కుప్ప కూలినట్లు

కూలిపోయింది. తహశీలులో వున్న ఆఫీసర్స్‌ను వారి సిబ్బందిని రెవెన్యూ అసిస్టెంట్స్‌ను ఆ మండలం అని ఈ మండలం అని అటు ఇటు పెట్టి చివరకు ఏ పని జరగకుండా స్తంభించిపోయింది. మీరు ముందే కట్టుదిట్టంగా అన్ని యేర్పాట్లు చేసుకొని దానిని అమలుపరచడానికి పూనుకున్నట్లయితే బాగుండేది ఆది జరగ లేదు. రెండవది ఏమిటంటే దీనిని యింత హడావిడిగా యెందుకు పెట్టినారు? ఇందులో పెట్టిన యింకొక ముఖ్య భాగం యేమిటంటే 5, 6 సంవత్సరముల క్రింద రద్దు అయిన రెవెన్యూ బోర్డును యిప్పుడు కమీషనరు రెవెన్యూ క్రింద మార్చుకున్నారు. ఇంత కాలం ఏమి చేసినారు? దానిని కూడా ఆర్డినెన్స్‌లో ఒక ప్రొవిజన్ పెడతాపున్నారు. ఇవన్నీ చూసినప్పుడు ఆర్డినెన్స్ జారీ చేయడానికి ఆవశ్యకత కలిగిన చట్టం కాదు. మీ ఆర్డినెన్స్ పవర్స్‌ను దుర్వినియోగం చేయడం జరిగిందని మరొకసారి బయటపడుచున్నది. అసలు విషయానికి వచ్చేటప్పటికి మార్క్సిస్టు పార్టీ పైపు నుంచి మేము యీ మండలాల పద్ధతిని పూర్తిగా బలపరుస్తున్నాము. వాస్తవానికి యీ పరిపాలన ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావడానికి ఉద్దేశించబడింది. ఆ విధంగా మీరు పరిపాలన స్పష్టంగా ఏర్పాటు చేసినట్లయితే ప్రజలకు పరిపాలన అందుబాటులో వుంటుంది. ప్రజల సమస్యలను పరిష్కరించడానికి చాలా సౌలభ్యం యేర్పడుతుంది. అధికారులు నిరంకుశంగా వ్యవహరించడానికి వీలులేని పరిస్థితి వుంటుంది. ప్రజలు తమ శక్తిని ఎస్టెర్ట్ చేసుకోడానికి అందులో పూర్తి అవకాశం వుంటుంది. ఈ సమయంలో ఒక విషయం గుర్తించాలి. ఈ మండలాల గురించి మీకు ఒక స్పష్టత వుందా? సూత్ర ప్రాయంగా మాకు అంగీకారమే. కాని ఆచరణలో దీనికి మీరు చేస్తున్న పని యేమిటి? బయట పస్తున్న వదంతులు యే విధంగా వున్నాయంటే దీనిలో పంచాయతీ మండలులు, రెవెన్యూ మండలులు యివన్నీ కలిసి ఒకటిగానే వుండబోతున్నాయని, మండలాలు యేర్పాటు చేస్తే రూ 8 కోట్లు ఖర్చు అవుతుందని, మన ప్రభుత్వం భరించలేక తప్పిట్టు అయిపోతుందనే వాదం వుంది. దీనికి విరుగుడుగా యేమైనా చెబుతున్నారా అంటే యీ రోజు వరకు తెలియదు. మేము ఆలోచిస్తున్నంత వరకు కొన్ని విషయాలు మాకు అనూహ్యంగా వున్నాయి. ఉదాహరణకు హాస్పిటల్స్ పెట్టేందుకు పెట్టే ఖర్చు కాని, బ్యాంకులను పెట్టే ఖర్చు కాని, పోలీసు స్టేషను నిర్మాణానికి అయ్యే ఖర్చు కాని, పశువులు హాస్పిటల్స్ పెట్టేందుకు ఖర్చు కాని వీటన్నిటిని యీ మండలాల ఏర్పాటులో గుణించడానికి వీలు లేదు. మండలాలు వున్నా లేకపోయినా ప్రజలకు యీ రకమైన వసతులు కావాలి. అయితే ఒకటి తేలవలసి వుంది. ఈ మొత్తం ఖర్చు అయ్యే దానిని యీ మండలాల్లో చేర్చి ప్రజల యొక్క గుండెలు బాదుకునేట్లు చేసే ప్రయత్నం మంచిది కాదు. ఇదివరకు తాలూకాలను సమితులు ఆధారంగా కోటర్మినస్ చేయడానికి చెన్నారెడ్డిగారు ఈ బిల్లు తీసుకొని వచ్చినప్పుడు చాలా మంది అధికారులు, అనధికారులు, యింత డబ్బు ఖర్చు పెట్టలేము, యిదంతా వైఫల్యం పొందుతుంది, తలక్రిందులు అవు

తుందని అన్నారు. కాని చెన్నారెడ్డిగారు ప్రతిపక్షాల యొక్క పూర్తి సహకారంతో సాహసంగా ఆ చర్య తీసుకున్నారు. తాలూకాలు యేర్పాటు చేశారు. అయితే కొత్తగా యేర్పాటు చేసిన తాలూకాలు యింకా పటిష్టం కాకముందే యిప్పుడు మరల మండలాల పద్ధతి పెదుతున్నారు. ఆ విధంగా పెట్టడం వల్ల ఉత్పన్నం అయ్యే సమస్యలు ఏమిటంటే మీకు కొత్తగా సిబ్బంది అవసరం ఉంటుందా? లేక ఇప్పుడున్నటువంటి ఉద్యోగులతో యీ మండలాలు నిర్వహించడానికి పరిపోతారా? కొత్త సిబ్బంది కావలసి వుంటే ఎంతమంది కావలసి వుంటారు? దానికి డబ్బు అవసరం ఎంత వుంటుంది? మనం యీ మొత్తం ఖర్చును ప్రజల సౌకర్యం కొరకు హాస్పిటల్సు కాని, పశువుల హాస్పిటల్సు కాని, బ్యాంకులు, సహకార సంస్థల ఆఫీసుల కొరకు కాని, యితర కార్యాలయాల కొరకు కాని యిందులో జమ కట్టి చూపనవసరం లేదు. ఏదో సమయంలో స్థిరమైన బిల్డింగులు మీరు కట్టేదాకా వాటికి కిరాయిలు అవసరం అవుతాయి. మీరు యీ విధంగా మండలాలు యేర్పాటు చేస్తున్న పరిస్థితులలో తాలూకాలను, ఫిర్కాలను రద్దు చేస్తున్నారు. ఇదివరకు తాలూకాలు విభజన జరిగినప్పుడు యింతవరకు రికార్డులు సెటిల్ కాలేదు. ఒక తాలూకా రికార్డు యింకొక తాలూకాలో వుండిపోయినాయి. ఇప్పుడు ఫిర్కాలను కూడా మనము యీ విధంగా వేరు చేస్తున్న యీ కార్యక్రమాలన్నిటిని వెనువెంటనే బై ఫర్‌కేట్ చేసి ఆ మండలాల పరిధిలోకి తీసుకురావడం కోసం యేదైనా ఒక యుద్ధ ప్రాతిపదిక మీద చేస్తే తప్ప మామూలు పరిస్థితిలో ఇది జరిగేది కాదు. ఇంకొక ముఖ్య విషయం యేమిటంటే టెక్నికల్ సమస్య చాలా పెద్దది. సర్వేయర్సు, అట్లాగే స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ యీ రకమైన టెక్నికల్ సిబ్బంది మనకు వుందా? లేదా? ఇక్కడ ఘాకు వున్న సమాచారాన్ని చెబుతున్నాను. ఆది యెంత వరకు నిజం? యెంత వరకు కాదో వివరించవలసి వుంది. అడేమిటంటే కొన్ని సందర్భాలలో మంత్రులు చెబుతున్నారు. అదనంగా రూ. 8 కోట్లు అవసరం లేదని, ఇప్పుడున్న సిబ్బంది యెక్కువగా వుంది, పని లేకుండా వున్నారు, వారిని మండలాలలో సరిపెట్టుకోవచ్చును అంటున్నారు. ఆది నిజమా? క్రొత్తగా సిబ్బందిని వేసుకోవలసి వస్తే యెంత మందిని ఎంప్లాయ్‌మెంటులో చేర్చుకోగలుగుతారు? ఈ పరిస్థితిని యెప్పటి వరకు సర్దుబాటు చేయగలుగుతారు? మండలాల యేర్పాటు, రికార్డుల విభజన, ఆఫీసులు నిర్మాణం యివన్నీ కూడా యెంత కాలం పడుతుంది అన్నది ప్రభుత్వానికి స్పష్టత లేదు. 1984 జనవరి 11వ తారీఖున మీరు దీనికి ఆర్డినెన్స్ తీసుకొని వచ్చినారు. మేము గ్రామాలలోకి ప్రతి శనివారం, ఆదివారం వెడుతున్నాము. ఇప్పటి వరకు ఫలి జరగ లేదు. కనుక ప్రభుత్వం ఒక స్పష్టమైన విధానాన్ని ప్రకటించక ముందే యీ తప్పు వని చేసినారని విమర్శించక తప్పదు. బైగా అనేకులై వైష్ణ మండి పంచాయతీలు మండలాలు, రెవిన్యూ మండలాలు ఏర్పడ్డాయి. దీనితో ఆర్థిక వ్యవస్థ అంతా తలక్రిందులై పోతున్నదని, ఈ ప్రభుత్వాన్ని పడగొట్టాలని బహిరంగ నినాదం

ఇచ్చే వరకు కాంగ్రెస్ వారు పోతున్నారు. అది మంచిది కాదు. ఈ సంస్కరణలన ఆనాడు కాంగ్రెస్ వారే తీసుకొని వస్తే, ఎంతో బాగా వుండేది. 1945లో ప్రకాశం పంతులుగారు ఈ కాన్సెప్ట్ సూచించారు. 1978లో అశోక్ మెహరా కమిటీ వారు దీనిని సిఫారసు చేశారు. దానికి కొన్ని మార్పులు చేర్పులు చేసి, మీరు ఎడాప్ట్ చేస్తున్నారని ఇవన్నీ కాంగ్రెస్ హయాంలోనే జరిగాయి అని కాంగ్రెస్ వారు అంటున్నారు. కొత్త ప్రభుత్వము చేసేది సంతోషించకుండా, అందులోని లోపాలను సరిదిద్దే బదులు, యీ ప్రభుత్వాన్నే పడగొట్టాలనే వినాదం రాజకీయంగా వారికి హక్కు వుంటుంది గాని నైతికంగా మాత్రం సరియైనది కాదని మనవి చేస్తున్నాను. నేను చెప్పిన వివరణ మీద స్పష్టమైన వివరణ కావలెనని కోరుతున్నాను. మొత్తము మీద ఈ బిల్లును మా పార్టీ బలపరుస్తున్నది.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఈ ఆర్డినెన్స్ నిజంగా ప్రజలకు సన్నిహితంగా ప్రభుత్వ పరిపాలనను తీసుకొని పోతుందని అంటున్నారు. అనలు ప్రజలకు సన్ని హితంగా తీసుకొని పోవడం అట్లా వుంచండి. అనలు ప్రభుత్వానికి మోయలేని ఆర్థిక భారం పడుతున్నదని అంటున్నాను. దీని ద్వారా ప్రజలు ఏ విధంగా సన్నిహిత లవుతారు? రెవెన్యూ ఫిర్కాలు తీసుకొనిపోయి, మండలులు పెడతామని అంటున్నారు. ఫిర్కా అంటే 20-25 వేల జనాభా వుంది. 30-40 వేల జనాభాకు మండలిని చేస్తా మని అంటున్నారు. దీనివల్ల ప్రజలకు ఎట్లా దగ్గర అవుతుందని అడుగుతున్నాను. అనలు తహశీల్‌ను దగ్గర చేస్తామని అంటున్నారు. కొద్ది తాలూకాలు పెంచినందుకే, పెరిగిన ఆఫీసులను కట్టలేక యిబ్బంది పడుతున్నారు. ఆ విధంగా ఆఫీసులు లేకుండా, కుర్చీలు కూడా లేని ఆఫీసులు కొన్ని ఏడుస్తున్నాయి. అనలు సబ్-ట్రెజరీకి దిక్కు మొక్కు లేదు. ఈ సంవత్సరము 16 సబ్-ట్రెజరీలకు బడ్జెటులో డబ్బు కేటా యించారు. మరి 1200 మండలాలు పెట్టి, సబ్-ట్రెజరీలు యివ్వగలరా? 1200 మండలాలకు ఆఫీసులు కట్టాలంటే ఒక్కొక్కదానికి మూడు లక్షలు వేసుకున్నా రు. 36 కోట్లు కావలెను. ఇంత ఎమౌంట్ సాధ్యమవుతుందా? పరిపాలనా ఖర్చులు ఎక్కువ అవుతున్నప్పుడు ప్రజలకు చేసే సహాయం తప్పకుండా తగ్గుతుంది. దీనివల్ల ప్రభుత్వము బదనాం అవడం తప్ప, ప్రజలకు మేలు జరుగదు. దీని ద్వారా ప్రజలకు నిజంగా సౌకర్యాలు కలుగజేయ లేరు. పంచాయతీ బోర్డులకు ఆదనంగా డబ్బు సమ కూర్చి, ఎక్కువ అధికారాలు యివ్వడం ద్వారా మొత్తం 19 వేల పంచాయతీలున్నాయి. వీటికి రు. 190 కోట్లు సంవత్సరానికిచ్చి, మంచి నీరు, మరుగు దొడ్లు, పాఠశాలలు, చిన్న చిన్న నీటి వనరులు, గ్రామాలకు సంబంధించిన రోడ్లు, ల్యాండ్ అక్విజిషన్‌తో సహా పళ్ళకు ఆప్పు సౌకర్యము కలుగజేస్తే ఎక్కువ ప్రయోజనం కలుగుతుంది. ఈ సంవత్సరములోనే ఆన్ని గ్రామాలను సంతృప్తి పరచే అవకాశముంటుంది. శాశ్వతంగా

ప్రతి గ్రామంలో పైపుల ద్వారా ప్రొటెక్టెడ్ వాటర్ సప్లయి స్కీము ఏర్పాటు చేసుకోగలుగుతాము. ఈ విధంగా చేసినట్లయితే, ప్రజలను ప్రభుత్వానికి ఆడ్మినిస్ట్రేషన్ ద్వారా సన్నిహితం చేసుకోవచ్చు. మండలాల వల్ల కొంత మందికి అధికారాన్ని యివ్వవచ్చునేమో గాని, ప్రజలకు సన్నిహితం కావడం ముఖ్యంగా ఖర్చు పెరిగిన తరువాత, ఎట్లా సాధ్యమవుతుంది? రెవెన్యూ మండలాలు, పంచాయతీ మండలాలు వేరు వేరుగా వుంటుతామని అంటే రెండింటికి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసులు ఎట్లా సమకూర్చుతారు? అసలే మనది లోటు బడ్జెటు అయినపుడు? ఈ ఆర్డినెన్స్ వల్ల మీరు సాధించేది ఏమీ లేదు. తాలూకాలు, ఫిర్కాలు రద్దు చేశారు. మండలాలు ఏర్పాటు చేయలేదు. అన్నీ రద్దుచేసి, ఇపుడు శూన్యం వుంది. ఏదయినా చేయదలచుకుంటే ఐడియల్‌గా, వున్నదాన్ని రద్దు చేయకుండా వుంచి, ఒక చట్టాన్ని పెట్టి, ఆ చట్టములో ఏమేమి సమకూర్చుకోవలెనో అందులో పెట్టి, ప్రజలకు ఎట్లా అందుబాటులో ఉంటుందో ప్రజలకు ఏమేమి తీసుకొనివచ్చి, ఎట్లా ప్రజలకు సౌకర్యాలు కలుగజేస్తారో ప్రజలకు వాటినన్నిటిని ఎక్స్‌ప్లెయిన్ చేసిన తరువాత, ఇపుడు రెవెన్యూ సర్కిలుకు ఒక నాయక్ తహశీల్‌ను, డిప్యూటీ తహశీల్‌ను వేయండి. రికార్డుల పంపకం ఎట్లా సాధ్యమవుతుంది? ఇదివరకు రీజినల్ ఇన్‌స్పెక్టర్సు 20-25 వేల జనాభాకు వుండేవారు. దానిని తీసి, 35-50 వేలు చేస్తే, సౌకర్యాలు ఎట్లా ఒనగూడుతాయి? అన్ని రకాల దీనికి ఎటాచ్ చేస్తామని అన్నారు. మార్కెట్ దీనికి పెడతామని అన్నారు. మార్కెటు మీరన్నచోటుకు పోవడం సాధ్యము కాదు. ప్రభుత్వమే టోకు వ్యాపారం చేపట్టి, ప్రతి మండలిలో మీరు మార్కెటు ఏర్పాటు చేస్తే, సాధ్యమేమో గాని, ఇపుడున్న పరిస్థితులలో మార్కెటు కావలసిన చోటుకు పోవడానికి సిద్ధంగా లేదు. ఇపుడే ఏర్పాటు చేసిన మార్కెటు కమిటీలు వట్టిగా దివాలా తీస్తున్నవి.

ప్రతి చోట ప్రయిమరీ హెల్త్ సెంటర్సు ఏర్పాటు చేస్తామని అన్నారు. 300 హెల్త్ సెంటర్సుల్లో 220 హెల్త్ సెంటర్సులో లేడీ డాక్టర్లు లేరు. మరి 1200 ప్రయిమరీ హెల్త్ సెంటర్సు ఏర్పాటు చేస్తామని అన్నారు. అది సాధ్యము అవుతుందా? అని అడుగుతున్నాను? ఫేజ్‌డ్ మేనర్‌లో చేస్తామని అంటారు. ఫేజ్‌డ్ మేనర్ అయితే వచ్చే ప్రభుత్వము దానిని రద్దు చేయవచ్చు.

సైర్ స్టేషన్స్ ఏర్పాటు చేస్తామని అన్నారు. అది సాధ్యమవుతుందా? ఇపుడున్న తాలూకా హెడ్ క్వార్టర్స్‌కే దిక్కు లేదు. మండలి హెడ్ క్వార్టర్స్‌కు సైర్ స్టేషన్స్ ఏర్పాటు చేయడం సాధ్యమవుతుందా? పోలీసు స్టేషన్లను పెంచుతామని అన్నారు. పెంచవలసిన అవసరము లేదు. వున్నవి చాలు. ప్రజలకు మీరు ప్రయిమరీ పాఠశాలలను పెంచాలి? వారికి వైద్య సౌకర్యం, మంచినీటి సౌకర్యం ఎక్కువ చేయాలి. దీనికి దానికి పోటీ పెట్టి, వున్న వాటిని కొన్ని చోట్ల నాశనం చేస్తున్నారు. ప్రజలకు

సౌకర్యం కలిగించడానికిగాను గ్రామ స్థాయిలో వారికి అందుబాటులో వుండేదానిక పీటుగా మండలాలు ఏర్పాటు చేయాలి తప్ప ఏదో అశోకమెహతాగారు చెప్పారు కనుక చేస్తున్నాము అని ప్రభుత్వం అనకూడదు. మీరు యిపుడు ఫిర్కా-ను తీసి మండలం అంటున్నారు తప్ప యిందులో మార్పు ఏమీ లేదు. గ్రామ స్థాయిలో ప్రజలు వారి అవసరాలకు ఒగ్గ విధంగా వారే నిర్ణయాలు చేసుకునే విధంగా వుండాలి. ఈ విషయంలో ఆర్డినెన్స్ ఉపయోగించడము కూడా తప్పు అని చెప్పాము. అందువల్ల యీ ఆర్డినెన్స్‌ను త్రోసిపేయవలసిన అవసరం వుంది. ఈ మండలాల ఆర్డినెన్స్‌ను బిల్లు రూపంలో రాకుండా రద్దు చేయాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టరు స్పీకరు :— సమావేశము సాయంత్రం 5 గంటల వరకు వాయిదా వేస్తున్నాను.

సమావేశము సాయంత్రం 5 గంటల వరకూ వాయిదా పడింది.

The House re-assembled at 5-00 p.m. (Mr. Speaker in the Chair)

MESSAGES FROM THE COUNCIL

Mr. Speaker :— I am to announce to the House that I have received three Messages from the Chairman, Legislative Council.

1. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee)Amendment Bill, 1983 (L.A. Bill No. 27 of 1983) as passed and agreed to by the Legislative Council on 2nd March, 1984 without any amendment and signed by me.

2. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Educational Institutions (Regulation of Admission and Prohibition of Capitation Fee)Amendment Bill, 1984 (L.A. Bill No. 4 of 1984, as passed and agreed to by the Legislative Council on 2nd March, 1984 without any amendment and signed by me.

3. In accordance with Rule 147 of the Rules of Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Council, I transmit a copy of the Andhra Pradesh Irrigation Utilisation and Command Area Development Bill, 1983 (L. A. Bill No. 13 of 1983) as a passed and agreed to by the Legislative Council on 5th March, 1984 without any amendment and signed by me.

GOVERNMENT BILL :

The Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 (L.A. Bill No. 2 of 1984) (cond.)

Mr. Speaker :— Now we shall continue the discussion on the Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— అధ్యక్షా, ముందుగా ఒక విషయం మీ ద్వారా మంత్రిగారి నుంచి తెలుసుకోవాలనుకొంటున్నాను. ఈ మండలాల వ్యవస్థ మీద శ్వేత పత్రాన్ని ప్రకటిస్తామని, నోట్ సభ్యులకు అందజేస్తామని, ప్రతిపక్ష సభ్యులతో సమావేశం జరుపుతామని ముఖ్యమంత్రి గత పర్యాయము బిజినెస్ అడ్వైజరీ కమిటీలో చెప్పారు. అలాంటిదేమో మంత్రిగారిచ్చిన నోట్‌లో లేదు. కనీసం వారు నోటితో అయినా యిక్కడ చెప్పలేదు. దానిని మరచిపోయారా? లేక ఆ ప్రయత్నాన్ని విరమించుకొన్నారా? బిల్లును తీసుకువచ్చారు. Details of Mandal system were promised to be supplied. వివరాలిస్తామని చెప్పారు. రెవెన్యూ మంత్రిగారికి గుర్తు ఉందో లేదో తెలియదు.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— శ్వేత పత్రం విషయం ప్రాసెసింగ్‌లో వుంది. తరువాత సభ సమీక్షకు రాబోతోంది.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— శ్వేత పత్రము ఎందుకు ప్రకటిస్తామంటే ప్రజలను ఎడ్యుకేట్ చేయడానికి, ఒక అండర్‌స్టాండింగ్ కోసం చేస్తాం. దాని మీద ప్రజాభిప్రాయం క్రియేట్ కావడం, దానిని బట్టి లెజిస్లేషన్‌ని తీసుకురావడం జరుగుతుంది. పొలిటికల్ మేటర్ అయితే ఒక ఆర్డినెన్స్ పాస్ చేయడం జరుగుతుంది. When you want to change the system with far-reaching consequences. ఫార్ రీచింగ్ లెజిస్లేషన్ తీసుకువస్తున్నపుడు శ్వేత పత్రాన్ని తీసుకురావడం న్యాయము. ప్రతిపక్ష నాయకులతో మాట్లాడిన తరువాత బిల్లును తీసుకువస్తామని ముఖ్యమంత్రిగారు చెప్పారు. ఇక్కడ బిల్లు పైన చర్చ జరిగిన తరువాత శ్వేత పత్రాన్ని ప్రకటిస్తామని మంత్రిగారు చెబుతున్నారు. పర్పస్ సర్వ్ కాదు. ముందు మంత్రిగారు శ్వేతపత్రాన్ని సమర్పిస్తే దాని పూర్వాపరాలు మేము తెలుసుకొని చర్చించిన తరువాత బిల్లును తీసుకువస్తే బాగుంటుందని మా అభిప్రాయము. ఇప్పుడయినా సరే శ్వేత పత్రము తయారయ్యే వరకు పరిశీలన వాయిదా వేయడానికి సిద్ధముగా వున్నారా

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— లేదు.

(శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— ఒక హరిదాసు చెప్పిన హరికథ జ్ఞాపకం వస్తోంది. ఒక జమీందారు గారింట్లో వున్న పనివారు, వంటమనిషి అంతా కూడ హరి

కథకు వస్తాడుంటే ఎవరి పనులు వారు పూర్తి చేసుకొని ఒప్పుకున్నారట. వంటచుసిని వంట పూర్తి చేసేసింది, వడ్డించే వారు వడ్డించేశారు, విస్తళ్ళు తీసేవాడు విస్తళ్ళు తీసేశాడు, ఇక తినడానికి ఏమి వుంది, ఏది భోజనము అంటే ఎవరి పని వారు పూర్తి చేసేశాము అన్నారు సేవకులు. ఈ రోజున ప్రభుత్వ పరిస్థితి అట్లా వుంది. ముఖ్య మంత్రిగారు శ్వేత పత్రాన్ని ప్రకటిస్తామని చెప్పారు. రెవెన్యూ మంత్రిగారు ఇక్కడ బిల్లును పెట్టాను చర్చించండి అన్నారు.

"Whether you bang us or hang us, I do not mind but you go ahead." మంత్రిగారు చెబుతున్నారు. పొలిటికల్ చేయబడింది. కాంగ్రెస్ మిత్రులు పెద్ద యుద్ధానికి సిద్ధమయ్యే కార్యక్రమాన్ని చేస్తున్నారు.

They have got their own right to talk to you in this matter. వారు చేస్తున్నారనుకోండి. గ్రామీణ ప్రజలకు పరిపాలనను దగ్గరకు తీసుకువెళ్ళడము ప్రభుత్వ ఉద్దేశ్యమని బిల్లు ఆబ్జెక్ట్స్ అండ్ రీజన్స్‌లో చెప్పారు. ఒక కొత్త సిస్టమ్‌ని పెట్టబోతున్నపుడు దానిలోని మంచి చెడ్డలు ప్రజల ముందు పెట్టడం అవసరం. రెవెన్యూ మండల్స్ ఏర్పడిన తరువాత 2 నెలల్లో పంచాయతీ మండల్స్‌ని తీసుకువచ్చే అవకాశం వుంది. ఈ రెండింటినీ కలిపి ఆలోచించే అవకాశం వుంది. ఈ రెండింటిని కలిపి ఆలోచించవలసిన అవసరం వుంది. ఏ సిస్టమ్‌ని అయినా ప్రభుత్వం ప్రవేశ పెట్టవచ్చు. మంచిది కాదనుకొంటే తీసివేయవచ్చు. ఇంతటి తీవ్రమైన, విప్లవాత్మకమైన మార్పు తీసుకు వస్తున్నపుడు వారి ఉద్దేశ్యము మంచిది అనుకొంటున్నా ఎందుకు ప్రతిపక్షాల వారితో చర్చించలేదు? వారి అభిప్రాయాన్ని తెలుసుకొనడానికి ఎందుకు ప్రయత్నం చేయరు? సెలెక్ట్ కమిటీకి రిఫర్ చేసే ఉద్దేశ్యము లేదు. కొన్ని విషయాలలో తక్షణమే శాసనం చేయకపోతే ప్రమాదము వచ్చే యిబ్బంది వుంది. అలాంటి వాటికి ఆర్డినెన్స్‌లు తీసుకురావాలి. కాని దీనిలో ఆర్జెన్సీ ఏమి వుంది? ఆర్డినెన్స్‌ని ఇస్యూ చేసిన తరువాత ప్రభుత్వం ఇప్పటి వరకు తీసుకొన్న చర్యలు ఏమిటి? తాలూకా ఆఫీసుకు ఏవయినా పని మీద వెడితే యిప్పుడు మండలుల పనిలో వున్నాము అంటారు. ఉద్యోగులు రిఫైర్ అయిపోయినారు. పని చేయడానికి అక్కడ ఉద్యోగులు లేరు. రెవెన్యూ వ్యవస్థను ఎవరికీ చెప్పుకొనలేని అవస్థలో పడేశారు. To-day, people know for certain that taluk system is not going to function in future. They are not interested in the administration. ఎలాంటి సొల్యూషన్ లేనపుడు they are more worried about their own jobs. To-day, the Tahsildar is not thinking about revenue matters or administration but he is thinking about himself. నేను వుంటానా వూడిపోతానా అని చేతులు చూపించుకోవడముతోనే సరిపోతోంది. అంజయ్యగారి పరిపాలనలో ఏ మంత్రి ఫైల్స్ చూడలేదు. చేతులు చూసుకొనేవారు. ఈ రెవెన్యూ మంత్రిగారి హయాములో

తహశీల్దార్స్ పైల్స్ చూడకుండా చేతులు చూసుకొంటున్నారు. వుంటామా? లేదా? ఏ స్థాయిలో వుంటాము. ఏ గ్రేడ్ ఏమవుతుంది? ఏ విధంగా ఆకామొడేట్ చేయబోతున్నారు అనే ఆలోచనతోనే వున్నారు. దీనిపైన ప్రభుత్వానికి ఒక స్పష్టమైన అభిప్రాయం వుందా? డివిజన్, తాలూకా, ఫిర్కా వున్నాయి. అడ్మినిస్ట్రేషన్‌ని ప్రజల దగ్గరకు తీసుకుపోవాలని 5 టయర్ సిస్టమ్ తీసివేసి 4 టయర్ సిస్టమ్ పెడుతున్నామన్నారు. ఏ విధంగా ప్రజల దగ్గరకు పోవడమో ఆర్థము కావడం లేదు. అప్పుడే మండలాల కేంద్రాల పేర్లు మొదలైనాయి. వాటికి అధిపతులు తయారైనారు. ఈ మండలాలకు అధిపతులు కూడా తయారయ్యారు. ఈ మండలాల్లో ఏమి వుంటుందో ఎవరికీ అర్థం కావడం లేదు. పోలీసు వ్యవస్థ కూడా రూరెవెన్యూ సిస్టమ్ క్రిందే వుంటుందని ఆ మధ్య ఒక మంత్రిగారు చెప్పారు. సోషల్ వెల్ఫేర్ కూడ దీని క్రింద వుంటుందని ముఖ్యమంత్రిగారు చాలా సింపుల్‌గా చెప్పేస్తున్నారు. ఇక్కడ విద్య, వైద్యము, ఆరోగ్యము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, కళాశాల, ఆసుపత్రి, కావలసిన బ్యాంకు సహాయం అన్నీ దగ్గరలోనే వుంటాయి కదా, ఇదే కదా మండలం అంటే అన్నారు. మండలం అంటే ఇదే అయితే నిజంగా ఇది చాలా సంతోషించతగ్గ విషయం. కాని అది ఎక్కడా కనపడడం లేదు. ఆ వ్యవస్థ ఏర్పాటు చేస్తున్నట్లుగా స్పెసిఫికేషన్ లేదు. పంచాయతీ మండలి ఏర్పాటు చేస్తున్నప్పుడైనా అది వుంటుందనే నమ్మకం లేదు. మన ముందు వున్న ప్రధాన సమస్య రాష్ట్రంలో ప్రస్తుతం వున్న ఆర్థిక పరిస్థితులు. మనం చేసివున్న కమిట్‌మెంట్స్ దృష్ట్యా ఇరిగేషన్, పవర్ సెక్టార్, సోషల్ వెల్ఫేర్ సెక్టార్‌లో వేటిని తగ్గించుకునే అవకాశం మనకు లేదు. బడ్జెట్‌లో నుంచి ఏ విధంగా ఏ పద్దులో నుంచి తగ్గించి ఈ అభివృద్ధి కార్యక్రమాలు, భవన నిర్మాణ కార్యక్రమాలు, లేని పెసిలిటీస్ కల్పించే దాని పట్ల మనం ఎలా చేస్తామో నాకు అర్థం కావడం లేదు. ఇది ఎట్లా వుంది అంటే "మొదలు లేదు రామస్వామి అంటే; ఆవకాయ వేసి ముగ్గురుకి మధ్యాహ్నం భోజనం పెట్టమన్నాడట" ఆలా వుంది. అనలు వీటికి ఆఫీసు లేదు. స్టాఫ్ లేదు. తహశీల్దారుకి వెహికల్స్ లేవు. వెహికల్స్ వుంటే వారికి ఇచ్చే పెట్రోలుపై నిబంధనలు ఏర్పాటు చేశారు. ప్రయిమరీ హెల్త్ సెంటర్సు వుంటే డాక్టర్లు లేరు. వాళ్ళను తీసుకురావడానికి వాహనాలు లేవు. ఒక్కొక్క ప్రయిమరీ హెల్త్ సెంటరు క్రింద 30, 40 గ్రామాలు వుండే కేంద్రాలు మనం చూస్తున్నాము. అయితే వారు చెప్పవచ్చు మండలాలు వస్తున్నాయి కదా అవి. ఎక్కడి నుంచి వస్తున్నాయి? లేని డాక్టర్లను ఎక్కడి నుంచి తెస్తారు? లేని పోస్టులను ఎక్కడి నుంచి తెస్తారు? ఆసుపత్రులు ఎక్కడి నుంచి తెస్తారు? లేని వెహికల్‌ను ఎక్కడి నుంచి తెస్తారు? మంత్రిగారు ఇచ్చిన [illegible] దీనికి రికరింగ్ ఎక్స్‌పెండిచర్ రు. 5,19,85,000/- ఒక సంవత్సరానికి అవుతుందని చూపించారు. జీత భత్యాలు, కంటింజెంట్ ఎక్స్‌పెండిచర్, టి.ఏ., డి.ఏ.లు, పోస్టలు

చార్జెస్ దీనిలోనే అవుతాయని మంత్రిగారు చెప్పారు. ఏ విధంగా మంత్రిగారు వర్క్-వుట్ చేశారో నాకు అర్థం కావడం లేదు. ఈ రు. 5,00,00,000/- లతో ఆంధ్రప్రదేశ్ యొక్క రెవెన్యూ వ్యవస్థను సరిదిద్ది, దీనిని మండలాల పద్ధతి క్రింద ఏర్పాటు చేస్తే, దీనివల్ల ప్రజలకు ఆదనంగా ఎచ్చే సౌకర్యం ఏమిటి? అయిదు కోట్ల రూపాయలతో ఇది సాధ్యం అవుతుందా? చెన్నారెడ్డిగారు వుండగా కొత్తగా జిల్లాలు, ఆ తరువాత తాలూకాలు ఏర్పాటు చేశారు. ఒక సూత్ర ప్రాయంగా ప్రభుత్వం చిన్న యూనిట్లుగా చేసింది. మండలాలు చిన్నవిగా చేసి ఆ తరువాత వాటిని రెవెన్యూ డివిజన్స్‌గా చిన్నవిగా చేసి జిల్లాలుగా చేస్తామంటే నాకయితే అభ్యంతరం లేదు But is it possible, is it feasible? మన దగ్గర ఆ పరిస్థితి వుందా? మన దగ్గర డబ్బు వుందా? ప్రజల మీద పన్ను వేద్దామా? కానీ ప్రజల మీద ఏ మోతాదు పన్ను వేసినా సహించే స్థితిలో లేరు. పోనీ మిడ్-డే మీల్స్ తగ్గించుకుందామా అంటే అది మనకు యిష్టం లేదు. కిలో రెండు రూపాయల బియ్యం పథకం తగ్గించుకుందామా? అది తగ్గించడానికి వీలు లేదు. నాగార్జునసాగర్, శ్రీరామ్‌సాగర్, పోలవరం ప్రాజెక్టు ఏది తగ్గిస్తాము? వంశధార సెకండ్ ఫేజ్ సంగతి మన ముందు వున్నది. తుంగభద్రా జలాలు కావాలని అనంతపూర్, చిత్తూరు జిల్లాల్లో ఆందోళన అధికమవుతోంది. తెలుగు గంగ పథకానికి మనం ఈ సంవత్సరం కేటాయించిన సొమ్ము సున్నా. విడో పెన్షన్ స్కీము కొత్తగా పెట్టాము. ఆర్.టి.సి.లో కన్సెషన్స్ చేసుకుంటున్నాము. కొత్తగా 46 డిగ్రీ కాలేజీలు, జూనియర్ కాలేజీలు ఇచ్చుకుంటున్నాము. రాష్ట్ర ప్రభుత్వం మీద ఇంత పెద్ద యెత్తున కమిట్‌మెంట్ వుంటే, ఇచ్చిన వాగ్దానాలు అమలు పరచడానికే ప్రయత్నం చేయకుండా, కొత్తగా ఈ కమిట్‌మెంట్‌లకు ప్రయత్నం చేయడం ఎందుకు? అందుకే నేను మనవి చేసేది, ఈ మండలి వ్యవస్థవల్ల జరిగేదీ లేదు, పోయేదీ లేదు. మాకు మెజారిటీ వుంది, మేము చట్టము చేస్తాము ఆటోమాటిక్‌గా మండలాలు ఏర్పడతాయని మీరు అడగవచ్చు. మండలాధిపతులు కూడా ఏర్పడవచ్చు. కానీ ఈ మండలిలో వుండవలసినది వుండకుండా మిగతాది ఏర్పాటు చేస్తానంటే వాటివల్ల ప్రయోజనం వుండదు. ప్రయిమరీ హెల్త్ సెంటర్లు, పోలీసు స్టేషను, బ్యాంకులు వీటిని అన్నిటినీ కూడా ఒక కేంద్రంగా చేస్తామని మీరు చెబుతున్నారు. ఇవాళ ఏ గ్రామంలో బ్యాంకు, ప్రయిమరీ హెల్త్ సెంటరు, ఆసుపత్రి వుంది? దానిని అక్కడి నుంచి తీసుకువచ్చి సెంటరు ప్లేసులో లొకేట్ చేయడానికి ప్రయత్నం చేస్తే, ఆ గ్రామంలో వచ్చే యిబ్బందులు, అప్పుడు ఆ ఎం.ఎల్.ఏ. లకు అర్థమవుతాయి. మా వూరిలో మాకు దగ్గరగా వుండే అవకాశం పోగొట్టి, ఇంకొక చోటుకి తీసుకుపోయి పెట్టడం, సీవు చేసే ప్రయత్నం ఏమిటి అంటారు? లేక లేక ఒక లోకాయి వుడితే ఆ లోకాయి కన్ను లొట్ట పోయినట్లుగా, అసలు ప్రభుత్వం పెట్టక పెట్టక మారు మూల గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో కొన్ని కేంద్రాలు ఏర్పాటు చేసింది. వాటిని కన్వాలిడేటెడ్ చేసి ఒక

సెంటరు చేస్తామ అంటున్నారు. ఇది ఏదో ఒక సినిమా షూటింగ్ అయితే అక్కడ పెట్టినవి ఇక్కడ, ఇక్కడ పెట్టినవి అక్కడ మార్చి ఒక అయిదు నిమిషాల్లోనో, లేక పోతే అయిదు గంటలలోనో సినిమా షూట్ చేసుకోవచ్చు. ఇది అలా కాదు. యే గ్రామం నుంచి తీసినప్పటికీ, ఆ గ్రామ ప్రజలు వ్యతిరేకం అయ్యే ప్రమాదం వుంది. ప్రజలు ప్రభుత్వాన్ని మిస్-అండర్‌స్టాండ్ చేసుకునే ప్రమాదం వుంది. పోనీ ఒకవేళ ఇవన్నీ తీసుకువచ్చి కేంద్రీకృతంగా పెట్టినప్పటికీ కూడా, 1200 రెవెన్యూ మండలాల్లో ఒక్కొక్క బ్యాంకును తీసుకువచ్చి .

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, గ్రామాల్లో ఉండే బ్యాంకులను తీసుకు వచ్చి కేంద్రంలో పెట్టవలసిన అవసరంలేదని మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— గ్రామంలో ఉండే బ్యాంకుతెచ్చి కేంద్రంలో పెట్టవలసిన అవసరంలేదు. మరి కేంద్రంలో ఉండేది ఏముంది?

శ్రీ టి. సీతారాం (అముదాలవలస) :— వేరే పెడతారు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వేరే పెడతారా? అది మీరు చెపితే ఏం లాభం. మనకు ఎన్ని బ్యాంకులు ఉన్నాయి? ఎన్ని బ్యాంకుల శాఖలు పెట్టకోగలిగాము? రిజర్వు బ్యాంకు పర్మిషను కావలసిన అవసరం ఉంది. ఇప్పటికే బ్యాంకింగు సౌకర్యాలు లేని ప్రాంతాలు మొత్తుకుంటున్నా వినే నాధుడులేడు. నిధులు ఇప్పటికే చాలడం లేదు. మరి ఇవన్నీ లేకుండా కేవలం మండలాలు పెడితే ఆ మండలాలకు నిధులు ఉండవు. నిధులు లేకపోతే విధులు ఉండవు. మన సాటిస్‌ఫేక్షన్ కోసం మండలాలు ఏర్పాటు చేస్తామ. మనవాడు దానికి మండలాధిపతి అయ్యాడు. ఆయన కూర్చోవడానికి ఒక కుర్చీ వేస్తారు. ఆయన క్రింద ఉద్యోగులు ఉంటారు. గ్రామీణ ప్రజలకు దీనివల్ల అదనంగా దొరికే ఆర్థిక సహాయం చాలా తక్కువ. సూచనప్రాయంగా రాఘవరెడ్డిగారు ఉదయం చెప్పినట్లుగా, ప్రభుత్వానికి నిజంగా చిత్తశుద్ధి ఉంటే గ్రామీణ ప్రజలకు స్వరాజ్యం కావాలి, గ్రామీణ ప్రాంతాలలో విలేజ్ పంచాయతీలు వెల్ఫేర్ పసీషియంటు కావాలంటే పంచాయతీలకు అదనముగా నిధులు ఇవ్వండి. పంచాయతీ అధ్యక్షుడికి కొన్ని అధికారాలు ఇవ్వండి. ఈ ప్రభుత్వం ఏమి చెప్పింది? మేము వచ్చిన తరువాత గ్రామీణ స్వపరిపాలనా విభాగాన్ని పరిరక్షించే గ్రామ ప్రాంతాలకు క్రింద స్థాయి యూనిట్లకు, స్థానిక స్వపరిపాలనా సంస్థలకు ఇంకా అధికారాలు ఎక్కువ ఇస్తామ అన్నారు. మీరు వచ్చిన తరువాత క్రింది స్థాయిలో జిల్లా పరిషత్తుకు, సమితికి, పంచాయతీ బోర్డుకు ఇచ్చిన అధికారాలు ఏమిటి? అవి నేను అడుగుతున్నాను. స్టాండింగు కమిటీలకు కలెక్టర్లు, చైర్మన్లు. సమితిలో రిజిస్ట్రేషను పావ్‌చేస్తే, జిల్లా పరిషత్తునుంచి ఫండ్సు ఇస్తేనే, సమితివాళ్ళు ఏమన్నా చేయాలి. లేకపోతే ఎన్. ఆర్. ఇ. పి. క్రింద

వాళ్ళకు ఎలాట్ చేస్తేనే స్వంతంగా చేయవలసిన అవసరం ఉంది. సమీప గ్రామానికి వెళ్ళటానికి స్వంతంగా ఒక్క రూపాయి కూడా ఖర్చుపెట్టడానికి, ఏ ఒక్క అభివృద్ధి కార్యక్రమాన్ని చేపట్టడానికి అధికారాలు లేవు. నిధులు అంటకన్నా లేవు. గ్రామ పంచాయతీ బోర్డు ఒక ప్రపోసిడెంటుగా ఖర్చు పెట్టాలంటే, ఎగ్జిక్యూటివ్ ఆఫీసరుకి అధికారం పెట్టారు. లేదా సూపర్‌వేజరుని పిలిచి ఎస్టిమేటు వేయమని అడిగేదానికి కూడా హక్కులేదు ఏ విషయమయినా అడగడానికయితే అవకాశం ఉంది కానీ, ఏ విధమైన హక్కులేదు అందుకని నేను మనవి చేసేది ఏమంటే ఈ అదనపు భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం, ప్రజలమీద వేస్తే భరించడానికి సిద్ధంగాలేరు. ఇది సాధ్యమయ్యే విషయం కాదు. కేవలం మీరు ఏదో ఊహాగానంతో, ఆదర్శప్రాయంగా ఆలోచించినా బాగానే ఉంటుంది దీనివల్ల అభ్యంతరం ఏమీలేదు. కానీ ప్రాక్టికల్ ప్రాబ్లెమ్స్ వచ్చి నప్పుడే అనేక సమస్యలు తలెత్తుతాయి. ఒక తాలూకా కేంద్రంలో తహశీల్దారు, 4 లేక 5 డిప్యూటీ తహశీల్దార్లు, హెడ్ క్వార్టర్సు డిప్యూటీ తహశీల్దారు ఇంతమంది ఉంటే కూడా గ్రామం నుంచి వచ్చిన ప్రజలకు సరైన సమాధానం చెప్పేవాళ్ళు లేక వాళ్ళు వెనక్కు తిరిగి పోతున్నారు. మోస్ట్ ఆఫ్ ది ఆఫీసర్సు టూర్‌ల మీద ఉండవలసిన పరిస్థితి ఎస్తోంది. అలాంటప్పుడు మీరు ఈ స్టాఫ్‌ను ఇంకా పెంచుతాము, తీసివేసే సమస్య లేదు అన్నారు బాగానే వుంది. పెంచిన స్టాపుకు అదనంగావడే భారాన్ని ఆదుకోవడానికి మీకు ఉన్న డబ్బు అయిపోతుంది. రెవిన్యూ మంత్రిగారు ఇచ్చిన మోడెస్టు ఎస్టిమేషను ప్రకారం రికరింగు ఎక్స్‌పెండిచరుకు రు. 5.50 కోట్లు, బిల్డింగ్సు ఫేజ్‌డ్ మానర్‌లో రు. 35.80 కోట్లు కావాలి. టిల్ వుయ్ ఎక్వైర్ బిల్డింగ్సు, రెవిన్యూ మండలాలు, గాలిలో నడుస్తాయా? రోడ్లమీద నడుస్తాయా? ఆటోమాటిక్‌గా రెవిన్యూ మండలాలతో పాటుగా పంచాయతీ మండలాలు ఏర్పడాలి. వీటికి మళ్ళీ బిల్డింగులు కావాలి. వీటికి అధికారులు వేరే వుంటారు. నాట్ ది సేమ్ ఆఫీసరు, ఆర్ సమ్ ఆఫీసరు ఏమనబోతారో ఆయనని – మండలి రాజస్వ అధికారి అంటారో – ఏమంటారో తెలియదు? ఇంకా పేర్లు పెట్టలేదు. ఆ అధికారి ఎక్కడ కూర్చుంటారో తెలియదు? పరి మండలానికి ఉండే అధికారి, యీ పంచాయతీ మండలానికి ఉండే అధికారి ఒక్కరేనా? ప్రభుత్వం దీని గురించి ఎక్కడా క్లారిఫికేషను ఇచ్చినట్లు నాకు కనపడలేదు. అలాంటప్పుడు ఈవిధానం అంతా లేకుండా ఉండడం కోసం మొత్తం విషయంపైన శ్వేతపత్రాన్ని ప్రకటించి ప్రజలను కనుక్కుని, వారి అభిప్రాయాలను తెలుసుకోవడం కోసం బిల్లులు పంపించి ప్రతిపక్షనాయకులతో మాట్లాడి, ఆ తరువాత చట్టం తీసుకువస్తే బాగుంటుంది కానీ, ఇప్పుడున్న పరిస్థితితో ఇది ప్రాక్టికల్‌కాదు. ఆదర్శప్రాయం కావచ్చు కానీ, ఆచరణ సాధ్యంకాదు, రాష్ట్రంపైన ఇది అదనపు భారం. ఈ ఆదనపు భారాన్ని రాష్ట్ర ప్రజలు ఏమాత్రం భరించేందుకు సిద్ధంగాలేరు. దీనిలో ఇంకొక చిన్న విషయం ఇమిడి ఉంది. ప్రజలు ఎన్నుకున్న సమితులు ఉన్నాయి. మీరు ఈ సమితులను ఏమి చేయబోతున్నారు?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మండలాల పేరుతో ప్రజలపైన అవసరం భారం ఈ ప్రభుత్వం వేయవలసుకోలేదని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మహేంద్రనాథ్‌గారు వేయరు. భాస్కరరావు గారు వేయరని గ్యారంటీ ఏమిటి? మండలాలపేరుతో వేయరు. వేరే పేరుతో వేస్తారు. దీనికి వేస్తాము అని చెప్పి వేయరు. మధ్యాహ్న భోజన పథకానికి రు 50 కోట్లు, కిలో రెండు రూపాయల బియ్యానికి రు. 122 కోట్లు అవుతుంది. కాబట్టి మధ్యాహ్న భోజన పథకానికి నీవు కట్టవలసిన పన్ను 50 పైసలు, కిలో బియ్యం రెండు రూపాయల పథకానికి నీవు కట్టవలసిన పన్ను 1.20 పైసలు అని చెప్పి ఇప్పుడు వేయరండి. మొత్తం ఖర్చులు ఒక ప్రక్క చూపించుకుని, రాబడి ఇంకొక ప్రక్క చూపించుకుని, ఆ వచ్చిన లోటును పూడ్చుకునే దానికి ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? దానిద్వారా ప్రజల పైన పన్నులు విధించవలసిన అవసరం ఉంది. అందువల్ల without levying direct or indirect taxes, the State Government cannot get money from anywhere. అంటే సెంట్రలు గవర్నమెంటు దీనికి ఏమీ ఇవ్వరు. సెంట్రల్ గవర్నమెంటు యాక్సెప్టు చేయదు. నేను కొత్తగా మండలాలను ఏర్పాటు చేసుకుంటున్నాను ఫర్ హ్యూమానిటేరియన్ గ్రౌండ్సు, పరిపాలనా సౌలభ్యం కోపం అంటే, ప్రస్తుతం సెంట్రల్ గవర్నమెంటు యొక్క వ్యవస్థను చూస్తున్నాము. మీరు ఎస్ అంటే అది నో అంటూంది. ఏమి చెప్పినా కాదనే స్థితి అక్కడ ఉంది. ప్రజలకు పట్టాలు ఇవ్వడం, ఇళ్ళస్థలాలు పంచడం, గృహనిర్మాణం, మంచినీటి సౌకర్యాలు కలుగజేయడం, పురుగు దొడ్లు నిర్మించడం లాంటి ఎన్నో మంచి పనులు ప్రభుత్వం ముందు వున్నాయి. దానికే బడ్జెటు కొరతగా వుంది. మంచినీటికి రాష్ట్ర ప్రభుత్వం కోత పెట్టింది. మీరు ఇలాంటి బేసిక్ ఫండమెంటల్ ఇస్యూస్‌కు, ఈ వేళ ప్రయిమరీ ఎడ్యుకేషన్ ఎలిమెంటరీ స్కూల్స్ కావాలంటే మీ బడ్జెట్‌లో you are not giving single Np, extra to the elementary schools. గ్రామీణ ప్రాంతంలో ఎలిమెంటరీ స్కూల్స్‌కు మంచి నీళ్ళ వసతి, మరుగుదొడ్ల అవకాశం లేకుండా ఈ వేళ మీరు సంక్షేమ పథకాలను ప్రక్కకు పెట్టి, అన్నీ మొదలు పెట్టి చివరకు ఏపీ కాకుండా పోయే ప్రమాదం వుంది. దాని వలన మన ఎనర్జీ డైవర్ట్ అయిపోయి, మనకు వున్న స్పిరిట్ డైవర్ట్ అయిపోయే ప్రమాదం వుంది. కేవలం ఇది కొంత మందికి వారు అమలుపెట్టే ఐడియాలకు, ప్రాక్టికల్ స్వరూపం లేకపోయినందువలన ఐడియాలు ఇంప్లిమెంట్ చేశాక్షన్ కాటిన్ ఫాక్షన్ వారికి రావచ్చేమో కానీ, దీనివల్ల ప్రజలకు అదనంగా చేసే మేలుగాని ఏమీ లేదు. ఏ.ఎం.ఐ. రిపోర్టు చూశాము. బసవంతరావ్ కమిటీ రిపోర్టు విషయం, ఆ తర్వాత మెహతా, నరసింహం కమిటీ రిపోర్టు ఇవి అన్నింటిలో వున్న వీరడమెంటల్ ఇస్యూస్ దిస్కషన్‌కు రావడం లేదు. గ్రామీణ ప్రాంతాలలో రూరల్ మెడికల్ ప్రాక్టీస్

అంటున్నారు. ఈ వేళ మన సిస్టమ్ ఏ విధంగా వుందంటే గ్రామీణ ప్రాంతాలలో వైద్యులకు ఇచ్చే జీతంలో కనీసం 100వ వంతు కూడా మందులకు యివ్వడం లేదు. ఎల్. ఎఫ్. డిస్పెన్సరీలో సంవత్సరానికి ఇచ్చే మందుల మొత్తం రూ. 500 లు డాక్టర్లకు, నర్సులకు, కాంపౌండర్‌లకు, ఆఫెండర్‌లకు జీతాలు పుంటాయి. మందుల కేమో రూ. 500 వుంటుంది. ఈ మండలాలు పస్తే సమస్యలు పరిష్కారం అవుతా యని బయట జనం లనుకుంటున్నారు. ఏ విధంగా పరిష్కారం అవుతాయి? ఈ విధంగా కేటాయింపులుంటే వీటిని ఎలా చేస్తారో స్పష్టంగా కనుడడం లేదు. మొత్తం పన వ్యవస్థ అంతా కలెక్టరు మీద ఆధారపడి వున్నది. తహశీల్దారు దగ్గరకు, ఆర్.డి.ఓ. దగ్గరకు ఎవ్వరు వెళ్ళడం లేదు. అందరు కలెక్టరు దగ్గర చెబుతున్నారు. ఎందుకంటే కలెక్టరుకు డెసిషన్ తీసుకునే అధికారం వుంది గనుక. ఈ వేళ ఆర్. డి. ఓ. కు, తహశీల్దారుకు ఫైనాన్షియల్ విషయంలో పవర్స్ లేవు. ఎన్నో మండలాలు పెట్టి నప్పటికి కూడా, ఆ విధంగా పేరు మార్చుకున్నప్పటికి కూడా వుండే పరిస్థితి పాతదే గదా! అంటకన్నా ఏమి వుంటుంది. రాష్ట్ర ప్రభుత్వం ఈ చర్య విడనాడవలసిన అవసరం ఎంతయినా వున్నది. సమితులు పోవని మంత్రిగారు చెప్పారు. వాళ్ళ టర్మ్ పూర్తి అయ్యేదాక సమితులు పోయే సమస్య లేదు. రెండు ఏళ్ళకు ఫైగా టర్మ్ వుంటుంది. మండలాలు యేర్పాటు వుంటుంది. సమితి ఆఫీసు ఎక్కడ వుంటుంది?

The Panchayat Samithi cannot be shifted. The Panchayat Samithis are going to be continued for another 2 1/2 years, and the E Os., B.D.Os., and V.D.Os. would be there only. But your Mandals will be continued there without these Developmental Officers తాలూకాల్లో పని వున్న వాళ్ళు దగ్గరి రెవెన్యూ మండలానికి రావాలి. ఆ తరువాత పంచాయతీ మండలానికి వెళ్ళాలి. ఆ సమితి కార్యాలయం పోయి సమితి ఆఫీసులో పని వుంటే చూసుకుని రావాలి. దీనితోపాటు కేంద్ర ప్రభుత్వం యివ్వ యిచ్చిన ఫండ్స్ అన్నీ కూడా ఈ యొక్క డి.ఆర్.డి.ఎ. కు కానీ, డి.ఎన్.ఆర్.ఇ.పి కి కానీ, లేకపోతే ఐ.ఆర్.డి.పి. క్రింద కానీ యిచ్చి, అనావృష్టి పీడిత ప్రాంతాలకు యిచ్చిన నిధులు అన్నీ కూడా మన కాన్సెప్ట్. అది కూడా ఏ విధంగా వుందంటే సమితి యొక్క కాన్సెప్ట్‌ను మనసులో పెట్టుకుని తయారుచేయడం జరిగింది. ఈ వేళ మీరు ఏ విధంగా దీనిని మీట్ చేయబోతున్నారు. ఏ విధంగా మార్చబోతున్నారో అర్థం కావడం లేదు. ఒక సమితికి యిచ్చేది మూడు మండలాలకు మార్చబోతున్నారు. ఆ మార్పు ఎందుకు? దీని అవసరం ఏమని అడుగుతున్నాను.

If you are going to get additional funds for the Mandals, it is a different matter.

(శ్రీ) పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు పంచాయతీ మండలాల గురించి మాట్లాడితే బాగుంటుంది. ఇది రెవెన్యూ మండలాలు.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :— రెవెన్యూలేని పంచాయతీ మండలాలు వేరు. పంచాయతీయి లేని రెవెన్యూ మండలాలు వేరు. మనకు డబుల్ హేమరింగ్ తప్పదు. లెజిస్లేటర్స్ యొక్క గౌరవ ప్రతిపత్తికి సంబంధించి రెవెన్యూ మండలాలు యేర్పాటు చేయబోతున్నారు. దేపో, మాపో గెజిట్ పబ్లికేషన్ రాబోతున్నది. మండలాలు ఆల్‌రెడీ డిసైడ్ అయిపోయినవి. మీరు లెజిస్లేటర్స్ గురించి కానీ, స్థానిక ప్రజా ప్రతినిధుల సౌలభ్యాన్ని గురించి చర్చించారా? మీరు చెప్పబోయే సమాధానం యేమిటి? డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేస్తాము. అప్పుడు అభ్యంతరం వుంటే పెట్టుకోండని అంటారు.

Is it the way you must treat a Legislator? Is it the way that you must take the Legislator into confidence? పరిపాలనా సౌలభ్యం కోసం, ప్రజా సౌలభ్యం కోసం మేము చట్టాలు చేస్తున్నామని అంటున్నారు. ప్రభుత్వం, శాసన సభ్యులు, సమితి అధ్యక్షులు, ప్రజలతో అనుదినం సంబంధాలు పెట్టుకుని నిత్యం వారితో తిరుగుతూ వుంటారు. వాళ్ళ సలహాలు తీసుకుని, వాళ్ళ సలహా సంప్రదింపుల ద్వారా డ్రాఫ్ట్ పబ్లికేషన్ పెట్టి తరువాత జనరల్ పబ్లిక్‌కు ఓపన్ చేసి, జనరల్ పబ్లిక్ సలహాతో మార్పులు కానీ, చేర్పులు కానీ అప్పుడు తీసుకుంటే బాగుంటుంది. గెజిట్ పబ్లికేషన్ చేసిన తరువాత మంత్రుల చుట్టూ, ముఖ్యమంత్రి చుట్టూ తిరుగుతూ వుండాలి. మాకు మండల్ హెడ్ క్వార్టర్సు అక్కడ నుండి మార్చండని తిరుగుతూ వుండడం గౌరవంగా వుంటుందా శాసన సభ్యులకు అని అడుగుతున్నాను. ఇది మాత్రం ఎలా గౌరవం కలిగిస్తుందో నాకు అర్థం కావడం లేదు. అధికార పక్షం కానీ, ప్రతిపక్షం కానీ ఒక పక్షం కాదు. ఈ వేళ మనం చేయబోయే వ్యవస్థ యొక్క పరిణామాలు చాలా ఫార్‌రీజన్‌గా వుంటాయి. రాజకీయ కారణాల వలన జిల్లా కేంద్రాలు నిర్ణయించడం, తాలూకా కేంద్రాలు నిర్ణయించడం, సమితి కేంద్రాలు నిర్ణయించడం ఇలాంటి తప్పుడు నిర్ణయాలు తీసుకోవడం వల్ల ప్రజలు భవిష్యత్తులో ఏ విధంగా బాధపడతారో చూస్తూ వున్నాము. ఈ వేళ కూడా ప్రభుత్వ నిర్ణయంతో కలెక్టరు హైనలైజ్ చేసి కాన్ఫరెన్స్‌లో తీసుకుపోయి పెడుతున్నారు. ఇప్పటి వరకు Legislators are kept in dark. Is it the respect you are giving to the Legislators? ఇదేనా మీ ప్రజాస్వామ్యంలోని విశ్వాసం అని అడుగుతూ వున్నాను. ఎం.ఎల్.ఏ. లను డార్క్-నెస్‌లో పెడతారు. సమితి వాళ్ళను డార్క్-నెస్‌లో పెడతారు. జనరల్ పబ్లిక్‌ను డార్క్-నెస్‌లో పెడతారు. ఎందుకు ఈ అవసరం వచ్చిందో నాకు అర్థం కావడం లేదు. దీనివల్ల ఖర్చులు పెరుగుతాయి. ఎక్కువ భాగం జీతభత్యాలకు పోతుంది. అభివృద్ధి కార్యక్రమాలకు యిచ్చే డబ్బులో మంచి ఎక్స్‌ట్రా డబ్బు

ఉద్యోగస్థుల కోసం ఖర్చు పెట్టవలసి వస్తుంది. బిల్డింగ్స్ యొక్క కన్‌స్ట్రక్షన్స్‌కు కావలసిన డబ్బు మన రాష్ట్రప్రభుత్వం యొక్క ఆర్థిక పరిస్థితి దృష్ట్యా ధరించే పరిస్థితిలో లేదు. మనం చెప్పిన అవకాశాన్ని సమకూర్చుకోడానికి టైమ్ పడుతుంది. మీ ఉద్దేశ్యం ఆదే అయితే తాలూకా స్ట్రెంథ్‌ను ఒగ్గించండి. సమితులను ఎక్కువ చేయండి. నా నియోజక వర్గంలో 176 గ్రామాలు ఒక సమితిలో వున్నాయి. నిజంగా ప్రజలకు కష్టంగా వుంది సమితి హెడ్ క్వార్టర్సుకు రావాలంటే సుమారు 176 గ్రామాలు కలిపి సుమారు 78 పంచాయతీలుగా ఏర్పాటు చేశారు. 5 పంచిల జనాభాకు ఒక పంచాయతీ 1 000 మంది జనాభాకు ఒక పంచాయతీ పెడుతున్నారు. కాని వాటికి ఆర్థిక ఎనరులు లేవు. చాలా మంది పంచాయతీలు ఏస్తున్నాయి అని చంకలు కొడుతూ, వచ్చిన ఓరువాత బాధపడుతున్నారు ఏమి పని పాట లేకుండా పోయింది. వాళ్ళు సమితి యొక్క యూనిట్స్‌ను పెంచివుంటే, అదే విధంగా మన తాలూకాలకు కావలసిన ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ క్రియేట్ చేసి వుంటే తద్వారా ప్రజలకు వుపయోగం కలిగి వుండేది. మంత్రి మహేంద్రనాథ్‌గారు అనుభవజ్ఞులు. ఈ విధంగా రెవెన్యూ మండలాలపై ఆర్డినెన్స్ పాస్ చేయకుండా వుంటే ఇప్పటికి కొంపలు మునిగిపోయి, ఎవరైనా చచ్చి పోయి, ప్రజలకు ఏమైనా కష్టం కలిగి వుండేదా? ఇప్పుడు ఆర్డినెన్స్ పాస్ చేసి బిల్లు రూపంలో రేపు పెట్టే లోపల ప్రభుత్వం చేసిన పని యేమిటి? మేము ఏదో డ్రాఫ్ట్ తయారు చేసుకున్నామని ప్రభుత్వం అడగవచ్చు. ఏదీ లేకుండా ప్రభుత్వం డ్రాఫ్ట్ తయారు చేసుకోవచ్చు. ఐ రెడీ ఫార్ మండల్స్. ప్రజల యొక్క ప్రయోజనాలను ఆకాంక్షించి చట్టాలు తెచ్చేటప్పుడే ప్రజలకు సౌరభ్యం వహించింది ఈ శాసన సభ The people have elected us to decide about their fate. వాళ్ళకు కావలసిన చట్టాలు చేయాలని ప్రజలు మనలను ఇక్కడకు పంపిస్తే, మీకు ఇచ్చిన అధికారాన్ని ప్రభుత్వం బలవంతంగా లాగుకొని ఏ కొద్ది మంది సలహాలనో మంత్రిగారు విని గవర్నర్‌గారి చేత ఆర్డినెన్స్ పాస్ చేయించి, పాస్ అయింది కాబట్టి ఇక్కడ ముద్ర వేయండని లంటే ఏమి ప్రయోజనం? ఆర్డినెన్స్ పాస్ అయిందని చెప్పితే ఎంత వరకు సమంజసం? పీపుల్స్ ఇంట్రస్ట్ దానిలో ఎక్కడ ఇన్‌వాల్వ్ అయిందని అడుగు తున్నాను? ఇలాంటి తప్పుడు విధానాలను ప్రభుత్వం ఎలా అవలంభిస్తుందో నాకు అర్థము కావడం లేదు. ఏదో మంచి పని చేస్తారని, దుర్మార్గులను తొలగించి మంచి వాళ్ళకు అవకాశం యిస్తారని అనుకుంటే, మీరు కూడా ఇలాంటి పనులు చేస్తే మిమ్ములను ఏ విధంగా సమర్థించమంటారు?

శ్రీ ఎ. మదన్‌మోహన్ :— వారి విషయంలో నేను భూట్టాడబలచుకో లేదు. కాని పదజాలము జాగ్రత్తగా వాడమని చెబుతున్నాను.

(శ్రీ) ఎం. వెంకయ్యనాయుడు :— పదజాలములో నాకు ఏమీ పొరపాట కన్పించ లేదు. ప్రభుత్వం కొన్ని పొరపాట్లు చేసింది. ప్రజలకు సంబంధం లేని చట్టాలు తీసుకువచ్చారు. ప్రజలు ఆ ప్రభుత్వాన్ని తొలగించి ఈ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారు. ఈ ప్రభుత్వం కూడ అదే పద్ధతిలో పోతే దెబ్బ తింటారు అని చెబుతూ వుంటే ఏమయ్యా ఎన్నిసార్లు చెబుతావు అని వారు అడగవచ్చు. చెప్పడము మా కర్తవ్యము. "Wise men learn from other's experience and fools learn from their own experience" అని డా॥ రాధాకృష్ణన్‌గారు చెప్పారు. గత అనుభవం ఏమి చెబుతోంది? పొరపాటు జరగకుండా ముందే జాగ్రత్త పడడమా? లేదా? వారు 35 ఆర్డినెన్స్‌లు జారీ చేశారు కాబట్టి మేము ఆ పనే చేస్తామంటే ప్రజలు చురల అవకాశం యివ్వరు. జరిగిన అనుభవము నుంచి గుణపాఠము నేర్చుకోడానికి ప్రయత్నం చేయాలి యీ విషయం మీద చర్చ జరిగినపుడు కూడ, In view of the debate taken place in this House, I requested the Minister to postpone the consideration of the Bill.

(INTERRUPTIONS)

(శ్రీ) ఎస్. జయపాల్ రెడ్డి :— అధ్యక్ష, ఇలాంటి ముఖ్యమైన బిల్లును సెలక్టు కమిటీకి రిఫర్ చేయకుండా చేయడం ఎంత వరకు సమంజసము? వారికి మెజారిటీ వుందని శాసన సభలో దాటవేసినా కౌన్సిల్‌లో బురదలో దిగబడి సెలక్టు కమిటీకి పోక మానదు. అది ఏదో జాయింటు సెలక్టు కమిటీకి రిఫర్ చేస్తే కొంత జాయింట్ విజ్‌డమ్‌కు అవకాశముంటుంది. You can learn or draw some more wisdom from the Joint Select Committee. జాయింట్ సెలక్టు కమిటీకి రిఫర్ చేయడానికి గల విధాన పూర్వక అభ్యంతరం ఏమిటి అని మంత్రిగారిని అడుగుతున్నాను. ఇంతకు ముందు ఎన్నో ఉదంతాలు వున్నాయి. జాయిట్ సెలెక్టు కమిటీకి రిఫర్ చేసిన ఉదంతాలు ఎన్నో వున్నాయి. అలాంటి ఉత్కృష్ట ఉదంతాలను దృష్టిలో పెట్టుకోము అంటే వారి యిష్టము. ఆర్డినెన్స్ గురించి మిత్రులు చెప్పారు. ఆర్డినెన్స్ ఇమ్మా చేయకపోతే ఏమి కొంప మునిగిపోయేది? ఆర్డినెన్స్‌ల సంఖ్యలో వారు కాంగ్రెస్ వారితో పోటీ పడ్డారు. బీహారుతో పోటీ పడినారు. బీహారులోని కాంగ్రెస్ - ఐ ని మించి పోయారని చెప్పడానికి విచారిస్తున్నాను. మౌలికమైన విషయం మీద మార్పు తీసుకు వస్తూ తీవ్రమైన మార్పును తీసుకువస్తూ ఆర్డినెన్స్ యిచ్చిన ఘట్టము యింకొకటి లేదు. 55 కాకపోతే 50 ఆర్డినెన్స్‌లు యిచ్చి వుండవచ్చు. 300 తాలూకాలను తీసివేసి 1200 మండల్స్ సృష్టించిన కార్యక్రమము ఇంత వరకు ప్రపంచ చరిత్రలో లేదు. ప్రతి తీవ్ర మార్పు నిష్లవాత్మకమైన మార్పు కాదు. Every Fundamental change does not ipso facto means progress or revolution. ఈ ప్రభుత్వాన్ని నడిపే వారికులు ఎంత విప్లవాత్మకమైన ఆలోచన గలవారో వారి జీవితాలు చూస్తే తెలుస్తుంది.

మేమేదో కాంగ్రెస్ – ఐ అంటే అభిమానముతో వున్నామని కాదు. ఈ ప్రభుత్వం యింకా కొన్ని రోజులు అధికారంలో వుండాలనుకొంటున్నాం. కాంగ్రెస్ – ఐ పార్టీ సభ్యులు కానంత మాత్రాన ముఖ్యమంత్రి ఎన్. టి రామారావుగారు కాని, మరొకరు కాని కాంగ్రెస్ – ఐ సంస్కృతిలో భాగము కాదంటే మాత్రము నేను ఒప్పుకోను. కాంగ్రెస్ – ఐ రాజకీయ సంస్కృతి సృష్టిస్తున్న నష్ట డిబ్బు ఫ్యాక్టర్లలో వీరంతా భాగస్వాములే కాని అసలయిన కాంగ్రెసేతర సోషలిస్ట్ ప్రజాస్వామ్య పక్షస్థులు వీరెవరూ ప్రతినిధులు కాని నేను, నా పార్టీ భావిస్తున్నాము చంద్రగిరి చాలా చమత్కారంగా చెప్పారు. వ్యక్తిగతముగా అబద్ధం చెప్పే మనిషి కాదు. చమత్కారముగా ఇది రెవెన్యూ మండలాల విల్లే అన్నారు. అయ్యో! ఇది అమాయకత్వమో లేక అమాయకత్వం మిళ్ళితానికి మరొక ప్రక్కా మనందుకు చెను. ఇది రెవెన్యూ మండల్స్‌కి స్టార్టింగ్ పాయింట్ అని మనందుకు తెలుసు. ఆశోక్‌మెహతా మన పార్టీ నాయకుడే కాక భారతదేశములోని రాజకీయ పటములో అందరి కంటె అత్యంత ఉన్నతమైన శిఖరాలను అధిరోహించిన వ్యక్తిగా ఆరాధిస్తున్నాము కాని రాజకీయ వ్యాపారం కోసం వాడుకొనే దానికి ఈ ప్రభుత్వం దిగజారిందని మనవి చేస్తున్నాను. అశోక్‌మెహతా కమిటీ రిపోర్టులో రెవెన్యూ అనే పదం ఎక్కడైనా మచ్చుకైనా వుందా? వారు చదివితే చెప్పమనండి. వారు చదువుకొనవలసిన అవసరం లేదు. ఎందుకంటే ఎన్.టి.రామారావుగారు అన్నారు. ఆయన వల్ల మేము స్టూడియోలో నేర్చుకొన లేదు. యిూనివర్శిటీలో నేర్చుకొనే దౌర్భాగ్యము మాకు అబ్బినది. ఒక్కసారిగా టంగుటూరి ప్రకాశంగారు జ్ఞాపకం వచ్చారు. ఈనాడు కాగితం కేసరి. ఆయన ఫిర్కా డెవలప్‌మెంట్ గురించి చెప్పారు. ఫిర్కా డెవలప్‌మెంట్ కాని ఫిర్కా ఆఫీసు కాదు. ఇటు ప్రకాశంగారు కాని, ఇటు అశోకమెహతా కాని పంచాయతీరాజ్ విషయంలో ఆర్థిక, సామాజిక, అభివృద్ధి పథకాల విషయంలో చెప్పారు కాని రెవెన్యూ గురించి చెప్పలేదు. వీరు కూడ న్యాయానికి రెవెన్యూతో ప్రారంభించారు. వీరు పంచాయతీలతో ఆలోచన ప్రారంభించి రెవెన్యూ నుంచి మార్పు ప్రారంభించారు. ఈనాడు పంచాయతీ సమితులు ఎక్కువ భాగము కాంగ్రెస్ – ఐ చేతుల్లో వున్నాయి. కాంగ్రెస్ – ఐ బలహీనపడితే సంతోషించే వ్యక్తులలో నేను ఒకణ్ణి. కాని పంచాయతీ సమితులు పోతే కాంగ్రెస్ – ఐ బలహీనపడదు. సమితులు కాంగ్రెస్ – ఐ చేతుల్లో వున్నప్పుడే తెలుగుదేశం గెలిచింది. సమితులు ఎవరి చేతుల్లో వుంటే వారికి ప్రమాదమేమో ఆలోచించండి. కాబట్టి దీని వల్ల ఎలాంటి ప్రయోజనం చేకూరదు. మీరు ప్రజలకు దగ్గరగా వెళ్ళాలి అనుకొంటే .

శ్రీ పి. మహేంద్రనాథ్ :— మనము చర్చిస్తున్నది రెవెన్యూ మండలాల గురించి. గౌరవ సభ్యులు ఒక అడుగు దాటి వెళ్ళి పంచాయతీ మండలాల గురించి చర్చిస్తున్నారు.

(శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— ఒక అడుగు దాటి వెళ్ళడం లేదు. ఒక పౌర లోపలకు వెడుతున్నాను. మీరు నిజంగా వికేంద్రీకరణ ప్రక్రియను నమ్ముతున్నారా లేదా అనేది పరిశీలన చేసి పరీక్షించటానికి ఒక గీటు రాయి వుంది. ఆ గీటు రాయి మీరు ఇస్యూ చేసిన ఆర్డినెన్స్ కాదు. ఇటీవల మీరు ఇస్యూ చేసిన జి. ఓ. గీటురాయి అనిపిస్తున్నది. డిస్ట్రిక్టు డెవలప్‌మెంట్‌కు బోర్డుకు సంబంధించిన జి. ఓ. యొక్క స్వరూప స్వభావాలను ఒక్కసారి పరిశీలించవలసి వున్నది. ఆ బోర్డులో ఎవరిని వుంచ బోతున్నారని చూస్తే కేవలం ఎం.ఎల్.ఏ. లను వుంచబోతున్నారు. సమితి అధ్యక్షులు కాని, రేపు రాబోయే మండల్ అధ్యక్షులు కాని వుండబోవడం లేదు. దానిలో మీ నిపుణులు వుండబోతున్నారు. మీ దృష్టిలో ఎవరు నిపుణులో మాకు తెలియదు. జిల్లా డెవలప్‌మెంట్ బోర్డు జిల్లాలో జరిగే అభివృద్ధి కార్యక్రమములన్నిటికి భాద్యతే కాకుండా అధికారం కూడా నిర్వహించవలసి వుంటుంది.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— కేంద్రంలో ప్లానింగ్ కమీషన్ గురించి గౌరవ సభ్యులు ఏమి చెబుతారు?

(శ్రీ ఎస్. జయపాల్‌రెడ్డి :— కేంద్రంలో వుండే ప్లానింగ్ కమీషన్ అల్ట్రా కాన్‌స్టిట్యూషన్ రోల్ ప్లే చేయకూడదని మేము చెబుతున్నాము. కేంద్రం అడుగు జాడల్లో నడుస్తున్నందుకు మిమ్మల్ని విమర్శిస్తున్నాను. జిల్లా అభివృద్ధి బోర్డులో జిల్లా పరిషత్ చేర్మన్‌ను కేవలం సభ్యులుగా వుంచబోతున్నారు. జిల్లా కలెక్టరును వైస్-చేర్మన్‌గా చేయబోతున్నారు. ఇక్కడ వున్న మంత్రులలో చాలా మంది ఇది వరలో సర్పంచ్‌లు కూడా కాకుండా మంత్రులు అయిన వారు వున్నారు. వారు జిల్లా డెవలప్‌మెంట్ బోర్డు అధ్యక్షులు కాబోతున్నారు. ఈ మండలులు ఎందుకు, జిల్లా పరిషత్తులు ఎందుకు? మేము 1200 మండలులు పెట్టి ప్రజలకు సమీపంగా వెళ్ళబోతున్నామని చెబుతున్నారు. మీ తరువాత వచ్చేవారు రామారావుగారు 800 తాలూకాలను 1200 మండలాలుగా చేశారు. నేను ప్రజలకు మరింతగా సన్నిహితం కావడానికి 4800 మండలాలు చేస్తాను అంటాడనుకోండి. అప్పుడు ఏమి అవుతుంది? వేర్ డు యు డ్రా ది లైన్? మహాత్మాగాంధి విలేజ్ రిపబ్లిక్ అన్నారు.

If you take the concept to the logical limit and apply in the perverse manner of your conception, then you need to have 27,000 revenue mandals. Are you prepared, Sir? ఇప్పుడు మంత్రిగారు చెప్పారు మేము అదనమైన భారం వేయబోము అని. అదనమైన భారం వేసే వైతిక స్థాయి మీకు లేదు. క్యాపిటల్ ఎక్స్‌పెండిచర్, ప్లాన్ ఔట్‌లే మీరు తగ్గించారు. అభివృద్ధి కార్యక్రమాలపై ఖర్చు పెట్టే మొత్తాలను తగ్గిస్తారు తప్ప కొత్త పన్నులు వేసే వైతిక

స్థయిర్యం మీకు లేదు. కొత్త పన్ను, నల్ల డబ్బుగల నరకాసుల మీద వేయాలి. వారు మీ పార్టీలో వున్నారు కనుక వేసే ధైర్యం మీకు లేదు, వుండదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అటువంటి వారు తమ పార్టీలో కూడా లేరని అంటారా?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— వుండవచ్చు, కాని నేను మాత్రం కాను.

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— భక్తులు వైష్ణవాలయంకు వెడతారు కాని శివాలయానికి ఎందుకు వెడతారు? అక్కడ ఏముంది దొరుకుతుంది?

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— మీరు ఎంత ఎక్స్‌పెండిచర్‌కు ఇన్‌వాల్వ్ కాను న్నారో దానిపై ఒక సమగ్రమైన నివేదిక మీరు తయారుచేశారు. రెవెన్యూ మండలం వేరు, పంచాయతీ మండలం వేరు వుండాలని మీరు విధాన నిర్ణయం చేసుకున్నట్లు మీ సమాచారం వల్ల తెలుస్తోంది. సబ్-కలెక్టరీ ఆఫీసు కావలసి వుంటుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీసు కావలసి వుంటాడు. You need a series of institutions to back this up. దాని పైనాన్షియల్ ఇంప్లికేషన్స్ ఏమిటి? దీర్ఘ కాలికంగా చూసినప్పుడు 35 కోట్ల 80 లక్షలు ఖర్చు కానున్నదని మీరు చెప్పారు. ఇది అత్య వంచన. పరవంచనలో భాగం, వంద కోట్లు, వేయి కోట్ల పరకూ ఖర్చు కానున్నదని అంచనా. అటువంటి అంచనా మొదట వేయవలసి వుంది. మనం ఎన్ని వ్యవస్థలు ఎన్ని సంస్థలు సృష్టిస్తున్నామనేది ముఖ్యం కాదు. వాటికి ఎంత నిధులు సమకూరుస్తున్నామనేది ముఖ్యం. మీరు మండలులను వ్యతిరేకిస్తున్నారని మంత్రిగారు అన్నారు మీరు మండలాల విషయం స్టేట్ సీక్రెట్‌గా పెట్టినప్పుడూ దానిని అర్థం చేసుకోవడము కష్టమే, వ్యతిరేకించడమూ కష్టమే. మీరు యింత రహస్యంగా ఎందుకు వ్యవహరిస్తున్నారు? ఎన్నిక అయిన పంచాయతీ సమితులను రద్దు చేయడానికి కుట్రలో భాగంగా యిన్ని కార్యక్రమాలు చేపడుతున్నారనే అనుమానం ఒకటి వుంది, దానిని నివృత్తి చేయడానికి మీరు చేస్తున్న ప్రయత్నం ఏమిటో?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— నేను మనవి చేసింది రెవెన్యూ మండలాల గురించి, వారు పంచాయతీ మండలాలకు పోతున్నారు.

శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— మహేంద్రనాథ్ గారివి రెవెన్యూ మండలాలు రేపు రామచంద్రరావుగారి పంచాయతీ మండలాలు రాబోతున్నవి, అవి కూడ ఆర్డినెన్స్ రూపములో వచ్చేవే, మీకు చట్టం తెచ్చే నైతిక స్థయిర్యం, సిద్ధాంత స్పష్టత గాని సంస్కారం గాని లేదు. ఇలాంటి ముఖ్యమైనటువంటి బిల్లులను సాయంత్రం పె

బెల్ కొట్టి పాస్ చేసే సంస్కారం, సాంప్రదాయం మంచిదేనా, మీరు చెప్పండి అధ్యక్షా. మీరు యిక్కడ పాస్ చేసినా కౌన్సిల్‌లో ఆగిపోతుంది. ఎంత సమయాన్ని వెచ్చిస్తున్నాము, యీ సమస్య గురించి ఎంత అధ్యయనం చేస్తున్నాము అనేది ప్రధాన అంశం. ఇది తొందరపాటు చర్య. నేను యిదివరలో పత్రికల వారికి చెప్పాను. మీరు చేసే కార్యక్రమాలు అన్ని కూడ రెవెన్యూ ఎక్స్‌పెండిచర్ పెంచేవిగా వున్నవని. 50 కోట్లు మిడ్-డే మీల్స్ స్కీము, 148 కోట్లు రైస్ సబ్సిడీ స్కీము, మండలాలకు కనీసం మొదటి సంవత్సరములోనే వంద కోట్లు అయిపోతాయి, 30 వేల మందిని రిక్రూట్ చేశారు, 126 కోట్లు వారికి యివ్వవలసి వుంది. ఈ విధంగా 400 కోట్ల పైగా అన్‌ప్రొడక్టివ్ ఎక్స్‌పెండిచర్ చేసే సందర్భం వుంది. కాబట్టి దీనిని నేను సూత్ర ప్రాయంగా వ్యతిరేకించడం లేదు, 27 వేల రెవెన్యూ మండలాలు అన్నప్పటికీ సూత్ర ప్రాయంగా వ్యతిరేకించను. కాని దీని వెనుకాలవున్న విషయాలు సభలో చెప్పవలసిన అవసరం వుంది. మీరు రాజకీయ తంత్రంగా కుట్రలో భాగంగా చేసుకుంటూ పోతున్న తంతు తప్ప మరొకటి కాదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— అధ్యక్షా, ఇవాళ రెవెన్యూ మంత్రిగారు ప్రవేశ పెట్టిన మండలాలకు సంబంధించిన బిల్లును లాంఛనంగా గాకుండా హృదయపూర్వకంగా బలపరుస్తున్నాను.

శ్రీ ఎన్. జయపాల్ రెడ్డి :— వసంత నాగేశ్వరరావుగారి హృదయం కూడ లాంఛనమే.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— జయపాల్ రెడ్డిగారు విమర్శకు అలవాటు పడినారు. ఇక్కడ యింకా కాంగ్రెస్ వారు వున్నారు మిత్రపక్షము అని అనుకుంటున్నారు. ఇంకా ఆయన బాణీ మారలేదు. ఫరవాలేదు. బ్రిటిష్ ప్రభుత్వ అవశేషాలుగా మిగిలిపోయిన రెవెన్యూ వ్యవస్థ రాష్ట్రాన్ని అభివృద్ధి పరచే విషయములో చాలా యిబ్బందులను కలుగజేసే వ్యవస్థగా వుంది గాబట్టి దానిని మార్చాలనే ఆలోచన చాలా రోజుల నుండి వున్నప్పటికీ యివాళ క్రియా రూపములోకి వచ్చింది.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— వసంత నాగేశ్వరరావుగారు చెప్పాలని కోరుతున్నాను. మాలాంటి అమాయక సభ్యులు యిక్కడ వున్నారు. కాస్త ఎన్‌లైటన్ చేయమనండి. రెవెన్యూ వ్యవస్థలో ఏమి చేయబోతున్నారు?

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ప్రజలకు చేరువగా వెళ్ళడానికి వారి కష్టాలు, నష్టాలు యిబ్బందులను తక్కువ చేసే విధానాలు రూపొందించాలనే ప్రజాస్వామ్య ప్రభుత్వ విధానాన్ని పాటిస్తూ అన్నగారైన ఎన్. టి. రామారావుగారి నాయకత్వములో

నూతన దృక్పథములో రెవెన్యూ వ్యవస్థలో మార్పులు తీసుకువచ్చి ఆంధ్రప్రదేశ్‌లో సమగ్రమైన అభివృద్ధిని సాధించాలి అనేది ప్రధాన ఆశయం. ఈ విషయాన్ని వారు అర్థం చేసుకుంటే సంతోషిస్తాం. వారు అర్థం చేసుకున్నారు గాని లాంఛనంగా మాట్లాడుతున్నారు. ఒకసారి రెవెన్యూ బోర్డు వుండేది, దానిని మార్చాము, ఆది చైబిల్, వేదం, ఖురాన్ అనుకోలేదు, పరిస్థితులకు అనుకూలంగా మార్చుకోగలిగాము. రేనాడు అలాగే ఫిర్కా, విలేజ్ ఆఫీసరు అని వున్నటువంటి రెవెన్యూ వ్యవస్థలో కరణం,మున్సబ్‌నుండి చిన్న విషయానికి చీఫ్ సెక్రెటరీ వరకు వెళ్ళే పరిస్థితిని చూస్తున్నాము. మనం ఎం.ఎల్.ఏ.లము, మంత్రులము అయినప్పటికీ కూడ రెవెన్యూ వ్యవస్థలో మనం చేయలేని పరిస్థితి ఎలావుంటుందో అందరికి తెలుసు. ఆ పరిస్థితులలో ప్రజాసీమానికి ఇబ్బంది కరముగావున్న వ్యవస్థను మార్చి మండలాలుగా చేయాలనుకోవడం జరిగింది. దీనికి ఎంత అధిక వ్యయం అవుతుందో ఆలోచించండి అని జయపాల్ రెడ్డి చెప్పారు. అధిక వ్యయం అయ్యే పరిస్థితి లేదు. మనకు రకరకాల డిపార్టుమెంట్స్, రకరకాల వాహనాలు వున్నవి. కాని ప్రస్తుతం కో-ఆర్డినేషన్ లేదు. వాటిని కో-ఆర్డినేట్ చేయాలి. అందుకని యిప్పుడు కొత్తగా చేసేది ఏమీ వుండదు, కొత్తగా కొనేది ఏమీ వుండదు. రెవెన్యూ మండలాలుగా చేసినప్పుడు అనేక డిపార్టుమెంట్స్‌ను దృష్టిలో పెట్టుకొని చేస్తున్నాము. అధిక వ్యయం లేదు. 10, 20 గ్రామాలకు ఒక మండలాన్ని పెట్టుకొని అక్కడ వుండే అన్ని డిపార్టుమెంట్స్‌ను కో-ఆర్డినేట్ చేసుకొని ప్రజలకు సాధ్యమైనంత వరకు అట్టడుగున వున్న వారికి ప్రభుత్వ సహకారం అందించాలనేదే ప్రధాన ధ్యేయం. అదే విధంగా సామాన్య ప్రజలు ప్రభుత్వానికి చెప్పుకోడానికి దూరం వెళ్ళకుండా ప్రస్తుతంవున్న ఆడ్డు గోడలను మార్చి మౌలికంగా మార్పులు తీసుకువచ్చి యిదివరకున్న పట్టును తగ్గించి ప్రజాస్వామ్య పద్ధతుల్లో ప్రజలకు సహకరించాలనే వుద్దేశముతో చేయబడుతున్నది తప్ప యిందులో రాజకీయ వ్యవహారం ఏమీ లేదు. 1959లో ఎన్ని పంచాయతీలు వున్నవి, 64లో ఎన్ని సమితులు వున్నవి, 81లో అంజయ్యగారు వున్నప్పుడు ఎన్ని సమితులు వున్నవి? పరిస్థితులను బట్టి వ్యవహారం జరుగుతున్నది. ఒకవాడు ఆంధ్రదేశములో ఎన్ని తాలూకాలు వుండేవి, రేనాడెన్ని వున్నవి? మా కృష్ణా జిల్లాలో పది తాలూకాలు వుంటే రేనాడు 22 ఆయినవి. జనం పెరిగిన కొద్దీ వారి అవసరాల దృష్ట్యా అభివృద్ధి అవుతున్నది. ప్రభుత్వం సాధిస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు అందడానికి చేయడం జరుగుతున్నది తప్ప యిందులో రాజకీయ కుట్ర ఏమీ లేదు. అన్న ఎన్.టి.ఆర్. గారికి రాష్ట్ర ప్రజలందరి సహకారమే గాకుండా బి.జె.పి., జనతా, కమ్యూనిస్టు పార్టీల సహకారం వున్న తరువాత ఏమి యిబ్బంది వుంది? రాజకీయ కుట్ర చేయవలసిన అవసరం ఏమిటి? మేము ప్రశాంతమైన వాతావరణములో ఏ ఒడుదుడుకులు లేకుండా మూడు పువ్వులు ఆరు

కాయలుగా వర్థిల్లుతూ ప్రజలను బాగు చేయాలనే తపన తప్ప యిందులో రాజకీయ కుట్ర ఎక్కడ వుంది?

శ్రీ ఎన్ రామవరెడ్డి :— వారు మా అందరి సపోర్టు వుంది అంటున్నారు. అది క్రిటికల్ సపోర్టు, అంతేగాని కండ్లు మూసుకొని మేము సపోర్టు చేస్తామనుకుంటే గంగలో దూకినట్లు అవుతుంది.

శ్రీ వసంత నాగేశ్వరరావు :— ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని రాష్ట్రాన్ని బాగుచేయాలనే ఆలోచన తప్ప యిందులో రాజకీయ కుట్రకు, కుతంత్రానికి అవకాశం లేదు. జయపాల్ రెడ్డిగారు అన్నట్లు సమితి ప్రెసిడెంట్లు అందరు కాంగ్రెస్-ఐ ముద్ర వేసుకోలేదు. మేము అనాడే చెప్పాము కాంగ్రెస్ కాదు అని. మా కాళ్ళ మీద మేము నిలబడి గెలిచాము అని. ఈనాడు వున్న సమితి ప్రెసిడెంట్లు అందరు కాంగ్రెస్ - ఐ వారు కాదు. అందుకని ప్రజల కష్టాలను దూరము చేయడానికి వారిని సక్రమంగా ఆదుకోవాలనే తపన తప్ప యిందులో మరొకటి లేదు. ఈ రెవెన్యూ మండలాలను సంకుచిత దృష్టితో గాకుండా దూరదృష్టితో ఆలోచించి యీ బిల్లును బలపరచి చారిత్రాత్మకంగా భారతదేశములో తొలిసారిగా యీ నిర్ణయం తీసుకుని చైతన్యవంతంగా ముందుకు పోవడానికి తోడ్పడవలసిందిగా అందరికీ మనవి చేస్తూ దీనిని హృదయ పూర్వకంగా బలపర్చాలని కోరుతున్నాను. జయపాల్ రెడ్డిగారు సాయంత్రం పెట్టారు దీనిని అన్నారు. ఈ ప్రభుత్వానికి ఉదయం, సాయంత్రం ఆనేది ఏమీ లేదు. జయపాల్ రెడ్డిగారు సాయంత్రం ప్రభుత్వాలు చూచి వుండవచ్చు. కాని యీ ప్రభుత్వానికి అన్ని ఒకటే, ప్రస్తుతం వున్న వ్యవస్థను మార్చాలనే వుద్దేశముతో యిది తీసుకురాబడింది గాబట్టి దీనిని అందరం ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. చంద్రశేఖర్ (మహబూబ్‌నగర్) :— ఆధ్యక్షా, రెవెన్యూ మండలాల ఏర్పాటు గురించి రెవెన్యూ మంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ బిల్లును హృదయపూర్వకంగా సపోర్టు చేస్తూ కొన్ని విషయాలు సభ దృష్టికి తీసుకురావాలనుకుంటున్నాను. ఈనాడు ఒక్కొక్క తాలూకా క్రింద 150 గ్రామాలు వున్నవి. ఒక గ్రామమ్ము మంచి కుర్ర వాడు తనకు కేస్ట్ సర్టిఫికేట్ కాని, ఇన్‌కం సర్టిఫికేట్ కాని కావాలంటే తహశీల్దారు ఆఫీసుకు వెళ్ళి చాలా వ్యయ ప్రయాసలకు లోను కావలసి వస్తున్నది. అగ్రికల్చర్ విషయానికి వస్తే గ్రామాలలో మారు మూల ప్రాంతాలలో వండు కాల్వలు విషయం తగవు వస్తే ఆ మారు మూల ప్రాంతం నుంచి తహశీల్దారు ఆఫీసులో రిపోర్టు చేసి గిడ్డావర్‌ను పిలిపించి పంపించే లోపల ఆ కాల్వలకు నీరు యెక్కడికి పోతుందో తెలియకుండా వుంది. తగవు పెద్దది అవుతుంది. ఇటువంటి యెన్నో యిబ్బందులు

వున్నాయి. ఈనాడు అది తీసివేసి ప్రభుత్వం యీ వ్యవస్థను వికేంద్రీకరణ చేసి చిన్న చిన్న గ్రామాలు 20, 30 ఒకే చోట చేర్చి ఆ గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించాలని ఆలోచించింది. దీని వల్ల నష్టమే జరుగుచుందని సభ్యులు అంటున్నారు. ఎక్కడ నష్టం జరుగుతుందో తెలియడం లేదు. దాదాపు తపాలా ఖర్చులకు రూ. 519 లక్షలు, ఫర్నిచర్ కోసం రూ. 134 లక్షలు ఖర్చు అవుతుందంటే దాదాపు సంవత్సరానికి ఆరున్నర కోట్ల రూపాయలు దానికైన ఖర్చు జరుగుచోంది. ఆరున్నర కోట్ల ప్రజల కైన సంవత్సరానికి ఆరున్నర కోట్ల రూపాయలు అంటే ఒక చునిషి కైన ఒక రూపాయి ఖర్చు పెట్టి మనము వాటికి యెక్కువ వసతి కల్పిస్తే దానిని దుబారా ఖర్చు అని భావిస్తే తప్పు. బిల్డింగులు అంటే తర్వాత నిర్మించుకుంటాము. ఆ బిల్డింగులకు వేరే యిచ్చినారు. ప్రస్తుతం మనకు వున్న వసతుల ప్రకారంగా సంవత్సరానికి ఆరున్నర కోట్ల రూపాయలు మనకు ఖర్చు అని దీనిలో తెలియజేసినారు. అది కూడా సభ్యులు గమనించాలి. ఏ ఊరులో పోలీసు స్టేషను వుంది? యెక్కడ పంచాయతీ సమితి వుంది? యెక్కడ హెల్త్ సెంటరు వుంది? ప్రతి రెవెన్యూ సర్కిల్‌లో కూడా గమనిస్తే అక్కడ ఒక ప్రయిమరీ హెల్త్ సెంటరు వుంది, పోలీసు స్టేషను వుంది, హైస్కూల్సు వున్నాయి. బ్యాంకులు చాలా చోట్ల వున్నాయి. ఈ మండలం ఎక్కడయితే పెట్టాలని ప్రభుత్వం అనుకున్నదో అక్కడ యీ వసతులు అన్నీ వున్నాయి. ప్రభుత్వానికి అదనంగా ఏమీ ఖర్చుకాదు. అక్కడున్న ప్రజలకు దానివల్ల తప్పకుండా ప్రయోజనం కలుగుతుంది. అంతేకాకుండా యింతకు ముందు వెంకయ్యనాయుడుగారు మాట్లాడుతూ మిగతా వాటికే ప్రభుత్వం దగ్గర డబ్బు సరిగాలేదు, ఈ అదనపు భారాన్ని యెక్కడ నుంచి మోస్తుందని అన్నారు. మనకు యెన్నో ఖర్చులు వుంటాయి. అయినా ప్రజల కొరకు ప్రభుత్వం ఒక మంచి పని చేసినప్పుడు అదనపు భారం అనుకోకుండా వున్నదానితో సర్దుకొని ప్రజల కొరకు యెక్కువ సహాయం చేయాలనే భావంతో యీ మంచి వ్యవస్థను రూపొందించిందని చెబుతున్నాను. అట్లాగే బిల్లు పెడుతున్నారు. మెజారిటీ వుంది కాబట్టి తీసుకుంటున్నారంటున్నారు. మెజారిటీ వున్న ప్రభుత్వం బిల్లు తేకూడదా? ఆర్డినెన్సులు ఇస్యూ చేయకూడదా? ప్రభుత్వం యేదైనా పని సంకల్పించిన దానికి వేరే మార్గం యేమి వుంది? అసెంబ్లీ లేనప్పుడు ఆర్డినెన్సులు, అసెంబ్లీ ఉన్నప్పుడు బిల్లు యేదో ఒకటి తప్పకుండా చేయవలసిందే. అసెంబ్లీలో బిల్లు లేకుండా యే యాక్టు రాదు కదా. యాక్టు లేకుండా ప్రభుత్వం యే పని చేయలేదు కదా. ఇది సరియైనదే అని మనవి చేస్తూ యేదో ఒకటి వ్యతిరేకించాలని వ్యతిరేకించకుండా ప్రజలకు దానివల్ల సహాయం జరుగుతుందా? లేదా, అనేది ఆలోచన చేసి సభ్యులు సహృదయంతో ఈ బిల్లును ఆమోదించాలని మనవి చేస్తూ ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— అన్న కాంగ్రెసును ఆడిపోసుకుని ఆర్డినెన్స్‌ల రాజ్యం అని అనవసరంగా తిట్టినారు, ఇప్పుడు ఆయన లెక్క ప్రకారం వృధాగా తిట్టడం అనేది పిచ్చి. ఎలక్షన్ అప్పుడు తిడితే కరెక్టు, యిప్పుడు తిడితే తప్పా? మీ ఉపన్యాసాలు చూడరు. మీ మేనిపెస్టో చూడండి. ఆర్డినెన్స్‌లు పాస్ చేస్తే తప్పు యేమిటని అసెంబ్లీలో అడుగుతారేమిటి? యేది పాస్ చేస్తే తప్పు యేమి వుంది? మీరు చెప్పిన మాటలే మీరు భంగపరుస్తున్నారని గుర్తు చేస్తూ వుంటే చేయకూడదా? ఆర్డినెన్స్ తేకూడదని యెవరు చెప్పినారు? అసెంబ్లీ సభ్యుల కాలపరిమితి 5 సంవత్సరముల నుండి 10 సంవత్సరముల వరకు పెంచుకోండి. తర్వాత తెలుస్తుంది. చేసుకొన్న పాపాన్ని చూసుకోక తప్పదని; మాకు పిచ్చి పట్టిందా ఊరికే విమర్శించడానికి We are here to give some valid suggestions to the Government. మేము అడిగినాము. వారు విన లేదు. ఒకవేళ ఆర్డినెన్స్ తేలేదు, యీనాడు బిల్లు పెట్టినారు. ఎవరయినా చచ్చి వుండేవారా? దానివల్ల యెవరికయినా అదనంగా లాభం కలిగిందా? ఈ విధంగా మనం ఆలోచించుకోవాలి. ఈనాడు ఒకరికి కార్పొరేషన్ యిచ్చిన దానివల్ల ప్రభుత్వానికి వచ్చించేమిటి? ప్రభుత్వానికి అధికారం లేకుండా, డబ్బులు లేకుండా, నిధులు లేకుండా యేమి చేయగలుగుతారు? మనము ఆ విధంగా ఆలోచించకూడదు. గ్రామాలు దగ్గర వున్నాయి కాబట్టి అక్కడకు పోదామంటే జయపాల్ రెడ్డిగారు చెప్పింది బాగా వుంది. ప్రతి వూళ్ళో తహశీల్దార్‌ను, ప్రతి వూళ్ళో ఫిర్కా ఇన్‌స్పెక్టర్‌ను, బి.డి.ఓ. పెడితే సమస్య పరిష్కారం అవుతుంది. ఒక ప్రమాదం వుంది; తర్వాత మా వీధిలో పెట్టమంటారు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :—అధ్యక్ష, యీ మండలి వ్యవహారాలు ఒకదానికి ఒకటి రాజకీయంగా సంబంధాలు కల్గి ఉన్నాయి. ఇదెట్లా ఉందంటే మన పరిపాలన సౌలభ్యం కొరకు యేర్పాటు చేయుటకు కొత్త వ్యవస్థను యింట్రడ్యూస్ చేసినారు. ఈ ప్రభుత్వం చివరకు ఉంటుందా? ప్రజాస్వామ్యంలో యేది చిరస్థాయిగా ఉండదు. రెంటికిచెడ్డ రేవడి కథలాగా అవుతుంది. ఎందుచేతనంటే అడ్మినిస్ట్రేషను యెవరి భుజస్కందాలమీద నడవదు. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థగా రూపొందించాలి. అది ఈ పద్ధతిలో కొనసాగుతూ వచ్చింది. 500 సంవత్సరములకు పైగా యీ పరిపాలనా యంత్రాంగం ఒక పద్ధతిగా నడుస్తున్న వ్యవస్థ. దానిని తీసివేయడం దాని స్థానంలో ఒక నూతన వ్యవస్థను స్థాపించడం అంటే యేదో ఆషామాషా కాదు.

(డిప్యూటీ చైర్మన్ ఇన్ ది చైర్)

6 కోట్ల ప్రజలకు ఈ ప్రభుత్వం యేదయితే యిస్తామంటున్నారో అది అంత తేలికగా యివ్వలేదనే అభిప్రాయం వాళ్ళకు కల్గుతోంది. ఎందుచేతనంటే మీరు తొందరపడి కొన్ని నిర్ణయాలు చేసేశారు. ఆ నిర్ణయాలలో ప్రధానంగా భోజన పథకం ఉంది. ఈ భోజన

పథకంలో తగిన సిబ్బంది లేదని దీనిని పూర్తిగా అమలు చేయకుండా వైఫల్యం చెంది నారనే విషయం మంత్రిగారు ఒప్పుకుంటున్నారు. ఇటువంటి ప్యాకేజీలో ఆ స్థితిని చూసుకున్న తర్వాత దానినుంచి గుణపాఠం నేర్చుకున్నట్లుగా లేరు. 300 గ్రామాలను తీసివేసి 1200 మండలాలను పెడదామని అంటున్నారు. ఆ విధంగా పెట్టి ఏమీ లేకుండా అరిచేతిలో వైకుంఠాన్ని చూపిస్తామని అంటున్నారు. నిజానికి మీకు యేదైనా ఒక వస్తువును ఐడింటిపై చేసే నాథుడు లేక రెంటికిచెడ్డ రామన్న రథ అవుచుంది. ఈ గ్రామములో యేమిటి అనే విషయాన్ని చెప్పడానికి ప్రభుత్వానికి చెందిన రిప్రజంటేటివ్ లేనటువంటి ఒక అనాధగా మారేటటువంటి పరిస్థితి దీనిని అమలు చేయడంవల్ల జరుగు తున్నదని అభిప్రాయపడుతున్నాను. ఇది చిన్న విషయం కాదు. ఆర్డినెన్స్ లొందరపడి చేసినారు. దానిస్థానంలో చాలా రాజకీయాలు ఉన్నాయని చెప్పినాను. ఎందుచేతనంటే రైతులకు ఎన్నికలలో పెద్ద వాగ్దానం చేసినారు. పండించే పంటలకు గిట్టుబాటు ధర ఇచ్చి యీ రైతాంగాన్ని ఆదుకుంటామని అన్నారు. దీనిలో సంబంధితమైనటువంటి గ్రామాల అవసరాల యొక్క వ్యవస్థను కూడా రద్దుచేసినారు. వారు చేస్తారని పెద్ద గందరగోళ పరుస్తున్నారు. దాని తర్వాత దీనిని కూడా చేశారు. ఇది అధికార దాహమే. అధికార దాహాన్ని తీర్చుకోవడానికి చేస్తున్న కార్యక్రమం యిది. ఇది రైతులను వక్కాడారులు పట్టించడానికి చేస్తున్న నిర్ణయం. ఆశేషప్రజలను తమవైపు మొగ్గడానికి చేసే పెద్ద మాయాజూదం. ఈ ప్రభుత్వ పరిపాలన లంతా గాలికి వదిలిపెట్టి యెవరులేని ఒక దిక్కుమాలిన అనాధగా మార్చేదానికన్నా పటిష్టమైన పరిపాలనా యంత్రాంగాన్ని ఆలోచించాలి. ఎందుచేతనంటే మేము కళ్ళు మూసుకొని, యేమీ ఆలోచించకుండా మా అభిప్రాయాలు తీవ్రంగా చెప్పకుండా వారుచేసే దానికి మేము భజన చేస్తామని అనుకోవద్దు. ఇప్పుడే రాఘవరెడ్డిగారు చెప్పినారు. ఏదో మేమంతా ఉండగా మాకు యిబ్బంది లేదు, యిది సజావుగా వెళ్ళిపోతుంది, కళ్ళు మూసుకొని మేము యేదో సపోర్టు చేస్తున్నామని అంటే ప్రభుత్వం గంగలో పడిపోవడమే. మేము క్లేరిటీ లేకుండా దేనిని సపోర్టు చేయడానికి సిద్ధంగా లేము. పరిపాలన యీనాడు వచ్చిందికాదు. ఎప్పటినుంచియో మొగల్ సామ్రాజ్యం నుంచి కొనసాగుతూ వచ్చింది. దానికి ఒక పద్ధతి ఉంది. నిజాం ప్రభుత్వాలు, కాంపోజిట్ స్టేట్‌లో ఉన్న బ్రిటీష్‌వారు, ఇటీవల కాలంలో పోయిన కాంగ్రెసు ప్రభుత్వం అది యేదో పద్ధతిలో ఉంది కాబట్టి నడుస్తూ వచ్చింది. ఈ ప్రభుత్వం ఏమో లేండ్ రెవెన్యూను రద్దు చేసినామని సంతోషం వ్యక్తం చేసినా ఆ ప్రక్కనే వసూలుచేసే కార్యక్రమాలు వాటర్ సెస్ వగైరాలు చాలా ఉన్నాయి. ఈ పరిపాలన అంతా అస్తవ్యస్తంగా ఉంటే యీ సెంట్లు, కుంటలు లెక్కలన్నీ ఎవరు ఉంచుతారు? ఇది చిన్న విషయం కాదు. పాత నైజాం ప్రభుత్వాన్ని కూడా చూసినాము. ఈ గ్రామాలలో యెంత యిరిగేషను ఉంది? యే గ్రామాలలో అసలు పాగుకాకుండా ఉంది, యే గ్రామాలలో సర్వీసు యీనాములు ఉన్నాయి, యే గ్రామాలలో గైరాస్

యినాములు ఉన్నాయి. అనేది రికార్డులు ఉన్నాయి. అవన్నీ చూస్తే యిటీవల కాలంలో చెల్లాచెదరై కాలదోషంపట్టి ఆరణ్యరోదన అయిపోయింది. అది చెప్పేవారు లేరు. ఈనాడు ప్రభుత్వంచేసే కార్యక్రమం యెట్లా ఉంటుందంటే, యీ మండలాలు యేర్పర్చిన తర్వాత యిది నీది, అది ఫలానావారిది అనకల్గిన ఒక ఏజంటు కూడా లేనటువంటి దుర్గతిలో పడిపోతారు. ఇది చిన్నవిషయం కాదు. దీనిని గురించి మాకు చెప్పకపోయినా చాలామంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పత్రికలు ఆవేదన వ్యక్తం చేస్తున్నాయి. రేడియోలు చెబుతున్నాయి. ఆ విధంగా మీ గవర్నమెంటు యంత్రాంగంలో సీనియర్ ఆఫీసర్ దీనిని గురించి డిసెంటు పెడుతున్నారు. దీనిని రెక్టిఫై చేయకుండా, పునరాలోచన చేయకుండా మాకు చాలామంది ఓట్లు వేసేవారు ఉన్నారు మీరు సపోర్టు చేయండని, యిప్పుడు మహేంద్రనాథ్‌గారు కూడా చెప్పడం యేమిటంటే ఒకదానికి ఒకటి పొంతన ఉందని జయపాల్‌రెడ్డిగారు చెబుతున్న ప్రతి మాట కూడా యింటరప్ట్ చేశారు. ఇవి గ్రామ పంచాయితీలు కావు; చేసేది మండలాలు అని ఆ మాత్రం మేము తెలియకుండా మాట్లాడడం లేదు. అన్నిటికి యిది అవినాభావ సంబంధాలు కలిగి యింటర్‌లింక్డ్ పాయింట్‌గానే మన ముందు ఆవిర్భావం చెందిన విషయం. రాజకీయ ఆలోచనావిధానం ఇందులో ఉంది. మరి అంత తేలికగా ఈ మండలాలు పెట్టుకొని, చెన్నారెడ్డిగారు గబగబా డిస్ట్రిక్ట్ రీఆర్గనైజేషన్ చేసినారు. తాలూకాలను కోటర్మినేట్ చేయడానికి ప్రయత్నం చేసినారు. వెట్టెడ్ యింట్రెస్ట్‌తో కరీంనగర్ జిల్లాలో 25 గ్రామాలను ఒక తాలూకా, 30 గ్రామాలను ఒక తాలూకా చేసినారు. కొన్ని జిల్లాల్లో పొలిటికల్ గ్రెడ్జ్‌తో 100, 140 గ్రామాలను ఒక తాలూకా చేసినారు. ఈ అనుభవాలన్నీ యెడరు చూడలేదు. ఆ కమిటీలకు మేము పోలేదా? మా అభిప్రాయాలు యివ్వలేదా? ఆనాడు ఉన్న ప్రతిస్తంభన మేము చెప్పలేదా? చెప్పిన తర్వాత మిగిలింది యేమిటి? ఎవరి రాజ్యాలు, ఎవరి శాసనాలు వారికి మిగల లేదు. యెందుకు మిగులుతాయి? మిగలవు. అటువంటి వెట్టెడ్ యింట్రెస్ట్‌తో మనము ఆలోచించుకోకుండా పబ్లిక్ పర్పస్‌తో డెమక్రటిక్‌గా యీ పరిపాలనా సౌలభ్యం ప్రజలకు యిందులో అవకాశం కల్గించేటట్లు చూడాలి. ఇదేదో యిష్టం వచ్చిన పద్ధతులలో ఆలోచించి చిందరవందరచేస్తే రెంటికిచెడ్డ రామన్న కథ లాగా అవుతుంది. ఎవరూ దీనిని క్షమించరు. ఈ పరిపాలన అంతా అడవికి వెన్నెల కాచినట్లు అవుతుంది. అటువంటి పద్ధతులు చేయకూడదు. దీనిలో వున్న విషయాలను తీవ్రంగా ఆలోచించాలి. తొందరపాటు వద్దు. మనము చేసే పనులలో యేమీ ఆరిపోవడంలేదు. దీనికి ఒకదానికి సంబంధంలేదని యెందుకు అనుకోవాలి? అంత పెద్ద రహస్యం యేమీ ఉంది? రెండు ఆర్డినెన్స్‌లు ఒకసారే యింట్రడ్యూస్ చేసినారు. సంవత్సరీక ఉత్సవాలలో మండలాలమ చెప్పినారు. దీనిని ముందుకు తెచ్చినారు. దానిని వెనక్కు విగనెట్టినారు. అదొక డెమక్రటిక్ రైట్‌లో వుంది కాబట్టి, యింకొక రెండు సంవత్సరములు వారికి వుంది కాబట్టి, దానిని మనము యేమైనా కాస్త వారి తలమీద శీలలు కొడితే మన తలమీద కూడా శీలలు

కొట్టేటటువంటి వరుస వస్తుంది అని తగ్గినారు కాని లేకపోతే ఎందుకు తగ్గుదారు? ఈ వీరభద్రుడు శీల కొడతారు చెరగనీయరు. కనుక మనము కూడా యీ పని చేయకూడదనే ఆలోచనతో తగ్గినారు. పైపెచ్చు మెజారిటీనియస్‌గా రెండు ఆర్డినెన్స్‌లు ఒకేసారి యింట్రడ్యూస్ చేసినారు. కాదని అంటే యెట్లా? ఆ రెండింటితో 82 ఆర్డినెన్స్‌లు అయినాయి. ఆర్డినెన్స్‌ల రాజ్యం అని, మంత్రులను మారుస్తున్నారని, మెజారిటీ ఉందని కక్కుర్తి పడుతున్నారని, వారిని తిట్టి, విమర్శించినారు. కాని యీనాడు ప్రభుత్వం చేసేది యేమిటి? కనుక వారికి యే శాస్తి జరిగిందో అది జరగకుండా దానికి చికిత్స చేసుకోకపోతే మేము చెప్పేది అంతా గాలికి పోవడమే అవుతుంది. ఈ యొక్క పరిపాలనా వ్యవహారం చాలా కాలం క్రితం 5 దొంతర్లగా వుంది. ఈనాడు దానిని 4 దొంతర్లకు తగ్గిస్తే కేంద్రీకృతాన్ని వికేంద్రీకృతం చేస్తామనేది యిందులో శుద్ధ అబద్ధ నిర్వచనం అవుతుంది. మనకు అధికారం ఉందని యీ మండలాలు వ్యవహారం యేమి చేస్తున్నాడో కాని ఆ పైట్ పేపరు ఆయినా పెట్టినట్లయితే దానిని స్టడీచేసి ఈ చర్చలలో పాల్గొని దానిని పటిష్టవంతం చేయడానికి, ప్రభుత్వం తెచ్చిన బిల్లును సపోర్టు చేయడానికి అవకాశం ఉండేది. ఆది మా ముందర పెట్టలేదు. మండలాధిపతులు యే గ్రామాలలో యేమి చేయాలో, ఏ మండలానికి అధిపతులు కావాలో యివన్నీ అందరి సుద్ద నెట్ వర్క్ అయిపోయింది. ఆ జరిగిన విషయాలు మనకు తెలుసు. ఆ పొలిటికల్ యింట్రెస్ట్‌తో జరుగుతున్న కార్యక్రమాన్ని మమ్ములను సపోర్టు చేయమనడం సబబు కాదు. దీనిని పునఃపరిశీలన చేయవలసిన అవసరం ఉంది. దీనిని బాగా ఆలోచించిన తర్వాతనే దీని స్థానంలో అది తీసుకురండి. మరల రేపు విలేజ్ ఆఫీసర్స్ రద్దు వుంది. పోసి వారినేదో తీసివేసినారు. ఇక్కడ గ్రామాల యూనిట్ కూడా చేశారు. వారిదగ్గర డ్రాఫ్ట్ కూడా వుంది. రెవెన్యూ విలేజస్ యే యూనిట్ యెట్లా చేయాలనేది కూడా వర్క్ అవుట్ చేశారు. అవన్నీ ముఖ్యమంత్రిగారి దగ్గర రెవెన్యూ మినిష్టరుగారి దగ్గర, అందరి దగ్గర ఉన్నాయి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, వారు చెప్పేది ఆద్భుత కల్పన.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— మొన్న కలెక్టర్సు కాన్ఫరెన్స్‌లో జరిగింది యేమిటి?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కలెక్టర్సు కాన్ఫరెన్స్‌లో యిది చర్చకు రాలేదు.

శ్రీ మహమ్మద్ రజబ్ అలీ :— బాధ్యత కలిగిన స్థానంలో కూర్చుని అనవసరంగా పెల్చ్ కాంట్రడిక్షన్ చేసుకోకండి. ఇప్పుడు జరిగింది యేమిటి? గ్రామాలను యూనిట్ చేసినారు. అసలు ఒక ఊరి కరణం భైతుల గురించి లెక్కలు సరిగా చెప్పలేనప్పుడు 8 గ్రామాలకు యెవరినో ఒక ఆషాడభూతిని, వీరభోగవసంతరాయణ్ణి తీసుకువచ్చినట్లయితే యీ లెక్కలు చెబుతారని యెట్లా నమ్మమంటారు. ఈకు వమ్మువలసిన

ఆవసరం లేదు. దీనిలో అంతరార్థాన్ని గ్రహించండి. మహేంద్రనాథ్ గారికి తెలియదా? తెలంగాణాలో పుట్టిన వారికి. 3, 4 గ్రామాలకు ఒక అధికారిని పెట్టి ఆ గ్రామాలలో యిటు ప్రభుత్వం నుంచి కాకుండా ప్రజలకు మంచి పరిపాలన యివ్వగలిగినటువంటిది అని హృదయం మీద చేయి వేసుకొని ఆలోచించి చెప్పండని అంటున్నాను. ఎందు చేతనంటే వారు లాయరని అంటున్నారు. మంత్రిగారికి ఆస్తి తెలుసు. మంత్రిగారు తెలంగాణాలో 9, 10 జిల్లాల్లో ఆన్సర్ చేయాలి. అట్లాగే కోస్టల్ ఆంధ్రలో, రాయల సీమలో చేయాలి. రికార్డు, రాష్ట్రంలో ఏకీకృతంగా లేదు. ఈ విధంగా యెంతో గందర గోళ స్థితిలో వున్నటువంటి యీ రాష్ట్రాన్ని యిష్టం వచ్చినట్లు ఒక మాటలో అంతా అయిపోయిందని అంటే ఎలా. 30, 40 సంవత్సరముల నుంచి సర్వే సెటిల్‌మెంట్ జరగలేదు. ఒక లెక్క కూడా సరిగా లేదు. మీరు గ్రామాలలో సివిల్ వార్‌ను ప్రేరేపించడానికి చూస్తున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు సర్వే యెక్కడ జరగలేదో చెపితే బాగుంటుంది.

శ్రీ మహమ్మద్ రజబ్ ఆలీ :— అన్ని ప్రాంతాలలో జరగలేదు. 1930 ఫసలీ తర్వాత తెలంగాణా ప్రాంతంలో సర్వే జరగలేదు. కళా వెంకట్రావుగారు ఒకసారి ప్రయత్నం చేసినారు. అది కూడా చెల్లదని రద్దు చేసినారు. అది ఎవరికీ తెలియని విషయం కాదు. నేను మొత్తం ఇన్ఫర్మేషన్ ఆఫ్ హేండెడ్‌గా చెప్పుకోవలసింది కాదు. అందులోనే పుట్టి, అందులోనే పెరుగుతూ వున్నాము. ఎప్పుడు సర్వే అయిందో, యెక్కడ సర్వే జరిగిందో చెప్పమనండి? అసలు ఆ లెక్కలు చెప్పేవారు వున్నారా? ఇటువంటి యంత్రాంగంతో మంత్రిగారు మంచి పరిపాలన యిస్తామంటే యెట్లా నమ్మమంటారని అరుగుతున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఈ డిస్ట్రిక్టు ఫార్మేషన్ అమెండ్‌మెంట్ బిల్లు పరిశీలన నిమిత్తం ప్రవేశ పెట్టారు. దీనికి ముందుగా ఒక ఆర్డినెన్స్ మా పైన రుద్ది తద్వారా ఒక కలం పోటుతో యీ రాష్ట్రంలో వ్యవహరిస్తున్న రెవెన్యూ యంత్రాంగం, జిల్లా స్థాయిలో, తాలూకా స్థాయిలో ఫిర్కాలను రద్దు చేయడం జరిగింది. ఈనాడు జిల్లాలలో పరిస్థితి ఎట్లాగు వుందంటే రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ జిల్లాలో దారం తెగిన గాలిపటం లాగా వుంది. ఈ ఆర్డినెన్స్ పేరుతోఈ మార్పు ప్రవేశపెట్టి అలా జరగక పోతే ఏ భువన భవనాలు దద్దరిల్లి పోతాయని ప్రభుత్వం యీ పని చేసినది? ఏ విప్లవం తేవాలని అనుకున్నారో అది పరిపాలనలో రాదని యీ ఆర్డినెన్స్ తెచ్చారా? ఇది ప్రజా రంజకంగా వుందని గుండె మీద చేయి వేసుకొని చెప్పగలరా? ఆంధ్ర ప్రదేశ్ లో సభ్యులుగా వున్న 99 శాతం మంది సభ్యులూ ప్రభుత్వం తీసుకువచ్చిన యీ మార్పు పట్ల అసంతృప్తిగా వున్నారు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు చూకం వేసి చెబుతున్నారా? గౌరవ సభ్యులు కూడా ఆత్మసాక్షిగా మండల్ పద్ధతిని సమర్థిస్తున్నారు కాని పైకి మాత్రం అట్లాగ వ్యవహరిస్తున్నారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఇది విచిత్రమైన తర్కం. దానికి నా దగ్గర సమాధానం లేదు. ఇపుడు రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్ జిల్లాలలో తరతరాలుగా బలపడిన వ్యవస్థ. ఈ రెవెన్యూ వ్యవస్థ యీ రాష్ట్రంలోనే కాకుండా యావత్ భారతదేశంలో కూడా యీ విధంగా చెలామణి అవుతున్నది. ఏమైనా మౌలికమైన మార్పులు ప్రవేశ పెట్టదలచుకుంటే ఏమైనా ప్రభుత్వానికి రెవెన్యూ ఎడ్మినిస్ట్రేషన్‌లోని తప్పు ఒప్పులను సాంగోపాంగంగా సరిదిద్దాలనుకుంటే చర్చల ద్వారా వాటిని పరిశీలించి ప్రభుత్వం ఒక నిర్ణయానికి రావలసిన అవసరం వుంటుంది. ఇక్కడ అందరికీ తెలుసు. అడ్మినిస్ట్రేషన్‌లో రిఫారమ్స్ తీసుకురావలెననే తలంపుతో గత కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వంలో ఒక నిపుణుల కమిటీ వేశారు. ఆ అడ్మినిస్ట్రేషన్ రిఫారమ్స్ కమిటీని వెంటనే తమ రిపోర్టు సబ్‌మిట్ చేయాలని ఆదేశాలు యిచ్చారు. ఇటీవలి కాలంలో శ్రీరాములు కమిటీ అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వేశారు. పాపం ఆయన ఆ కమిటీ రిపోర్టు యివ్వడానికి ముందే మధ్యంతరంగా పదవీ కాలం ఆగిపోయింది. ఇపుడు జరుగుతున్న గ్రామ స్థాయీ మార్పుల గురించి విభిన్నమైన భావాలు కలిగిన వ్యక్తులతో వారు నిపుణులు, విజ్ఞులైన వారు, రాజకీయ అనుభవం కలవారు సీజన్డు పార్టీ పొలిటీషియన్స్‌ను కాన్ఫిడెన్స్‌లోనికి తీసుకొని మాత్రమే ఏమైనా మార్పులు చేయాలి. ప్రజాస్వామ్య విలువల గురించి మాట్లాడే మీ పార్టీ ఎన్నికల సమయంలో తెలుగుదేశం ప్రభుత్వం ఏకరువు పెట్టినటువంటి స్లోగన్స్ ప్రజలకు చేసిన హితోపదేశం కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల వ్యతిరేక భావం రెచ్చగొట్టడానికి ఉపయోగించిన పదజాలం చూస్తే యీ రోజు చేసిన పని మంచిదో, కాదో తెలుస్తుంది. మిత్ర పక్షాలుగా వున్న కొందరు ప్రతిపక్షాల వారు మీ వైపు మాట్లాడుతున్నారనే భ్రమలో పడుతున్నారు. ఆ భ్రమలు వదలుకోండి. కాంగ్రెస్ వారు అంటే పోని కోపం వుంది. మిత్రపక్షాలుగా వున్న మీ వారినైనా సంప్రదించరా? ఆ పని చేయలేదు. ఎన్నికలలో ప్రజల విశ్వాసం పొంది వారి ప్రతినిధులుగా యీ శాసన సభలో వుండి మాట్లాడుతున్నప్పుడు వారు తమ బాధ్యతలు విస్మరించి మాట్లాడకూడదు. ఒక ఫాసిస్ట్ ప్రభుత్వం చేయవలసిన పని యీ ఆర్డినెన్స్ ద్వారా యీ ప్రభుత్వం చేపినది. ఈనాడు రెవెన్యూ మండలాల పేరుతో యీ ప్రభుత్వం సాధించదలచుకున్న ప్రయోజనం ఏమిటి? నిష్కారణంగా యీ రెవెన్యూ మండలాల పేరుతో అదనపు ఖర్చుల భారం స్వచ్ఛందంగా నెత్తిన వేసుకున్నారు. ఇది ప్రజా ధనం. ఎవడబ్బ సొత్తు కాదు. పబ్లిక్ ఎక్స్‌చెకర్ మీద అదనపు భారం వేయడానికి యిట్లాగ 4, 5 తాలూకాలు కలిపి ఒక మండ

లాన్ని సృష్టిస్తున్నారు. రెవెన్యూ మండలంగా దానికి నామకరణం చేసిన తరువాత దానికి ఆఫీసు సెపరేట్‌గా ఫంక్షన్ అవుతున్నప్పుడు స్టాఫింగ్ పాట్రన్‌లో యేమి మార్పులు చేయగలుగుతారు? తహశీల్దారుకు తోడుగా డిప్యూటీ తహశీల్దారులను వేసుకున్నంత మాత్రాన సంపూర్ణంగా ఆ పనులు చేయడానికి ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు వుండక తప్పదు కదా?

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— మరి కాంగ్రెస్ - ఐ వారి కాలంలో అనేక తాలూకాలు చేశారు. ఎవరి అబ్బ సొమ్మని వారు అలా ఖర్చు పెట్టి చేశారు?

(శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఆనాడు ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అసెంబ్లీ నియోజక వర్గము, పంచాయతీ సమితి, రెవెన్యూ అడ్మినిస్ట్రేషన్‌కు కో-టెర్మినస్ యూనిట్‌గా వుండాలని ప్రభుత్వానికి ఉద్దేశము కలిగి ఆ విధంగా చేయడం జరిగింది.

(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి కాదు, కాదు అనే మాటలు వినిపించాయి)
కాని యీ ప్రభుత్వం చేసినట్లు రేషనల్ అప్రోచ్‌గా ఆ ప్రభుత్వం చేయలేదు. ఇపుడు మనము ఏ రాజ్యంలో వున్నాము? ఇక్కడ అస్థవ్యస్థ ప్రభుత్వం. అవివేక ప్రధాని యిక్కడ వున్నాడు.
(ట్రెజరీ బెంచీ సభ్యుల నుండి ప్రధాని యిక్కడ వుండరు అనే మాటలు వినిపించాయి)
రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి యిక్కడ బాధ్యత వహిస్తున్నాడు కాబట్టి అతనిని ప్రధాని అని చెప్పే సామెత వుంది.

ఈనాడు ఈ అన్యాయపు పరిపాలనలో జీవించవలసిన దుర్గతి మాకు పట్టింది. అంజయ్యగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు కాంగ్రెస్ - ఐ శాసన సభ్యులు, వారి యితర కార్యకర్తల పునరావాసం కోసము కార్పొరేషన్స్‌ని ఆదనముగా క్రియేట్ చేశారనే విమర్శ వచ్చింది. ఆ తరువాత ఆ కార్పొరేషన్స్ అవసరం లేదనుకొన్నవి వీరు రద్దు చేశారు. కానీ ఈనాడు వీరు ఒక పంచాయతీ సమితి వున్న చోట 4 మండలాలను క్రియేట్ చేసి దేశం మొత్తము మీద ఎక్కడా లేనిది 1200 మండలాలను వారి కార్యకర్తల పునరావాసం కోసం క్రియేట్ చేస్తున్నారు.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— చాలా స్పష్టముగా ప్రకటించబడింది యిది రెవెన్యూ మండలాలే అని. పంచాయతీ మండల్స్‌కి ఎన్నికలు పెడతామని ముఖ్య మంత్రిగారు ప్రకటించారు. వారేదో నామినేషన్ అంటున్నారు.

(శ్రీ కె. వెంకటేశ్వరరావు :— డ్రాఫ్ట్‌ని గవర్నర్ సంతకం కోసం పంపారు. ఆర్డినెన్స్ స్టేజికి వచ్చి వెలుగు చూడకముందే దానిని విత్‌డ్రా చేసుకొనడం జరిగింది.

తాత్కాలికముగా ఆపామన్నారు. ఎన్నికల పద్ధతి అవలంధించినా కరిగే లాభము ఏమిటి? సమితుల జూరిస్‌డిక్షన్ చిన్నగా వుంటే వాటిని పెద్దగా చేయవలసిన అవసరం వున్నపుడు అప్పుడు వున్న కమిటీ యిచ్చిన సలహాలలో ఒక ప్రధానమైన సలహా ఉంది. సమితులు ప్లాన్ ఫండ్స్ ఖర్చు చేయడానికి ప్రభుత్వం నుంచి నిష్పత్తి ప్రకారం యే సమితి వాటా ఆ సమితికి యివ్వవలసి వస్తుంది. డెవెలప్‌మెంట్ ఎక్స్‌పెండిచర్ నిమిత్తం ఆ యా సమితికి వచ్చే వాటా మాత్రమే విడుదల చేయడం జరుగుతోంది, అన్నప్పుడు ఆ సమితి అడ్మినిస్ట్రేషన్ పేరుతో ఓవర్ హెడ్ చార్జెస్‌ని పెంచుకోకుండా ఒక రేషనల్ మెథడ్‌ని అడాప్ట్ చేసే రోజులలో సమితి జూరిస్‌డిక్షన్ ఈ పరిమితులలో వుండాలని సలహా యిచ్చారు. ఈ రోజున వీరు ఏమి చేస్తున్నారు? ఒక తాలూకా 4 మండలాలుగా మారేటప్పటికి రికరింగ్ ఎక్స్‌పెండిచర్ పెరుగుతోంది. నాన్-రికరింగ్ ఎక్స్‌పెండిచర్ 200 కోట్లు భరించక తప్పదు. 85 కోట్లతో ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అంతా డెవలప్ చేసుకొంటామని వీరు చెబుతున్నారు. అది సాధ్యపడ్డే విషయం కాదు. వారి అధికారులు వారికిచ్చిన నోట్‌లోనే ఎంత ఖర్చు అవుతుందనేది వుంది. స్ట్రక్చరల్ ఛేంజెస్ తీసుకురావాలనే సంకల్పం కలిగి మార్పు తీసుకు వస్తున్నారు. మార్పు తీసుకు వచ్చే దశలో పరిపాలనా సౌలభ్యము శూన్యమని మనవి చేశాను. అడ్మినిస్ట్రేషన్ ప్రజలకు అందుబాటులో వుంటే ఎక్కువ ఫలితాలు అందుతాయనే ఆశ లడియాస అవుతుంది. అదనపు వ్యయ భారము వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి కృంగిపోతుంది, కృంగి పోయినపుడు అదనపు టాక్సేషన్ వైపు వారి దృష్టి మళ్ళించవలసి వస్తుంది. అస్తవ్యస్త పరిస్థితిని సృష్టిస్తున్నారు. రెవెన్యూ మండల్స్ జూరిస్‌డిక్షన్ ఫిక్స్ చేయడానికి శాసన సభ్యుల అభిప్రాయాలు వారికి అవసరం లేకుండా పోయింది. కాన్‌ఫిడెన్షియల్ డాక్యుమెంటుగా ప్రపోజల్స్ సిద్ధము చేసి, బ్యూరోక్రట్స్‌కి అప్పగించి, యిష్టము వచ్చినట్లు తాలూకాలను డిస్టర్బ్ చేసి, ఒక తాలూకాలో వున్న గ్రామాలను ప్రక్క తాలూకాలో కలిపి గందరగోళాన్ని సృష్టిస్తున్నారు. దీని పరిణామం చాలా దూరం పోతుంది. శాసన సభ్యుని నియోజక వర్గాన్ని దృష్టిలో పెట్టుకొని మార్పు చేస్తే సమంజసముగా వుంటుందేమో కాని ఒక శాసన సభ్యుని నియోజక వర్గానికి చెందిన కొన్ని గ్రామాలు ప్రక్క మండలములో క్లబ్ అయినప్పుడు మండల్స్ ఫంక్షన్ అవుతున్న ప్రదేశాలు, వాటి పాలనకు సంబంధించి ఆ శాసన సభ్యునిపైన ఎంత భారము పడుతుందో ఆలోచించండి. రెవెన్యూ మండలులు ఏర్పాటు చేయడం ద్వారా వారు యిప్పుడు అనుభవిస్తున్న యిబ్బందుల నుంచి బయటపడి కోలుకొనే దశ వస్తుందో ఆలోచించండి. బోర్డు స్టాండింగ్ ఆర్డర్స్‌ని ధిక్కరించి వ్యవహరించడానికి అవకాశం లేదు. ఇంతవరకు ఆమలులో వున్న చట్టాలను, రూల్స్‌ని తారుమారు చేసి, అడ్మినిస్ట్రేటివ్ ప్రొసీజర్స్‌ని కబ్జా షెడ్ చేసే అవకాశము కల్పించారా? ఆ పరిస్థితిని తీసుకురాక ముందే ఈ మండలుల సెటప్ మైపు ఎందుకు పోయారు? 80 వేల జనాభాకు ఆంధ్రాలో వుంచిన దాని

వల్ల ఏమి లాభము వచ్చినట్లు? పార్ట్ టైమ్ విలేజ్ ఆఫీసర్స్ పెటప్‌ని అబాలిష్ చేసి చదువుకొన్న వారికి హోల్ టైమ్ ఆఫీసర్స్‌గా ఉద్యోగాలను క్రియేట్ చేస్తున్నామంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అంతా కలగా పులగం చేసి మాట్లాడుతున్నారు.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— వాటి నుంచి దూరముగా వుండి మాట్లాడుదామనుకొంటున్నాను. తప్పించుకోలేక పోతున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు రెండూ కలిపి మాట్లాడితే సంతోషమే.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— కలగాపులగం చేసి వారు బిల్లును ప్రవేశపెట్టారు అంటున్నాను. రెవెన్యూ మండల్స్ జూరిస్‌డిక్షన్ నిర్ణయించినపుడు శాసన సభ్యులతో చర్చించలేదు. మండల్స్ పెట్టిన కొత్త ప్రదేశాలలో ఫేడ్డ్ మేనర్‌లో ఆఫీసు బిల్డింగ్స్ కడతామన్నారు. అవి ఎగ్జిస్టెన్స్‌లోకి వచ్చేవరకు అధికారులు ఎక్కడ వుండాలి? ఈ రోజున వి. డి. ఓ. గాని, టీచర్‌గాని తాను పనిచేస్తున్న గ్రామానికి వెళ్ళి వుండాలంటే అద్దెకు యిల్లు దొరకడం లేదు మండల్స్ హెడ్ క్వార్టర్స్ కూడ ఈ పరిస్థితిని ఎదుర్కొనక తప్పదు. ఆ రికార్డ్సు యీనాటికీ ట్రాన్స్‌ఫర్ కాలేదు ప్రాపర్‌గా. ఈ తహశీలు ఆఫీసులో వుండే రికార్డ్సు పర్మనెంటు రిజిష్టర్సు ఇవన్నీ కూడా విలేజ్ పైజ్‌గా డిస్టర్బ్ చేసి వాటిని మళ్ళీ ఏకీకృతంచేసి ఆయా మండలాలుకు ఆ రికార్డు తెప్పించి పెట్టాలంటే ఎంత కాలం పడుతుందో మీరు ఆలోచన చేయండి. పంచాయతీ మండల్సు ఇప్పుడు రావు. కానీ రెవిన్యూ మండల్సు మాత్రం ఎచ్చి తీరుతున్నాయి, అన్నప్పుడు ఇంకా యెన్ని ఇబ్బందులు యెదుర్కొవలసి వస్తుందో ఈ ప్రజలు అనేది ముందుగా ప్రభుత్వం ఆలోచించాలి. ఈ రెవిన్యూ మండల్సు విషయంలో తొందరపడి వ్యవహరిస్తున్నారు. ధానిని జాయింటు సెలెక్టు కమిటీకి పంపించే ఆలోచన వుంటే ఇప్పుడైనా విజ్ఞతో కూడిన నిర్ణయాలు తీసుకోండి. జాయింటు కమిటీకి రిఫర్‌చేసే ఆలోచన చేయండి. ప్రస్తుతానికి యీ బిల్లు ఆపిపెట్టిన యీ రాష్ట్రి ప్రజలకు మేలు చేసిన వాళ్ళవుతారు.

శ్రీ ఎం. కాశిరెడ్డి (కనిగిరి) :— అధ్యక్షా, యీనాడు రెవిన్యూ మినిస్టరుగారు ప్రవేశపెట్టిన యీ డిస్ట్రిక్టు ఫార్మేషను బిల్లును సమర్థిస్తూ నేను మాట్లాడదలచుకున్నాను. మనం ఇప్పుడు స్పీడ్ యుగంలో వున్నాము. ప్రతి సెకనువిూ ప్రతి మినిషాన్ని మనం కాలిక్యులేట్ చేయవలసిన యుగంలో వున్నాము. ఎప్పుడో బ్రిటీషు ప్రభుత్వంలోనో తేకపోతే మనకు స్వాతంత్ర్యం వచ్చిన తొలి రోజులోనో యేర్పడినటువంటి యీ తాలూకాలను, ఈ జిల్లాలను అట్లాగే పెట్టుకోవాలి అనుకోవడం చాలా అవివేకం అయిన

విషయం. ఒకతాలూకా కేంద్రానికి రావాలంటే చద్దిఅన్నం కట్టుకుని ఆ తాలూకాకేంద్రానికి రావాలి. ఎంతో ఆ వూరికి సంబంధించిన మునసబో, కరణమో మాత్రమే పూర్వం రోజులలో వెళ్ళేవాళ్ళు. ఆ తాలూకాలో జరిగే విషయాలు వారికి మాత్రమే తెలుసు. సామాన్య ప్రజానీకానికి తెలియదు. అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని వేలాది ఎకరాలు వాళ్ళ యొక్క స్వార్థంకోసం, వాళ్ళ స్వప్రయోజనాల కోసం పట్టాలను పెట్టుకుని నడిపిస్తున్న రోజులు. ఆ దశలో నుంచి ఇంకా తేరుకోలేదు చునం. కొన్ని వాస్తవాలు నా తాలూకాకు సంబంధించినవి ప్రభుత్వం ముందు వుంచుతున్నాను. కొన్ని ట్యాంకులు ఆప్పుడెప్పుడో 40, 50 ఏళ్ళ క్రితం వేసారు. ఒక్క రెవిన్యూ విలేజ్‌లో రెండు గ్రామాలమగ్య మామూలుగా అయితే రెండు మైళ్ళ దూరంలో వుండేది. కానీ ట్యాంకులు వేసిన తరువాత దాదాపు 15 మైళ్ళ దూరం చుట్టుకుని వచ్చి, ఆ రెవిన్యూ గ్రామ హెడ్ క్వార్టరుకు పోవలసిన పరిస్థితులు వున్నాయి. కొన్ని తాలూకాలలో పరిస్థితి చూస్తే శాసన సభ్యుడు వేరే చోట, ఇక్కడ శాసనసభ్యుడు నాగార్జునరెడ్డి, కంభం ఆజీ ఫిర్కాకు తిరిగి పోవాలి. సమితికి రావాలంటే వెనిగళ్ళ, తాలూకా రావాలంటే కనిగిరి, మెంబర్ ఆఫ్ పార్లమెంటుకు రావాలంటే నర్సరావుపేట రావాలి. ఇలాంటి పరిస్థితిలో యీ విధంగా వున్నప్పుడు యీ మండలి వ్యవస్థ, యీ జిల్లా ఫార్మేషను యీ ఎమెండుమెంటు బిల్లు తీసుకురావడం చాలా గర్వించదగిన, చాలా సాహసోపేతమైన చర్యగా తీసుకున్న నిర్ణయం. ఒక సామాన్యుడు తాలూకా ఆఫీసుకు కానీ, రిజిష్ట్రారు ఆఫీసుకు గానీ, ఎ.డి. బ్యాంకు గానీ వచ్చి లోను తీసుకోవాలంటే ఎన్నోసార్లు తిరిగి తన సమయాన్ని వృధా చేసుకోవలసిన పరిస్థితి ఇప్పటి వరకు వున్నది. నాకు ఒక రైతు చూపించినది. నా అనుభవంలో జరిగినది యీ విషయం. అతను ఆయిల్ ఇంజను కోసం దరఖాస్తు పెట్టుకున్నారు. దాని ఖరీదు రు. 5,000/- లు. అయితే తన ఖర్చులు అన్నీ 35 మైళ్ళ దూరం వచ్చి ఆ తాలూకా హెడ్‌క్వార్టరుకు బ్యాంకుకు రావాలంటే, రానూ పోనూ ఒక్క రోజు ఖర్చు 10 రూపాయలు, భోజనము మొత్తం అన్నీ కలిసి రు. 20 లు అవుతుంది. ఒకసారి సెక్రటరీ లేడని, ఒకసారి సూపర్‌వైజరు లేడని యీ విధంగా తిరిగి చూస్తే 135 సారులు తిరిగారు. ఆ విధంగా చూస్తే మొత్తం రు. 3,500 లు అయింది. ఆయిల్ ఇంజను ఖరీదు రు. 5,000 లు. పోతే రిజిష్ట్రారు ఆఫీసులో కాలయాపన చేయడానికి అవకాశం వుంటుంది. పోలీసు స్టేషనుకు రావాలన్నా ఎంతో దూరం రావలసిన పరిస్థితిలో యీ మండలాలు అతితక్కువ దూరంలో యీ కేంద్రం ఏర్పడినప్పుడు ప్రతి సామాన్యుడు ఉదయం లేచి తన కాలినడకన గానీ, యీ రోజుల్లో రోడ్ల కోసం ఎక్కువ వెచ్చించవలసిన యీ పరిస్థితిలో 4 కి.మీ. 10 కి.మీ. దూరం నుంచి తాను హెడ్ క్వార్టరుకు వచ్చి అక్కడ పనులు చూసుకుని మరల మధ్యాహ్నం పోవలసిన పరిస్థితి, విలువైన కాలాన్ని మిగుల్చుకుని, తనకు వున్న మిగతా సమయాన్ని సద్వినియోగం చేసుకోవలసిన పరిస్థితి వున్నది. ఈ తాలూకాలు తీసివేసి, ఫిర్కాలు తీసివేసి, మండ

లాలు ఏర్పరచడం అనేది చాలా సముచితమైన నిర్ణయం, అని ప్రతిపక్ష సభ్యులు కూడా చెబుతున్నారు. వారి మనసులో యీ మండలి గురించి మంచి అభిప్రాయం వుంది, అయితే లాంఛనప్రాయంగా విమర్శించాలి కనుక చేస్తున్నారు తప్ప, దానిలో వున్న మంచి చెడులను ఒక్కరూ చెప్పడం లేదు, అంచే విచారించవలసిన విషయం. సీనియర్ మోస్ట్ సభ్యులు ఎవడబ్బసొమ్ము అన్నారు. కోట్ల ఖర్చు అని. వందల, వేల, కోట్ల ఖర్చు అయినా సరే యీ పరిస్థితిలో ఖర్చు పెట్టవలసినదే. సామాన్య మానవుడు తనకు తెలియకుండానే చార్జీల రూపంలో యెన్నో వందల రూపాయలు ఖర్చు చేస్తున్నాడు. అయితే ఈ రు 400 లు ఖర్చు కానివ్వండి. ప్రజల మీద వేస్తే ప్రజలమీద వేయనివ్వండి. తనకు ఆయ్యే ఖర్చులో టాక్సులోగానీ, కాలిక్యులేట్ చేస్తే చాలా తక్కువ. అందుచేత హృదయపూర్వకంగా నేను యీ బిల్లును సమర్థిస్తున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (సత్తెనపల్లి) :— అధ్యక్షా, ఈ సాయంకాలం చల్లని వాతావరణంలో, సంధ్యా సమయమున మంచిని పెంచే మండలాలను ప్రవేశ పెట్టిన రెవిన్యూమంత్రిగారి ఆర్డినెన్సును, యీ బిల్లును సమర్థిస్తూ కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నాను. ప్రతిపక్ష సభ్యులు కొంతమంది మాట్లాడిన దానికి కొన్ని సమాధానాలు చెప్పాలనుకున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ :— సమాధానం చెప్పడానికి మంత్రిగారు ఉన్నారు వారు చూసుకుంటారు. మీరు మాట్లాడేది మాట్లాడండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి :— ఎవడి అబ్బ సొమ్ము ఖర్చుపెడుతున్నారు. అరచేతిలో వైకుంఠం చూపిస్తున్నారు అని రఫీక్ ఆలీగారు అన్నారు. ఎందుకు ప్రవేశ పెడుతున్నారో చెప్పుకోవలసిన బాధ్యత మామీద వున్నది. మహిళలలో నేను ఒక్కదానినే వున్నాను. మహిళలకు ఇది ఎంతో ఉపయోగకరమైనదిగా వున్నది. గ్రామసీమలలో ఉన్న మహిళలకుకూడా ఉపయోగపడేది కనుక చెప్పుకోవలసిన అవసరం ఉన్నది. కొంచెం ప్రశాంతంగా వినాలి అధ్యక్షా. ఎవడబ్బ సొమ్ము ఖర్చు పెడుతున్నారు అన్నారు. ఎవడబ్బ సొమ్ము అని ఆసియా క్రీడలకోసం రు. 1200 కోట్లు ఖర్చుపెట్టారు? ఆ ఆసియా క్రీడలను ఎంతమంది గ్రామాల వాళ్ళు చూసారు, లేకపోతే ఎంతమంది వెళ్ళి క్రీడలు చూసారు? ఎంతమంది టి. వీలు ఉన్నవాళ్ళు చూసారు? ఎంతమంది ప్రయాజాలు తీసుకున్నారు? అని నేను అడుగుతున్నాను. ఈ భారతదేశంలో ప్రజల డబ్బురక్తాన్ని చమటగా మార్చి కష్టించి పనిచేసి, పన్నుల రూపంలో, శిస్తుల రూపంలో కట్టిన డబ్బులు రు 1200 కోట్లు పెట్టారు. ఎవరినడిగి ఖర్చు పెట్టారు. కామన్వెల్త్ సభలు పెట్టి గోల్డ్ మెడల్స్ చేయించుకోవడం కోసం, ఇతర దేశాలలో తమ స్థాయి పెంచుకోవడం కోసం, వాళ్ళకు మెమొంటోలు ఇవ్వడం కోసం, వాళ్ళకు రుచులు చూపించడం కోసం, భారతీయ

వంటకాలని, ఫారిన్ వంటకాలనీ ఎన్నో కోట్లు ఖర్చుపెట్టింది. ఇది ఎవరినడిగి చేస్తున్నారు? ఈ విధంగా కేంద్రంలో అమ్మగారి చేతిలో ఖర్చుపెట్టారు. ఇక్కడ ఏవయినా అన్నగారి చేతుతో రు 100 కోట్లు ఖర్చు ఆయినా అది ప్రజలకు ఉపయోగపడేదిగా ఉంటుంది కానీ వెరే యేమీ కాదు. ఇందిరాగాంధీగారిలాగా ప్రయోజనంలేని ఖర్చులు పెట్టరని మనవి చేస్తున్నాను.

శ్రీ కె. వెంకటేశ్వరరావు :—పాయింట్ ఆఫ్ ఆర్డర్ సర్. అనలే మా మూడం గారికి ఆవేశం ఎక్కువ. ఆసలు ఇందిరాగాంధీగారు తన కీర్తి పెంచుకోవాలని ఆసియా క్రీడలు, ప్రపంచ దేశ మహాసభలు జరపలేదు. అది భారతదేశ కీర్తి ఇనుమడింప చేయడానికి ఉద్దేశించినవి.

శ్రీ టి. సీతారాం (ఆముదాలవలస) :— ముందు మన దేశ స్థాయి పెంచుకోకుండా అంతర్జాతీయ స్థాయికి ఎందుకండీ. ముందు మన సంగతి చూడమనండి.

ఎన్. రాజకుమారి :— ఆ విధంగా అన్ని వందల కోట్లు దుర్వినియోగం అయినా వోరు మూసుకుని కూర్చోవలసి వస్తుంది. ఎవరు కూడా మాట్లాడ లేదు. అనవసరంగా ఖర్చు అని, అరచేతిలో వైకుంఠం చూపుతున్నారని, ప్రజలు మాట్లాడుతున్నారని, ప్రతిపక్ష సభ్యులు దీనికి మసి పూసి మారేడుకాయ చేసి, అబద్ధపు ప్రచారాలు చేసి .. .

శ్రీ కె. వెంకటేశ్వరరావు :— ఆసియా క్రీడల మీద ఇంత కోపం ఎందుకో అర్థం కావడం లేదు. మొత్తం రాష్ట్రంలో ప్రతి జిల్లాలో ఇలాంటి స్టేడియంలు ఎన్ని లక్షల రూపాయలతో తయారు చేయడానికి సిద్ధంగా వున్నారు?

శ్రీమతి ఎన్. రాజకుమారి :— రిహార్సల్స్ చేసి మాట్లాడేది కాంగ్రెస్ సభ్యులకు వుండేమో కానీ తెలుగుదేశం సభ్యులకు లేదు. మసి పూసి మారేడు కాయ చేసి అబద్ధపు ప్రచారాల తోటి ఈ మండలాల మీద యేదేదో వూహాగానాలు చేసి ప్రతిపక్ష సభ్యులు ప్రజలను తప్పు దోవ పట్టించాలని అనుకుంటున్నారు. ఈ మండలాల యేర్పాటు గురించి వారు ఎందుకు అభినందించలేదో, ప్రోత్సహించలేదో మాకు అర్థం కావడం లేదు. ఆచార ప్రకారం, లాంఛనం ప్రకారం వ్యతిరేకిస్తున్నారని అనుకొంటున్నాను. ఎన్నో తాలూకాలను గత గవర్నమెంటులో ఎక్కువ చేశారు. అలాగే కొన్ని మండలాలు యేర్పాటు చేసినప్పుడు భిన్నే నష్టం యేమి. నా నియోజక వర్గం ఆయిన సత్తెనపల్లిలో కొన్ని గ్రామాలు వున్నాయి. ఆ గ్రామాలకు సమితి ఒకటి. వుదాహరణకు నా కన్నవారి వూరు సరిపూడు తాడికొండ నియోజక వర్గంలో వున్నది. దాని సమితి ఫిరంగిపురం, జిల్లా గుంటూరు, తాలూకా యేమో సత్తెనపల్లి. ఇక మన

టూరికి 35 సంవత్సరాలుగా దారీ, డొంక లేదు. స్కూలు లేదు. ఈ పల్లెటూరికి సమితి ఒకటి, జిల్లా ఒకటి, తాలూకా ఒకటి, నియోజక వర్గం ఒకటి. వారు యే విధంగా పనులు చేసుకుంటారో ఆలోచన చేయండి. పలనాడు ప్రాంతంలో మహిళలు ఎక్కువగా పనులు

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— జిల్లా ఒకటి, తాలూకా ఒకటి, సమితి ఒకటి అన్నీ వేరు వేరుగా వుంటాయని తెలుసు.

ఎన్. రాజకుమారి :— నియోజక వర్గంలో సమితి ఒకటి, తాలూకా ఒకటి, ఇన్ని రకాలుగా వున్నప్పుడు ఎన్ని ఇబ్బందులు వున్నాయో చెబుతున్నాను. ఒక్క విషయానికి నాలుగు చోట్లకు పరిగెత్తాలి. మండలాల వల్ల అన్ని కార్యక్రమాలు ఒకే చోట, తక్కువ వ్యవధితో, తక్కువ డబ్బుతో చేసుకోడానికి అవకాశం వుంటుంది. ప్రజలు అధికారుల కోసం పట్టణాలకు వచ్చే యిబ్బందిని తొలగించడం కోసం మండలాలను యేర్పాటు చేశారని, మనవి చేస్తున్నాను. ఈ మండలాలు గ్రామ సీమలలో వున్న రైతులకు, మహిళలకు ఎంత వుపయోగపడుతున్నదో వూహించుకుంటున్నాము. రహస్యం అన్నారు. రహస్యం ఎందుకు అవుతుంది. ప్రతిపక్ష సభ్యులు ముఖ్యంగా కాంగ్రెస్ వారు, ఇందిరా కాంగ్రెస్‌లో వున్నవారు, బెజవాడ అక్కడక్కడ సభలు పెట్టి, కట్టుకథలుగా చెప్పినప్పుడు, మరల మేము కానీ, శాసన సభ్యులు కానీ, మంత్రి వర్యులు కానీ వెళ్ళి, మండలాలు రహస్యం లేకుండా ఈ వుద్దేశ్యంతో పెడుతున్నాము, సమితులను రద్దు చేసే ప్రసక్తి లేదు. మండలాల వల్ల వుపయోగం వుంటుంది, అని చెప్పాము. వారు శ్రద్ధగా విన్నారు. ఇది బాగుంటుందని గ్రామాలలో పంతృప్తి కరంగా వున్నారని అనుకుంటున్నాము.

మిస్టరు స్పీకరు :— శాసన సభ్యుల సూచనలను కలెక్టర్లు కానీ, ప్రభుత్వం కానీ తీసుకోవడం లేదని అంటున్నారు.

శ్రీ టి. సీతారామ్ :— మీ సూచనలతో మేము యేకీభవిస్తున్నాము.

శ్రీమతి ఎన్. రాజకుమారి :— తెలుగుదేశం శాసన సభ్యులతో కలెక్టరు సలహా తీసుకుంటే తప్పు కాదు. అధికార పూర్వకంగా గ్రామాలు యేమి చేస్తే బాగుంటాయో అది అధికారులకే వదలివేశారు. వామినేషన్ వర్తతి కాదు. ఎలక్షన్లు పెడుతున్నారు. గ్రామ సీమలలో మహిళలు చదువుకోవాలంటే విద్యా విధానం అందుబాటులో లేదు. హాస్పిటల్ సౌకర్యం లేదు. ఈ మండలాల వల్ల ప్రతి మండలంలో ఒక ప్రసూతి కేంద్రం, కాలేజీ వుండాలని అనుకున్నప్పుడు గ్రామ సీమలలో వున్న మహిళలు అందరికి వైద్య, విద్య సౌకర్యం యేర్పడుతుంది. గ్రామాలు అభివృద్ధి

పెంచడానికి గ్రామ సీమలలో, పట్టణాలలో అవకాశం కలుగడానికి మహిళలకు ఎక్కువగా వుపయోగపడుతుందని వారి మానస ప్రవృత్తి పెరగడానికి, రాజకీయంగా ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, స్వేచ్ఛా స్వాతంత్ర్యాన్ని పెంచుకోవడానికి, దేశంలో ఏమి జరుగుతుందో తెలుసుకోడానికి ఉపయోగపడుతుందని మహిళా శాసన సభ్యురాలుగా మనస్ఫూర్తిగా సమర్థిస్తున్నాను.

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— గుంటూరు జిల్లా, గుంటూరు తాలూకా, గుంటూరు సమితి, గుంటూరు మండలం, గుంటూరు నియోజక వర్గం, గుంటూరు పార్లమెంటరీ నియోజక వర్గం. అక్కడ కాలేజీ, హాస్పిటల్ అన్నీ అక్కడే కావాలని సభ్యురాలు అంటున్నది.

శ్రీ ఎం. రామకృష్ణారావు (ఖమ్మం) :— తడవ తడవకు రెవెన్యూ శాఖ మాత్యులు రెవెన్యూ మండలాలను గురించి మాట్లాడండి పంచాయతీ మండలాల గురించి మాట్లాడవద్దని చెప్పారు. రెవెన్యూ శాఖామాత్యులు మాత్రం అసలు ఆర్డినెన్స్ ఎందుకు తీసుకురావలసి వచ్చిందనే దానికి మాత్రం సమాధానం చెప్పక దాటవేస్తున్నారు. ఈ రెవెన్యూ మండలాలు అనేది ఆర్డినెన్స్ ద్వారా ఎందుకు ప్రకటించవలసి వచ్చింది. అసెంబ్లీ సమావేశం పెడుతున్న ఈ మధ్యలో యేమి సాధించాలని చెప్పి ఈ మండలాల యేర్పాటు ఆర్డినెన్స్ ద్వారా ప్రకటించారు? అసెంబ్లీ సమావేశానికి ముందు ఆర్డినెన్స్ తీసుకురావలసిన అగత్యం యెందుకు యేర్పడింది. దానికి మాత్రం సమాధానం ఇవ్వకుండా దాటవేస్తున్నారు. దానికి వారు సరిగ్గా నిర్దుష్టంగా సమాధానం చెబితే ఈ కలగాపులగం కావలసిన అవసరం లేదు. ఆర్డినెన్స్ తీసుకువచ్చి వారు సాధించింది ఏమిటి? అనుభవజ్ఞులు రెవెన్యూశాఖామాత్యులు దీనికి సమాధానం యివ్వవలసిన అవసరం వుంది. మండలాల యొక్క కేంద్రంలో హాస్పిటల్ వుంటుంది. అన్నీ అక్కడనే దొరుకుతాయి. ఎక్కడికి పోవలసిన అవసరం లేదని మండలాల గురించి కలలు గంటున్నాం. ఈ మండలాల గురించి కలలు తప్ప వాస్తవంగా అమలులోకి వచ్చేది జరగదు. మా ఖమ్మం జిల్లాలో చెన్నారెడ్డిగారి హయాంలో తాలూకాలు విభజించారు. ఒక తాలూకా పేరు తిరుమలాపాలెం ఖమ్మం తాలూకా అని విభజిస్తూ పెట్టారు. తిరుమలాపాలెం తాలూకా హెడ్ క్వార్టర్సు పెట్టడానికి బిల్డింగ్స్ లేవని, ఎప్పుడో పాలేరు సఖిత వుండగా అక్కడ బంగ్లాలు వున్నాయని, తిరుమలాపాలెం తాలూకా, హెడ్ క్వార్టర్స్ పాలేరులో పెట్టారు. ఖమ్మం నుంచి ఎవ్వరయినా వచ్చి తిరుమలాపాలెం పోవడం, అక్కడ బిల్డింగ్స్ లేవని పాలేరుకు పోవడం, తీరా పాలేరుకు పోతే ఆఫీసర్స్ అందరు ఖమ్మంలో వుంటారు. ఆఫీసర్లు అందరికీ అక్కడ వుండడానికి ఇండ్లు లేవు. అందరు ఖమ్మంలో వుంటారు. అందుకోసం పాలేరుకు పోయి తిరిగి ఖమ్మంకు వచ్చేసరికి

ైం అయిందని చెప్పి తహశీల్దారుగారు మళ్ళీ పాలేరుకు బోతారు. ఈ రకంగా ఎప్పుడో యేర్పాటు చేసిన ఈ కొద్దిపాటి తాలూకాలు పెంచి, ఆ పెంచిన తాలూకాకు బిల్డింగ్స్ లేక యిప్పటి వరకు అవస్థలు పడుతున్నారు. ఈ పరిస్థితులలో యిప్పుడు తిరుణాలపాలెంలో, తాలూకా హెడ్ క్వార్టర్స్‌లో ఇవి అన్నీ లేక అనేక అవస్థలు పడుతున్నారు.

(మిస్టర్ స్పీకర్ యిన్ ది చైర్)

ఇటువంటి పరిస్థితులలో ఈ మండలులను యేర్పాటు చేసి యిక్కడ అన్నీ వుంటాయని కలలు కనండి అంటున్నారు. ప్రతిపక్ష సభ్యులందరకు యీ బిల్లును సపోర్టు చేయాలనే వుంది అని మా మనస్సులలో వున్న యే ఎక్స్-రే ద్వారా వారు చూడగలుగుతున్నారో మాకర్థము కావడం లేదు. వారికి ఆ అభిప్రాయం ఎట్లా వచ్చినదో అర్థము కావడము లేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు వెంకటేశ్వరరావుగారిని అడిగితే చెబుతారు.

శ్రీ కె. పి. రెడ్డయ్య :— ప్రతిపక్ష సభ్యులకు సపోర్టు చేయాలని వుంది' లాంఛనంగా వ్యతిరేకిస్తున్నారన్నారు. ఈ ఏక్స్-రే వారికి ఎట్లా దొరికినదో అర్థము కాదు. ఇప్పుడున్న పరిస్థితులలో మండలుల వుపయోగము కన్పించడం లేదు. మండలుల యేర్పాటు వల్ల మేలు కలిగించవచ్చు కాని వారు కలిగించలేరని యిప్పటి అనుభవం చెబుతోంది. పి.హెచ్.సి. లలో డాక్టర్సు లేరు. కాని ప్రతి మండల్‌లో ఆసుపత్రి పెట్టి, ప్రసూతి సౌకర్యాలను యేర్పాటు చేస్తామంటున్నారు. యిప్పుడున్న పి.హెచ్.సి. లలో లేడీ డాక్టర్సుని పోస్టు చేయడం చాలా అవసరం. లేడీ డాక్టర్సుని రిక్రూట్ చేయడానికి యేమి ప్రయత్నం చేస్తున్నారు? మండల్స్‌లో అన్ని వుంటాయని వారు చెబుతున్నారు కనుక అంగీకరించాలంటున్నారు. కొత్తగా ఏర్పాటయిన తాలూకా కేంద్రాలలోనే యింతవరకు అన్ని సదుపాయాలు కలుగజేయ లేదు. 5 కోట్లతో చేస్తామంటున్నారు. ఫేజ్‌డ్ మేనర్‌లో చేస్తామంటున్నారు. ఫేజ్‌డ్ మేనర్‌లో చేయాలంటే 4 ప్రణాళికలైనా కావాలి. మండల్స్‌ని యేర్పాటు చేసి ప్రజలపైన ఆదనపు భారాన్ని మోపము అంటున్నారు. తాలూకా కేంద్రానికి యేదైనా పని కావాలంటే తిరగడానికి ఎంతో ఖర్చు పెట్టవలసి వస్తోంది. మండలులు యేర్పాటు చేయడం ద్వారా పరిపాలనను ప్రజల దగ్గరకు తీసుకుపోతాము. ప్రజలు అన్నిసార్లు తిరగవలసిన పని లేకుండా చేస్తామంటున్నారు. రెడ్ టేపిజాన్ని పోగొట్టి ప్రొసీజర్స్‌లో తగు మార్పులు తీసుకు రండి, ఈ బిల్లు ప్రజలకు మేలు కంటె యెక్కువ నష్టమునే కలుగజేస్తుంది. ఆర్డి నెన్సును తీసుకురావడం వల్ల జరిగిన మేలు యేమిటని రెవెన్యూ మంత్రిగారిని ప్రశ్నిస్తున్నాను.

శ్రీ ఎం. కాసిరెడ్డి :— జిల్లా శాసన సభ్యుల సూచనను కలెక్టర్లు దృష్టిలో పెట్టుకొని మండలుల యేర్పాటు ఆలోచించాలని కోరుతున్నాను.

శ్రీ ఎస్. రాజచంద్రారెడ్డి (పెనుగొండ) :— అధ్యక్ష, రెవెన్యూ మంత్రి గారు ప్రవేశపెట్టిన మండలుల ప్రతిపాదన మహత్తరమైనది, మహోన్నతమైనది. మండలుల ప్రయోజనాలను గురించి ప్రతిపక్ష సభ్యులు చాలా నిశితముగా విమర్శిస్తూ సందేశాత్మకమైన సలహాలు యిచ్చారు. వాస్తవమే. మిత్రులు వెంకయ్యనాయుడు గారిచ్చిన సలహాలను పరిశీలించవలసినదే. ఈ బిల్లును సపోర్టు చేస్తే అమ్మగారి దృష్టికి పోతే యేమంటుందో అనే భయంతో కాంగ్రెస్ మిత్రులు వ్యతిరేకిస్తున్నట్లు అభినయిస్తున్నారు తప్ప దీనిని వారు దూషించడం లేదు. ప్రజాహిత కార్యక్రమాల పట్ల, దృఢ సంకల్పముతో సాధ్యమయినంత వరకు సదవగాహనతో కృషి చేస్తే తప్ప సమస్యలు పరిష్కారము కావు. 15 కి.మీ. లోపల కేంద్రీకృతమైన ప్రదేశములో మండలులను ఏర్పాటు చేసే ప్రయత్నం జరుగుతున్నప్పుడు ఈ ప్రతిపాదనను ఎందుకు విమర్శిస్తున్నారో అర్థము కావడము లేదు. సదవగాహన వారికి లేకపోవడం విచారకరము. తాలూకా కేంద్రాలలో అన్ని సదుపాయాలు లేకపోవుటవల్ల గతములో భూమి తనఖా బ్యాంకు ఉద్యోగులు కట్టల పైల్స్ హైదరాబాదును తీసుకుపచ్చి ఇక్కడ నెలల తరబడి కూర్చొని ఆప్పు మంజూరు చేయించుకొని తీసుకువెళ్ళే పరిస్థితి వుండేది. ప్రతి తాలూకాలో భూమి తనఖా బ్యాంకులను పెట్టుట వల్ల ప్రజా సమస్యలు సాధ్యమైనంత తొందరలో పరిష్కారం చేయడానికి వీలు వుందనే విషయం తెలియక పోలేదు. రాష్ట్ర వ్యాప్తముగా అవసరమైన కార్యక్రమాలు సులభముగా చేసుకొనడానికి కావలసిన మార్గాలు యిక్కడ వున్నాయి. ఏ 400, 500 మైళ్ళ దూరములో వున్న రాయలసీమ ప్రాంతము నుంచి యిక్కడకు యేదైనా పని చేయించుకొనడానికి రాలేక పోవడానికి గల కారణము యేమిటి? పరిపాలనను ప్రజలకు దగ్గరగా తీసుకు రావడంవల్ల ఉపయోగము వుంది. గ్రామీణ ప్రాంతాలను మెరుగుచేయాలనే సదుద్దేశ్యముతో ఈ కార్యక్రమము రూపొందించబడింది. ప్రభుత్వ పరముగా అన్ని సదుపాయాలు ఒకే చోట ప్రజలకు దగ్గరలో వుంచాలనుకొనడం తప్పు కాదు. ఈ వ్యవస్థ యొక్క వాస్తవ స్వరూపాన్ని మంత్రిగారు వివరించి చెప్పారు. కాని ప్రతిపక్ష సభ్యులు మహేంద్ర నాథ్ గారు మహేంద్రజాలము చేస్తున్నారు అంటున్నారు. అనావృష్టి పరిస్థితులు, గాలివాన వచ్చినపుడు యేర్పడిన సంక్షోభ పరిస్థితి నుంచి తేరుకొనడానికి అవసరమైన సదుపాయాలను కలుగజేయ లేదు అంటూ వెంకయ్యనాయుడు గారన్నారు. ఇలాంటి అవసర పరిస్థితులలో ఆలస్యము ఉండకూడదనే ఉద్దేశ్యముతో ప్రజలకు దగ్గరలో అడ్మినిస్ట్రేషన్ వుండాలని ఈ మండలుల కార్యక్రమాన్ని ప్రభుత్వం తీసుకొన్నది. ఇప్పుడు తీసుకు వచ్చిన బిల్లు రెవెన్యూ మండల్స్‌కి సంబంధించినదే. పంచాయతీ మండల్స్ విషయం

ఆలోచనకు వచ్చినపుడు వాటికి నామినేషన్ పద్ధతి లేదనేది స్పష్టీకరించబడింది. సెలక్షన్ పద్ధతిని పూర్వీకులకు వదిలివేశాము, అని ప్రభుత్వం ఎన్నోసార్లు చెప్పడం జరిగింది. ప్రజలకు ఈ తెలుగుదేశం వారు సన్నిహితులవుతున్నారు. మరల మనము అధికారం లోకి రాలేము లనే ఉద్దేశ్యముతో కాంగ్రెస్ మిత్రులు మాట్లాడుతున్నారు తప్ప చేస్తున్న కార్యక్రమములో కుట్ర లేదు, దురభిప్రాయం లేదు. ప్రజాహిత కార్యక్రమాలు చక్కగా చేయాలనే ఉద్దేశ్యము తప్ప మరొకటి కాదు. పల్లె ప్రజలు పట్టణాలకు రాకూడదు, రాజకీయ పునరావాసము యేర్పాటు చేసుకోవాలనేది కాదు. స్వప్రయోజనాల కోసము సామాన్య ప్రజలను బలిపెట్టే పరిస్థితి లేకుండా అడ్మినిస్ట్రేషన్ ప్రజలకు దగ్గరిగా వుండాలని, అనవసరమైన ఖర్చులు తగ్గించాలనే సదుద్దేశ్యముతోనే ఈ బిల్లును తీసుకువచ్చారు. సరికొత్త విప్లవాత్మకమైన చర్య అని ఆభివర్ణిస్తున్నాను. విప్లవం కాదు పిల్లలాట, యిది మేధావుల మెదడులో మెదిలే ఆరాటం, కత్తులు, కాగడాలతో రాదు విప్లవం కాలే కడుపులు, మండే గుండెలు కలిసి సృష్టించేది విప్లవం అన్నారు. మహోన్నతమైనటువంటి ఆశయాలతో మహేంద్రనాథ్‌గారు ప్రజల ఆర్థిక పరిస్థితులను విద్యా విధానమును, వ్యవసాయ విధానమును మెరుగుపరచి అమంగళం అనే కరాళ కబంధ హస్తాల నుండి ప్రతి మనిషి బయటపడి తన జీవన స్రవంతిని మార్చుకొని నిజమైన అభివృద్ధికి రావాలనే సంకల్పముతో దీనిని పెట్టారు తప్ప మరొకటి కాదు. చాలామంది మిత్రులు మేము పొరపాటు చేస్తున్నామన్నారు. నిజంగా మేము పొరపాటు చేస్తే అది మరో రకంగా మీకు ఉపయోగంకదా. మేము చేసే పొరపాట్లను ఆలవాటుగా మార్చుకుంటే దద్వారా మీరు లాభం పొందవచ్చు కదా. మీ బాధ ఆది కాదు. మేము ప్రజలకు దగ్గర అవుతున్నాము. . ప్రజల నుండి విడదీయడానికి ఏ రకంగా వీలు కాని సమ్మయ్యగారు సమ్మెట పోటు మాటలతో విమర్శిస్తున్నారు గాని నిజంగా మేము ప్రజలకు దూరం అయితే ప్రజలను ఆర్థం చేసుకోకపోతే మా కార్యక్రమాల పట్ల ప్రజలకు ఆసక్తి, అభిమానం సన్నగిల్లిపోతే ఆ రోజు మీరు అనుకున్నది సాధించుకోవచ్చుగదా. ఒకటి మాత్రం చెబుతున్నాను మిత్రులకు. మా పరిపాలన ద్వారా మేము ప్రజలకు దగ్గర అవుతున్నాము, ప్రజలకు కావలసిన సౌకర్యాలను రూపొందిస్తున్నాం. మండలాల ఎన్నికలు జరిపితే మిత్రులారా, మాకు మండలాలు, మీకు కమండలాలు తప్పవు అని చెబుతున్నాను. ప్రజలు మా వైపు వున్నారు. మీకు కమండలాలు తప్పవు అని దృఢంగా చెబుతున్నాను, అందులో సందేహం లేదు. మాపైన ప్రజలు చూపే అభిమానం పట్ల అసహ్యపడకండి. వాస్తవాన్ని పరిశీలించుకుందాము. రాష్ట్రంలో ఎన్ని జిల్లాలు, ఎన్ని తాలూకాలు వున్నవి? మీరు చేస్తే అధికార వికేంద్రీకరణ, నవ క్రొత్తభాషలో విప్లవం అంటారు. మేము చేస్తే కాదా? అది మీరు మనస్ఫూర్తిగా అంటున్నారా? ఎందుకంటే, అంతరాత్మ గొంతును నలిపి రాకిపేపి కేవలం సభా సాంప్రదాయం అనే సంకెళ్ళను తగిలించుకుని విమర్శిస్తున్నారు. మహోన్నతమైన

ప్రజాహిత కార్యక్రమాల పట్ల ఆసక్తి, అభిమానం, ఆదుర్దా మహేంద్రనాథ్‌గారి మనస్సులో వ్యక్తం అవుతున్నది. ఈ కార్యక్రమాలను త్రికరణశుద్ధిగా అమలుపరచ వలసిన బాధ్యత మోపైన వుంది. ఇది కేవలం అన్నగారి తృప్తి కొరకో లేక కొంత మందిని ఎవరినో సంతృప్తి పరచడానికి చేశారని విమర్శించడములో వాస్తవం లేదు. ప్రజలకు పరిపాలనను దగ్గరకు చేర్చాలని వారి కాలాన్ని, డబ్బును వృధా కానీయకుండా ప్రజాస్వామ్య పద్ధతిలో వ్యవహరించాలనే వుద్దేశ్యములో యిది చేయడం జరిగింది. ప్రియతమ నాయకురాలు ప్రధాని అయిన మీ ఇందిరాగాంధీగారి ధ్యేయం యిది కాదా ఒకప్పుడు. అధికార వికేంద్రీకరణ – వారు చేస్తే నీరాజనాలు అర్పిస్తారు. మేము చేస్తే విమర్శించడం ధర్మమా? సాధ్యమైనంత వరకు సహకారం యివ్వండి, మాతో చేతులు కలపండి. వాస్తవంగా ప్రజల మెప్పు పొందే కార్యక్రమాల పట్ల మీరు కొంత మానవతా దృక్పథంతో వ్యవహరించి మాతో సహకరించవలసినదిగా మరొకసారి కోరుతూ యీ అవకాశాన్ని యిచ్చిన అధ్యక్షుల వారికి నమస్కారాలు తెలుపుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి (మధిర):—అధ్యక్షా, అనలు గౌరవసభ్యులు మాట్లాడేమాటలు చూస్తే, యింతా ఎలక్షన్సు వాతావరణములో మాట్లాడుతున్నారేగాని బిల్లు వచ్చింది దేనికి, దానిలో వున్న వ్యవహారం ఏమిటీ, దాని వెనుకాల ఏమి వుందనేది ఆలోచించినట్లు లేదు. రెవిన్యూ మినిస్టరుగారు చెప్పినట్లుగా సింపుల్‌గా ఒక రెవిన్యూకు సంబంధించిందే అయితే యీ రెవిన్యూ మండలాలు అవసరం లేదు. ఇవాళ యీ ఆర్డినెన్సుకు ప్రాధాన్యత లేదు. వెనుకటి రోజుల్లో బ్రిటీష్, నైజాం కాలములో పోలీసు స్టేటు వుండేది, అంటే రెవిన్యూ వసూలు చేసుకోవడం లా అండ్ ఆర్డరు మేంటేన్ చేయడం. అనాడు డెవలప్‌మెంటల్ యాక్టివిటీస్ గాని వెల్ఫేర్ యాక్టివిటీస్ గాని యేమీ లేవు. ఒక్క రెవిన్యూయే స్టేటు యిన్‌కంలో దాదాపు 50 పర్సంటు వుండేది. ఈనాడు అంతా కలిపి 35 కోట్లు రెవిన్యూ క్రింద వచ్చేది. దాదాపు రెండు వేల కోట్లు రాష్ట్రీ ఆదాయం వుంటే 35, 36 కోట్లు రెవిన్యూ క్రింద వస్తుంది. నన్ను అడిగితే యీ 35 కోట్లు రద్దుచేస్తే వారికి పని ఏమి వుంది? వారికి యిప్పుడున్న పని ఏమిటీ? తహసిల్దారు గాని పట్వారీ, రెవిన్యూ యిన్‌స్పెక్టరు చేస్తున్న పని ఏమిటీ? శిస్తు వసూలు చేయడం, ల్యాండ్ రికార్డ్సు మేంటేన్ చేయడం సర్టిఫికేట్సు యివ్వడం. ఈ మూడు కార్యక్రమాలు. శిస్తు వసూలు చేయడానికి సంబంధించి, మంచో చెడో డ్రై ల్యాండు మీద అంతా తీసిపారవేశారు. ఇక లోకల్ సెస్‌లు వున్నవి. అర ఎకరం నుండి వసూలు చేస్తున్నారు. వారు ఏమి పాపం చేశారు? బీదవారు అని వారి నుండి లోకల్ సెస్ క్రింద 5 కోట్లు వసూలు చేస్తున్నారు. వెట్ ల్యాండు రెవిన్యూ, మొత్తం సెస్ వసూలు చేసేది 30 కోట్లు మాత్రము.

శ్రీ పి. మహేంద్రనాథ్ :—తమ కాలములో ఎందుకు ఆలోచించలేకపోయారు?

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— మీరు చేస్తున్నారని చెబుతున్నాను. మేము చేసే కార్యక్రమాలు చేశాం. మేము చేసిందల్లా అభివృద్ధి కార్యక్రమాలే. మీరు యిప్పుడు సోషల్ వెల్ఫేరు కార్యక్రమాలు చేస్తున్నామంటున్నారు. దానికంటే ముందు దీనిని చేయమంటున్నాను. నన్ను అడిగితే టాక్స్‌ను డబుల్ చేయమని చెబుతాను, చెప్పాను పోయిన సారి, ఇప్పుడు చెబుతున్నాను కూడ. మీరు పెద్ద భూస్వాములకు 9 కోట్లు లాభం చేశారు, కాని పేదవారికి 20 కోట్లు లాభం చేసి పెద్ద భూస్వాముల మీద 20 కోట్లు ఎక్కువ చేస్తే సంతోషించేవాడిని. వెట్ ల్యాండ్సుమీద ఎకరానికి వేయి రూపాయలు టాక్స్ వేస్తే– యిరిగేషనులో– సంతోషిస్తాను. ఎవరైతే లాభపడుతున్నారో అందులోను పెద్దవాడి మీద టాక్స్ వేయడములో లప్పులేదు. ఇందాక జయపాల్ రెడ్డిగారు చెప్పారు టాక్స్ చేయడానికి కూడ కరీజా వుండాలి. నీవు చేసే కార్యక్రమం ఏమిటో ప్రజలకు చెప్పాలి. మేము ఎడ్వాన్స్ టెక్స్‌టెంటు లెవీ వసూలు చేశాము, డ్రేనేజ్ సెస్ వసూలు చేశాము, గోదావరి బరాజ్ కట్టేప్పుడు టాక్స్ వసూలు చేశాము. ధైర్యంచేసి చెప్పాం. మీరు యివాళ ఏమి చేస్తున్నారు. మాఫీలు చేస్తూ పోతున్నారు, నిజమే, మాకు లాభమే. కాని ఎవరికి చేస్తున్నారు, ఎందుకు చేస్తున్నారు, ఏ పరిస్థితులలో చేస్తున్నారు? స్మాల్ బిల్స్‌రు ఒక ట్యూబ్‌వెల్ త్రవ్వాలంటే లక్ష రూపాయలు అవుతుంది, దాని క్రింద వేయి ఎకరాలు సేద్యం అవుతుంది. దాని కొరకు రెండు కోట్లు సంవత్సరానికి యివ్వడానికి బడ్జెట్‌లో లేదు. పది కోట్లు పెద్ద రైతులకు సహాయం చేశారు, ఎందుకు చేశారు? హరిజనులకు, స్మాల్‌బిల్స్‌కు ఎందుకు యివ్వలేదు? అందుకని ఇవాళ మీరు చేస్తున్న కార్యక్రమం అంతా అనవసరం. డెవలప్‌మెంటు మండలాలు పెడుతామంటే అది వేరే విషయము. అవి మంచివా చెడువా అనేది తరువాత విషయం. సందర్భమునుబట్టి, పరిస్థితిని బట్టి నమయాన్నిబట్టి మంచీ చెడు అనేది చెప్పడానికి అవకాశం వుంటుంది. ఒక సందర్భములో మంచి మరొక సందర్భములో చెడు అవుతుంది. ఈనాడు మన రాష్ట్రం ఏ పరిస్థితిలో వుంది? ఏ పరిస్థితిలో ఏ స్కీమును అమలు చేస్తున్నారనేది సమయాన్నిబట్టి సందర్భాన్నిబట్టి మంచి చెడు అనాలిగాని ఒక స్కీమునుబట్టి మంచి అంటే ఏమి లాభం? డెవలప్‌మెంటు మండలాలు సెపరేట్ అన్నారు. మంచిదే. కాని యీ రెవిన్యూ మండలాలు అనవసరం. ఒక గిర్దావరు లెవలులో ఒక తహసిల్దారు అవసరం. రెవెన్యూ అంతా మాఫీ చేస్తే 20 కోట్లు కాకపోతే 30 కోట్లు అవుతుందేమో. ఆ 30 కోట్లు వది ఎకరాల మాగాణికి మించిన వారినుండి వసూలు చేయండి. నష్టపొమ్మని చెప్పడం లేదు. చిన్నవారినుండి వసూలుచేసే లోకల్ సెస్‌ను మాఫీ చేయండి. దానివల్లవచ్చే నష్టాన్ని పది ఎకరాలకు మించి వున్నవారి మండి – మాగాణి వున్నవారి మండి – వసూలు చేయండి. దీనిని వెనుకటి పద్ధతిలో కరణం ద్వారా వసూలు చేయవద్దు. సమయానికి బ్యాంకులో కట్టమని ఆర్డరు వేయండి. ఎలక్ట్రిసిటీ బిల్లులు కడుతున్నారు, యిన్కం టాక్స్ కడుతున్నారు, అలాగే యిది కట్టుకుంటారు. ఎవరైతే కట్టరో వారి నుండి పెనాల్టీస్ వసూలు

చేయండి. మీరు విలేజ్ లెవలులో కిస్తు వసూలు చేయవలసిన పని వుండదు. పెద్దవారు బ్యాంకులో కట్టుకుంటారు. దానివల్ల ఎవరికి యిబ్బంది వుండదు. రెండవ విషయం, ల్యాండు రికార్డ్సు అవసరమే. ప్రతి మండలానికి ఎన్ని కేసులు వుంటవి? మీరు చెప్పే లెక్క ప్రకారం 15 నుండి 20 వేల జనాభాకు సంబంధించి సంవత్సరానికి రెండు మూడు కేసులు గెట్ల తగాదాలు వస్తాయి. మరి అలాంటప్పుడు ప్రతి మండలములో వారు చేసే పని ఏమిటీ? ఈ 15 వేల పాపులేషను వుండే రెండు మూడు ఫూల్లకు సర్వే సెటిల్‌మెంటు కొరకు ఒక తహసిల్దారు వుండాలా? ఎంత చేస్ట్? తహసిల్ కచేరీలో ఒకరికే పనిలేదు. అందువల్ల మీరు ఎన్ని మండలాలుపెట్టినా తహసిల్దారు లెవులో ఒకనిని పెట్టి మండలి లెవలులో రెండు మూడు తగాదాలు వస్తే సంవత్సరం అంతా ఈగలు కొడుతూ కూర్చోవాలా? అందుకని సర్వే అండ్ సెటిల్‌మెంటు వ్యవహారం కొరకు మండలి లెవలులో తహసిల్దారు అనవసరం. మూడవది సర్టిఫికేట్సు విషయం. ఇన్కం సర్టిఫికేట్సు కాస్ట్సు సర్టిఫికేట్సు యిస్తున్నారు. కాస్ట్ సర్టిఫికేట్సు యివ్వడానికి ఎం.ఎల్.ఏ. లకు అధికారం యిచ్చారు. క్రైబల్స్, ఎస్.సి.ల విషయంలో దొంగ సర్టిఫికేట్సు వస్తున్నవి. బాధ్యత గలవాడు యివ్వాలి, రూల్సు పెడుతున్నారు. గిర్దావారుకు ఆ బాధ్యత యిస్తే సరిపోతుందా? నిజంగా చూస్తే ఎస్.సి., ఎస్.టి. సర్టిఫికేట్సు కలెక్టరు తప్ప రెండవవారు యివ్వకూడదని పెడితే బాగుంటుంది. దాని కొరకు స్పెషల్ ఆఫీసరును వేయండి. గిర్దావారుకు అప్పజెప్పితే లంచాలు తిని ఇష్టం వచ్చినట్లు సర్టిఫికేట్సు యిస్తే సక్రమంగా జరుగదు. అందువల్ల రెవిన్యూకు సంబంధించినంత వరకు ఈ మండలాలు అనే మాటను తీసివేయండి. ఎందుకంటే గెజిటెడ్ ఆఫీసరు కానిదే యీ సర్టిఫికేటుకు వ్యాల్యూ వుండదు. మండలాలు డెవలప్‌మెంటు కొరకు చేస్తే అది వేరే కార్యక్రమం. రెవిన్యూ వరకు మాట్లాడుతున్నాము గాబట్టి మండలానికి ఒక రెవిన్యూ ఇన్‌స్పెక్టరును పెడితే సంవత్సరానికి 5 కోట్లు రికరింగ్ ఎక్స్‌పెండిచరు, నాన్ రికరింగ్ వంద కోట్లు అవుతుందేమో తెలియదు. ఎన్ని కోట్లు అయినా వెచ్చేరు స్టేటులో రెవిన్యూకు యింపార్టెన్సు పోయిన తరువాత యిది అనవసరం. అప్పులు యిచ్చే వ్యవహారానికి సంబంధించి పాసు బుక్కులు యిస్తామన్నారు. అవి యిచ్చిన తరువాత వేరే దానితో పనిలేదు. వాటినిబట్టి బ్యాంకులు అప్పులు యిస్తాయి. డెవలప్‌మెంటు మండలాలను ఒప్పుకుంటున్నారు గదా అనవచ్చు. మరి గౌరవసభ్యులు చెప్పినట్లుగా ఆశిస్తున్నట్లుగా - వారు తెలిసి మాట్లాడుతున్నారో తెలియక మాట్లాడుతున్నారో గాని- అన్ని నడుకూరుస్తామంటే బలపర్చడానికి సిద్ధంగా వున్నాము ప్రతి మండలం లెవలులో 30 బెడెడ్ హాస్పిటల్, మెటర్నిటీ వార్డు, జూనియర్ కాలేజి, పశువుల ఆసుపత్రి, బ్యాంకు యివి అన్ని వుంటే సంతోషించేవాడిని నేను. దానికి డబ్బు ఎక్కడి నుండి వస్తుంది? అది ముందా యిది ముందా? అది ఆలోచించాలి. ఈ సంవత్సరము 1200 ప్రైమరీ హెల్త్ సెంటర్సు మీరు పెట్టాలనుకున్న చోటనే పెట్టండి. దానితో స్టార్టు కండి, తరువాత జూనియర్

కాలేజి, దానితో స్టార్టు కండి, అక్కడ బి.డి.ఓ. వుండనవసరం లేదు. రికార్డ్సు వుండనక్కర లేదు. పోలీసు స్టేషను అంటారా, లా అండ్ ఆర్డరు అవసరాన్నిబట్టి పెట్టాలి. అయితే అసలు అవసరం వచ్చిన చోట పోలీసు కనబడదు. నిన్న కరీంనగరములో జనాన్ని చంపుతూ వుంటే పోలీసు కనబడదు. రేపు మండలానికి ఒక పోలీసు స్టేషను పెడుతారు ఎందుకు అవసరం లేనిది. పశువుల ఆసుపత్రి పెట్టండి. మీరు యేది ముందు యేది వెనుకాల చేస్తున్నారనే దాని గురించి బాధ పడుతున్నాము తప్ప ప్రజల దగ్గరకు మీరు సౌకర్యాలు తీసుకువస్తామంటే వద్దు అనే మూర్ఖుడు ఎవరు వుంటారు? డబ్బు పరిస్థితి ఈ విధంగా వుంది, ఇప్పటికే మీరు మోయలేని బరువును మోస్తున్నారు. మిడ్డే మీల్సు పథకం వాదనకు బాగానే వుంది. పసిపిల్లలకు అన్నం పెడుదామంటే ఎవరు వ్యతిరేకించరు, కాని జరిగితేనా? మీకు తెలుసు ఎంత మిస్‌యూస్ అవుతుంటో? 50 కోట్లు ఖర్చు పెడుతున్నారు కాని సద్వినియోగం అయ్యేది నాలుగవ వంతు కూడ లేదు. పది కోట్ల విలువగల వస్తువులు ఎవరికైనా వారికి చేరడంలేదు. మధ్య దళారీలు తాజేస్తున్నారు. రెండు రూపాయలకు కిలో బియ్యంమీద 120 కోట్లు పెడుతున్నారు. కనీసం నాలుగవ వంతు అయినా సద్వినియోగం కావడం లేదు. సంఘం అట్లా వుంది. ఇందాక గౌరవసభ్యురాలు చెప్పింది ప్రొహిబిషను పెట్టాలని. నిజమే. మీ హైములో ఏమి చేశారని మహేంద్రనాథ్‌గారు అడిగారు. మా హైములో యివి అన్ని ఆలోచన చేసి ముందు డెవలప్‌మెంటు ముఖ్యమని రాష్ట్ర సంపద పెరిగితే పర్ కేపిటా యిన్‌కం పెరిగితే, అగ్రికల్చర్ ప్రొడక్షను పెరిగితే కూలివాడికి కూలి లభిస్తే మిగతా సోషల్ వెల్ఫేర్ కార్యక్రమాలు తరువాత వస్తాయని ఆ విధమైన ధోరణిలో చేపట్టాము. ఆ థీరీతో పోయాము. మీరు ఆ పునాదికి వ్యతిరేకంగా పోతున్నారు,

శ్రీ ఎం. వెంకయ్యనాయుడు :— నాకు ఒక అనుమానం తీర్చాలి. వారిద్దరు మీరేమి చేశారు అని అనుకుంటున్నారు. అప్పుడు వారిద్దరు కలసి మాట్లాడుకోలేదా? వేరే గ్రూపులో వున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కాంగ్రెసులోనే వున్నాము గాని అప్పుడు మేము యిద్దరం (ఐ)లో లేము.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— కాంగ్రెస్‌లోనే వున్నాము. మాకు నాయకుడు వేరు, వారికి నాయకుడు వేరు. ఆ రోజుల్లో ఒకసారి మేము ప్రొహిబిషను పెట్టి చూశాము. గాంధీగారి సిద్ధాంతం అని. సంఘములో వున్న పరిస్థితులలో యీ బరువును మోయలేము అని దానిని తీసివేసి ఆ వచ్చిన డబ్బుతో డెవలప్‌మెంటు కార్యక్రమాలు చేద్దామనుకున్నాము. నాగార్జునసాగరు ప్రాజక్టు కావాలి, మరొకటి కావాలి. ఇవాళ మీరు ఏమి అంటున్నారు, పోషల్ వెల్ఫేరు కార్యక్రమాలపట్ల ఆశ్రద్ధ చేశామంటున్నారు. నిజమే,

ఒప్పుకుంటున్నాం. అశ్రద్ధ ఎందుకు చేశాము, చేసి కొంత చేశాము, మీరు దానిని తగ్గించి సోషల్ వెల్ఫేరు కార్యక్రమాలు మొదలు పెంచాడుంటున్నారు. మొదలు పెట్టే ప్పుడు ఏస్ట్ యిది అని చెబుతున్నాము నేను చెప్పడమే కాదు, నిన్న మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ సమ్యారాలు ఏమి చెప్పింది. అన్ని కార్యక్రమాలు చేస్తున్నారు. మధ్యాహ్న భోజనం లంటున్నారు. లాభంలేదు, రెండు రూపాయలకు కిలో బియ్యం లాభంలేదు, మొట్టమొదట యిది లేసి పారవేయండి, యీ ముందాపాడికు పది రూపాయలు సంపాదించి సాయంత్రం ఎల్లు సారా త్రాగి యింటికి రెండు రూపాయలు కూడ తీసుకురాడు, అది తీసివేస్తే యింటికి 5 రూపాయలు చెల్చినా అందరు చదువు నిండా లింటారు అని మరి ఇంతంతే సోషల్ వెల్ఫేరు కార్యక్రమం ఏముంది చెప్పండి. గాంధీగారు చెప్పిన దానికంటే ఇంతకంటే గొప్ప కార్యక్రమం ఏముంటే' మీ హృదయాలతో మాట్లాడి చెప్పండి. అయితే దీనివల్ల ఎంత నష్టం వస్తుంది' 300 కోట్లు. ఆ కార్యక్రమం నిర్ణయించుకోవాలి. 300 కోట్లు నష్టపడి పెట్టేరు కార్యక్రమానికి పునాది అయినటువంటి దీనిని ప్రోత్సహించాలా లేదా అనేది మీరు నిర్ణయం చేసుకోవాలి. రెండు రూపాయలకు కిలో బియ్యం పైన 150 కోట్లు మిడ్ డే మీల్స్ పైన 50 60 కోట్లు మరి విడోస్ పెన్షన్స్, ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. సభ్యులు ఏమి అనుకోవద్దు. ఇవాళ మగవాడు చనిపోతే ఆడవారికి పెన్షన్స్ ఇస్తున్నారు, మరి ఆడవారు చనిపోతే మగవారికి పెన్షన్స్ ఇస్తారా? ఆడవారు మగవారు సమానం గదా, వాడు మాత్రం ఏమి అన్యాయం చేశాడు? ఈ కార్యక్రమాలు చేసుకుంటూ పోయుంటే దేనికది విడదీసి చూస్తే కాదు. కాని రాష్ట్ర పరిస్థితి ఏమిటీ, దేశ పరిస్థితి ఏమిటి? మనం ఏ దశలో వున్నాము, ఏది ముందు చేయాలి ఏది వెనుక చేయాలి ఆలోచించాలి, ఆ కాంటెక్స్ట్‌లో మంచి చెడు అనేది నిర్ణయించాలి. విడిగా చెప్పలేము. కేవలం డెవలప్‌మెంటు కొంత మండలాలు చేసే విషయం వేరు. రెవిన్యూ మండలాలు మీరు అనుకోని వుండరు. మొట్టమొదట డెవలప్‌మెంటు మండలాలు చేద్దామనుకున్నారు, దానికి సోపానముగా ఇది మొదలు పెట్టి నట్లు కనబడుతున్నది. అయినప్పటికీ ఆ మండలాలు వద్దే రానివ్వండి. కాని ఇక్కడ మాత్రం ప్రతి మండలానికి ఒక డిప్యూటి తహసిల్దారును పెట్టి పుంచవలసిన అవసరం లేదు. వేస్ట్ ఆఫ్ ఎక్స్‌పెండిచర్. వాడికి పని లేదు. రెండు మూడు గ్రామాలకు కలిపి విలేజ్ అసిస్టెంటు అంటున్నారు. అతని మీద తహసిల్దారు పుంచే నరిపోతుంది. రెండు మూడు విలేజీలకు ఒక అసిస్టెంటు వుంటాడు. రికార్డు పెట్టుకొని వుంటాడు. పైన తహశిల్దారు తాలూకా లెవలులో వుంచే 5 మండలాలకు పెత్తనం చేస్తాడు, సూపర్‌విజన్ కొరకు. ల్యాండు రెవిన్యూ రికార్డు మేంటెన్ చేయడములో, మరి అలాంటి రెండు మూడు పనులు తప్ప మిగతా ఏమీ పని వుండదు. నిజంగా ల్యాండు రెవిన్యూను పది ఎకరాలకోపు వారివి మాఫీ చేయండి. ప్రభుత్వానికి వచ్చే నష్టం ఏమీలేదు. నష్టం వస్తుందనుకుంటే పెద్దవారి మీద టాక్స్ వేయండి. బ్రిటీష్ పెటంనుండి వస్తున్నదానిని

పూర్తిగా మాఫీ చేస్తే సంతోషం గదా. ఏ యాస్పెక్ట్‌తో చూచినా ఇది సమర్థించదగింది కాదు. డెవలప్‌మెంటుకు దీనికి సంబంధం లేదు అంటున్నారు. ఆ మండలాలు వస్తే కొంత సమర్థించడానికి అవకాశం వుంది. కాని దీనిని ఏ మాత్రం సమర్థించడానికి అవకాశంలేదని మనవిచేస్తూ దీనిని మానుకుంటే మంచిదని చెబుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, ప్రజాస్వామ్యములో అతి ప్రధానమైనది అధికార వికేంద్రీకరణ. ఈ అధికార వికేంద్రీకరణ సూత్రాన్ని యీ రాష్ట్ర ప్రభుత్వము పూర్తిగా గుర్తించింది, గౌరవించింది, మన్నించింది. అందుకని పాలనా వ్యవస్థను గ్రామీణ ప్రజానీకానికి మరింత సన్నిహితం చేయాలన్న వుద్దేశముతో యీనాడు రాష్ట్రములో వున్నటువంటి 305 తాలూకాలకు బదులు దాదాపు 1200 మండలాలు ఏర్పాటు చేసి అతి సామాన్యుడికి కూడా తన గ్రామం నుండి రెండు గంటల లోపల మండల కేంద్రానికి వచ్చి సంబంధిత అధికారిని కలిసి తన కష్టసుఖాలు చెప్పుకోడానికి అవకాశం కల్పించాలనేది దీని లక్ష్యం.

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— దీనికి డెవలప్‌మెంటుకు సంబంధం లేదు అన్నారు. ఒక రెవిన్యూ వరకు చెప్పమనండి; అధ్యక్షా. తహసిల్దారుకు ఏ రైతులతో ఎంత వరకు సంబంధం వుంటుందో అంతవరకు చెప్పమనండి.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, యీ వుద్దేశ్యం కొరకే ఈనాడు గౌరవ సభ్యులు పరిశీలించవలసిన మాట చాలా అతి చిన్న విషయం. జిల్లాల యేర్పాటుకు సంబంధించిన శాసనంలో తాలూకా, ఫిర్కా అన్న పదానికి బదులు మండలం అన్న పదం ఆ జిల్లా యేర్పాట్ల చట్టంలో పెట్టేందుకు ఒక సవరణ రూపంలో యిక్కడ రావడం జరిగింది. దీనిలో తొందరపాటు యెంత వుంది? యెంత లేదు అనే సమస్య లేదు. ఒక్కటే ఒక్క పదం మార్పిడి కొరకు సభా సమక్షంలో యీ సవరణ తీసుకొనిరావడం జరిగింది. దీనికి సభ్యులు ఒక ప్రశ్న అడుగుతున్నారు. ఈ ఆర్డినెన్స్ యెందుకు తీసుకొని వచ్చినారని అంటున్నారు. 7-30 p.m

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— మన సంప్రదాయం ప్రకారం ముందు ఆర్డినెన్స్ యెందుకు తెచ్చినారో చెప్పి తర్వాత బిల్లు సంగతి చెబితే బాగుంటుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— అందువల్లనే నేను మనవి చేస్తున్నాను. ఈ ఒక్క పదాన్ని జిల్లా యేర్పాట్లు శాసనంలో పెట్టడం వల్ల, ఆర్డినెన్స్ వేసినందువల్ల ప్రజలకు కాని గౌరవ సభ్యులకు కాని కష్టం కలిగించవలసిన అవసరం యేమీ లేదు. కనుక వారేదో అర్జెన్సీ అంటున్నారు. అర్జెన్సీ లేదు. ఇది ప్రజల యొక్క అభిమతం. ఇప్పుడు గౌరవ సభ్యులు చాలా మంది చెప్పినట్లు నా నియోజక వర్గములో ఒక తాలూకా

కేంద్రానికి రావాలంటే దాదాపు 45 మైళ్ళు ఆ గ్రామంలో మారుమూల ప్రాంతాల నుంచి తాలూకా కేంద్రానికి రాపలసి వుంటుంది. ఇటువంటి పరిస్థితుల్లో కనీసం ఒక 10 మైళ్ళ లోపల ఒక మండలం వుంటే రెండు గంటలలో మానవుడు అక్కడకు చేరుకొని తన కష్ట సుఖాలు ఆ సంబంధిత అధికారికి చెప్పుకొనే పరిస్థితి కల్పిస్తే యిది తప్పు అవుతుందా? గౌరవ సభ్యులు కొందరు గాంధీగారిని గురించి ఎంతో గొప్పగా ఉపన్యాసంలో చెప్పడం జరిగింది. గాంధిగారు చెప్పించేమిటంటే నిజంగా గ్రామ స్వరాజ్యం రావాలంటే గ్రామమే ఒక అడ్మినిస్ట్రేటివ్ యూనిట్‌గా గుర్తించబడిన అవసరం వుంది. అది చాలా కాలం 37 సంవత్సరములు మనము రాజకీయ స్వాతంత్ర్యం సాధించి యిక్కడ వున్నాము. ఇంతవరకు గాంధిగారి పేరు మనము అనుదినం స్మరణ చేసిన వారము యీ దశలో యెంత దూరం ప్రయాణం చేసినాము? కనీసం రామారావుగారు ఆ దిశలో తాలూకా నుంచి ఒక అడుగు ముందుకు వేసి ముందలానికి వెళ్ళి గాంధీగారు ఆశించిన సత్యాన్ని సాధించడానికి యింకొక అవకాశం కల్పించినారంటే ఈ రాష్ట్రంలో వుండే 6 కోట్ల ప్రజలు రామారావుగారి నాయకత్వాన్ని ఆశీర్వదించవలసిన అవసరం వుందని యీ వేదిక నుంచి మనవి చేస్తున్నాను. అంతేకాకుండా గౌరవ సభ్యులు యింకొక మాట చెప్పినారు. పెద్దలు సిద్దారెడ్డిగారిని గురించి నా మనస్సులో అమితమైన గౌరవం వుంది. వారొక మాట అన్నారు. వారు ఈ రెవెన్యూ డిపార్టుమెంటు అవసరం లేదని, మండలాలు అవసరం లేదని అన్నారు. ఇది చాలా ఆశ్చర్యంగా వుంది. వారికి ఒక మనవి ... ...

శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— అట్లా కాదు. మండల లెవెల్‌లో డిపార్టుమెంట్ అవసరం లేదన్నాను. తహశీల్స్ వుంచి, యెన్ని మండలాలు వుంటే అన్ని తహశీల్స్ వుంటే కొంత వర్క్ తగ్గిపోతుందని అన్నాను. కాని రెవెన్యూ డిపార్టుమెంట్ మొత్తం తీసివేయమనలేదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు రెవెన్యూ డిపార్టుమెంట్ అవసరం లేదని అనలేదని అంటున్నారు. చాలా సంతోషం. గౌరవ సభ్యులకు తెలియాలి. రెవెన్యూ డిపార్టుమెంట్ లేకపోతే ప్రభుత్వమే లేదు. ప్రభుత్వానికి యెక్కడయినా ఆస్కారం వుందని అంటే అది ఒక మౌలిక స్థానం. ఈనాడు రెవెన్యూ డిపార్టుమెంట్‌కు మొదటి ప్రతినిధి జిల్లా కలెక్టరు.

Sri S. Jaipal Reddy :— Sir, Collector is no longer a Member of the Revenue Department. He is in G. A. D. Services. The Joint Collector is dealing with the Revenue.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— సభ్యులు యింకొక మాట చెప్పినారు. కానన సభ్యులను సంప్రదించాలని చెప్పినారు. ఈ ప్రభుత్వం అది పరిశీలించింది. అందు

వల్లనే యేవైతే జిల్లా కలెక్టరుకు పంపబడుతున్నాయో అవి పరిశీలించి గెజిట్‌లో ప్రకటన చేసి శాసన సభ్యులకు కాని, యితర ప్రతినిధులకు కాని వీరికే కాదు సామాన్య ప్రజలు కూడా ఆ ప్రతిపాదనల యెడల వారికేమైనా అభ్యంతరం వుంటే నెల రోజులు గడువు యిచ్చి చెప్పమని వారికి అవకాశం యివ్వడం జరుగుతుంది. ఆ తరువాత ఫైనల్ నోటిఫికేషన్ జారీ చేయడం జరుగుతుంది.

Sri M. Venkaiah Naidu :— Sir, it is concerning the prestige of the House and the honour of the House - and the rights of the Members also. నేను యిందాక వారికి మాత్ర ప్రాయంగా చెప్పినాను. శాసన సభ్యులను సంప్రదించకుండా ఫైనలైజ్ చేస్తున్నారని చెప్పినాను. వారేమి చెబుతున్నారంటే శాసన సభ్యుడు యేమిటి ప్రజలందరిని కూడా సంప్రదిస్తామని, గెజిట్ పబ్లికేషన్ చేస్తాము కదా అని అన్నారు. నిజమే. శాసన సభ్యుల కోసమే కాదు. అది స్టెల్యూటరీ ప్రొవిజన్. తప్పని సరిగా చేయాలి. నా పాయింట్ యేమిటంటే ఉదాహరణకు మంత్రిగారి అచ్చంపేట నియోజక వర్గంలో 8 సెంటర్స్‌లో మండలాలు పెడుతున్నాము, మీకు యేమైనా అభ్యంతరాలు వున్నాయా? అని ప్రకటన చేసిన తరువాత మంత్రిగారు కాని, నా నియోజక వర్గంలో నేను కాని ప్రజాస్వామ్యం దృష్ట్యా యివి బాగుండవు. ఫలానాది బాగుంటుందని అంటే మరల ఆ ఊరుకు పోయే అవకాశం వుంటుందా? ఎందుకు ఈ విధంగా ఎం.ఎల్.ఏ. లను అనవసరంగా ప్రజల దృష్టిలో దోషులుగా చేసి వారికి పాషికమైన వైఖరిని అంటగట్టడానికి ప్రయత్నం చేస్తున్నారు? ముందు ప్రజా సౌలభ్యం దృష్టిలో పెట్టుకొని ప్రజా ప్రతినిధిగా యే ఊరు సంగతి ఆ ఊరు వారు చూసుకుంటారు. ఒక లెజిస్లేటర్ కాంప్రెహెన్సివ్ ఐడియా ఆఫ్ కాన్‌స్టిట్యూయన్సీ వుంటారు కాబట్టి కలెక్టరుతో సంప్రదించిన తరువాత డ్రాఫ్ట్ పబ్లికేషన్ పాస్ చేసే ముందు లెజిస్లేటర్‌తో సంప్రదిస్తే వారిద్దరు కూర్చొని ఆలోచించిన తరువాత ఒక ఐడియా వస్తుంది. ప్రభుత్వం యేమి చేసిందని చెప్పడానికి సమాధానం వుంటుంది. వారు చెప్పినట్లుగా ప్రాక్టికల్ ఏస్పెక్టు చూడాలి. అందరూ మహేంద్రనాథ్ లాంటి వారుగా వుంటే సమస్య లేదు. కాని ప్రతి దానికి రాజకీయాలు ముడిపడి వున్నాయి. మేము అడిగే విషయం కాదు. మీ సభ్యులను ఆడగండి. డ్రాఫ్ట్ ఆయిన తరువాత ఎం.ఎల్ ఏ. లకు మేము యిస్తామని చెప్పడం యిది యే మాత్రం సమంజసం కాదు. ప్రభుత్వం పునరాలోచించవలసిన అవసరం వుంది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు వెంకయ్యనాయుడుగారు చెప్పినట్లుగా యీ లోపల శాసన సభ్యులు యేవైతే సలహాలు కాని, ప్రతిపాదనలు కాని పంపుతున్నారో యివన్నీ ఆలోచించిన తర్వాతనే ప్రిలిమినరీ నోటిఫికేషన్ ప్రభుత్వం జారీ చేసింది. అందువల్ల శాసన సభ్యులను యితర సామాన్య ప్రజలు మాదిరిగా, సామాన్య

కార్యకర్తల మూదిరిగా నోటిపై చేసిన తర్వాత వారి సలహా తీసుకుంటుందని కాదు. ఈ లోపల గౌరవ సభ్యులు యిచ్చిన సలహాలు, ప్రతిపాదనలు పూర్తిగా గౌరవించి పరిశీలించి గమనంలోకి తీసుకొని గెజిట్ నోటిఫికేషన్ చేయక ముందే దీనికి సంబంధించిన ఒక నిర్ణయం తీసుకున్న తర్వాతనే ప్రకటన చేయడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— శాసన సభ్యులు యీ లోపల యిచ్చిన సలహాలు పాటిస్తామని మంత్రిగారు అన్నారు. అయితే శాసన సభ్యులు రాలూకు ఉద్దేశ్యాలు తెలియ చెప్పండి అన్నది స్పష్టమైన ఆర్డర్సు మాకు అందలేదు. అది పైనరైజ్ అయి రేపో యెప్పుడో గెజిట్ పబ్లికేషన్ అయ్యే పరిస్థితిలో వుంది. ఇప్పటికయినా మించిపోయింది లేదు. శాసన సభ్యులకు ఒక స్పష్టమైన యిన్స్ట్రక్షన్ మీ రాలూకు ఉద్దేశ్యాలు వచ్చి చెప్పండని మంత్రిగారు దయచేసి ఆ కలెక్టర్సుకు యిన్స్ట్రక్షన్స్ యిస్తారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— కలెక్టర్స్ ప్రశ్న లేదు. కలెక్టర్సుకు యిన్స్ట్రక్షన్స్ అవసరం లేదు. కలెక్టర్సు వారికి తోచిన రీతిగా గవర్నమెంటు యిచ్చిన సూచనలు దృష్టిలో పెట్టుకొని వారి ప్రతిపాదనలు గవర్నమెంటుకు అందజేయడం జరుగుతుంది. కాని గౌరవ సభ్యులు తమను ఆలోచించలేదని అనకుండా వారు పంపించే ప్రతిపాదనలు కూడా పూర్తిగా పరిశీలించడం, గమనించడం జరుగుతుందని మనవి చేస్తున్నాను.

శ్రీ టి. సీతారాం :— కలెక్టర్సుకు యిందులో ప్రమేయం లేదని అనుకుంటే కలెక్టర్సు మా కన్ఫార్మ్డ్ ప్రపోజల్స్ తెచ్చి యివ్వడం జరిగింది. ఆ కలెక్టర్సుకు అయినా సరే యిస్తారా? కనీసం మీరు అనుకున్నట్లు ప్రభుత్వంలో పైనరైజ్ అవుతున్నదని అనుకున్నప్పుడు ప్రభుత్వ పరంగా అయినా సరే శాసన సభ్యులకు యిన్స్ట్రక్షన్స్ యిస్తారా? శాసన సభ్యులకు అది తెలియాలి. గెజిట్ పబ్లికేషన్ అయిపోయిన తరువాత అది జరగకూడదు.

మిస్టరు స్పీకరు :— ముందుగానే మీకు యిమ్మని చెబుతున్నారు కదా.

శ్రీ డి. వీరయ్యచౌదరి (పొన్నూరు) :— అధ్యక్షా, యిప్పటికీ యీ మండలాల గురించి శాసన సభ్యులకు యే సమాచారం లేదు. ఇప్పటికి రెండు, మూడు సార్లు తహశీల్దార్సు నుంచి, కలెక్టర్సుకు కొన్ని మార్పులు చేర్పులతో కొన్ని ప్రపోజల్సు నోటిపై చేయడానికి వచ్చినట్లు తెలుస్తున్నది. దానిని బట్టి యే గ్రామానికి ఆ గ్రామం వారు వారి యింక్రెస్టు వుండి తమ గ్రామం హెడ్ క్వార్టర్ కావాలనే ఘర్షణలు వున్నట్లు సమాచారం అందింది. దానిని దృష్టిలో పెట్టుకొని అసలు ప్రయిమరీగానే

ఒక ప్రపోజల్ గవర్నమెంటుకు ఒక షేప్‌లో వస్తుంది. దానిని మార్పు చేయడం చాలా కష్టం. ఆ ప్రపోజల్ తీసుకొనే ముందు శాసన సభ్యుల యొక్క అభిప్రాయం తీసుకొని యే గ్రూప్ ఆఫ్ విలేజ్‌కు రెవెన్యూ మండలంగా వుంటే బాగుంటుందనేది స్థానికంగా తెలుసు కాబట్టి అది చేస్తే బాగుంటుంది. అంతేకాకుండా కలెక్టర్సుకు యీ మండలాల యేర్పాటుకు యే గైడ్ లైన్స్ యిచ్చినారు? యే గైడ్ లైన్స్ ప్రకారం యీ మండలాలను యేర్పాటు చేయడానికి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది? ఆ గైడ్ లైన్స్‌యేమిటో చెబుతారా?

(శ్రీ ఎస్. సిద్దారెడ్డి :— ఈ అసెంబ్లీ మీటింగ్స్ యింకా చాలా రోజులు వుంటాయి, ఇక్కడ రెవెన్యూ మినిస్టరు గారు, పంచాయతీరాజ్ మినిస్టరు గారు వున్నారు. జిల్లా వారీ మీటింగ్స్ జరపడానికి ఒక్కొక్క జిల్లాకు ఒక గంట చొప్పున 23 జిల్లాలకు 23 గంటలు మీటింగులు అయ్యే పరిస్థితులు వున్నాయి. ఒక్కొక్కప్పుడు అర్ధ గంటలో కూడా అయ్యే పరిస్థితులు వున్నాయి. కనుక కలెక్టర్సుకు యిన్ఫార్మ్ చేస్తే వారు రికార్డ్సు తీసుకొని వస్తారు. ఆ విధంగా తెలంగాణాలో ఒక రోజు, రాయల సీమలో ఒక రోజు, సర్కార్స్‌లో ఒక రోజున మీటింగు అయిపోతుంది. ప్రభుత్వం నోటిపై చేసిన తర్వాత వెంకయ్యనాయుడుగారు అన్నట్లుగా పొలిటికల్‌గా మీ సమస్యలే మీరు పరిష్కారం చేసుకోలేని పరిస్థితి వస్తున్నది. మీరు గైడ్ లైన్స్ యిస్తే వారంతా సమాచారం తీసుకొని వస్తారు. ఎం.ఎల్.ఏ.లు ఆన్ ది స్పాట్ వుంటారు., కనుక యిబ్బంది వుండదు. అట్లా మీటింగులు పెట్టడానికి ప్రభుత్వానికి వున్న యిబ్బంది యేమిటో ఆలోచించుకొని వస్తే బాగుంది.

(శ్రీ పి. మహేంద్రనాథ్ :— అధ్యక్షా, నేను మనవి చేసినాను. గౌరవ సభ్యులు పంపించిన ప్రతిపాదనలు యేమైనా వుంటే యిది ప్రకటించే ముందు తప్పకుండా పరిశీలన చేస్తాము.

(శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు డ్రాఫ్ట్ పబ్లిష్ చేయక ముందే అభిప్రాయాలు కనుక్కోవడం ఒక పద్ధతి. రెండవది మీరు వ్రాయండి చూస్తామంటే బేసిక్ యేమిటో మాకు తెలియదు. గ్రామం యొక్క జనాభా, దూరం, అక్కడున్న వసతులు యివన్నీ ముందు పెట్టి మనము కూర్చుని దాని మీద ఒక కాన్సెన్‌సెస్ ఎమర్జ్ అయి సజెస్టు చేయడం లేదు. పోయినసారి చెన్నారెడ్డిగారు వున్నప్పుడు తాలూకాలు మార్పు చేస్తామని, క్రొత్త తాలూకాలు యేర్పాటు చేస్తామన్నప్పుడు ప్రభుత్వం యే వుద్దేశ్యంతో చేసినప్పటికీ పార్టీలతో నిమిత్తం లేకుండా శాసన సభ్యులను అందరినీ పిలిచి మాట్లాడి వారి సలహాలు తీసుకున్నారు. ఆఖరికి ప్రభుత్వం వారి వీలుమ బట్టి చేసుకున్నారు. ఈనాడు బ్రిటిష్ వారి అవశేషాలే వున్నాయి. ప్రజాస్వామ్యం మీద

విశ్వాసం లేదు. ఇదంతా మేము మార్పు చేస్తూ వుంటే మీకేమిటని చెబుతూ, మాకు తెలియకుండా మా నియోజక వర్గంలో యీ ఎందరాల మొర్వాటుకు యీనాటి బిల్లు పాస్ అయితే రేపో మాపో గెజిట్ ఎన్లిటేషన్ జరిగిపోవచని the entire thing is ready. The entire list is ready I am ready to prove it also. They are going for printing, the moment the Bill is passed నేను ఏమి అంటున్నానంటే లది కాన్సిల్‌లో పెట్టి ఓటింగ్ చెయ్యమంటే సెలెక్ట్ కమిటీకి వెళ్ళిన తర్వాత ఎలెక్షన్లని ప్రొరోగ్ చేస్తారు, ఆర్డినెన్స్‌ను పాస్ చేస్తారు మీరు చెప్పిన విద్యే నీరజాక్షి అని వారిద్దరు ప్రత్యేకంగా ఎవరికీ ఏమీ చెప్పకుండా యీ ఆర్డినెన్స్‌లు పాస్ చేయడం వారు చేసినారు కాబట్టి మొదటి నుంచీ పాస్ చేస్తారని, ఎంక్వైరీగారు రిపోర్టు మంచిదని అనుకుంటే ప్రభుత్వం శాసన సభ్యుల సలహాలు డ్రాఫ్ట్ చేయక ముందే ప్రభుత్వ స్థాయిలో అడిగితే- యిక్కడయినా డిస్కషన్ అందరి మియర్ రిప్రజంటేషన్ లేదు. కలెక్టరు గారిని అయినా మీటింగు ఏర్పాటు చేయమనండి. మీ మొక్కు సలహాలు ఇన్‌కార్పొరేట్ చేయమనండి, తర్వాత పంపించమనండి. తర్వాత గెజిట్ పబ్లికేషన్ పెట్టడం, దాని కథ కోర్టులకు పోపడం, హైకోర్టును పోపడం స్టే తెచ్చుకోవడం చాలా వ్యవహారం వుంది. యేదో మీటింగు అయిపోయిందని why do you give scope for Legislator to mis-understand? లేజిస్లేటర్ యొక్క ప్రమేయం లేకుండా లెజిస్లేటర్‌ను మిస్‌అండర్‌స్టాండ్ చేసుకొనేటట్లు ప్రజల ముందు దోషంగా యెందుకు పెడతారు? ఇది అన్-డెమొక్రటిక్ ప్రాసెస్ కాదా? ఇది పార్టీ ఇస్యూ కాదు. మా కలెక్టరుకు కూడా చెప్పినాను. ఆమెను అడిగినాను. ఏమమ్మా మీకేమయినా ఉత్తర్వులు యిచ్చినారా అంటే నాయుడుగారు నాకేమీ ఉత్తర్వులు రాలేదు, మీరు వెంకయ్యనాయుడుగారు మాదిరిగా ఏ అభిప్రాయాలు వుంటే మాకు చెప్పండి, కాని ఎం.ఎల్.ఏ. లుగా మీ సలహాలు తీసుకోమని ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు లేవని అన్నారు నా నియోజక వర్గంలో మీరు యీ జిల్లాలో కలెక్టరుగా వున్నారు కాబట్టి మీరు యేమి మండలులుగా సెలెక్టు చేసినా నాకు బాధ లేదు, because I know that my Collector will go unbiassed But, that is not the case with other Collectors. ఒక వ్యక్తి చేతిలో మొత్తం నమ్మకం పెట్టడం కూడా - It is a life-long affair for the people. కొన్ని చోట్ల మనము చూసినాము కదా. ఒక తాలూకా వుందంటే అక్కడ నుంచి వారు తిరిగి యింకొక తాలూకాను దాటి రావలసి వుంటుంది. ఉదాహరణకు నెల్లూరు జిల్లా యిందుకూరుపేట తాలూకా వుంది. ఇందుకూరుపేట తాలూకాకు కొన్ని గ్రామాల వారు రావాలంటే నెల్లూరు టౌన్‌కు వచ్చి, అక్కడి నుంచి మరల 8 మైళ్ళు ఇందుకూరుపేటకు పోవాలి. అంతకు ముందు వారి తాలూకా కేంద్రం నెల్లూరులో వుండేది. వారిని దగ్గరకు తీసుకొని ఇందుకూరుపేట తాలూకా పెట్టి వారిని నెల్లూరుకు రప్పించి మరల

ఇందుహారుపేటకు రప్పిస్తున్నాము. వారు యేమంటున్నారంటే నాకు నెల్లూరులో పని వుంటే నెల్లూరుకు వెళ్ళి సినిమా చూసుకొని, అన్ని పనులు చూసుకొని యింటికి పోయే వానిని. కాని యిప్పుడు నెల్లూరుకు పోవాలి మరల తాలూకా కేంద్రానికి రావాలి మరల అక్కడ నుంచి నెల్లూరు పోయి మరల యింటికి పోవాలి. ఇటువంటి ప్రాక్టికల్ యిబ్బందులు వుండడానికి అవకాశం వుంది. అందువల్ల Why don't you take the legislators into confidence before deciding the matters? అంతేకాని మీరు వ్రాయండి, మేము పరిశీలిస్తామంటే మేము మీకు అనేక ఉత్తరాలు వ్రాస్తూనే వున్నాము,మీ మంత్రిగారు యేమి చెప్పినారంటే-He went on record..... అనేక మైనవి వ్రాస్తూవుంటారు, యెక్కడ గుర్తు వుంటుంది?100 ఉత్తరాలు వచ్చినాయి. అందులో వెంకయ్యనాయుడుగారిది ఒకటి, నాకేమి గుర్తు వుంటుందని హౌస్‌లో చెప్పినారు. అందువల్ల నేను మనవి చేసేదేమిటంటే You please accept the principle to instruct the Collectors to invite the views of the Legislators and publish and then invite public reaction.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— గౌరవ సభ్యులు యిచ్చిన సలహాను పరిశీలిస్తాము.

శ్రీ ఎన్. ఇంద్రసేనారెడ్డి :— ఆర్డినెన్స్ యెందుకు పాస్ చేసినారో చెప్పండి.

మిస్టర్ స్పీకర్ :— రిప్లయి అయిపోయింది.

I am now putting the Statutory resolution to vote.

The question is :

"This House disapproves the Andhra Pradesh Districts (Formation) Amendment Ordinance, 1984 (Andhra Pradesh Ordinance No. 2 of 1984) promulgated by the Governor on 11th January, 1984."

(Pause)

The motion was negatived.

Sri N. Raghava Reddy :— Sir, I beg to move :
"That the Bill be reffered to a Select Committee."

Mr. Speaker :— Motion moved.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఇప్పుడు సింపుల్ పాయింట్ యేమిటంటే సెలక్టు కమిటీకి రిఫర్ చేయమన్నారు, దానేవల్ల వచ్చే నష్టం యేమీ లేదు. ఈనాడు మండలాలు యేర్పడకుండా రేపు యేర్పడితే దానివల్ల ఇబ్బందేమీ లేదు. ప్రజల అభిప్రాయం యేమిటో, యే విధంగా వున్నదో కనుక్కోవడంలో వచ్చే పొరబాటు యేమీ లేదు. ఆది యెట్టాగు జరిగిపోతుంది. అందువల్ల పాయింట్ సెలెక్టు కమిటీకి

రిఫర్ చేసి ఆ సభ్యులు, యీ సభ్యులు హుర్చుని దీనిని దూలంకషంగా ఆలోచించడానికి అవకాశం కల్పించడంలో రప్పు యేమీ లేదు. కనుక ప్రభుత్వం యిప్పటికయినా యీ న్యాయమైన కోరికను అంగీకరించాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

(శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— ఇది ప్రజలందరికీ సౌకర్యం కల్గించేది అంటున్నారు. ఇది ప్రజాభిప్రాయానికి పంపిస్తే మంచిది. ఇది కనీసం సెలెక్టు కమిటీకి పంపిస్తే బాగుంటుంది. ఎందుచేతనంటే అన్నీ ఆలోచించవచ్చును. మంత్రిగారు శాసన సభ్యుల సలహాలు తీసుకోవాలంటే పరిశీలిస్తామంటున్నారు. ఇది వారొకరు ఆమోదించేది కాదు. మొత్తం ప్రభుత్వం ఆలోచించారి, పరిశీలించారి. ఈ సెలెక్టు కమిటీకి పెడితే ఆలోచనలు అన్నీ జరుగుతాయి. దీనికి మంత్రులు, అందరూ పుంటారు కనుక అన్నీ జరగడానికి అవకాశం వుంటుంది కనుక దీనిని సెలెక్టు కమిటీకి పంపించమని ఒక చిన్న సవరణ పెట్టినాము. అందువల్ల దీనిని ఆమోదించాలని కోరుతున్నాను.

(శ్రీ ఎస్. జయపాల్ రెడ్డి :— ఈ రెవెన్యూ మండలాలు సూత్ర ప్రాయంగా వ్యతిరేకించడం కాని, సమర్థించడం కాని యెందుకు సాధ్యం కాపడం లేదంటే అదేమిటో యెవరికీ స్పష్టంగా తెలియడం లేదు.

It has become mystical, metaphysical entity. దీనిని స్పష్టపరచవలసిన అవసరం వుంది. రూలింగ్ పార్టీ సభ్యులకు అంతా గందరగోళంగా వుంది. వారెంతో అభ్యంతరం పెడుతూ ఆ మంత్రులు పడుతున్న పాట్లు చూస్తూపుంటే వెంటనే మాకు అర్థం అయింది. నేను ప్రధానంగా చెప్పేది యేమిటంటే దీని పైనాన్షియల్ ఇంప్లికేషన్స్ మంత్రిగారు చెబుతూ 35 కోట్ల రూపాయలు దీర్ఘకాలిక ఖర్చుగాను, 6 కోట్ల రూపాయలు రికరింగు ఖర్చుగాను చెప్పారు. ఈ లెక్కలలో పొరపాట్లు వున్నాయి. అవస్నీ మానిప్యులేటెడ్ ఫిగర్స్. ఆ ఫిగర్స్‌కి కాంక్రీటి యేమి వుంది? A Committee of Legislators will do it. ఏ విధంగా అయినా కౌన్సిల్‌లో సెలెక్టు కమిటీకి యీ బిల్లును రిఫర్ చేస్తారు. అది మాకు తెలుసు. అట్లా కాకుండా ఇక్కడే జాయింట్ సెలెక్టు కమిటీకి పంపిస్తే దాని అడ్వాన్‌టేజ్ యేమిటంటే అసెంబ్లీలో వారికి మెజారిటీ వుంది కాబట్టి జాయింటు సెలెక్టు కమిటీలో వారికి ఆ విధంగా మెజారిటీ వస్తుంది. కౌన్సిల్ వారికి వున్న మెజారిటీతో యీ బిల్లు చేసే అవకాశం లేకుండా యీ హౌస్‌లో సభ్యులతో కూడిన కమిటీ అయితే బిల్లు తొందరగా కార్యరూపం దాలుస్తుంది కాబట్టి సెలెక్టు కమిటీకి రిఫర్ చేయడానికి మంత్రిగారు ఒప్పుకోవాలి.

(శ్రీ శీలం సిద్దారెడ్డి :— మేము చెప్పాము కాబట్టి సెలక్టు కమిటీకి పంపడానికి ఒప్పుకోవడం లేదు అనే విధానం అవలంభించకుండా జాయింటు కమిటీకి యీ బిల్లు [illegible] ఇక్కడ ప్రపోర్షనల్ రిప్రజంటేషన్ వుండి బిల్లు తొందరగా పాసవుతుంది.

లేకపోతే యీ బిల్లు యిక్కడ పాస్ చేసి పంపిస్తే మరల కౌన్సిల్ సెలెక్టు కమిటీకి వెళ్ళి దీనికి వ్యతిరేకంగా రావచ్చు కాబట్టి ప్రభుత్వానికి అనుకూలంగానే మేము చెబుతున్నాము. కాబట్టి దీనిని జాయింటు సెలెక్టు కమిటీకి యిక్కడే రిఫర్ చేయడం మంచిది.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇపుడు జయపాల్ రెడ్డిగారు మాట్లాడుతూ బిల్లులోని పదజాలంలో స్పష్టత లేదన్నారు. స్పష్టత వుందని చెబుతున్నాను. కేవలం రెవెన్యూ ఇన్‌స్పెక్టరు కేంద్రంగా వున్న ఫిర్కాను కొంత విస్తృతపరచి మండలం అంటున్నాము. ఫిర్కా అనేది ఉర్దూ లేక హిందీ పదము అయితే అది తెలుగులో మండలంగా అంటున్నాము. అంతకు మించి దీనిలో స్పష్టత లేనిది యేమున్నది? అయితే ఇందులో స్పష్టం చేయవలసింది యేమిటంటే ప్రతి మనిషి ఈనాడు తాలూకా కేంద్రానికి రావలసిన అవసరం వుండదు. రేపు మండలాలకు రావలసి వుంటుంది. మండలం ప్రజలకు సమీపంగా 10 మైళ్ళ లోపున అందుబాటులో వుంటుంది. యీ విధంగా దైనందిన పేద ప్రజలు దైనందిన కార్యక్రమాలు చేసుకోవడానికి సౌలభ్యం కోసము జరుగవలసిన యీ కార్యక్రమం ఎపుడో జరగవలసింది యిపుడు జరుగుతోంది. దీనికి గౌరవ సభ్యులు అందరూ హర్షిస్తున్నారు. తరువాత గౌరవ సభ్యులు సెలెక్టు కమిటీకి రిఫర్ చేయమన్నారు. తాలూకా, ఫిర్కాలను మార్చి మండలాలు అనే పదం పెట్టడానికి చర్చించవలసిన అవసరం ఏమి వుంటుంది?

శ్రీ ఎన్. రాఘవరెడ్డి :— మంత్రిగారు ఒకే పదం అంటున్నారు. అక్కడే మాకు అర్థం కానిది వున్నది. అసలు సెలెక్టు కమిటీకి దీనిని పంపితే యిందులోని ఇంప్లికేషన్స్ తెలుసుకోవచ్చును. నిన్న ఇరిగేషన్ బిల్లు మీద మంత్రిగారు ఇక్కడ బిల్లు మీద చర్చించిన సందర్భంలో గుద్దుకొని పాస్ చేశాము. బయట ఆఫీసర్స్‌తో మీటింగు పెట్టి నర్దుబాటు చేసుకుంటే గాని బిల్లు పాస్ కాలేదు. అదే విధంగా కాకుండా యీ బిల్లును జాయింటు సెలెక్టు కమిటీకి పంపితే మంచిది.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— మంత్రిగారు ఫిర్కా అనే పదం తీసివేసి దానిని మండలంగా విస్తృత పరుస్తామంటున్నారు. ఉన్న ఫిర్కాలను, తాలూకాలను అదే విధంగా మండలాలు చేయబోతున్నారా? ఈ ఫిర్కాలనే మండలాల హెడ్ క్వార్టర్సు చేయబోతున్నారా?

శ్రీ పి. మహేంద్రనాథ్ :— 100 కు 90 పాళ్ళు తాలూకాలు సమితి హెడ్ క్వార్టర్సు మండలాలుగా వుండాలని జిల్లాలలో వున్న ప్రాముఖ్యతను దృష్టిలో పెట్టుకొని మండలాలను యేర్పాటు చేయమని గైడ్ లైన్స్ యిచ్చాము.

శ్రీ కె. నాగార్జునరెడ్డి :— మంత్రిగారు జిల్లాలోని కలెక్టర్సును యేమి గైడ్ లైన్స్ ప్రకారం మండలాలు చేయమన్నారో మాకు తెలియదు.

శ్రీ యం. వెంకయ్యనాయుడు :— ఈ బిల్లు పాస్ అవుతుంది. రేపు ఉదయం ఎవరైనా మండలం అంటే యేమిటని అర్థం ఆడిగితే ఎమినిస్టరుగారు శ్వేత పత్రం వేస్తున్నారు తరువాత చెబుతాము అని చెప్పాలా? లేక మహేంద్రనాథ్‌గారిని అడిగి తెలుసుకుని చెబుతామని చెప్పాలా? What are the instructions the Government has given to the Collectors to create Mandals? The house is kept in darkness. ఇపుడు ఫిర్కాలు తీసి మండలాలు పెడుతున్నపుడు రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఆఫీసుకు వస్తే ఫిర్కా హెడ్ క్వార్టర్సులో వుండదు. జిల్లా హెడ్ క్వార్టర్సులో వుండరు. మండలం అంటే అదా You are trying to kill your own spirit by comparing Mandal with firka. అందువల్ల నేను చెప్పేది ఏమిటంటే దీనిని జాయింటు సెలెక్టు కమిటీకి పంపడం మంచిది, రెండవది దీని మీద ఒక వైట్ పేపరు పబ్లిష్ చేసి మమ్ములను ఎన్‌లైటన్ చేయాలి. రాజకీయంగా ప్రభుత్వానికి వ్యతిరేకంగా మేము వ్యవహరించదలచుకోలేదు. ఎవరో ఏదో అనుకుంటారని మేము ఆ విధంగా చేయడం లేదు. అలా అనుకొని చేస్తే మేము యిక్కడ వుండేవారము కాదు అటు వైపునే వుండేవారము. మాకు ప్రజలు యేమి అనుకుంటున్నారో అదే మా అభిప్రాయం. కాంగ్రెసు వారు చెప్పారు కాబట్టి మేము అది చేయము. యేదో కమండలంలోని నీటితో మండలాలు యేర్పాటు చేస్తామంటున్నారు. కాని జిల్లాలో ప్రసూతి ఆసుపత్రి లేదు, పశువుల ఆసుపత్రిలేదు అనుకునే వారిని అవి వస్తాయని చెబుతున్నారు. మొదలు లేదు రామస్వామి అంటే ముగ్గురుకి అయినా భోజనం పెట్టమన్నట్లు వెంకయ్య నాయుడు నియోజక వర్గంలో కూడా ఆసుపత్రిలో డాక్టరు లేదు, హెల్తు సెంటరులో లేడీ డాక్టరు లేదు. Whether the Minister accepts for postponement of the passing of the Bill and come up with a white paper or agree for the Bill being referred to a Joint Select Committee? ఈ రెండు ఆప్షన్స్ మంత్రిగారు చూసుకోవాలి కాని ఈ మండలాలు యేర్పాటు చేసుకుంటున్న స్పిరిట్ వారే చంపుకునేటట్లు చేయకూడదు.

శ్రీ పి. మహేంద్రనాథ్ :— ఇందులో దాచుకున్న రహస్యము యేమీ లేదు. కలెక్టర్సుకు యిచ్చిన ఇన్‌స్ట్రక్షన్‌లో క్లియర్‌గా యీ విషయం వుంది. ఇందులో బహిర్గతము కానిది యేమీ లేదు. అన్ని విషయాలు చాలా పేపర్లలో కూడా వచ్చాయి.

శ్రీ ఎన్ రాఘవరెడ్డి :— ఆ గైడ్ లైన్స్ యేమిటో మాకు చెప్పాలని మంత్రి గారికి తెలియదా? ఆ గైడ్ లైన్స్ యేమిటో మంత్రిగారు మాకు చెప్పలేదని అధ్యక్షుల వారికి తెలియదా?

మిస్టరు స్పీకరు ;— ఇక్కడ నాకు తెలియడం సమస్య లేదు.

Now, I am putting the amendment to vote.
The question is :

"That the Bill be referred to a Select Committee."

Sri N. Raghava Reddy pressed for division and the House divided thus :

Ayes - 17, Noes - 34, Neutrals - Nil.

The amendment was negatived.

Mr. Speaker :— The question is : 8-00 p.m.

"That the Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 be taken into consideration."

(Pause)

The Motion was adopted.

CLAUSES 2 TO 6, 1, ENACTING FORMULA AND LONG TITLE

Mr. Speaker :— The question is :

"That Clauses 2 to 6, 1, Enacting Formula, and Long title of the Bill do stand part of the Bill."

(Pause)

The motion was adopted and Clauses 2 to 6, 1, Enacting Formula and Long Title of the Bill were added to the Bill."

Sri P. Mahendranath :— Sir, I beg to move :

"That the Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 be passed."

Mr. Speaker :— Motion moved.

The question is :

"That the Andhra Pradesh Districts (Formation) Amendment Bill, 1984 be passed."

(Pause)

The motion was adopted and the Bill was passed.

8-01 p.m. Mr. Speaker :— Now, the House stands adjourned till 8-30 a.m. tomorrow, the 6th March, 1984.

(The House, then adjourned till 8-30 a.m. on 6th March, 1984.)